# భూదిగంత
# విశ్వాస వీరులు



సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.

# భూదిగంత

# విశ్వాస వీరులు



సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.

# WITNESSESS IN WHOLE WORLD

*(Bhudiganta Viswasa Veerulu - Telugu)*

By

**Mrs. Grace Vijaya Ts**

*For Copies*

Philips Publications

D.No. 47-2-27, Lourdu Nagar,

Gunadala, Vijayawada - 520 004

*Printed at :*

Spandana Offset Printers,

Vijayawada - 2

Ph: 0866 - 2430148

# అంకితము



**కానుకొలను డేనియల్ ప్రభాకర్**

**జననము - మరణము**

**18-8-1968 - 21-4-2013**

**ప్రియమైన డేనీ,**

పాపమెరుగని నీవు, పాపము లేని పరలోకాన్న చేరావు. మమతకు మంచికి మంచి పేరునిచ్చిన తల్లికి ముద్దుబిడ్డగా జీవించావు. మేనత్త కౌగిలిలో ఆదరించబడ్డావు. నీ అమాయకత్వం పరలోకాన్ని జ్ఞాపకం చేసింది. నీకే యీ భక్తుల జీవితగాధల్ని అంకితం చేయుటద్వారా అనేకులు నీవు చేరిన పరలోకాన్ని చేరాలని నా ఆకాంక్ష నీవు ధన్యుడవు.

**ప్రేమతో విజ్ఞాంటీ మరియు స్వకీయులు**

**విలువైన జ్ఞాపకాలతో ... పరలోక ధ్యానంతో**



మా పెద్దన్న

**రెవ. పీటర్ సింగ్ గారు**



మా పెద్ద కుమారుడు

**డేవిడ్ రవి**



మా పెద్దక్క

**డాక్టర్ వసంతమ్మ గారు**

నా కత్యంత ప్రీతి పాత్రులైన స్వకీయుల జ్ఞాపకార్థం భూదిగంత విశ్వాస వీరుల గాథల్ని విశ్వాసులైన చదవరుల కందిస్తున్నాను.

మీ ముగ్గురూ మాకు ఆత్మీయులు. మిమ్ములను మరువలేము మీ అనుబంధం అపురూప జ్ఞాపకాలు ఎన్నడూ మా గుండెల్లో చెరగని ముద్రవేసాయి. మంచి మాదిరకరమైన జీవితాన్ని అనేకులు ఆత్మీయంగా మేలుపొందే అనుభవాలనిచ్చారు మీరు ధన్యులు.



# భూదిగంత విశ్వాస వీరుల పుస్తక పరిచయము

ప్రభుని దివ్య నామమునకు సదా స్తుతి కల్గుగాక. ఎందరో విశ్వాస వీరుల త్యాగఫలమే నేటి క్రైస్తవులమూల బలము. వారందరినీ తలంచుకొని, మనస్సులో ధ్యానిస్తే, దేవుడిచ్చిన ఒకే ఒక జీవితాన్ని బహుగా ఫలించే రీతిగా సఫలము చేసికొనగలము. 40 రోజులకు, 40 మంది గొప్ప భక్తుల జీవిత గాథలతోపాటు 10మందిని చేర్చి 50 మంది అద్భుతసేవానుభవాలతో 27వ పుస్తకముగా చదవరుల ఆసక్తిని బట్టి మీకందించే యీ గొప్ప ఆత్మీయ సత్యాలు గొప్ప ఆత్మీయ మేలు చేకూర్చగలవు.

జార్జి ముల్లరు గారు అనాధలను పోషించిన అద్భుతాలు, జాన్‌వెస్లీ గారి ఉజ్జీవ ప్రసంగఫలితాలు విలియమ్‌బూత్ సువార్త సేవలో పడిన కష్టనష్టాలు, డేవిడ్ లివింగ్‌స్టన్ గారి త్యాగజీవితము ఎన్నో అద్భుత అనుభవాల సంపదను మీ కందించే భాగ్యం లభించిందని ప్రభుని స్తుతిస్తున్నాను. చివరిగా మా పెద్దన్నయ్య పీటర్ సింగ్‌గారు విజయవాడలో మారు మూల రామవరప్పాడు సమీపాన ప్రసాదంపాడు వద్ద స్థిరనివాసిగా నిలిచారు. తన పాటలు 400 పైగా ఆత్మీయ సుగంధాలు ప్రపంచము. విరజిమ్మాయి. పల్లెటూరి ప్రజల హృదయాన్ని దోచుకున్నాడు. అన్నయ్యతో పాటు చివరిగా కృపానిధి సంఘ అధినేత జేకబ్ జాన్ గారిని చేర్చాను. వారి అవిరామ శ్రమఫలితంగా విజయవాడ యువత హృదయాలు మండించే వారి సంఘ సేవలు తన కుమారుడైన చార్లెస్. పి. జేకబ్ ద్వారా ఫిలడెల్ఫియా సంఘం, కృపానిధి సంఘం

వర్ధిల్లుట ఎందరో గుర్తించారు. వీరంతా భూదిగంత విశ్వాస వీరులై, వారు ప్రభుని అధికంగా ప్రేమిస్తూ, అతి సన్నిహిత హృదయానుసారులై వారి అనుభవసాక్ష్యాలు ప్రతి చదువరి ఆత్మీయ జీవితానికి పదునుపెట్టి గొప్ప విశ్వాసులై ఉత్తమ సేవలు చేసి ప్రభుని సేవించే అర్హత నిస్తాయని నా దృఢనమ్మిక.

యిటీవల గ్లోబల్ డే ప్రేయర్ టీమ్ వారు ప్రచురించిన 'విజయవాడ మేలుకో' అనే పుస్తకాన్ని చదువగా నా ఆత్మ మేలుకొన్నది. అందులోని ప్రార్ధనా వీరుల చరిత్రలను చదివినపుడు నేను పొందిన దివ్యానుభూతిని అందరూ పొందాలని బ్రదర్ దేవరాజు గారిని సంప్రతించాను. స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక ఎడిటర్ డా॥ దేవసహాయము గారి సలహా మేరకు ఎఫ్రాయిమ్ గారు వారి సతీమణి పుష్ప, ఎవాంజిలిన్ సహకారంతో, దండల డేవిడ్ గారి స్పందన ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో యీ పుస్తకము ముద్రించాము. వీరందరికీ నా నిండు కృతజ్ఞత.

కృపానిధి సంఘమునకు కంచెగా నన్నుంచానని ప్రభువు మాట్లాడగా జేకబ్ జాన్‌గారు వారి సతీమణి అవిరామ కృషి ఫలితంగా గొప్ప సాక్ష్యాలను నా పుస్తకాలను పొందుపర్చాను. వారి మరణము మా కృపానిధి సభ్యులకెంతో లోటు. వీరిని గౌరవించే ఆశతోను మా పెద్దన్నయ్య పీటర్ సింగ్‌గారి ప్రధమ వర్ధంతి చిహ్నంగాను, మా పెద్దక్క డాక్టరు వసంత గారి పెద్ద కుమారుడైన దేనీ మరణం బాధించగా యీ పుస్తకం నోరు లేని అనామకంగా జీవించిన ప్రభుని ప్రియ కుమారునికి అంకితమివ్వడం దివ్యమైన అనుభవం.

ప్రత్యేకంగా నా ఏకైక కుమార్తె డా॥ బ్యూలా, ఆమె భర్త డా॥ హేమంత్ గారు వారి కుటుంబము నూతనగృహం దేవుని ద్వారా పొందిన కృతజ్ఞత యిచ్చిన కానుకతో యీ పుస్తకము ముద్రించాము. నేను, నా భర్త సుందరరావు గారు మా వివాహ

జీవితాన్ని ప్రభువు దీవించి 2013 మే 29 వ తేదీకి 45 వ సంవత్సరాల పూర్తయిన సంధర్భంలో దేవునికి కృతజ్ఞతగా ఈ పుస్తకాన్ని ముద్రిస్తున్నాము.

ఈ గొప్ప భక్తుల జీవితాల అనుభవాలను అనేకులకు పంచుట సముచితమని తలంచాను. www.uecf.net వెబ్‌సైట్ నిర్వహించే జాషువా ఫణి పిల్లి గారు నా పుస్తకాలను అభిమానించి ఆ వెబ్‌సైట్‌లో ఉంచారు. అత్యున్నత భావాలు సలహాలనందించే శ్యామ్ పిల్లి గార్లకు నా కృతజ్ఞతలు. చదవరులంతా నాకత్యంత ప్రీతి పాత్రులు. నన్ను ప్రోత్సహించే సన్నిహితులు స్వకీయులందరికీ వందనాలు. నా వృద్ధాప్యంలో కొనసాగే యీ పుస్తక రచనలద్వారా అందించే దైవ సందేశాలు ఆత్మీయాభివృద్ధికి సహకరించాలని నా నిరంతర ప్రార్థన. నా దీన కుటుంబము కవిత రవి, ప్రణయ్, ప్రకేత్, బ్యూలా, హేమంత్, సోనాలి, సోహన్ నా చిన్న కుమారుడు శ్యామ్ లెస్లీలు ప్రభుని ప్రేమిస్తూ ఆయనను సేవించాలని మా కుటుంబంకోసం మీ ప్రార్థనలను కోరుతూ

**సదా మీ సేవలో**

**గ్రేస్ విజయ**

# ముందుమాట

ప్రభువు దివ్య పాదాలకు నమస్కరిస్తూ నా సేకరణలో 27వ పుస్తకము భూదిగంత విశ్వాస వీరులు మీ కందిస్తున్నాను. నాలో ఆత్మీయ జ్వాలలు రగిలించిన "విజయవాడ మేలుకో" అనే పుస్తకము ప్రతి వ్యక్తి చదవాలనే ఆశతో అందులోని 40 మంది భక్తుల జీవిత సాక్ష్యాలతో మరి 10 జీవితగాథల్ని జోడించి ఈ పుస్తక రూపమిచ్చాను.

ఈ తరంలో నా స్వకీయులలో ప్రముఖులైన మా పెద్దక్కయ్య డాక్టరు వసంత, పెద్దన్నయ్య పీటరు సింగ్‌గారు, నా పెద్ద కుమారుడు డేవిడ్ రవి వారి జ్ఞాపకార్ధముగా ఈ పుస్తకము ముద్రించడమైనది.

గత నెలలో ఎప్రిల్ 18 వ తేదీ 2013లో పెద్దక్కయ్య పెద్ద కుమారుడు డానియేల్ ప్రభాకర్ మరణము తీరని దుఃఖం కల్గించింది. అందరివలె సామాన్య జీవితానికి నోచుకొని అభాగ్యుడు. పుట్టుకతోనే మానసిక వికలాంగుడై చిన్న పదాలు, అమ్మ, అక్క, తమ్ము, అమ్ములు, చేయి పట్టు యివే ముద్దుగా పలికేవాడు. స్వయంగా అన్నం తినలేడు మాట్లాడే భావాలు లేనివాడు, అందగాడు. చక్కగా చిరునవ్వుతో తనవలె నోరులేనివారితో మూగ భాషతో పలుకరిస్తూ ఆనందంగా గడిపేవాడు. 44 సుదీర్ఘ సంవత్సరాలు ముగ్గురు పనివారి పర్యవేక్షణలో పెరిగాడు. అక్క అల్లారుముద్దుగా పెంచింది. అక్క మరణం తర్వాత సోదరి డాక్టరు శీల బాధ్యత తీసికొనగా మేనత్త కమలామణగారు 95 సంవత్సరాల వయస్సులో గతకాలం నుండి గొప్పగా సేవలు చేసింది. మధిర తెరిస్సాగా గుర్తింపు పొందింది. డేనీ 1968వ సంవత్సరము సెప్టెంబరు 18వ తేదీ జన్మించాడు. మానసిక వికలాంగుడిగా ఎందుకు జన్మించాడని తోటి వికలాంగుల తల్లి దండ్రులు ప్రశ్నించగా "మనకు ప్రేమించే మనస్సుంది. పోషించే ఆర్థిక స్తోమత ఉంది. దేవుడు వీరి బాధ్యత తీసికొనగలమనే నమ్మికతో మన యింట్లో మతిలేని, బుద్ధి జ్ఞానములేని, మాటలేని అమాయకులను మనకందించారు" యీ జవాబు అనేక తల్లి దండ్రులకు మనస్సు నెమ్మది నిచ్చింది.

డాక్టరు వసంతక్క గొప్ప మనస్సుతో తన బిడ్డవంటి అనేక అభాగ్యులైన మానసిక వికలాంగులకు తల్లిగా అమృత హృదయంతో సేవలందించింది. దాని ఫలితమే సేవాసదనము. ప్రత్యేక ఉపాధ్యాయులు తర్ఫీదు పొంది మంచి శిక్షణ నిస్తున్నారు. ఖమ్మం వద్ద మధిరలోనున్న సేవాసదనం నేడు 60 మంది పైనా అభాగ్యులకు ఆశ్రయమయింది. డేనీ మరణము మా బంధువర్గానికి దుఃఖం కల్గించినను, అతని జీవితంవల్ల అనేకులు మేలు పొందారని ఆనందించాము. యిటీవల ఒకబ్బాయి 15 సంవత్సరాల వయస్సులో రైలు నుండి క్రిందపడ్డాడు. మాట లేదు. అవసరాలు చెప్పలేడు. సేవసదనం ఆశ్రయమిచ్చి అతనికి డేనీ అని పేరు పెట్టారు. అంగవైకల్యముతో పాటు మాట లేనివారిగా జాలిగొలిపే స్థితిలో నున్నారు.

డేనీ పేరున అంకితమిచ్చుటలో నా హృదయవాంఛ దాగిఉంది. దేవుడు మనలను మన బిడ్డలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా, విలువైన అవయవ పొందికలో, విలువైన భావాలు చెప్పునేర్పుతో సృష్టించారు. మనలను బిడ్డలను పొందే సృష్టికర్తలుగా సృష్టించారు. తగిన రీతిగా కృతజ్ఞతలు తెల్పుచున్నామా?

డేనీ లాంటి వారిని వారి సంస్థలో నున్న అభాగ్యులను చూచి జీవితమెంత విలువైనదో గ్రహించి దేవుని స్మరించగల్గాలని నా దీన ప్రార్థన ప్రతి ఒక్కరికీ దేవుడందించినది ఒకే జీవితం గొప్ప విశ్వాసులు కాలాన్ని సద్వినియోగం చేసికొని యితరుల ఆత్మల రక్షణకై వారి జీవితాన్ని వెచ్చించిన మహానుభావులు.

కొందరి జీవితాలు మన కందరికీ మేలకొల్పుకావాలి ఆత్మీయంగా ఉజ్జీవింపబడాలి. ఎమ్మాయి గ్రామంలో శిష్యుల హృదయాలు మండినట్లు యేసుకావాలని బ్రతిమాలిన రీతిని జీవించాలి నా యీ భావాలు అర్థము చేసికొని చదవరులంతా ఒక్కక్షణం మోకరించి దేవుని ప్రార్థిస్తూ "ప్రభూ నేను నీ కొరకేమి చేయాలని కోరుచున్నారో తెలుపండి.

నీ చిత్తం చేయుటకు సిద్ధంగా నున్నాను. జీవితాన్ని దేవుని మహిమ కోసం అంకితం చేద్దామా? ప్రభువు దీవించుగాక. ఆమెన్ !

# విషయ సూచిక


1. అలెగ్జాండర్ మూడీ స్టూవర్ట్ ........ 11

2. ఆండ్రూ బోనర్ ........ 14

3. ఆండ్రూ ముర్రే........ 17

4. అధోనిరామ్ జడ్సన్ ........ 26

5. అగస్టీన్........ 30

6. బిల్లీ గ్రెహం ........ 31

7. చార్లెస్ హేడెన్ స్పర్జన్ ........ 37

8. చార్లెస్ జి. ఫిన్నీ........ 42

9. కౌంట్ జింజెన్ డార్ఫ్........ 45

10. క్రిస్మస్ ఇవాన్స్ ........ 50

11. డేవిడ్ లివింగ్ స్టన్ ........ 53

12. డేవిడ్ బ్రెయినార్డ్ ........ 55

13. డి.ఎల్. మూడీ........ 58

14. డైట్రిచ్ బోన్ హాఫర్........ 62

15. ఇ.ఎం. బౌండ్స్ ........ 64

16. ఎడ్వర్డ్ డి. గ్రిఫిన్ ........ 67

17. ఎడ్వర్డ్ పేసన్ ........ 68

18. ఇవాన్స్ రాబర్ట్ ........ 71

19. అసిసీ ఫ్రాన్సిస్........ 74

20. జార్జిఫాక్స్........ 78

21. గ్రెహెం స్టెయిన్స్........ 81

22. గిల్బర్ట్ టెనెంట్........ 84

23. గొరొలమొ శానోవరోలా........ 88

24. జార్జిముల్లర్ ........ 91

25. హడ్సన్ టేలర్........................................................ 94
26. జేమ్స్ కాహే........................................................ 98
27. జాన్ వెస్లీ........................................................ 104
28. జె. హెచ్. వెబర్........................................................ 110
29. జోనతాన్ గొఫోర్త్........................................................ 113
30. జాన్‌హైడ్........................................................ 116
31. జాన్ ఆక్స్ టోబీ........................................................ 119
32. జాన్‌స్మిత్........................................................ 123
33. జేమ్స్ ఫ్రేసియర్........................................................ 126
34. జాన్ వెస్లీ రెడ్ ఫీల్డ్........................................................ 132
35. జాన్ జి. పేటన్........................................................ 136
36. సర్ జేమ్స్ సింప్సన్........................................................ 139
37. జాన్‌న్యూటన్........................................................ 142
38. లారెన్స్........................................................ 145
39. సెయింట్ నికోలాస్........................................................ 148
40. విలియం టిండేల్........................................................ 150
41. ఫిలిప్ జేకబ్ స్పెనర్........................................................ 153
42. మొర్దెకై హోము........................................................ 157
43. రిచర్డ్ బాక్టర్........................................................ 161
44. అంకుల్‌జాన్ వస్సార్........................................................ 167
45. విలియమ్ బూత్........................................................ 170
46. విలియమ్ కేరీ........................................................ 173
47. విలియమ్ బ్రామ్‌వెల్........................................................ 177
48. స్టోన్ వాల్ జక్సన్........................................................ 180
49. పీటర్‌సింగ్........................................................ 182
50. జేకబ్ జాన్........................................................ 189



# 1.అలెగ్జాండర్ మూడి స్టూవర్ట్

కాలము : 18వ శతాబ్దము

పరిచర్య : ఆత్మల జాలరి

**వాక్యభాగము : 2 రాజులు 2:1-18. "నీకు కలిగిన ఆత్మలో రెండు పాళ్ళు నా మీదికి వచ్చునట్లు దయ చేయుమనెను."**

క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన విశ్వాసి జీవితంలో ఎక్కువ దేవుని సన్నిధిలో గడిపే అనుభవం కొరకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. జీవితాన్ని అర్థవంతంగా జీవించుట కాశిస్తారు. జీవితంలో లక్ష్యాలుంచుకొని లోపాలు సవరించుకోగలరు. వారి దిశ మార్చుకొని విజయం వైపు పయనిస్తారు. యాకోబు ప్రార్థించిన పట్టుదలగల ప్రార్థన చేయు సమర్థుడే అలగ్జాండర్ స్టూవర్ట్‌గారు. క్రీస్తు వైపు చూస్తూ జీవించిన భక్తుడు. గంటల కొలదీ ప్రార్థించు అనుభవంలో ఆత్మల భారం వల్గి జీవించాడు. క్రీస్తుతో అతి సన్నిహితానుభవం కల్గిన అనగా తోమా వలె గాయాల్ని తాకి చూచిన అనుభూతి కల్గిన వాడినని సాక్ష్యమిచ్చుట అతని ప్రత్యేకత. అతని ప్రార్థనాత్మ సమర్పణ గలదై శాశ్వతంగా క్రీస్తును హత్తుకు ప్రేమించేదిగా నిలిచింది.

అగ్ని వలె దహించే ఆత్మ గల నాడిగా నిలిచి ధన్యుడయ్యాడు. దేవుడు మనకు సహాయము చేయును గాక!

ఆదాము ఏదేను తోటలో పోగొట్టుకొనిన(కోల్పోయిన)దానిని క్రీస్తుద్వారా మన మోకాళ్ళమీద దానిని తిరిగి పొందగలము. అలెగ్జాండర్ మూడీకి ఈ ఆశీర్వాద సత్యము అపరిచితము కాదు. రాత్రింబవళ్ళు అతడు ప్రార్థనలో తండ్రితోడి సహవాసములో పరవశమొందేవాడు. నొప్పించునట్టి ఎడతెగని ప్రార్థన అతని వాడుక. పెనూయేలు వద్ద యాకోబువలె అతడుకూడా ప్రార్థనలో "నీవు నన్ను ఆశీర్వదించితేనేగాని నేను నిన్ను పోనీయను"అని పోరాడేవాడు. దాని ఫలితముగా అతని బోధకంటే ప్రార్థనద్వారా సమాజమంతయూ లోతుగా తాకబడేది.

మూడీ స్టువర్ట్ సంఘకార్యక్రమాలోకెల్లా ప్రార్థనా కూటమునే ప్రాముఖ్య మైనదిగా, శక్తివంతమైనదిగా పరిగణించేవాడు. అతడు సమాజములోను, కుటుంబములోనూ ఉజ్జీవపు కాలముల కొరకు అధికముగా ప్రార్థించుటయే గాక తనతోకూడా ప్రయాసపడమని ఇతరులను కూడా ప్రేరేపించేవాడు. 1839లోని

స్కాట్‌లాండ్ ఉజ్జీవములో దైవాభిషేకము కలిగిన విలియం సి. బర్న్స్ మరియు ఆంద్రూ బోనర్‌లతో కలిసి బోధించాడు. 1859లోని అల్స్టర్ ఉజ్జీవమునకు ప్రార్థనాపూర్వకముగా సహకరించాడు. అతడు ప్రసంగించునప్పుడు ప్రజలను సర్వశక్తుడైన దేవున్ని ముఖాముఖిగా కలుసుకొనేట్లు చేసేవాడు. మెక్‌ఛైన్‌వలె ఇతడుకూడా – ప్రజలు తమ్మునుతాము చూసుకున్న ప్రతీసారి క్రీస్తువైపుకు 10సార్లు చూచుటకు ప్రేరేపించేవాడు. మనము ప్రేమించదగిన, నమ్మదగిన యేసుక్రీస్తును ప్రజలు ఎరగాలని, వారిని మృదువుగా బ్రతిమాలేవాడు. రక్షకునితో అతడు కలిగియున్న సన్నిహిత సంబంధము నుండి ఇది ఉద్భవించినది. మూడీగారి దృష్టిలో క్రైస్తవ్యము కేవలం యేసు కొరకైన తీక్షణమైన కోరిక(ఆసక్తి).

తన కుటుంబము మరియు సంఘములో గంటలకొద్దీ ప్రార్థించి, బోధించేవాడు. అలుపెరుగని ఆసక్తితో తప్పిపోయి నశించిన ఆత్మల కొరకై ప్రయాసపడేవాడు. అతడు అన్నిటికంటే, అందరికంటే దేవున్ని మిన్నగా ప్రేమించెను. తన డైరీలో “రాత్రులందు నేను సాధారణముగా ప్రతీగంట, రెండుగంటలకు నిద్రలేచి, ప్రార్థన కొరకై దీపము వెలిగించి, వాక్యములోని –“ఇదిగో నా చేతులు, నా కాళ్ళు, నేనే. నన్ను తాకి, చూడుము”అను మాటను చదివాను. మనము మన విమోచన మరియు పునరుత్థానము కొరకై ఆయనను సిలువకు బిగించినట్టి మేకులు గుర్తులు కలిగిన ఆ ధన్యకరమైన పాదములను ముద్దాడుట మనకెంతటి భాగ్యము!”


“ఈ రోజు నేను లేచినతోడనే మునుపెన్నడూ లేనిరీతిగా యేసుక్రీస్తు నాకు ఎంతోదగ్గరగా వచ్చాడు. పట్టజాలనంత ప్రేమా కనికరములు మరియు మృధువైన పరిశుద్ధతలో తన్ను ప్రత్యక్షపరచుకున్నాడు. “నా ప్రభువైన యేసూ!”అని నా పూర్ణహృదయ ప్రేమతో సున్నితముగా ఆయన్ను పిలువకుండా ఉండలేకపోయాను. ప్రార్థనలో మూడీ గడిపేకొలదీ అతడు యేసుని స్పృశించగలిగిన ఆయన సన్నిధి కొరకైన అత్యధికమైన ఆకలితో నింపబడ్డాడు. అతనికి తండ్రి కుమార పరిశుద్ధాత్మయను త్రియేక దేవునితో, దేవునిలో నిత్యము ఉండుటయను నిత్యజీవపు నిరీక్షణ ఆశ్చర్యకరముగా మహిమోన్నతమైనది. ఈ భూమిమీద దేవునితో గడిపే కొద్దిసమయమే హృదయాంతరంగములను తృప్తిపరచి, ఆత్మను పొంగిపొర్లు నంతగా నింపగలిగిన యెడల, రేపు నిత్యమూ దేవుని పరిపూర్ణతతో నింపబడుట ఇంకెంత అమోఘం!

సమర్పణ, ప్రార్థనలతోకూడిన జీవితమే క్రీస్తు యొక్క శాశ్వతమైన ప్రేమకు సరియైన స్పందనగా మూడీ స్టువర్ట్ భావించాడు. అనేకులు యేసు తమకు ఏదైనా

ఒకటిగా ఉండాలని భావిస్తారు; అయితే కొందరే క్రీస్తు తమకు సర్వస్వంగా ఉండాలని కోరుకొంటారు. అతని పరిచర్య అంతయూ అనేక గంటలప్రార్థన ద్వారా రూపొందింది. ప్రార్థనలో తన ప్రియుని చేత తాకబడుటవల్ల అతడు అతడు తన భార్యయెడల ప్రేమగలిగిన నమ్మకమైన భర్తగా ఉన్నాడు. ప్రార్థన ద్వారా తండ్రియైన దేవుని గూర్చి బాగుగా ఎరుగుటవల్ల అతడు తన పిల్లలయెడల సహనము కలిగిన మృదువైన తండ్రిలా ఉన్నాడు. ప్రార్థనలో అతడు మంచికాపరిని చూచుట ద్వారా తన సంఘమునకు నమ్మకమైన కాపరిగా ఉన్నాడు. క్రీస్తును గూర్చిన జ్ఞానమును ప్రార్థనలో పొందకపోవుటయే మన బలహీనతలకు, అపజయములకు కారణం గదా! యేసుని పరిశుద్ధ సన్నిధి కొరకై మనము దహించునట్టి తృష్ణ కలిగిన యెడల ఎంతమేలు! ఎడతెగక ప్రార్థించుటకు దేవుడు మనకు సహాయం చేయును గాక!

చివరిగా స్టూవర్టు గారి జీవితానుభవంలో ప్రార్థించిన తర్వాత అందుకున్న విజయాల ద్వారా మంచి భర్తగా, మంచి తండ్రిగా మంచి సంఘ కాపరిగా జీవించి విశ్వాస వీరుల జాబితాలో నిలిచాడు.

అతని సంఘస్తుల గుండెల్లో చెరగని ముద్రను పొందిన దైవజనుడు. శోధనలో ప్రవేశింపకకుండునట్లు మెళుకువగా నుండి ప్రార్థించిన గొప్ప ప్రార్థనాత్మగల భక్తుని జీవితం నీలో సంచలనాన్ని కల్గించాలి. అట్టి ధన్యత కల్గు గాక. ఆమెన్.



# 2. ఆంఢ్రూ బోనర్

కాలము : 1839-1842

పరిచర్య : స్కాట్లాండులో సువార్త పరిచర్య

**వాక్యభాగము : విలాప 3:48. "నా జనులకు కలిగిన నాశనమును నేను చూడగా నా కన్నీరు ఏరులై పారుచున్నది" విలాప 3:48**

క్రైస్తవ విశ్వాస జీవితంలో కన్నీటి ప్రార్థనకు ప్రత్యేకత గలదు ప్రార్థన ఒక శక్తి. ఆ శక్తికి తగిన కలలు కనాలి. నమ్మకము కల్గి యుండుట ప్రతి విశ్వాసి కర్తవ్యము. నమ్ముట నీ వలనైతే నమ్ము వానికి సమస్తము సాధ్యమే కదా !

విశ్వాసి దేనికి భయపడడు. విమర్శలనెదుర్కొనగలడు.

మన మనస్సు లక్ష్యము మీద నిలిపితే శరీరము వెంబడించుట సులభము. మట్టిలో పాతేసిన విత్తనం ఎన్నడూ చావాలనుకోదు మట్టి పొరల్ని చీల్చుకుని ఆశతో ఆకాశాన్ని చూస్తుంది. ఉదయం రాదు అనుకుంటే అది నిరాశ. అలానే కాంతి ఉండాలని ఆశిస్తే, అది దురాశ. రాత్రి తర్వాత వెలుగు వస్తుందని కోరితే అదే నిరీక్షణ. ప్రార్థనాత్మ గల గొప్ప విశ్వాసి ఇతరుల శ్రమలు, బాధల పట్ల భారము  కల్గి విజ్ఞాపన చేయు ప్రేమ గల దైవజనుడు.

వాస్తవంగా గొప్పవ్యక్తులు బహుఅరుదుగా తమ గొప్పతనమును గుర్తిస్తారు. ఆంఢ్రూ బోనర్ అటువంటి గొప్పవాడు. అతని డైరీ, విరుగుట మరియు దీనత్వమును గూర్చిన పాఠ్యపుస్తకం. దాదాపుగా ప్రతీపేజీలో తన బలహీనత మరియు క్రీస్తునకు వేరుగా తన అయోగ్యతను గూర్చిన సూక్తులు నిండియుండును. నిజమైన భక్తునికి విరిగిన మనస్సు అను మార్గము నేరుగా కృపాసింహాసనము నొద్దకు నడిపించును. ఈ దైవికసూత్రమునకు ఇతడు అతీతుడేమీ కాదు. అతని కుమార్తెయైన మేజరీ బోనర్, అతని డైరీని ఇలా వర్ణించింది: "అన్నిసమయ ములందును, అన్నిచోట్లయందును ప్రార్థించిన వాని ప్రత్యక్షతలు". ఆంఢ్రూ బోనర్గూర్చి జాన్ జె.ముర్రే ఇలాగు వ్రాసెను: "పరిశుద్ధత మరియు దేవుని చేతిలో సాధనమగుటకు అతడు ఎటువంటి దగ్గరిమార్గములను(షార్ట్కట్ రూట్) నమ్మలేదు. ప్రభువైన యేసుక్రీస్తు కృపలోను, జ్ఞానములోను వర్ధిల్లుటకు కేవలం దేవునితో అనుదిన,అనుక్షణ సహవాసమనే ఒకేఒక

మార్గమును అతడు తెలిసికొన్నాడు". ఆంద్రూ బోనర్ ఇలా వ్రాసాడు: "దేవుని రాజ్యము కొరకై పనిచేయుటలోనే ఎక్కువ సమయము ఖర్చుయిపోతుంది. నిశ్చయముగా దేవుని దాసులు పరిశుద్ధాత్ముని శక్తితో మాట్లాడి, బోధించవలెనన్న వారు తప్పక మరలా తమ్మును తాము నిరంతరప్రార్థనకు అప్పగించుకోవాలి".


1839-40 కాలములో సంభవించిన కిల్సిత్ ఉజ్జీవములో దేవునిచేత వాడబడిన అనేకమంది స్కాట్‌లాండ్ సేవకులలో ఆంద్రూ బోనర్ ఒకరు. ఈ కాలములో దేవుని సన్నిధిచేత నిండిన సేవకులెవరనగా, విలియం సి.బర్న్స్, రాబర్ట్ ముర్రే మెక్‌షైన్, అలెగ్జాండర్ మూడీ స్టువర్ట్ మరియు ఆంద్రూ బోనర్. ఈ సహోదరులందరూ సన్నిహితమిత్రులవలె కలిసుండి, ఎడతెగని ప్రార్థనలో ఒకరినొకరు ప్రోత్సహించు కొనేవారు. కిల్సిత్ ఉజ్జీవము అనంతరం బోనర్ ఇలా అన్నాడు: "నా అనుభవములో నేను తెలుసుకొన్నదేమనగా, బహుగాప్రయాసపడుట చేతకాదుగాని, బహుగా ప్రార్థించుటచేతనే విజయం సాధించగలం". యేసుక్రీస్తుతో రహస్యముగా అతడు అధికసమయం గడుపుటచే, బహిరంగముగా అతడు ఎంతోప్రభావవంతుడిగాఉండగలిగినాడు. అతని దినచర్య పుస్తకములోని విషయాలు దీన్ని ధృవీకరిస్తున్నాయి. 1856 జనవరి 3న ఇలా వ్రాసాడు: "ప్రతీదినము ఈ సమయాన్ని ప్రార్థనకై కేటాయించుటకై, నేను నా పనులన్నీ, అవి ఎంతఅవసరమైనా, ప్రక్కన పెట్టుటకు ప్రయాసపడుచున్నాను. నా ఆత్మను కృపాసింహాసనము మరియు దానిమీద ఆసీనుడైనవాని(దేవుని) నీడలో ఉంచుకొనుటకై ఆశపడుచున్నాను". "నా ప్రసంగాలలో ఆయన సహాయాన్ని ఎప్పటివలే పొందుచున్నప్పటికీ, నేను ప్రార్థనలో మునుపటికంటే తగ్గిపోయానన్న విషయం నన్ను భయాందోళనకు గురిచేస్తుంది". "ఓ నా దేవా, పచ్చికగల చోట్లయందైనను నీవు లేకుండా నన్ను నడువనీయకుము. నేను పరదేశి మరియు యాత్రికునివలె జీవించుటయందు సంతోషించుచున్నాను. మునుపటికంటే అధికముగా ఇప్పుడు రహస్యప్రార్థన మరియు కన్నీటితో ఆత్మల రక్షణయందు దేవుడు మహిమపరచబడుటకై అపేక్షించుచున్నాను".

తన సన్నిహితమిత్రునికి ఉత్తరములో ఇలా వ్రాసాడు: "ఓ సహోదరా, ప్రార్థించు; సాతాను పొంచియున్నప్పటికీ ప్రార్థించు; గంటలు తరబడి ప్రార్థించుము; స్నేహితులను విసర్జించియైనా ప్రార్థించుము; ఉపవాసముండి, అల్పాహారము, భోజనము మరియు నిద్రను సహితం విడనాడి ప్రార్థించుము. మనము ప్రార్థనగూర్చి మాట్లాడుటకంటే ప్రార్థించుట ఎంతోశ్రేష్టం! ప్రభువు సమీపముననున్నాడు; ఆయన కన్యకలు నిద్రించు సమయాన నిశ్శబ్దముగా వస్తాడు". ఆంద్రూ బోనర్ ఉజ్జీవ కాలములో

జీవించినప్పటికీ అతడు ఇంకనూ అధికమైన ఉజ్జీవపు శక్తికై ఎల్లప్పుడూ ప్రార్థించేవాడు. దీన్నిగూర్చి అతని డైరీకూడా సాక్ష్యమిస్తున్నది: 21 బుధవారము – “ఈ దినమంతయూ ప్రార్ధన, ఆరాధన మరియు పశ్చాత్తాపములో గడుపుటకు వీలు కల్పించబడింది. మా సంఘము నిమిత్తమై లోతైన దీనత్వములోనికి మరియు మా ప్రజలపై పరిశుద్ధాత్ముని కుమ్మరింపు కొరకైన ప్రార్ధనలోకి నడిపించబడ్డాను. నేను అనేక వాగ్ధానాలను ప్రభువు ఎదుట ఎత్తిపట్టి, నా హృదయము నిండా సంతోషముతోకూడిన నిరీక్షణతో ప్రార్థించాను. సామ్యూల్ రూథర్‌ఫోర్డ్ వ్రాసినది వాస్తవమేనని కనుగొన్నాను–“కన్నీటితో తడుపబడిన మంచము, ప్రార్థించుటచే ఎండిన గొంతుక, దేశముయొక్క పాపముల విషయమై కన్నీటిఊటయైన కన్నులు మన మధ్య బహు అరుదైపోయినవి”.

ఆంధ్రూ బోనర్ యేసుక్రీస్తుతో చాలాసన్నిహిత సహవాసము కలిగినవాడు. అందుచేత అతడు యేసు చూచినట్లుగా చూచుటవలన అతడు యేసువలె శ్రద్దతో, కన్నీటితో ప్రార్థించాడు. దీనికి పూర్తి భిన్నంగా మన కన్నులు ఎండియున్నవి ఎందుకనగా, మనము మన చుట్టున్న అవసరతలను చూడలేని అంధులమయ్యాము. తాత్కాలికమైన వాటిచే గ్రుడ్డివారగుటచేత మనము ఎప్పటికీ పరలోక పరిశుద్ధత మరియు నరక యాతనను గూర్చిన నిత్యత్వపు వాస్తవికతను చూడలేకున్నాము. ‘ప్రభువా, అంధత్వపు కన్నులు చూచునట్టి మరియు కఠిన హృదయములు విరుగునట్టి ప్రార్ధనాగదికి మమ్మును తిరిగిచేర్చుము. ప్రభువా, దయుంచి మమ్మును విరిగిన స్థితికి నడిపించుము’.

చివరిగా బోనర్ గారి అనుభవంలో ప్రార్ధనానుభవాల్ని డైరీలో వ్రాయు అలవాటును ప్రతి విశ్వాసి అనుకరించినచో ఆత్మీయ మేలు పొందవచ్చు. కన్నీటిలో విత్తువారు సంతోషంతో పంట కోయగలరని అనుభవం నేర్పించారు. యేసు వంటి కన్నులు మనస్సు అందరికీ కావాలని కోరి ప్రార్థించేవాడు అట్టి ప్రార్థనాత్మతో విశ్వాస జీవితము జీవించుట ఆశించగలమా ?



# 3. ఆండ్రూ ముర్రే

కాలము : 1828-1917

పరిచర్య : డచ్‌లో ఉజ్జీవం తెచ్చిన దైవజనుడు

**వాక్యభాగము : 1 సమూయేలు 1:9-19. " నా ఆత్మను యెహోవా సన్నిధదిని కుమ్మరించుచున్నారు "**

ప్రతి క్రైస్తవునికి రక్షణ ఆరంభమే గాని ముగింపుకాదు. నేడు ప్రసంగాలు వినిపిస్తున్నాయి గానీ కనిపించుటలేదు. ఈ లోకంలో నిబ్బరంగా నిలబడాలంటే దైవసన్నిధిలో మోకరించాలి. విజ్ఞాపన ప్రార్థన విలువ తెలిసిన వాడు ప్రపంచంలో ప్రతి అక్కరతీరాలంటే విజ్ఞాపన అవసరమన్నాడు. దేవుని పిలుపును, వాగ్దానాలను క్రైస్తవ సంఘ బాధ్యతలను గుర్తుకు తెచ్చు ప్రేరణ శక్తి విజ్ఞాపనా ప్రార్థన అదే ప్రజానికానికి రక్షణ కల్గించే నిరీక్షణ.

మోకాళ్ళపై ఎక్కువ కాలము గడిపిన దైవజనుడే ఆండ్రూ ముర్రేగారు. గువ్వలు పావురాలు నోరు విప్పకుండా మూల్గినట్లు పాడతాయి. జీవితమంతా ప్రార్తనా మూల్గులతో గడిపి గొప్ప ఉజ్జీవనాన్ని రేకెత్తించి ప్రపంచం గుర్తించే భక్తి జీవితాన్ని గడిపిన ఆండ్రూ ముర్రేగారి జీవితం స్మరించుట ధ్యానించుట నేటి తరానికి ఆశీర్వాదకరం డేవిడ్ లివింగ్‌స్టన్ రాబర్ట్ మొఫాటో వంటి దైవజనుల ప్రభావము వారి విజయ జీవితానికి పునాది గనుక వీరి జీవితం మన తరానికి స్ఫూర్తి కాగలదు.

క్రీస్తునొద్దకు వచ్చిన క్రొత్తలో నాకు ఆండ్రూ ముర్రేచే రచించబడిన, "ప్రార్ధనా జీవితము" మరియు "దేవుని కొరకై కనిపెట్టుట"యను రెండు పుస్తకములు ఇవ్వబడినవి. వాటిలోని ప్రతీనూతన అధ్యాయముతో పాటు ప్రార్ధనను గూర్చిన నూతన అనుభవములు నేను పొందాను. యౌవ్వన విశ్వాసిగా, నా వ్యక్తిగత ప్రార్ధనా జీవితమునకు స్థిరమైన పునాది వేసికొనుటలో ఈ రచనలు నాకెంతో తోడ్పడినవి. ఎలుకలు కొరికి, మూలలు చిరిగి,పాతగిల్లిన ఆ పుస్తకాలలో చెప్పబడిన సూత్రములు నా ప్రార్ధనా జీవితము మరియు పరిచర్యపై ఇప్పటికీ ప్రభావము చూపుచూనే ఉన్నవి. ఇప్పటికి 20 సంవత్సరాలు గడచినా, ఆండ్రూ ముర్రే రచించిన దానియొక్క లోతు ఇప్పుడిప్పుడే నిజముగా గ్రహించగలుగుచున్నట్లు అనిపిస్తుంది. ప్రార్ధన గూర్చిన అనేక పుస్తకములు నిన్ను ఒక ప్రార్ధనా క్రమానికి నడిపిస్తాయి, అయితే ముర్రే రచనలు మాత్రం ప్రార్ధనాలకించు వ్యక్తియైన యేసుక్రీస్తు వైపునకు నడిపిస్తాయి.

ఆంద్రూ ముర్రే 1828 మే 9న దక్షిణ ఆఫ్రికాలోని గ్రాఫ్ రేనెట్‌లోని డచ్ కుటుంబములో జన్మించెను. ఇక్కడ స్థిరపడిన డచ్ జాతీయుల మధ్య అతని తండ్రి రెవ. ఆంద్రూ ముర్రే సీనియర్ సేవచేయుచుండెను. ముర్రే గృహము ఎప్పుడూ ఉత్సాహగానములతో, ప్రార్థన, స్తుతి ఆరాధనలతో ఎంతోప్రభావవంతమైన, ఆసక్తికర స్థలముగా నుండినది. ప్రతిశుక్రవార సాయంకాలములందు ఆంద్రూ ముర్రే యొక్క తండ్రి వారి కుటుంబమంతటిని సమావేశపరచి, కదిలించునట్టి గతకాలములో జరిగిన ఉజ్జీవములను గూర్చి చదివి,వినిపించేవాడు. ఆ తదుపరి ఆయన తన ధ్యానములో నిమగ్నమై, ప్రార్థనలో తన హృదయాన్ని కుమ్మరించి, దక్షిణ ఆఫ్రికాలో ఉజ్జీవం రావలెనని కోరేవాడు. 1822 నుండి ఇది అతని వాడుకగానుండెను. యౌవ్వనుడైన ముర్రే ఇట్టి అనుభవముల ద్వారా మేలుపొందెను. డేవిడ్ లివింగ్‌స్టన్ మరియు రాబర్ట్ మొఫాట్ వంటి గొప్పదైవజనులు తీరమునకు పోవునప్పుడెల్లా వారి యింటిని దర్శించి, వెళ్ళేవారు.

1838లో, 10 ఏండ్లవయస్సులో, ఆంద్రూ తన సోదరుడైన జాన్‌తో కలిసి విద్యాభ్యాసము నిమిత్తమై స్కాట్‌లాండ్ వెళ్ళెను. అక్కడ వారి అంకుల్ రెవ. జాన్ ముర్రే వద్దనుండిరి. 1840 శీతాకాలములో వారి అంకుల్ వారికి విలియం సి. బర్న్స్ యొక్క ఉజ్జీవ పరిచర్యను పరిచయం చేసెను. ఈ ప్రఖ్యాత స్కాటిష్‌ఉజ్జీవకర్త యౌవ్వనుడైన ముర్రేపై లోతైన, చెరగని ముద్రవేసాడు. అబెర్డీన్‌లో ఉజ్జీవ కూటములకు వెళ్ళుచుండగా, బర్న్స్ తన బైబిల్ మరియు పైవస్త్రమును మోయుమని ఆహ్వానించినప్పుడు, 12ఏండ్ల ముర్రే నివ్వెరపోయుంటాడు. అనేక సంవత్సరముల తరువాత తన జీవితముపై బర్న్స్ యొక్క దైవిక ప్రభావమును ప్రత్యక్షంగా గ్రహించియుంటాడు. అతని నమ్మకత్వము, ఆసక్తిగల ప్రార్థన, పొడిచే ప్రసంగము అన్నీ ఆంద్రూ ముర్రే యొక్క వ్యక్తిగత పరిచర్య మరియు పిలుపును గ్రహించుటలో సాయపడినవి. ఒక తరము యొక్క ఆత్మతో నిండిన పరిచర్యా ప్రభావము తదుపరి తరపు పంట యొక్క విత్తనములను తడుపును.

1844లో మారిషల్ కాలేజి నుండి పట్టభద్రులైన పిదప, ఇద్దరు సహోదరులు హొల్లాండ్‌లోని ఉట్రెక్ట్‌కు డచ్ భాష మరియు వేదాంత విద్యాభ్యాసం నిమిత్తమై వెళ్ళారు. ఆ కాలములో నెదర్లాండ్స్‌లో భక్తి జీవితము అణగారిపోయింది మరియు తాత్వికతెలివితేటలు అనేక సంఘములు మరియు వేదపాఠశాలలను బలహీనపర్చినది. ఆక్స్‌ఫోర్డ్‌నొద్ద వెస్లీ సోదరులు హోలీ క్లబ్‌లో చేరినట్లుగానే, జాన్ మరియు ఆంద్రూ సోదరులుకూడా వారి కాలేజీలోని 'సెఖౌర్ డబార్'(వాక్యమును జ్ఞాపకముంచుకో) అనే ఆసక్తికర సమాజములో చేరారు. ఇచ్చట వారు తమలాంటి మనస్సుగలవారిని, చక్కటి

సహవాసాన్ని, నిజమైన మిషనరీ తపనగలవారిని కనుగొన్నారు. వారి సెలవు దినాలలో జర్మనీ దేశమును దర్శించినప్పుడు, అక్కడ పాస్టర్ బ్లమ్‌హార్ట్‌ను కలిసే అవకాశము లభించింది. ఈ విశిష్టమైన వ్యక్తి జర్మనీలోని రెనిష్ ప్రాంతములో ఉజ్జీవమునకు సాధనముగా పనిచేసినవాడు. ఈ ఉజ్జీవములో ప్రార్ధనద్వారా అనేకులు పాపమునుండి విడుదల మరియు రోగములకు స్వస్థత పొందారు. ఆండ్రూ తన కాలములోనే దేవుని శక్తిద్వారా జరుగుచున్న మహాకార్యములను ప్రత్యక్షంగా చూచాడు.

హేగ్‌లో ఆండ్రూ యొక్క 20వ పుట్టినరోజున ఈ ఇరువురు సహోదరులు అభిషేకించబడిన పిమ్మట, దక్షిణ ఆఫ్రికాలో వారు పని ప్రారంభించుటకై వెళ్ళారు. ఆఫ్రికాలో అడుగుపెట్టినప్పుడు ఆండ్రూ తనవయస్సుకంటే చిన్నపిల్లవానివలే నగుపడినాడు. ఒక వృద్ధ డచ్‌రైతు 'వారెందుకు పసిబాబును మాకు ప్రసంగించుటకై ఇచ్చినారు?'అని ప్రశ్నించాడుకూడా. అయినప్పటికీ ముర్రే యొక్క ఆసక్తి మరియు సహనానికి అవధులులేవు. కొన్నిపర్యాయములు గుర్రము మీద వెళ్ళి, వారములు తరబడి బోయర్స్(డచ్ మాట్లాడే దక్షిణాఫ్రికా రైతులు) మధ్య సువార్త ప్రకటించేవాడు. ఈ "బాల బోధకుని" మాటలు వినేందుకై ఈ ఆత్మీయ ఆకలిగల రైతులు వందలమైళ్ళు నుండి వచ్చేవారు. తాత్కాలికమైన మందిరము జమ్ముతో కట్టబడి, త్వరితముగా ప్రతిష్టింపబడి, చుట్టూ వందలకొద్ది డచ్ వ్యవసాయ బండ్లచేత నిండిపోయేది. ఈ ప్రాధమిక పరిచర్యా కాలములోనే యౌవ్వనుడైన ముర్రే, అతని పుస్తకాలలో కనిపించే అగ్ని మరియు ఆసక్తి తన మాటలలో వెల్లడించేవాడు.

1860లో వార్సెస్టర్‌లోని చర్చికి కాపరిగా ఉండుటకై ఆండ్రూ ముర్రే పిలువబడెను. అతడు అక్కడికి వచ్చే సమయములోనే అక్కడ 374మంది దక్షిణాఫ్రికా సేవకులతో కూడిన ఉజ్జీవము మరియు మిషన్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయబడినది. ఆత్మీయ ఉజ్జీవమును బలపరచుటకు మరియు దక్షిణాఫ్రికాలోని డచ్ సంఘాలలో పనిచేయుటకై అవసరమైన క్రొత్తపనివారలను, మిషనరీలను చేర్చుకొనుటకై ఈ సదస్సు ఏర్పాటుచేయబడినది. కాన్ఫరెన్స్ ప్రారంభములో ఆమెరికా మరియు బ్రిటన్ దేశాలలో కలిగిన ఉజ్జీవములను గూర్చి తెలుపబడినది. హాజరైన సేవకులు తమ దక్షిణాఫ్రికాలో కూడా అటువంటి దైవిక కదలిక కలుగవలెనని ప్రార్ధించుటకై తీవ్రముగా పురికొల్పబడినారు. డా॥రాబర్ట్‌సన్ ఉజ్జీవము యొక్క ఆవశ్యకతను గూర్చి బోధించారు. ఆండ్రూ ముర్రే సీనియర్ కూడా ప్రసంగించవల్సియున్నది; అయితే ఆయన హృదయము బ్రద్దలై, కన్నీటిపర్యంతమగుటచేత ప్రసంగించలేకపోయెను. హాజరైన దైవసేవకులందరిలో నూతననిరీక్షణ మరియు ప్రార్ధన రగులుకొల్పుటలో ఈ సదస్సు విజయవంతమైనది.

కాన్ఫరెన్స్ తరువాత అనతికాలములోనే, ఓ ఆదివారం సాయంసమయాన యౌవ్వనస్థుల కొరకైన ఓ ప్రత్యేక కూడిక ఏర్పాటు చేయబడినది. ఈ కూటములోనే ఊహించనిరీతిలో ఉజ్జీవపు ఆత్మ కుమ్మరించబడినది. ముర్రే యొక్క సహచరుడైన జె.సి.డీవ్రైస్ ఇలా వివరించాడు: "ఓ ఆదివార సాయంకాలమున, ఒకచిన్నహాలులో దాదాపు 60మంది యౌవ్వనులు కూడుకొన్నారు. నేను కూటమును నడిపిస్తున్నాను. ఓ పాటతో ప్రారంభించి, దేవుని వాక్యము నుండి ఒక పాఠము చెప్పిన అనంతరం ప్రార్థించాను. తరువాత ముగ్గురు, నలుగురు వాడుకచొప్పున ఒక పల్లవి ఎత్తి, తరువాత ప్రార్థించారు. అప్పుడు దగ్గరలోని ఒకరైతు దగ్గర పనిచేసే 15 ఏండ్ల వయసున్న ఒక నల్లజాతిపాప నిలబడి, తాను పల్లవి ఎత్తి ప్రార్థించవచ్చా, అని అడిగింది. సభలోని వారు ఏమనుకుంటారో అని ఆలోచించిన పిదవ, 'అవును'(ఎస్) అని సమాధానమిచ్చాను. ఆమె పల్లవి పాడి, ప్రార్థింపనారంభించింది. ఆమె ప్రార్థించుచుండగా, ఆ స్వరము ఎక్కడో దూరము నుండి మెల్లమెల్లగా దగ్గరకు వచ్చుచున్నట్లుగా మాకు వినబడినది. చివరికి హాలుఅంతా ఊగిపోవునంత శబ్దము కలుగగా, అందరూ ప్రార్థించుచుండిరి. అప్పుడు ఆ శబ్ధములు చెవుడు కలిగించునంత గంభీరముగా ఉండినవి. నేను వివరించలేనట్టి ఒక బలమైన భావన నాలో కలిగింది..."

ఈ కూటము జరుగుచుండగా, ముర్రే మందిరములోని మరోభాగములో ప్రసంగించుచుండెను. ఈ సంఘటనలు జరుగుచుండగా, అతడు అక్కడ లేడు. అతడు నడిపించిన కూటము ముగిసిన పిమ్మట, ఒక సంఘపెద్ద ఈ ప్రార్థనా గది బయట వెళ్ళుచూ, అక్కడి శబ్దములు విని, తొంగి చూచి, ముర్రేను తోడుకొని వచ్చుటకై పరుగెత్తికెళ్ళెను. ముర్రే యొక్క ఆశ్చర్యకర ప్రతిస్పందనను జె.సి.డీవ్రైస్ ఇలా వివరించెను: "ముర్రే వేదికనొద్దకు వచ్చి, మోకరించియున్న నన్ను ముట్టి, లేపి, ఏమి జరిగినదని అడిగెను. జరిగినదంతా నేను అతనికి వివరించాను. అప్పుడు అతడు క్రిందికి నడిచివెళ్ళి, తన స్వరమంతటితో గట్టిగా,"ప్రజలారా, నిశ్శబ్ధంగా ఉండండి!". అయినప్పటికీ ప్రార్థన కొనసాగింది. ఈలోగా నేను మరలా మోకరించాను; ప్రభువు మమ్ములను ఆశీర్వదించుటకై వేంచేయునప్పుడు, నేను నా పాదములపై గాక నా మోకాళ్ళపై నుండవలెనని నేను తలంచితిని. ముర్రే మరలా గట్టిగా, "ప్రజలారా, నేను దేవుని నుండి పంపబడిన మీ సేవకుడను! నిశ్శబ్ధంగా ఉండండి". అయినప్పటికీ ఆ శబ్దములు(ప్రార్ధన) ఆగలేదు. ఎవ్వరూ ఆ స్వరము వినకుండా, దేవుని కరుణ మరియు క్షమ కొరకై వేడుకొంటూ ప్రార్థించుట కొనసాగించారు. ముర్రే మరలా నా యొద్దకు వచ్చి, ఓ పల్లవి(పాట) ఎత్తమని చెప్పగా నేను అలాగు చేసితిని. అయితే ఆ రోదనలు

ఆగక, సమూహము ప్రార్థనలో కొనసాగినది. ముర్రే ఆ స్థలము విడిచివెళ్ళుచూ, "దేవుడు క్రమానికి కర్త, అయితే ఇక్కడ అంతా గందరగోళం అలుముకొన్నది"అని అన్నాడు.

అప్పటినుండి ప్రతిసాయంకాలమున ప్రార్థనాకూడికలు ఏర్పాటుచేయబడినవి. ఈ కూడికలన్నిటిలో ఒకే విధమైన క్రమము కొనసాగినది. ప్రారంభమున అక్కడ గొప్పనిశ్శబ్దము ఉండినది; అక్కడ ఎవ్వరూ ఉద్రేకములు రేపే ప్రయత్నము చేయలేదు; అయితే రెండవ లేక మూడవ వ్యక్తి ప్రార్థన చేయుట ఆరంభించగానే, సమూహమంతయూ ప్రార్థనలో గొళ్ళుమని ఏడ్చుట ప్రారంభించెదరు. ఆ కాలములోని డచ్ సంఘములలో ఇటువంటి పద్ధతి ముందెన్నడూ లేదు; లేక ఈలాగు చేయుటను ఎవ్వరూ వారికి నేర్పలేదుకూడా. కొన్నిపర్యాయములు ప్రజలు వేకువజామున మూడింటివరకూ ప్రార్థనలో కొనసాగేవారు; అప్పటికి కూడా తృప్తిచెందక ఇంకా కొనసాగవలెనని కోరేవారు. ప్రజలు తమ గృహములకు రాత్రికాలములో వీధులలో పాటలుపాడుచూ, సంతోషముగా తిరిగి వెళ్ళేవారు. సమూహము పెరుగుటచేత సమీపములోని స్కూలు భవంతిలోనికి కూడిక మార్చబడింది. అనతికాలములోనే ఈ భవంతికూడా దేవుని కొరకైన ఆకలిగల ప్రజలను నింపుటకు సరిపడలేదు. "ఒక సంవత్సరం క్రితం ప్రార్థనాకూటములు తెలియని ఆ ప్రాంతములో, ఇప్పుడు ప్రజలు గంట ముందుగా ఇంత త్వరగా ప్రార్థన ముగించారేమిటి? అని ఫిర్యాదు చేయుట ప్రారంభించారు. వారపు కూటములు మాత్రమేగాక ప్రతిదినము మరియు దినమునకు ముమ్మారు, చిన్నపిల్లలు సహితం ప్రార్థించుట ప్రారంభించారు". ఆ పల్లెప్రాంతములన్నిటిని ఈ ఉజ్జీవము కదిలించినది. యౌవ్వనులు, వృద్ధులు, ధనికులు, బీదలు, నల్లజాతీయులు, తెల్లజాతీయులు అందరూ ఉజ్జీవముచేత సమానముగా ప్రభావితులైనారు. ఆశ్చర్యకరమైన విషయమేమనగా, పట్టణాలు, పల్లెల్లోనే గాక, అరణ్యప్రాంతాలు మరియు బయటిప్రపంచముతో సంబంధములేని ప్రాంతాలు మరియు పొలాలలోని ప్రజలు సహితం తామెరుగని ఉద్రేకము మరియు శక్తిచేత ప్రభావితులైనారు. ప్రజలు తరచుగా తీవ్రమైన పశ్చాత్తాపముచేత ఒప్పించబడేవారు. బలిష్టులు సహితం ఏడ్చేవారు; మరికొందరు నేలమీద పడి, స్పృహకోల్పోయి, కూటము వెలుపలికి కొనిపోబడేవారు.

ఈ సంఘటనలు దేవుని నుండి కలిగినవిగా ముర్రే అంగీకరించుట కష్టమైనది. దాన్ని గూర్చి జె.సి.డ్రైవ్స్ ఇలా వ్రాసాడు: "మొదటి శనివార సాయంకాలమున జరిగిన కూటమును ముర్రే నడిపించెను. ఒక లేఖనభాగమును చదివి, కొన్ని తలంపులను పంచుకొన్న పిమ్మట ప్రార్థించి, ఇతరులు ప్రార్థించుటకు అవకాశమిచ్చాడు. ఇతరులు ప్రార్థించుచుండగా, మరలా మేము అదేస్వరములు మొదట దూరమునుండి,

మెల్లగాదగ్గరకూడా వినిపించసాగాయి. ఆ సాయంకాలమున ఓ అజ్ఞాతవ్యక్తి ప్రారంభమునుండి గుమ్మమునొద్ద నిలబడి, జరుగుచున్నదంతా గమనించుచున్నాడు. అప్పుడు ముర్రే వేదిక దిగివచ్చి, అటుఇటూ తిరిగి, వారిని నిశ్శబ్దపరుచుటకు ప్రయత్నించాడు. అప్పుడు ఆ అజ్ఞాతవ్యక్తి అతనివద్దకు వచ్చి, “ఈ సమూహామునకు నీవు సేవకుడవు అనుకుంటాను. ఇక్కడ పరిశుద్ధాత్మ పనిచేయుచున్నది  కావున నీవు చేయబోవుదాని విషయమై జాగ్రత్త. నేనిప్పుడే అమెరికా నుండి వచ్చితిని, అక్కడ కూడా నేను ఇదే జరుగుట చూచితిని”.

ఈ భీకరకేకలతో కూడిన ఉద్రేకపూరిత ప్రార్థనలకు ముర్రే అభ్యంతరపడి, వాటిని ఆపవలెనని వృథాగా ప్రయత్నించెను. అయితే, ఈ సంఘటన అనంతరం అతడు పరిశుద్ధాత్మ శక్తిని మానవశక్తితో అదుపుచేయుటను ఆపివేసాడు. ఆ గంభీరప్రార్థనలు దేవుని కార్యముగా అతడు అంగీకరించాడు. అతని తండ్రియైన సీనియర్ ముర్రేకూడా “ఇట్టి పరిశుద్ధాత్ముని కార్యమును గాంచువరకు జీవించుటకు కృపచూపిన దేవున్ని స్తుతించుచున్నాను”అని వాటిని యధార్థమైన దేవుని కదలికగా గుర్తించాడు. ముర్రేకు మొదట్లోనుండిన వ్యతిరేకత అతని వ్యక్తిగత అనుభవము మరియు ఆత్మీయ క్రమశిక్షణా జీవితమువలన కలిగినది. అతడు ఉజ్జీవము కొరకై అత్యాశక్తితో ప్రార్థించినప్పటికీ, ఉజ్జీవమును గూర్చిన నివేదికలు చదివినప్పటికీ, ఉజ్జీవపు సంఘటనలు కొంతమేర స్వయముగా చూచినప్పటికీ, తన సంఘములోని ఉజ్జీవము యొక్క అసాధారణ స్వభావము పట్ల తన వైఖరిని అతడు ప్రారంభములో గ్రహించలేకపోయాడు.

సరియైన సంఘక్రమము మరియు పరిశుద్ధాత్ముని క్రమమును గూర్చి అతనికుండిన అభిప్రాయములు భిన్నమైనవి. మన స్వాభిప్రాయములు కొన్నిసార్లు పరీక్షించుకొననిచో, మనలను అయోమయము, విరక్తి మరియు కఠిన విమర్శలోనికి నడిపించును. యెరూషలేములోని జనసమూహము పెంతెకొస్తునాడు జరిగిన అద్భుతమును చూచుటకై పరుగెత్తినప్పుడు, వారిలో అనేకులు “కలవరపడిరి” (అయోమయంలో పడిరి) అని అపోస్తలులకార్యములు. 2:6 చెబుతుంది. ఈ అయోమయ భావనలచేత కొందరు అభ్యంతరపడి, పరిశుద్ధాత్ముని కార్యమును బహిరంగముగా హేళనచేయనారంభించారు (అపో.. 2:6-13). ఈ నూతనఉజ్జీవ అనుభవములు తన స్వాభాప్రాయముల ప్రకారము అర్థంకానిదాన్ని గూర్చి తీర్పుతీర్చకూడదని ముర్రేకు నేర్పినవి. మనము కూడా అనేకసార్లు మనకు అర్థంకాని(క్రొత్తగానుండే) సంఘటనల విషయములో అయోమయం మరియు విరక్తికి గురిఅవుతాము. ఒక క్రొత్తపట్టణము

లేక దేశములో మనగలుగుటకు మనము తప్పకుండా కొంత అయోమయము మరియు కొంత ఆతృతతోకూడిన భావనలతో పెనుగులాడియుందుము. మన అయోమయమునకు కారణం సరియైన క్రమము లేకపోవుట కాదుగాని మనము దానికి క్రొత్తగానుండుటయే.

దేవుడు అక్రమము మరియు గందరగోళమునకు కర్తయని అపో.కా. 2:6 చెప్పుటలేదు. అంతేగాక, మనము సహజముగా భావించే క్రమము కొన్నిపర్యాయములు పరలోకము నుండి భువికి దిగివచ్చిన దైవిక క్రమానికి విరుద్ధమైనదిగా కూడా ఉండవచ్చునని మనకు గుర్తుచేస్తుంది. మనము క్రొత్త అనుభవములను ఎదుర్కొన్నప్పుడు, కేవలం అవి మనకు క్రొత్తగా ఉన్నవన్న కారణంచేత వాటిని తృణీకరించుట సమంజసం కాదు. కేవలం గర్వాంధహృదయమే తనకు అర్ధంకాని వాటిని ఖండించుటకు దుడుకుగా ప్రయత్నిస్తుంది. మన వ్యక్తిగత ఇష్టాయిష్టాలు మరియు పద్దతులను బట్టి కాక, ప్రతివిషయాన్ని లేఖనాలననుసరించి పరీక్షించాలి. అప్పుడు, కేవలం అప్పుడుమాత్రమే మనము రాబోవుదినాలలో మేలైనదానిని చేపట్టగలము (1థెస్స. 5:21).

ఈ ఉజ్జీవములో అతడు నేర్చుకున్న పాఠములు, కెస్విక్ ఉద్యమములో కీలకపాత్ర పోషించుటకై ఆండ్రూ మర్రేను సిద్ధపరచినవి. 1882లో మొదటిసారిగా అతడు కెస్విక్ కన్వెన్షన్‌లో పాల్గొన్నాడు. 1895లో అతడు కెస్విక్ మరియు నార్త్‌ఫీల్డ్ కన్వెన్షన్స్‌లో బోధించుటకై కోరబడినాడు. అక్కడ అతడు సాధరంగా స్వీకరించబడ్డాడు; తదుపరి అతడు ఈ కెస్విక్ ఉద్యమాన్ని దక్షిణాఫ్రికాకు తీసుకొనివచ్చాడు. కెస్విక్ కన్వెన్షన్ అనునది ఉజ్జీవము యొక్క పరోక్ష ఫలితం. ఈ ఉజ్జీవము దాదాపు 4ఖండాలను తాకింది మరియు నూతనపరచబడిన విశ్వాసమును, ఆత్మనింపుదల కలిగిన వ్యక్తిగత పరిశుద్ధ జీవితమును గూర్చిన దర్శనమును అనేకులలో నింపినది. ఈ విడుదల కలిగించే సందేశమే ఆండ్రూ ముర్రే యొక్క పరిచర్యగా మారిపోయింది. కెస్విక్ కన్వెన్షన్ మరియు యూరపులోని పరిశుద్ధ ఉద్యమముల కలయిక అత్యధికమైన అగ్ని, శక్తిని ఉత్పాదన చేయుటచేత "మూడవ మహామేల్కొల్పు"గా అది ప్రసిద్ధిచెందింది. ఈ గొప్ప ఉజ్జీవము యొక్క ఫలితాన్ని భద్రపరచుటకు మించి, కెస్విక్ కన్వెన్షన్ పనిచేసినది. క్రీస్తునందు విశ్వాసమూలమైన వ్యక్తిగత పరిశుద్ధత గూర్చిన పిలుపుతో, ఈ కెస్విక్ ఉద్యమము నవతరమును దేవుని తదుపరి కదలిక కొరకై సిద్ధపరచింది.

ఈ సభలో పాల్గొనేవారు పరిశుద్ధత, ఐక్యత మరియు ప్రార్ధనలతో కూడిన జీవనవిధానమును అవలంబించుటకై ఎంతోబలంగా ప్రోత్సహింపబడిరి. 1902లో జరిగిన కెస్విక్ కన్వెన్షన్‌లో 5వేలమంది క్రైస్తవులు ప్రపంచవ్యాప్తమైన ఆత్మకుమ్మరింపు

కొరకై తమ ఇండ్లలో ప్రార్ధనాగుంపులు ఏర్పర్చుటకై తీర్మానించుకొనిరి. 1904లో కలిగిన వెల్ష్ ఉజ్జీవము నిస్సందేహంగా ఈ కెస్విక్ ప్రార్ధనా బృందముల ఫలితమే! ఆర్.బి.జోన్స్, జెస్సీ పెన్ లెవిస్ మరియు ఎఫ్.బి.మెయర్ మొదలైనవారందరూ ఈ కెస్విక్ కన్వెన్షన్‌ను వెల్ష్ ఉజ్జీవము యొక్క రహస్య ఊటగా భావించారు. ఆండ్రూ ముర్రే వంటి భక్తుల బోధనలతో జె.ఎల్డర్ కమ్మింగ్, ఇవాన్ హాప్కిన్స్, ఎఫ్.బి.మెయర్ మరి అనేకమంది క్రైస్తవపనివారలు మరియు మిషనరీలు నూతన సహస్రాబ్ధిలో విశ్వవ్యాప్త ఆత్మలపంటను కోయుటకై పరిశుద్ధపరచబడి, శక్తివంతులుగా తీర్చిదిద్దబడినారు. జేమ్స్ హడ్సన్ టేలర్, ఎ.టి.పైర్సన్, శామ్యూల్ జ్వెమర్ మరి అనేకమిషనరీ ఉత్ప్రేరకులు ఈ కెస్విక్ కన్వెన్షన్ శ్రేష్టమైన మిషనరీలను వేటాడే అత్యుత్తమరంగస్థలంగా భావించారు. ఇక్కడ కూడా ఒక తరములోని ఆత్మ నింపుదలతో కూడిన పరిచర్య తదుపరి తరపు పంట యొక్క విత్తనాలను తడిపినట్లుగా చూడగలము.

1917 జనవరి 18నాడు ఆండ్రూ ముర్రే మహిమలో ప్రవేశించాడు. భువిపై జీవించినంతకాలం అతడు ప్రార్ధిస్తూ, అనేకులను ప్రార్ధించునట్లుగా పురికొల్పినాడు. ఆండ్రూ ముర్రే కంటే ఎక్కువగా ఆత్మనింపుదలను గూర్చి మరెవరూ ఇతరులనేకులను ప్రభావితము చేయలేదేమో. నిర్వివాదముగా ప్రార్ధన మరియు లోతైన ఆత్మీయ జీవితమును గూర్చి దాదాపు 240 పుస్తకాలు 1858 మరియు 1917 మధ్యకాలములో రచించిన సంఘము యొక్క శక్తివంతమైన రచయిత అతడు. వీటిలో అనేకపుస్తకములు దాదాపు 15 భాషలలోనికి తర్జుమా చేయబడెను. “క్రీస్తు యొక్క ఆత్మ”అను అతని పుస్తకమును క్రిస్టియన్ లిటరేచర్ సొసైటి చైనీస్‌లోనికి అనువదించిన తోడనే, చైనాలో గొప్ప ఉజ్జీవము పెల్లుబికింది. ఈ రోజుకీ అతని పుస్తకాలు ప్రార్ధన మరియు ఆత్మనింపుదల కొరకై ఆకలిగొన్న అనేక క్రైస్తవుల జీవితాలను రూపుదిద్దుచున్నవి.

నిస్సందేహంగా ఆండ్రూ ముర్రే అరుదైన తలాంతులు మరియు లోతైన ఆత్మీయగ్రహింపు గలవ్యక్తి అయినప్పటికీ అతడు యధార్ధమైన ఉజ్జీవము దాదాపుగా ఆర్పుటకు యత్నించాడు. 30 సంవత్సరాలుగా ఉజ్జీవము కొరకై నమ్మకముగా ప్రార్ధించిన తండ్రిగల కుటుంబములో అతడు పెంచబడినాడు. అయిననూ, ఎంతోకాలంగా చేసిన తండ్రిప్రార్ధనలకు వచ్చిన సమాధానమును అతడు మూర్ఖముగా వ్యతిరేకించాడు. బాల్యములో అతడు విలియం సి.బర్న్స్ యొక్క ఉజ్జీవ పరిచర్యలో ఆనందించాడు మరియు జర్మనీలో ఉన్నప్పుడు పాస్టర్ బ్లమ్‌హార్ట్ యొక్క అద్భుత పరిచర్యను ప్రత్యక్షంగా వీక్షించాడు. ఐనా, తన స్వంతసంఘములో కలిగిన ఉజ్జీవ ప్రకంపనలను వ్యక్తిగతముగా ఎదుర్కొన్నప్పుడు, అతడు వాటిని వ్యతిరేకించాడు. ఆండ్రూ ముర్రేవంటి ప్రతిభావంతుడైన

సేవకుడే ఉజ్జీవము యొక్క ఆత్మను గుర్తించలేకపోయినప్పుడు, ఉజ్జీవము కొరకై సిద్ధపడుచున్న మనము, ఇంకెంతగా దాన్ని అపార్థం చేసుకుంటామో కదా! దేవుని యొక్క తదుపరి కదలిక కొరకై మనము సిద్ధపడవలెనన్న ఈ తరపు క్రైస్తవులు మన ఆత్మీయపితరుల అనుభవములు, ఆలోచనలు మరియు పొరపాట్లనుండి నేర్చుకొనుటకై ఇష్టపడాలి. నీవు నేర్చుకొనుటకు సిద్ధమా?

చివరిగా వీరు రచించిన 240 పుస్తకాలు అనేక భాషలలోకి అనువదించబడి నాడు నేడు గొప్ప ఆత్మీయ మేలులునందిస్తున్నాయి. భక్తి గల తల్లిదండ్రుల పెంపకంలో ఆత్మీయ మెళుకువలందుకోగల్గాడు. పరిశుద్ధ జీవితంలో ఐక్యత ప్రేమకు ప్రాధాన్యతనిచ్చాడు. ఎందరో భక్తులను విశ్వాసంలో స్థిరపర్చాడు. నేడు నిర్జీవ సంఘాలన్నీ ఆండ్రూముర్రేగారి ఆదర్శాలను చదివి ధ్యానించి ఆత్మీయ మేలు పొంది పరలోకం చేరు ధన్యత అందుకొనాలి.



# 4. అధోనిరామ్ జడ్సన్

కాలము : 1788 – 1850

పరిచర్య : బర్మాలో సువార్త సేవ

వాక్యభాగము : అపో. 1:8

**ఫిలిప్పి 2:3 (ఇతరుల కార్యలు చూడాలి)**

క్రీస్తును ప్రేమించే విశ్వాసుల జీవితాల్లో ఆరాధించే లక్షణముంటుంది. యితర విశ్వాసులపట్ల అపరిమిత ప్రేమ వుంటుంది. ఇతరులకు సహాయపడాలనే ఓర్పు ఉంటుంది. ప్రతి చోట సాక్షిగా జీవించాలనే తపన వుంటుంది.

నూతన జన్మ నుండి నూతన యెరూషలేము చేరు మార్గము సుదీర్ఘమైనది. విజయానికి వెళ్ళే బాట ఎప్పుడూ నిర్మించబడుతూనే ఉంటుంది. శ్రమలు శోధనలు దారిలో ఎదుర్కొనక తప్పదు.

జడ్సన్ యవ్వనంలో కాడినిమోయు భారం చేపట్టి మిషనెరీగా వెళ్ళి బర్మాలో ఎన్నో శ్రమల కోర్చి, సంతానాన్ని కోల్పోయి, చెరసాలలో బంధీగా బాధలు పొంది క్రీస్తును వెంబడించుట కిష్టత చూపిన గొప్ప విశ్వాస వీరుడు నిరాశలలో చతికిలబడడం కన్నా తెగింపు గుండె నిబ్బరంకల్గి యుండుట ఉత్తమమని వీరి కుటుంబం నేర్పించారు. ప్రపంచంలో దేవుని నమ్మే వారికి చేసిన వాగ్దానాల్లో ఏదీ తప్పలేదు.

శ్రమలో నీకు తోడుగా నుంటాను, భయపడకుమని చెప్పిన వాగ్దానాలను నమ్మి శోకాలు, మరణాలు, బాధలు, నిందలలో నిబ్బరంగా నిలిచిన వీరి జీవితం చిరస్మరణీయాలు .

అథోనీరామ్ జడ్సన్ 1788వ సంవత్సరము ఆగష్టు నెల 9వ తేదీన మాసాచూసెట్సులోని 'మాలిన్' లో జన్మించెను. జడ్సన్ చిన్న వయస్సు నుండి మంచి నాగరికత, సంస్కృతి కలిగిన వాతావరణంలో పెరిగెను. జడ్సన్ తల్లిదండ్రులు భక్తి కలిగినవారు, సంస్కారవంతులు. జడ్సన్ మూడేండ్ల వయస్సులోనే బైబిల్ చదవడం నేర్చుకొనెను. నాలుగేండ్ల వయస్సులోనే తన చుట్టూ ఉన్న పిల్లలను చేర్చుకొని బోధించుట మొదలు పెట్టెను. 10 ఏండ్ల వయస్సులో గణితశాస్త్రము, లాటిన్, గ్రీకు భాషలలో పాండిత్యము పొంది వేదాంత గ్రంథాన్ని పఠించెను.

అయితే 19 ఏండ్ల వయస్సులో కళాశాలలో చదువుచున్న రోజులలో ఒక నాస్తికునితో స్నేహం ప్రారంభమాయెను. ఆ నాస్తికుని స్నేహ ప్రభావమువల్ల జడ్సన్‌కు

దేవుని మీద ఉన్న విశ్వాసము క్షీణించెను. త్వరలోనే పాప జీవితమునకు, ఆచార భక్తి కార్యాల మీద ఆశ తగ్గి నాటక సమాజంఒలో చేరెను. కాని అతని జీవితములో ఆనందము లేక మానసికమైన అలజడికి గురి అయ్యెను. అట్టి పరిస్థితులలో తనకు నాస్తికత్వము నేర్పించిన అతని యౌవన స్నేహితుడు వ్యాధిగ్రస్థుడై, బహు వేదనకరమైన మరణం నొందెను. అది గమనించిన జడ్సన్‌లో ఒక గొప్ప మార్పు కలిగెను. ఈ లోక జీవితము బహు అల్పమైనదని, మరణించిన తర్వాతే శాశ్వత జీవితమున్నదని, యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించనిచో శాశ్వత నరకమేనని గ్రహించెను. ఆరు వారములు తిరుగకముందే మారుమనస్సు పొంది, తన ఇరవైయ్యవ సంవత్సరములోనే తన జీవితమును దేవునికి సమర్పించుకొనెను. అంతేగాక తానొక మిషనెరీగా సువార్త అందని దేశాలకు వెళ్ళి ఆత్మలు సంపాదించాలని ఆశపడెను.

భారతదేశములో సువార్త ప్రకటించవలెననెడి ఆశతో నూతనముగా వివాహము చేసుకొన్న “ఆనీ హాజల్‌టైన్” అను తన భార్యతో పాటు బయలుదేరెను. ప్రయాణములో అనేక కష్టాలను ఎదుర్కొని 1812 వ సంవత్సరములో జూన్ నెలలో కలకత్తారేవు చేరెను. అయితే ఆ సమయములో ఇంగ్లాండు దేశమునకు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ వారు – అమెరికా మిషనెరీలు వెంటనే వెనక్కి వెళ్ళిపోవవాలని ఆజ్ఞ జారీ చేసిరి. “మేము సువార్తసేవ చేయుటకు తూర్పు దేశ ప్రజల దగ్గరకు వచ్చితిమి” అన్న జడ్సన్‌కు ఇండియాలో కాలు మోపుటకు స్థలము లేక బర్మావైపు సాగుచున్న ఒక ఓడ యెక్కి 1813వ సంవత్సరములో బర్మా దేశమునకు చేరెను.

బర్మా దేశము మరింత చీకటి దేశము. క్రీస్తు సువార్తను బోధించువారిని, అంగీకరించువారిని పిచ్చివారగునట్లు సుత్తెలతో కొట్టే దేశం. అయిననూ ప్రభువుపై భారం వేసి బర్మాలోని రంగూన్ పట్టణంలో ప్రవేశించెను. బహు మురికిగా బురదతో, దుర్వాసనతో నిండిన ఆ పట్టణంలో జడ్సన్ భార్య వ్యాధిగ్రస్థురాలాయెను. వింతైన ఆచారాలతో, పద్ధతులతో నిండిన ఆ జనుల మధ్య నివసించి అతి ప్రయాసతో బర్మా భాష నేర్చుకొనెను. ఈలోగా వారి 8 నెలల కుమారుడు చనిపోయెను. వారు అనేక బాధలకు గురైరి. అయినను ఆ దేశమును వదలి వెళ్ళుటకు ఇష్టపడక, ఆ దేశ బౌద్ధమతస్థులను క్రీస్తుకొరకు సంపాదించుటకు నిశ్చయించుకొనిరి.

జడ్సన్ దంపతులు బర్మా భాషను నేర్పుటకు ఒక పాఠశాలను నెలకొల్పి విద్యతో పాటు దేవుని వాక్యము బోధించుచుండిరి. జడ్సన్ ప్రయాస ఫలితంగా 6 సంవత్సరముల

తర్వాత "మాంవినాస్" అను వ్యక్తి మొట్టమొదట క్రీస్తును అంగీకరించెను. సువార్త సేవ వృద్ధి పొందుచున్న దినములలో బౌద్ధమతమును తప్ప మరి ఏ మతమును అనుసరింపకూడదనే చట్టము రూపుదాల్చెను. రాజాగ్రహమునకు భయపడి బర్మాను విడిచిపెట్టవలెనని తలంపు కల్గెను. కాని దేవుని వాగ్దానం జ్ఞాపకం చేసుకొనిన జడ్సన్ బలము పొందెను.

బ్రిటిష్‌వారు బర్మాను ముట్టడించినపుడు జడ్సన్ ఏదో రహస్యము బ్రిటిష్ వారికి అందజేసెనని నిందవేసి కారాగారములో వేసిరి. బహు మురికితోను, భయంకరమైన హింసలతోను కూడిన ఆ కారాగారములో అతడు 20 నెలలు గడిపెను. ఆ సమయంలో అతని భార్య ప్రసవించి కుమార్తెను కనెను. ఆమె తన కుమార్తెను చెఱసాల దగ్గరకు తెచ్చి చూపించవలసి వచ్చెను. ఆమె తర్జుమా చేసిన క్రొత్త నిబంధన ప్రతులను తలగడ సంచిలో కుట్టి చెఱసాలలో ఉన్న జడ్సన్‌కు అందించెను. 20 నెలలు చెరసాలలో మగ్గిన జడ్సన్ విడుదల పొంది ఇంటికి వచ్చేలోగా బహు వ్యాధిగ్రస్థులై పరుండియున్న తన భార్య ఆనీని, చిక్కిశల్యమై యున్న చిన్న కుమార్తెను కనుగొనును. త్వరలోనే అతని భార్య జ్వర బాధతో మరణించెను. మరికొద్ది రోజులలోనే చిన్నకుమార్తె కూడా మరణించెను. అది జడ్సన్‌కు సహించరాని దు:ఖమును కలుగజేసినది.

అయినను దేవునిని ఎన్నడూ నిందించని జడ్సన్ తన సేవలో ముందుకు సాగెను. ఆ తరువాత ఓర్పుతో 16 సంవత్సరములు అవిరామ కృషి సల్పిన అథోనిరామ్ సువార్తను బర్మాలో ప్రకటించి 1840 నాటికి 100 మందికిపైగా బాప్తిస్మాలిచ్చెను. బైబిలును బర్మా భాషలోనికి తర్జుమా చేసెను. మరియు ఇంగ్లీషు – బర్మా డిక్షనరీ తయారు చేసెను.

34 సంవత్సరములు అనేక కష్టములకు ఓర్చి చేసిన సేవవలన మంద దృష్టిగలవాడై, విపరీతమైన తన బాధకు గురై, నలిగి పోయిన శరీరము కలవాడైనను "క్రీస్తు ప్రభువు సిలువ ప్రేమను స్థిరంగా ఇక్కడ స్థాపించేవరకు ఈ ప్రాంతాన్ని విడువనని" చెప్పి ఎన్నో కష్టనష్టాలను భరించి, భార్యా బిడ్డలను, తన ఆరోగ్యమును చివరికి తన ప్రాణమును పోవువరకు అక్కడే నిలిచి సేవచేసి తన 62 వ ఏట అనగా 1850 ఏప్రిల్ 12న ఉదయం 4 గంటల 10 నిమిషములకు "బర్మా మిషనెరీ" అని పేరు పొందిన అథోనీరామ్ ప్రభువునందు నిద్రించెను. ఆయన ఎప్పుడూ ఇష్టపడే నల్ల సూట్ వేసి, మౌనముగా అతని దేహమును పడవపై నుండి సముద్రపు అలల మీద నెమ్మదిగా దించిరి. అక్కడ భూస్థాపన గాని, ఆరాధన గాని ఏదీ లేకపోయెను.

చివరిగా గొప్ప విశ్వాసుల జీవితాలు తరచి చూచినచో దేవుని వలన ఎంత వాడబడగోరినారో అంత పరిశుద్ధంగా జీవించుట కాశించేవారు. దేవుని గ్రంథము ప్రకటించుటకు సిగ్గుపడలేదు గనుక వారిని సిగ్గు పడనీయలేదు. వారు పాదములతో నడచుట కంటే మోకాళ్ళపై నిలుచుటకు అభ్యసించారు.

రహస్యమున దేవునితో సంభాషించినందున బలముగా మనుష్యుల ఎదుట సాక్ష్యమవ్వగల్గారు. వారు దేవుని నుండి వర్తమానాన్ని పొందినందున యితరులకు సువార్త అందించుటలో విజేతలయ్యారు.

వారంతా ధైర్యము కల్గి శ్రమలు సహించారు. క్లిష్టపరిస్థితులను, కఠిన హృదయములను కఠిన స్థలాలను బర్మాప్రాంతంలో చూచి చలించలేదు. ఏదీ అడ్డగించనిరీతిగా సేవ కొనసాగించనిరీతిగా సేవ కొనసాగించుటలో కుటుంబమంతా శ్రమలు ఎదుర్కొన్నారు. సిలువప్రేమ స్థిరంగా స్థాపించేవరకు శారీరక బాధలు సహించాడు. భార్యా బిడ్డల మరణాన్ని ఎదుర్కొన్నాడు. గొప్ప చరిత్ర మిగిల్చి అనేక మిషనెరీలకు ప్రోత్సాహాన్నిచ్చిన జట్సన్ ధన్యజీవి.



# 5. సెయింట్ అగస్టీన్

కాలము : 331 – 381

పరిచర్య : భక్తుడైన అగస్టీన్

**వాక్యభాగము :**

**"ఎడతెగక ప్రార్థించండి" లూకా 18:1**

ఎన్నో తరాల క్రితము జన్మించి నేటికి చిరస్మరణీయమైన భక్తుడు అగస్టీన్ తల్లి మోనికను గూర్చి చరిత్ర ద్వారా గొప్ప పవిత్ర భక్తురాలిగా పరిచయము కాగా, పరిపక్వత గల ఆధ్యాత్మిక శక్తితో అచంచల విశ్వాసిగా పేరు పొందింది. పరిశుద్ధ జీవితాన్ని జీవించి తన బిడ్డకై కన్నీరు కార్చింది. తన బిడ్డ తల్లిగా ఆమె మాట పట్టించుకొనకు దూరమయినందుకు దుఃఖంతో ప్రార్థించేది. వ్యర్థంగా జీవిస్తూ నిర్లక్షభావంతో నున్న అగస్టీను గూర్చి అనేక సంవత్సరాలుగా ఏడ్చి ప్రార్థించిన భారమై ప్రార్థనలు దేవుడు గుర్తుంచుకున్నారు.

ఒక రోజు అతనికి దేవుడు స్వరము విన్పించింది. "బైబిలు తీసికో చదువు" వెంటనే రోమా పత్రిక తీసి చదవాలనే ప్రేరణ కల్గింది. ఆమె ప్రార్థనల ఫలితంగా గొప్పరక్షణ భాగ్యాన్ని పొందిన వెంటనే రచనలు చేయసాగాడు. ఆ యన రచనలలో "నా తల్లి కన్నీటి ప్రవాహంలో నేను కొట్టుకొని పోయి ఒడ్డు చేరానని సాక్షమిచ్చాడు. క్రైస్తవ స్త్రీకి ప్రార్థనయే అతి బలమైన ఆయుధము. కొన్నిసార్లు ఎంతటి భక్తులకైనా ప్రార్థనలకు జవాబురాకపోవచ్చు. మెళకువగా నుండి ఎడతెగక ప్రార్థించు భారంతో ప్రార్థించాలి. బిడ్డలు రక్షణ పొందక, వేదనతో తల్లులుగా బిడ్డలకై ప్రార్థించు వారికి అగస్టీను తల్లి మోనికా మార్గదర్శికాగలదు. నిరీక్షణతో ప్రార్థించాలని ఆమె నేర్పించిన పాఠము. స్వీకరించి ఆదర్శ తల్లులుగా నిలవాలి. అగస్టీన్ గొప్ప పునీతుడై చాలామంది జీవితాలను ప్రభావితం చేసి ధన్యుడయ్యాడు.



# 6. బిల్లీ గ్రెహం

కాలము : 20వ శతాబ్దం

పరిచర్య : బోధకుడు

వాక్యభాగము : అపో. 16:19-34

**అపుడు అకాస్మాత్తుగా మహాభూకంపము కలిగెను. చెఱసాల పునాదులు అదిరెను. అందరి బంధకములు ఊడెను. అపో. 16:26.**

నా జీవితంలో ప్రముఖ ఆశయం ఏదనగా క్రీస్తు చెప్పిన సందేశాన్ని స్వచ్ఛందంగా అమలు చేయాలనియు, సర్వలోకానికి వెళ్ళాలి, సర్వసృష్టికి క్రీస్తు రక్షకుడని ప్రకటించాలి. మారు మనస్సు పొందాలని, హెచ్చరించాయి. గతంలో 1910వ సంవత్సరంలో గొప్ప దైవజనుడు చెప్పిన దైవ సందేశం యవ్వనంలో నా గుండెల్లో మారుమ్రోగేది ప్రప్రథమంగా నేను ప్రసంగించిన ప్రసంగంలో ప్రపంచ కాంగ్రెస్ ఆశయం ఉజ్జీవము గూర్చిన దేవనంగా 60 దశాబ్ధాల క్రితమే ప్రతి సంఘము, క్రీస్తు భక్తితో ఉజ్జీవంతో నింప బడాలనేది అతి అర్జంటుగా విధిగా ఆచరించవలసిన విధి. విజ్ఞప్తిగా తెలిపారు.

ఇది చెప్పిన దైవజనుడైన ఎడిన్‌బర్గోగారు కోత విస్తారంగా ఉందనే నినాదం క్రొత్తదికాదు ఎన్నో సంవత్సరాల క్రితం తెలిపిన నగ్న సత్యము. పనివారు లేవాలి రావాలి, త్వరపడాలి. మానవుని జీవితం నిర్ణయించేది ప్రతి తరంలో దైవభక్తిలో సాగుటయే. బ్రతికిన మనకు యీ బాధ్యత వుంది. మనకు దేవుడిచ్చిన సదవకాశాలన్నీ, యిచ్చిన సమయాన్ని తలాంతులను సరిగా సద్వినియోగం చేయగల్గు చున్నామో లేదా ఆలోచించి క్రియాచరణలో పెట్టు సమయము నిన్న కాదు నేడేనని గుర్తిస్తున్నామా?

క్రీస్తు సందేశము తరతరాలలో నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉంటుంది. మారనివాడు అన్ని కాలాలలో ఒకే రీతిలా నుండేవాడు దేవుడు. మన శారీరక ఆత్మీయ అవసరాలు కూడా మారవు. మనము ఉపయోగించే పద్ధతులలో మార్పుంటుంది. మారుతున్న లోకంలో అవసరాలను బట్టి మన దృక్పథం మారాలి. తరాల అంతరమనే ఒంతెనను దాటుట తప్పదు ఏతరానికి ఎట్టి పద్ధతిలో సువార్త బోధించాలో దైవ జ్ఞానంతో సంసిద్ధం కావాలి. ఈ తరంలో దేవుడే మనకు గొప్ప వనరుల నందించుచున్నారు. గతంలో కన్నా ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో వుంటున్నాయి. ఫోనులు, సెల్ ఫోనులు, ఐపోనులు, టీ.వి.లు సెటలైట్లు మరెన్నో వాహనాలు వచ్చాయి. సినిమా రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. యివన్నీ సువార్తీ కరణలో ఏరీతిగా

ఉపయోగపడగలవో మనము స్పష్టంగా తెలిసికొని గ్రహించుకోవాలి. క్రీస్తు కొరకు సేవ చేయాలి.

నా జీవితంలో నేను నేర్చుకున్న మరొక సత్యమేదనగా దేవుని రాజ్యాన్ని నీతికి వెదకితే మిగిలిన వన్నియు ప్రభువు మనకు దయ చేస్తారు. నాకు చాలా నిర్ధష్టమైన ప్రాముఖ్యతలుంటాయి. అది ఎన్నడు చెక్కుచెదరవు. నా జీవితం పట్ల దేవుని పిలుపు నా కర్తవ్యము, యిదే నాకు జీవితాశంగా నెరవేర్చాలి ఆ తర్వాత మిగిలిన బాధ్యతలు స్వీకరించగలను. నాకు తెలిసిన ఒక డాక్టరు గొప్ప ప్రసంగీకునిగా కూడా కృషి చేసేవారు. నాతో చెప్పిన విషయము నన్ను చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. “బిల్లీ సువార్త ప్రకటించుట సామాన్యమైన పనికాదు. చాల అలసట శ్రమతో కూడిన క్రియయిది. నేను అనుభవంతో తెలుసుకున్నాను.” నేను అసత్యాన్ని గమనించగా నిజంగానే నేను చేస్తున్న పనివల్ల ఆలోచించి ప్రసంగము సిద్ధపడుట ప్రసగించుట కాస్త అలసట కల్గిస్తుందని గ్రహించాను. నాకయితే ఒక్క విషయములో బాగా అనుభవం కల్గింది. అదే మనగా నిత్యత్వం గూర్చిన నియమాలు బోధించుట చాల శ్రమతో శ్రద్ధతోకూడిన పనిదానికి అంకితభావం, అవిరామకృషి, అకుంఠిత దీక్ష, అచంచల విశ్వాసం కావాలి. యిదిచాలా బాధ్యతలతో కూడినపని నాకు నాలో ఒక భయముంటుంది. అది స్వేచ్ఛగా మీతో చెప్పాలి. నేను చెప్పదలచిన విషయము సూటిగా చెప్పగల్గుచున్నారు లేదా నేను చెప్పలసినది కాక మరొక అంశానికి జారిపోతున్నానా నిత్యము పరీక్షిస్తూ అతి జాగ్రత్తతో సిద్ధపడుతాను. నన్ను తగ్గించుకొనుటలో ఆనందిస్తాను. క్రీస్తు తన శిష్యుల పాదాలు కడిగారు. నా జీవితంలో నా సేవలో గొప్ప ప్రగతి సాధించగల్గానంటే నేను వ్యక్తిగతంగా కాదు నా బృందమంతా సహకరించగా నేను నా బృందము అందుకున్న ఘనతకై చెప్పన శక్యమైన కృతజ్ఞత భావంతో నిండిన హృదయముతో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తాను. ప్రతి ఘనత మహిమ సమస్తము క్రీస్తునకే చెల్లుతుంది. దేవుడు చేసిన అద్భుత కార్యాలకు తగినంతగా వందన సమర్పణ చేయుట లేదని చాలాసార్లు భావిస్తాను.

నేను నా సన్నిహితులతోగానీ అపరిచితులతోగానీ ముచ్చటించు వేళల్లో నేను అతి ప్రసన్నంగాను ఆనందంతో కనపరిచుకుంటాను. నాకు ఇష్టమైన ఆట గల్ఫ్ ఈ ఆట ద్వారా చాలా ఆహ్లాదాన్ని అనుభవిస్తాను. అనుకొని రీతిగా నా ఒత్తిడులన్నీ మటుమాయం చేయగల్గిన పని నా ఆట ద్వారానే. నా మంచి స్నేహితులతో సరదాగా ఆటలాడుట ద్వారా మానసిక ఉల్లాసం పొందుతాను. కొన్ని సార్లు ప్రముఖులతో, ప్రెసిడెండ్స్‌తో ఈ ఆట ఆడేవాడిని దీని ద్వారా ఆత్మీయంగా ఆధ్యాత్మికంగా సన్నిహితులయ్యేవారము. దైవ వాక్యం ధ్యానం ద్వారా ఆత్మీయంగా ఆధ్యాత్మికంగా

సన్నిహితులయ్యేఆరము. దైవ వాక్యం ధ్యానం ద్వారా క్రీస్తు మెల్లని స్వరం నేను వింటున్న భావం కల్గేది. ప్రార్థనాత్మతో దైవ చిత్తంలో సిద్ధపడిన వాక్య పరిచర్యలో గణనీయమైన ఫలితాలు కన్పించగా నా మనస్సు ఉత్సాహంతో ఉప్పొంగిపోగా దేవుని మౌనంగా గుర్తించుట నాకిష్టము. నా బాల్య స్నేహితులు, సన్నిహితులు నేను ప్రసంగించగా ఆనందించి, నన్ను అభినందిస్తూ "బిల్లీ, నీకీ ప్రసంగాలు చేసే పని సరిగ్గా తగినది" అనేవారు. ఒక్కొక్కసారి నాలోనేను ప్రశ్నించుకొనేవాడిని నేను జీవితకాలమంతా ప్రసంగీకునిగా ఉండాలా? యీ ప్రశ్న నాకు గల్ఫ్ ఆట ఆడిన రాత్రి వేళలో ఉదయించేది. ఆ తపన నాలో ఆగేది కాదు. ఆరని మంటా రగిలేది. ఒక రాత్రి చాల భారంతో ఒక చివర, ఒంటరిగా వచ్చిన ఆట గ్రౌండులో మోకరిల్లి ప్రార్థించాను. సాష్టాంగపడి భారం కల్గినపుడెల్లా ప్రార్థించుటలో అపారమైన నెమ్మది తృప్తి లభించేది. ద్ఙుఖ భారంతో అవిరామంగా కన్నీరు వర్షించసాగాయి. "ఓ దేవా, నీవు నన్ను సేవ చేయాలని ఆశిస్తే తప్పక నీసేవ చేస్తాను. ఈ వెన్నెల కాంతిలో, ఈ మంచులో, ఈ పచ్చని నేలపై, చల్లగాలుల మధ్య అంత నిశ్చలంగా నిశబ్ధంగా వున్న వేళలలో నాకే గుర్తు కన్పించలేదు. పరలోకం నుండి ఏ సంకేతమూ రాలేదు. నా ఆత్మలో నేను స్పష్టంగా ఆయనను సేవించుటకై పిలువబడ్డాను. స్పష్టంగా నేను దేవుని సేవ అవిరామంగా చేయాలి. తప్పదు. అంతే. ఇక క్రీస్తు సదా హెచ్చరించబడాలి నేను తగ్గుంపులోనే వినయంగా విధేయుడనై క్రీస్తు అనుచరుడైన సర్వదా జీవించాలి. నాలో జీవిస్తున్నా క్రీస్తు నాకు ఈ అనుభవాలన్ని యిస్తు ఘనత నిస్తున్నారు గనుక కేవలము క్రీస్తు నాయందు క్రియ చేస్తున్నారని పూర్తిగా నమ్మలేను.

**కొన్ని గొప్ప వాగ్ధానాలు :** నిరీక్షణతో నమ్మి కుడికి గానీ ఎడమవైపు తొట్రుపడక నిరీక్షణ నిలుపుకొనే బాధ్యత ప్రభువు నాకిచ్చారు. నా స్నేహితుడొక సారి ఫ్రాంక్ నన్ను చేరి ఒక రోకిక గూర్చి ప్రస్తావించారు. బిల్లీ క్లిఫోర్డ్ అనే దైవసేవకుని సినిమాలో నటించుటకు నిర్ణయించారట. నీవుంటే అది చాల సమంజసము నీవే ఎక్కువ యోగ్యుడవని అని అన్నాడు. నేను సూటిగా అతని కండ్లలోకి చూచాను. యితరులంతా వింటూవుండగా "చూడు ఫ్రాంక్, దేవుడు కేవలము సువార్త బోధించుటకే నన్ను సిద్ధపర్చారు, అదేనా ముఖ్యమైన పరిచర్య గనుక ఏ యితర పనులు నేను చేయను. నా జీవితంలో మరియే యితర ప్రలోభాలకు ఎన్నటికీ లోనుకాను. యిదే యితరులకు క్షేమము. దేవునికి మహిమ – ఇదేనా నిర్ణయమని" తెల్పాను. నమ్మకస్తుల సేవను క్రీస్తు ఎల్లప్పుడు గుర్తిస్తారు. ఆ సేవలో ఆనందిస్తారు యిదేనా నమ్మకము చాలసార్లు కొందరు ప్రసంగీకులు వారి మీటింగ్ సమయంలో వచ్చేసిన శ్రోతల సంఖ్యను అధికంగా అబద్ధం చెప్పి వార్తలలో చేరుటలో

అతిశయిస్తూ గొప్పలు చెప్పుకొనుట గమనిస్తాము. అట్టి పరిస్థితుల్లో వార్తా పత్రిక వారు అనుమానంతో వివరాలు సేకరించి అసత్య వార్తగా తెలిస కొన్నప్పుడు మరెన్నటికి వార్తలలో రానీయక జాగ్రత్త పడేవారు. నా విషయంలో మేము చేయు మీటింగులలో వాస్తవాలు గ్రహించి మరింత ఎక్కువ శ్రద్ధతో వార్తలు ప్రచురించి దేవుని మహిమ పర్చుట చాలా ఆనందం కల్గిస్తుంది. నిజాయితీ గలవారిని దేవుడు ఘనపర్చగలరు ఆయనకే పూర్తి మహిమ ఘనత ఆపాదిస్తాము. మేము నిర్వహించే ఉజ్జీవ సువార్త సభల విజయం అధికము కాగా మేము మరింత ఎక్కువగా దేవునితో ఆధారపడుట ఎక్కువ చేస్తాము. ఒకసారి బ్రిటన్‌లో జరిగిన మీటింగ్స్‌లో దేవుని కార్యాన్ని గమనించాము. ఎందరో అంకిత భావంతో చేసిన సమిష్టి కృషి ఫలమే దీని విజయ రహస్యం. నేను నిమిత్త మాత్రుడను కేవలము ఒక ప్రసంగీకుడను ఒక వార్తాహరుడను మాత్రమే.

మాకు అవసరమైన సమయోచిత సహాయము దేవుని నుండే లభిస్తుంది. దేవుని దక్షిణ హస్తము గొప్పకార్యాలు చేయగలడని నమ్మాను. దేవుని నుండి వేరై నేను ఏమీ చేయలేనని నా నమ్మిక. నేను నిర్మహించిన ప్రతి సమావేశము వ్యక్తిగతము కాదు. నా బృందములో స్టాఫ్ సభ్యులున్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు శ్రద్ధగా పనిచేసే వారు కలిసి చేస్తారు. ఒకరి కొకరం ఆధారపడుచూ జతపనివారుగా కట్టుదము రండి అంటూ కలిసి పనిచేయుటచే అందరి విజయము కలిసి ఉందని అందరము కలిసి ఉత్సహించి దేవుని ఘనపరుస్తాము. డబ్బుకై ఆశించక సేవను ఆశించుట నాధ్యేయము. ఒక్కొక్కసారి ఇష్ట మున్ననూ లేకున్నను డబ్బు ఖర్చులకు అత్యవసరమే అయినను అందరము ఉమ్మడిగా అత్యవసరముగా ఖర్చులు నిజాయితీగా లెక్కలు ద్వారా నిర్వహించుటవలన ఏ అపార్థాలు రాకుండా, వ్యర్ధంగా ఖ్చు పెట్టి నష్టపడకుండా ప్రార్థనా పూర్వకంగా దేవుడిచ్చిన జ్ఞాన వివేకముతో డబ్బు వ్యవహారాలన్నీ నిర్వహించుట వల్ల మాకీ ఘన విజయాన్ని ప్రభువుయిస్తున్నారు. ప్రతినెల ఎంతో శ్రద్ధతో అన్ని దేశాలనుండి మా సేవకై సొమ్ము పంపుచుండుట వలన మాకు భారీఎత్తున ఖర్చులు ఎదుర్కొంటున్నాము. ప్రతి సంవత్సరము చిన్నపాటి బహుమతులు స్వీకరించి అవసరాలు తీర్చుకుంటాము. నా విజయాలన్నింటికి కీలక భావం ప్రార్థనయే. ప్రతి సమస్యకు కన్నీటితో పెనుగులాడి ప్రార్థించుట నా కలవాటు ఫ్లొరిడా బైబిలు సంస్థలో చాలా గొప్ప పాఠాల్ని నేర్చుకున్నాను. మన కెంత అవసరముందో అంత సొమ్ము దేవుడు తప్పక అందజేస్తాడు. మన అర్హతను బట్టిగాక ఆయన దయ కృపలను బట్టి గాక దేవుడే తన ఐశ్వర్యము చొప్పున మహిమలో మన ప్రతి అవసరాల్ని తీర్చును. నా జీవితంలో ఈ విలువైన పాఠము క్రియా రూపంగా అవలంబించాను. ఈ రీతిగా బైబిలు సత్యాలను హత్తుకొని వాగ్ధానాలు నమ్మి నా సేవను ఆరు దశాబ్దాలుగా

విజయవంతంగా ముగించాను. హల్లెలూయా దేవుడు స్తుతికి పాత్రుడు. మిమ్ములను కూడా దీవించుగాక ఆమెన్.

1918వ సంవత్సరములో నార్త్ కరోలినా చార్లోట్‌నందు ఒకరైతు కుటుంబములో జన్మించెను. చిన్నతనములోనే ఆవులను, గేదెలను శుభ్రపరిచేవాడు; పేడను ఎత్తడం, గడ్డి కోసుకురావడం, పాలు తీయడం చేసేవాడు. తల్లిదండ్రులు స్కాట్‌లాండ్ ప్రెస్బిటేరియన్ సంఘమునకు సభ్యులు. బిల్లీఫ్రాంక్‌గా పిలువబడుతూ, సంఘారాధనకు క్రమముగా హాజరవుతూ వచ్చాడు. తన 16వ ఏట మొర్దెకై పాత్రే హాం అనే సువార్తికుడు నిర్వహించిన సువార్త దండయాత్రలో క్రీస్తును అంగీకరించాడు. కొద్దికాలం బైబిల్ స్కూలులో బైబిల్ పఠన చేశాక, టాంసాలో ఫ్లోరిడా బైబిల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి, మొట్టమొదటి వీధి ప్రసంగము చేసాడు. 21వ ఏట, బాప్టిస్ట్ సంఘమునకు కాపరిగా ప్రతిష్టించబడి, ఆపై చికాగోలోని, వీటన్ కాలేజీ నందు చేరాడు. మానవుని భౌతిక మనస్తత్వ విజ్ఞానములో డిగ్రీ పొందాడు. 1943వ సంవత్సరములో చైనాలో ప్రెస్బిటేరియన్ మిషనరీ డాక్టర్ కుమార్తెయైన రూత్ బెల్‌ని వివాహమాడాడు. చికాగో నగర సరిహద్దులోని ఒక చిన్న బాప్టిస్ట్ సంఘకాపరిగా 2 సంవత్సరములు పనిచేసి, ప్రసంగించే వాయుచక్రంగా పేరుపొందాడు.

నార్తరన్ బాప్టిస్ట్ సెమినరీ ప్రొఫెసర్ టోరీ జాన్సన్ తన ఆదివారపు రేడియో కార్యక్రమాల్లో 'సాంగ్స్ ఇన్ ద నైట్' మాట్లాడవల్సిందిగా ఆహ్వానించాడు. 1945వ సంవత్సరములో జాన్సన్ యూత్ ఫర్ క్రైస్ట్‌ని ప్రారంభించి, బిల్లీని సంపూర్ణ సువార్తికునిగా నియమించాడు. సువార్తతో అమెరికాలో పర్యటించిన తరువాత 1946-47 సంవత్సరములలో 21 ఇంగ్లీషు దేశాలు తిరిగి, 360 కూడికలు ఏర్పాటు చేసాడు. 1949లో లాస్ ఏంజల్స్‌లో 8 సువార్తకూడికలు జరుగగా, ప్రఖ్యాత రేడియో వ్యక్తి స్టూవర్ట్ హాంబ్లెన్, పేరుగాంచిన దోపిడీదొంగ జిమ్ ఈ సభలలో క్రీస్తును అంగీకరించి, ఇది తన సేవకు ఉత్తేజము తీసుకొనివచ్చింది. 1950వ సంవత్సరములో బిల్లీగ్రెహాం ఇవాంజలిస్టిక్ అసోసియేషన్‌ని స్థాపించి, సువార్త ప్రకటన చేసాడు. క్రొత్తగా మారుమనస్సు పొందిన వారిని ప్రోత్సహించడం వీరి పరిచర్యలో ముఖ్యమైనది. 1952వ సంవత్సరములో వాషింగ్టన్‌లో పెద్ద సువార్త దండయాత్ర జరుగగా, వందలాది మంది ప్రభువును అంగీకరించారు. వారిలో దేశఅధ్యక్షులు, రాజకీయనాయకులు కూడా ఉన్నారు. తన 30వ ఏటనే ప్రాముఖ్యమైన సువార్తికుడుగా స్థిరపడి, 'హౌస్ ఆఫ్ డెసిషన్' అను రేడియో కార్యక్రమాన్ని మొదలుపెట్టాడు. వార్తా పత్రికలో 'నా జవాబు' అనే శీర్షిక ప్రారంభించాడు. పుస్తకాలు ముద్రించడం, చలనచిత్రాల ద్వారా సువార్త ప్రకటించాడు.

1955వ సంవత్సరములో స్కాట్‌లాండ్, లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలలో కూడికలు జరుగగా, లండన్ రాణి ఎదుట వాక్యమును బోధించాడు. 1961వ సం॥మునుండి అనేక ఇతర దేశాలలో సువార్త దండయాత్రలు చేసి, 1989వ సం॥ములో మిషన్ 1974వ సం॥ములో తూర్పుదేశాలు పర్యటిస్తూ, మన భారతదేశములో పెద్దతుఫానుకు ఊళ్ళుమొత్తం కొట్టుకుపోయిన దివిసీమను దర్శించి, వారికి ఆర్థిక సహాయమును చేసిరి. భారతదేశములో మీటింగ్స్ ఏర్పాటుచేస్తే, లక్షలకొలది ప్రజలు హాజరై, మారుమనస్సు పొందుతున్నారని ఇండియా ప్రభుత్వం అప్పటినుండి వీరికి వీసా ఇవ్వడములేదు. ఈ మధ్య ఒకేసారి 180 దేశాలకు సాటిలైట్ ద్వారా సువార్తను అందించారు. ఈనాడు ప్రపంచ భక్తులలో బిల్లీగ్రెహాం గారు మొదటివ్యక్తి అనుకోవచ్చు. ఆ తరువాత తిరిగి భారతదేశము రాలేదు. వీరు ప్రస్తుతానికి అమెరికాలో ఉంటూ, సువార్త ప్రకటిస్తూనే ఉన్నారు. వీరి సేవా రహస్యం: 1. ప్రార్థన, 2. ప్రార్థన, 3. ప్రార్థన అని అంటారు.

ప్రభువు దీవెన మనతో నుండును గాక. ఆమెన్!



# 7. చార్లెస్ హేడెన్ స్పర్జన్

కాలము : 1834-1892

పరిచర్య : గొప్ప ప్రసంగీకుడు

**వాక్యభాగము : మత్తయి 18:18. "భూమి మీద వేటిని బంధింతురో అవి పరలోకమందును బంధించబడును."**

ఎందరో గొప్ప విశ్వాసులు జీవితానుభవాలు నేటి విశ్వాసులకు మూల పాఠాలు నేర్పించి ఉత్తమ క్రైస్తవులనుగా తీర్చిదిద్దగలవు. ఎల్లప్పుడూ మోకాళ్ళ మీద నడిపి, బోధకులలో రాజు అనబడి దేవుని వాక్యంతో ఇంగ్లాండు దేశాన్ని వణికించి పేదల గుండెల్లో చెరగని ముద్ర పొందిన చార్లెస్ హెచ్. స్పర్జన్ వంటి దైవజనులెవరైనా ఉన్నారా? ఆయన జీవితాన్ని చదవండి

ఛార్లెస్ స్పర్జన్ 1834 జూన్ 19వ తేదీన ఎసెక్స్‌లో గల కెల్వడాన్‌లో జన్మించెను. తన తల్లిదండ్రులు కనిన 17 మంది పిల్లలో ఇతడు పెద్దవాడు! చాలా మంది పిల్లలుండుట వలన తన తాతయ్య ఇంటికి వెళ్ళి, అక్కడ పెరుగుచుండెను. ఈయన తాత భక్తి గలిగిన ఒక పాదిరి గనుక స్పర్జన్ చిన్న వయస్సులో భక్తి గలిగిన వాతావరణంలో పెరిగెను. యాత్రికుని ప్రయాణం, హతసాక్షులు అనే పుస్తకాలు చదివి, ఆధ్యాత్మిక ఆకలి పొందెను.

అంతేకాక, తాను ఇంకా రక్షించబడలేదని, మరణిస్తే నరకానికి వెళతానని బహు భయపడేవాడు. ఒక రోజు అతడు దేవుని వాక్యం వింటుండగా 'యౌవనుడా, నీవెందుకు  భయపడుచున్నావు? యేసు వైపు చూడు ! ఆయన నీ భయాలకు కారణమైన పాపాలను కడిగి, నిన్ను తన కుమారునిగా చేసుకొనును అనే మాటలు వినెను. వెంటనే మోకాళ్ళపైబడి, ప్రార్థించి, సిలువ వేయబడిన యేసుక్రీస్తును చూచెను. ఆ రోజే అనగా 1850 జనవరి 6వ తారీఖున క్రీస్తును తన హృదయము లోనికి చేర్చుకొనెను. అతని హృదయంలోనికి గొప్ప సమాధానం వచ్చెను. తన పాపములను విడిచిపెట్టి, తరువాత బాప్తిస్మం తీసుకొనెను.

ఆ తరువాత అతడు 16 సంవత్సరముల వయస్సులోనే ఆధ్యాత్మికంగా వర్థిల్లుచూ, చిన్న పిల్లల సేవలో, కరపత్రములు పంచుటలో ముందుకు సాగుచు, మంచి ప్రసంగీకునిగా పేరు పొందెను. తన 19వ సంవత్సరంలోనే ఈయన చేసిన ప్రసంగముల వలన  అనేకులు కదలించబడి, క్రీస్తును అంగీకరించిరి. ఇతడు సువార్త

నిమిత్తము బ్రిటన్, ఐర్లాండ్, హాలెండ్, స్విట్జర్లాండ్, హెల్గొలాండ్, జర్మనీ, ఫ్రాన్స్ మొదలగు దేశాలను పర్యటించెను. ఇతనికి 22 సంవత్సరములు వచ్చినప్పటికి పేరు పొందిన ప్రసంగీకులలో ఒకడిగా ఎంచబడెను. 1891వ సంవత్సరమునందు అతని సంఘ సభ్యులు ఇంచుమించు ఐదువేల మంది యుండిరి. తాను రక్షణ పొందిన నాలుగు సంవత్సరములకే లండన్‌లోని న్యూపార్క్ స్ట్రీట్ చర్చినకు పాస్టర్ బాధ్యతలను స్వీకరించెను. స్పర్జన్ కేవలం ప్రసంగ సమయములోనే గాక, ఎల్లప్పుడు దేవునితో మాట్లాడుకొనుచు అన్ని సమయములలో దేవుని పనులు చేయుచూ ఉండేవాడు! అయన తన దగ్గరకు వచ్చినవారిని దేవుని సన్నిధిలో పాపపు గ్రహింపు కలుగునట్లు చేయకుండా విడిచిపెట్టేవాడు కాదు !

స్పర్జన్ ఏమి చెప్పేవాడో అలాగే జీవించేవాడు. తాను ఉపదేశించిన సత్యాలను పాటించేవాడు. తాను చెప్పిన సాక్ష్యము నిలబెట్టుకొనేవాడు. "సిలువ లేకపోతే కిరీటం లేదు" అంటూ అనేకసార్లు సిలువ శ్రమలను గురించి కన్నీటితో ప్రసంగించుచు ప్రభువిచ్చు కిరీటము కొరకు ఎదురుచూస్తున్నాను అనేవాడు. అంతేకాదు, అతని ప్రసంగములు ఖండితముగా ఉండి, మనష్యులు తమ జీవితాలను దిద్దుకొనుటకు సహాయపడేవి. త్రాగుబోతులు, రౌడీలు, దొంగలు, వ్యభిచారులు తమ పాపములను ఒప్పుకొని, తమ జీవితాలను మార్చుకొనేవారు. ఎనిమిది వేల ఐదు వందల విధములైన ప్రసంగాంశములు అతడు వాడేవాడట ! వేలకొలది మంది ప్రజలు అతని ప్రసంగ పుస్తకములు కొని చదివెడివారు.

పరిశుద్ధతను గూర్చి ఆయన వ్రాసిన పుస్తకాలు చదివి, అనేక వేలమంది మారిరి. ఈయన భార్య, ఇద్దరు కుమారులు కూడా రక్షించబడి ఈయనతో పాటు సేవలో సహకరించిరి. అనేక ఆత్మలను రక్షణలోనికి నడిపించిన ఈ ప్రసంగ ప్రవీణుడు స్పర్జన్ 1892 జనవరి 3వ తేదీన పరమపదించెను. ప్రతి విశ్వాసికి సాక్ష్యం బలాన్నిస్తుంది.

చెక్కబొమ్మలా ఉండకు! సోఫియా అనే ఒక సహోదరి రక్షించబడిన తరువాత అనుదినము ప్రభువును గురించి అనేకులకు వ్యక్తిగతంగా సాక్ష్యమిస్తూ ఉండెడిది ! ఆమె వృద్ధాప్యము వలన కంటి చూపు తగ్గినప్పటికీ, ఇంకనూ ఆసక్తి కలిగి క్రీస్తును గురించి సాక్ష్యమిస్తూ ఉండెను.

ఆమెను ఎగతాళి చేయాలని వారి ప్రక్క యింటి యౌవనస్థుడు "అవ్వగారూ ! నిన్న సాయంత్రం మిమ్మల్ని బజారులో చూసాను. అంగడి ముందు నిలువబెట్టి యున్న ఓ చెక్కబొమ్మకు మీరు సువార్త చెబుతున్నారేమిటి?" అని వ్యంగ్యంగా అడిగాడు.

అందుకు ఆ వృద్ధురాలైన సోఫియా "నీవు చెప్పిన మాట నిజమే కావచ్చును. నాకు కంటి చూపు తగ్గింది. గాని, క్రీస్తును గురించి మాట్లాడకుండా ఒక చెక్కబొమ్మలాగ జీవించే బదులు, నా ప్రభువును గురించి నిర్జీవమైన ఆ చెక్కబొమ్మతో మాట్లాడటం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది" అని జవాబిచ్చెను.

నీవు క్రీస్తును గురించి సాక్ష్యమిచ్చుచున్నావా? లేక చెక్కబొమ్మల జాబితాలో కలిసిపోయావా? (1 యోహాను 1:1,2)

"స్పర్జన్ వలె ప్రార్థనా కూటాన్ని మనకీ అత్యంత ప్రాముఖ్యమైన కూటంగా చేసికుందాము."

గత వంద సంవత్సరాలకు పైగా చార్లెస్ హేడన్ స్పర్జన్ స్మృతులు ఇవాంజిలికల్ క్రైస్తవుల మదిలో ప్రశస్థంగా నిలిచి ఉన్నాయి. ఇంగ్లాండు దేశం ప్రపంచానికి అందించిన బోధకులలో అందరికన్నా గొప్పవాడుగా ఇతనిని అనేకమంది క్రైస్తవ నాయకులు ఎంచుతారు. అతనికి ప్రసంగ చక్రవర్తి అని పేరు. అతని ప్రసంగాలు సేకరించి ముద్రించిన 63 సంపుటాలు స్పర్జన్ పరిచర్యలోని నిండుదనానికీ, విజయానికీ తార్కాణాలుగా ఉన్నాయి. గొప్ప ప్రసంగీకుడుగా పేరుపొంది నప్పటికీ అతనిని గొప్పవాడుగా నిలిపింది కేవలం అతని ప్రసంగాలు మాత్రమే కాదు. తన విజయం తన సంఘస్థుల నమ్మకమైన ప్రార్థనల ఫలితమేనని స్పర్జన్ పదే పదే చెప్పాడు. "స్పర్జన్ అనే వ్యక్తి తయారీలో సంఘమంతటికీ పాత్ర ఉంది అంటారు చాలామంది." స్పర్జన్ పాస్టరుగా ఉన్న సంఘానికి వచ్చిన సందర్శకులను అతడు నేల మాళిగలోని ప్రార్థన గదికి తీసుకువెళ్ళేవాడు. అక్కడ అస్తమానం మనుషులు మోకాళ్ళపై విజ్ఞాపనలు చేస్తూ ఉండేవారు. స్పర్జన్ "ఇది సంఘానికి పవర్ హౌస్" అని చెప్పేవాడు.

అటువంటి ప్రార్థించే సంఘంలో తానున్న భాగ్యానికి స్పర్జన్ తన కృతజ్ఞతను తన ఆత్మ కథలో రాసుకున్నాడు. "మహిమ అంతా దేవునికే చెల్లిస్తాము. అయితే ప్రార్థించేవారికి పరిచర్య చేసే ఆధిక్యతను ఆయన నాకిచ్చిన విషయాన్ని ఎన్నడూ మరచిపోను. మా ఆత్మలను కదిలించిన ప్రార్థన కూటాలు మా సంఘంలో జరిగేవి. విజ్ఞాపన ప్రార్థన బలంతో ఆకాశ నగరాన్ని ముట్టడించే సత్తాగలవే ఆ ప్రార్థనలన్నీ." సంఘ ప్రార్థన మీటింగు ఆ సంఘానికి ధర్మామీటరు వంటిదని స్పర్జన్ భావించాడు. సంఘంలో సోమవారం రాత్రి జరిగే ప్రార్థనలు చాలా సంవత్సరాలపాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. ప్రతి సోమవారం రాత్రీ స్పర్జన్‌గారి సంఘం చాలా భాగం తీవ్రతతో మనసారా విజ్ఞాపన చేసేవారితో నిండిపోయి ఉండేది.


"స్పర్జన్‌గారి దృష్టిలో ప్రార్థన మీటింగు వారంలో అతి ప్రాముఖ్యమైనది. ఈ మీటింగులో ఆ ప్రియ దైవసేవకునితో సన్నిహితంగా మేము మెలిగేవారం. ప్రసంగ కూటం, స్తుతి కూటం అంటే మాకు చాలా ఇష్టం. అయితే ప్రార్థన కూటాన్ని పక్కన బెట్టడం తగదు." తన సంఘస్థులు నిజంగా ప్రార్థించడం నేర్చుకోవాలన్నది స్పర్జన్ ఆసక్తి. తన సంఘస్థులకు అతడు ప్రార్థన నేర్పించాడు. బోధించడం ద్వారా కాక తన ఆదర్శం ద్వారా నేర్పించాడు. అతడెంతో వాస్తవికంగా ప్రార్థించడం విన్న సంఘస్థులు తాము ఏదో పదాలు వల్లెవేస్తూ ప్రార్థించడం గురించి సిగ్గుపడేవారు. అతని పరిచర్య అంతటిలోనూ అతని ప్రసంగాలు తమనెంతో కదిలించాయని అందరూ అనేవారు. అంతకన్నా ఎక్కువగా అతని ప్రార్థన తనను కదిలించిందన్నారు డి. యల్. మూడీ. తన మొట్టమొదటి ఇంగ్లాండు పర్యటన తరువాత అమెరికా తిరిగివెళ్ళాక "స్పర్జన్‌గారి ప్రసంగం విన్నారా?" అని అడిగితే "అవును, అయితే అంతకన్నా ముఖ్యంగా ఆయన ప్రార్థించడం విన్నాను" అని జవాబిచ్చాడు. స్పర్జన్ మిత్రుడు ఒకరు స్పర్జన్ ప్రార్థన జీవితం గురించి ఇలా వ్యాఖ్యానించాడు, "అతని బహిరంగ ప్రార్థన ఒక ప్రేరణ. అయితే కుటుంబంతో ఆయన చేసే ప్రార్థనలు మరింత అద్భుతాలు. కుటుంబ ప్రార్థనలో స్పర్జన్‌గారు దేవుని ఎదుట మోకరిస్తే తన వాక్పటిమతో వేలమందిని మంత్రముగ్ధుల్ని చేసినదానికంటే మరింత ఉన్నతుడుగా కనిపిస్తాడు."

సంఘానికి ఉన్న అత్యవసరం మరొక ప్రసంగ చక్రవర్తి కాదు, అనేకమంది ప్రార్థన చక్రవర్తులే అని స్పర్జన్ పూర్తిగా గ్రహించాడు. అతడు వ్రాసిన పుస్తకాలెన్నింటిలోనో ఈ విషయంలో తన అభిప్రాయాలు వెలిబుచ్చాడు. "నీవెందుకు ప్రార్థించాలో మరొక కారణం ఇయ్యమంటావా? నేను నా శక్తి అంతా ధారపోసి ప్రసంగించాను. ఇక ఆపైన ఏమీ చెప్పలేను. నా ప్రసంగాలు సాధించలేనిదానిని నీ ప్రార్థనలు సాధిస్తాయి గదా. సంఘం ప్రసంగాలు, ప్రకటనల్లోనే నిమగ్నమై పోయింది. ప్రార్థించే హస్తాలు చాపడం లేదు. ఓ నా ప్రియ మిత్రులారా, ప్రార్థనలో వ్యాకులం చెందుదాము రండి. . ." ప్రార్థన విశ్వాసికి ముఖ్య గమ్యం.

మన భారతదేశంలో అక్కడక్కడా చిన్న చిన్న ఉజ్జీవాలు తలెత్తడం గురించి వింటున్నాము. మన స్థానిక సంఘాలలో, నగరాలలో అలాటి ఉజ్జీవాలు అవసరమని చాలామంది అంటున్నారు. ఈనాడు క్రీస్తు యేసు నిజమైన ఉజ్జీవ శక్తితో మనలను దర్శిస్తే, ప్రార్థన పునాది అనేది లేకుండా అటువంటి దీవెన ఎలా నిలుస్తుంది? కేవలం మాటలతో ఉజ్జీవం కనిపించి, మోకాళ్ళపై ఉజ్జీవం లోపిస్తే అది వేషధారణ కాదా? మన ప్రార్థన కూటాలు ప్రసంగ కూటాలవలె, స్తుతి కూటాలవలె క్రిక్కిరిసి ఉండవలసిన

సమయం వచ్చింది. అప్పుడు మాత్రమే నిజమైన ఉజ్జీవం వచ్చి నిలిచి ఉంటుంది. స్పర్జన్‌గారి వలె ప్రార్థన కూటాన్ని మనకు అత్యంత ప్రాముఖ్యమైన కూటంగా చేసుకుందాం.

చివరిగా దేవుని శక్తి కొరకు ప్రార్థించి నిగూఢమైన సంగతులు తెలిసికొనగలమని మనకు గోచరము కాని అదృశ్య అనుభవాల్ని పొందగలమని గొప్ప భక్తులు నేర్పించగలరు స్పర్జన్ మన ఆత్మీయ జీవితాల్లో మెళకువలు పొందుటకు ఆయన ఆశయాలను ధ్యానం చేసి జీవితాన్ని తరింప జేసికొనగలము.



# 8. చార్లెస్ జి. ఫిన్నీ

కాలము : 19వ శతాబ్దము

పరిచర్య : ఉజ్జీవం గల సువార్తకుడు

వాక్యభావము : సంఖ్యా 11:23

**"యెహోవా బాహు బలము తక్కువైనదా?"**

ఛార్లెస్ ఫిన్నీ ప్రార్థనాత్మగల గొప్ప భక్తుడు. ఎన్నో ఆత్మీయ మెళకువలను బోధించాడు. అన్ని దహించిన రీతిగా వీరి పలుకులు హృదయాల్లో గొప్ప సంచలనం కల్గించగా గొప్పగా గుర్తించబడి అనేక ఆత్మలను మేల్కొల్పాడు.

అమెరికా దేశానికి చెందిన చార్లెస్ ఫిన్నీ చేసిన ఉపవాస ప్రార్థన వలన దేవుని యొక్క అద్భుత శక్తి మనుష్యుల హృదయాలలో దూరి ఆధ్యాత్మిక పశ్చాత్తాపము, రక్షణ, నూతన జన్మ అనుభవాలు పొందుటకు కారణమైంది.

ఆయన కాపరులకెన్నో హెచ్చరికలు వ్రాసాడు.

క్రీస్తు వలె సువార్తను ప్రేమించి ప్రకటించుటకు బాధ్యత కల్గి ఉండాలి. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొంది శక్తితో సేవ చేయాలి. మనకు దేవుడిచ్చిన పిలుపు వాక్యజ్ఞానంతో నిండిన తలతో కాక హృదయానికే చెందు సంచలనాన్ని కల్గించాలి. దేవునితో కలిసి నడవాలి. పనిచేయాలి. మోకరించి బైబిలు చదవాలి. ఆత్మ వెలుగుకై కనిపెట్టాలి. ఆత్మ శక్తితో నివేదించాలి. తలంపు, తీర్మానము అనుభూతి మాట క్రియలలో పరిశుద్ధులుగా నుండి జీవించాలి.

ప్రభువు యొక్క ద్రాక్షతోటలో 'పెల్లగించుటకును, నాటుటకును' (యిర్మీ.1:10) నియమింపబడిన ప్రవక్తయైన యిర్మీయావలె ఛార్లెస్ జి.ఫిన్నీ గారు దేవుని చేత అభిషేకించబడిరి. అతడు లోతైన ప్రార్థన, పరిశుద్ధత మరియు భారము కలిగిన వ్యక్తి. తనను తాను పూర్తిగా ఖాళీ చేసుకొని పరిశుద్ధాత్మచే నింపబడియుండెడివాడు. అతని బోధలు మెరుపులవలె శక్తివంతముగానుండి ఎంతటి బలమైన ఛాందసవాదుల హృదయములోనికైననూ దూసుకొనివెళ్ళి, వారిని ఒప్పించెడివి. అతని ప్రార్థనలు చిన్నపిల్లవాని పలుకులవలె సామాన్యముగా ఉన్ననూ కొన్నిసార్లు వినువారు బహుగా ఆశ్చర్యపడునంతగా విన్నూత్నముగా నుండెడివి.

పాపము మీదికి వచ్చే దేవుని తీర్పును గూర్చి అతడు ఎంతోస్వేచ్ఛ మరియు శక్తితో ఉరిమిననూ తదుపరి అతడు దేవుని సువార్త యొక్క కనికరమును ఎంతో మృదువుగాను కన్నీటితోను అందించెడివాడు. ఎటువంటి అనుమానము లేకుండా, అతడు అమెరికా దేశమునకు 19వ శతాబ్ధపు ప్రవచన స్వరముగా పరిగణింపబడెను. బండబారిపోయిన లేక సువార్తను వ్యతిరేకించెడి ప్రాంతాలలో సైతం అతని పరిచర్య ద్వారా ఉజ్జీవము కలిగెను. ఫిన్నీగారి ఆత్మకథలో అధికభాగము పరిశుద్ధాత్ముని యొక్క ప్రత్యక్షతలతో నిండియుండెడిది. ఒకానొకసారి  ఒక గృహపాఠశాలయందు ఫిన్నీ బోధిస్తున్నప్పుడు, "ఒక ఆశ్చర్యకరమైన గంభీరత ఆ సమావేశము మీద దిగగా సంఘమంతయు తమ కుర్చీలనుండి క్రింద పడినవారై దేవుని దయకొరకు దుఃఖించిరి". "ఒకవేళ నా రెండు చేతులలో రెండు ఖడ్గములున్నప్పటికీ నేను వారిని నరుకగలిగినంతకంటే త్వరగా వారందరూ రెండు నిమిషములలో నేలమీద సాష్టాంగపడి మోకాళ్ళూనిరి",అని ఫిన్నీగారు చెప్పిరి. ఫిన్నీ క్రీస్తు కృపను గూర్చి చేసిన బోధకూడా వినబడనంతగా వారి ఏడ్పులు, రోదన ఎంతో బిగ్గరగా ఉండినవి.

ఫిన్నీగారిని చూచినంతనే ప్రజలు పాపపు ఒప్పుకోలునకు నడిపించబడు నంతగా ఆయన పరిశుద్ధాత్మ అభిషేకముతో ఎంతగానో నిండియుండేవాడు. న్యూయార్క్‌లోని కూటములు జరుపుచున్నప్పుడు ఆయన ఒక పెద్దకర్మాగారమును సందర్శించెను. అక్కడివారు ఫిన్నీని చూచినంతనే ఒకరి వెంబడి ఒకరు పాపమును గూర్చి ఒప్పించబడినవారై విరిగిన హృదయముతో రోదించుచూ ఏడ్వటం మొదలు పెట్టిరి. ఫిన్నీ వారిని క్రీస్తు తట్టునకు నడిపిస్తున్న తరుణములో కర్మాగారములోని యంత్రములన్నియు ఆపవలసివచ్చెను.

నిత్యమైన ఫలితాలను పొందుటకై పరిశుద్ధముగా జీవించుట యొక్క ఆవశ్యకతను గూర్చి ప్రజల మనస్సులలో ఫిన్నీ చెరగని ముద్ర వేశాడు. అతని సభలలో క్రీస్తును అంగీకరించినవారిలో నూటికి 85మందికిపైగా అంతమువరకూ క్రీస్తుకు నమ్మకముగా నిలిచారు. మూడీ అంతటి గొప్పసువార్తీకుని సభలో క్రీస్తును అంగీకరించినవారిలో 70% మందిదాకా ఆ తరువాతి కాలములో ఆత్మీయంగా వెనుకబడిరి. అయితే ఇట్టి ఫలితములు గంటలకొద్దీ చేసిన ప్రార్ధనలకు జవాబులే. అయితే కేవలము ఫిన్నీఒక్కని ప్రార్ధనలే ఆ పరలోకపు ఉజ్జీవమునకు కారణము కాదు; దేవుని రహస్య ధననిధిలోని ఇద్దరి ప్రార్ధనలచే ఇతని ప్రార్ధనలు బలపర్చబడేవి. ఫాదర్ నాష్ మరియు ఏబెల్ క్లారి అనువారి రహస్యమైనప్పటికీ శక్తివంతమైన విజ్ఞాపనలు దేవుని శక్తివంతమైన కార్యములకు అనువైన పునాదిగా నిలిచినవి. ఏబెల్ క్లారిగారు ఫిన్నీతోపాటే రక్షించబడ్డారు. బోధించుటకు అర్హత కలిగియున్నప్పటికీ వారికి

ప్రార్థించుభారం ఎంతోఅధికముగా ఉండుటవల్ల వారు బోధించలేక పోయేవారు. వారి సమయము, బలమంతయూ ప్రార్థించుటకై వెచ్చించెడివారు. ప్రార్ధనాభారమును తట్టుకొనలేక మెలికలు తిరిగిపోవునంతగా వేధనతో ప్రార్థించేవారు. క్లారిగారి మరణానంతరం ఫిన్నీ అతని ప్రార్ధనా పుస్తకమును కనుగొనిరి. క్లారిగారి హృదయము మీద ఎటువంటి ప్రార్ధనా భారము పెట్టబడినదో అదేవిధమైన ఆశీర్వాదపు కుమ్మరింపు ఫిన్నీగారి పరిచర్యమీద చూడగలిగిరి.

ఫాదర్ నాష్‌గారు తనజీవితమంతయు దీర్ఘకాలిక విజ్ఞాపనా ప్రార్ధనలయందు గడిపిరి. ఫిన్నీగారితో కలసి ఒక ప్రార్ధనాంశముల పట్టిక పెట్టుకొని ప్రార్థించుట వలన ఫిన్నీగారి పరిచర్య అత్యుత్తమ ఫలితాలను చూచుటకు నిస్సందేహముగా కారకులైరి. వీరు కూటములకు వెళకుండా అనేకమార్లు ప్రసంగించకుండా, కేవలము తన గదియందు లేక అరణ్యప్రాంతములలో శక్తివంతమైన ప్రార్ధనలో ప్రభువుతో పోరాడేవారు. కనీసం తెల్లవారైననూ కాకమునుపే నాష్‌గారి ప్రార్ధన దాదాపు కిలోమీటరు వరకూ ఉన్న ప్రజలు వినగలిగేవారు మరియు దేవుని సన్నిధి బహుబలముగా వ్యాపించెడిది.

ఛార్లెస్ ఫిన్నీ, ఫాదర్ నాష్ మరియు ఏబెల్ క్లారి వంటి అద్భుత వ్యక్తుల చరిత్రను నేటి సంఘము అభినందించడము కంటే ఎక్కువగా అనుకరించ వలసియున్నది. ఉజ్జీవమును మనము చూడవలెనంటే మనము పశ్చాత్తాపపడి వారు ప్రకటించిన సత్యములను (పరిశుద్ధ సత్ప్రవర్తనను గూర్చిన సత్యము, మరుగుగానుండి చేసే విజ్ఞాపనను గూర్చిన సత్యము మరియు యేసు కొరకైన అచంచలమైన ప్రేమ) అనుసరించాలి.

చివరిగా ఆయన సేవలో పాపుల పట్ల ప్రేమ, కనికరము కల్గి రక్షణకై ఆసక్తి కనపర్చేవాడు. ఆత్మల రక్షణార్థం ప్రాణము పోగొట్టుకొనుటకైనా సిద్ధపడాలని హెచ్చరించాడు. ఆత్మల రక్షణ అంశాలు పద్ధతులు అధ్యయనము సదా చేయాలని తెల్చేవాడు. సేవకు పిలిచిన దేవునినే తనకు శక్తి కావాలని గోజాడి ప్రార్థించి అందరూ అలాగే చేయాలని ఆశించేవాడు. ప్రతి వ్యక్తితో వ్యక్తిగతంగా సంధించి మొహమాటం, నిర్లక్ష్య భావం చూపరాదని యీ దేవుని పనులు తేలిక భావంతో చేయరాదని యిర్మీయ 48:10 “యెహోవా కార్యము అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడని హెచ్చరించేవాడు”. గొప్ప భక్తుని జీవితం నేటి ఆత్మీయ జీవిత యాత్రలో వెలుగుబాటగా తలంచి ధైర్యంగా ఆత్మజాలరిగా సాగిపో నేస్తమా!”



# 9. కౌంట్ జింజెన్ డార్ఫ్

కాలము : 1727

పరిచర్య : జర్మనీలో మొరావియన్ ఉజ్జీవము

వాక్యభావము : నిర్గమ 33:15

**"నీ సన్నిధి రాని యెడల యిక్కడ నుండి మమ్మును తోడుకొనిపోకుము"**

ఎందరో భక్తుల జీవితాల ధ్యేయము గ్రహించినచో వారి ఆశయాలన్నీ యేసు మాత్రమే కల్గియుండుట. క్రీస్తు సిలువ తప్ప మరొకటి హృదయ స్పందన కల్గించలేదని నమ్మేవారు. కఠిన హృదయాలను కరిగించే బోధ క్రీస్తు బోధ, సిలువ బోధ మాత్రమే అది గాయాలను చేసి మాన్పుతుంది. పాపాన్ని చంపి, పశ్చాత్తాప పడిన ఆత్మకు నూతన జీవాన్నిస్తుంది. సాధుసుందర సింగ్ భక్తుడు చెప్పిన మాటలే ఎందరో అనుకరించారు. "నాశ్రమల్లో, బాధల్లో క్రీస్తు సిలువయే నాకు ఆదరణ, నిరీక్షణ, ఉత్తేజాన్ని కల్గించేది. క్రీస్తు తన ఐశ్వర్యాన్ని వదలి సిలువను సహించగా ఆయన కొరకు ఆత్మలను సంపాదించుటకై నేను నా సిలువను మోయడమేమి గొప్ప తనము కాదు కదా! " యీ భావములే జీవితాశయము కల్గి జీవించారు.

డార్ఫ్ జీవితంలో దేవుని సన్నిధి సదా అనుభవిస్తూ అదే అంశం బోధించే వారు బహుశా ప్రార్థించే విశ్వాసి జీవితంలో బయలు పర్చే అనుభవ ప్రభావము చల్లారిన ఆత్మలకు నిరుత్సాహపరుచుటకు సంఘానికి విరుగుడుగా నుండి ఉజ్జీవంతో తేజోమయమైన ఉత్సాహాన్ని కల్గించేది. ఒక్క వ్యక్తి ప్రార్థనాత్మ అనేక దేశాలను ప్రభావితం చేయగలదని ఆయన జీవితమే సాక్ష్యముగా మనల్ని ప్రోత్సాహాన్ని అందించింది.

సంఘ చరిత్ర అంతయూ చూచినట్లయిన యేసుప్రభుని మిక్కిలిగా ప్రేమించువారు ఆయన సన్నిధియొక్క ప్రాముఖ్యత ఎంతో అవసరముగా గుర్తించెడివారు. జిన్‌జెన్‌డోర్ఫ్ ప్రభువు ఇట్టితలంపు కలిగిన ప్రవక్తల వర్గమునకు చెందినవారు. క్రీస్తులో అన్యోన్య సహవాసము కలిగియుండుట క్రైస్తవ జీవితమునకు ఒక ప్రాముఖ్యమైన ప్రత్యక్షతగా తలంచెడివారు. ఈ జిన్‌జెన్‌డోర్ఫ్ వారి జీవితములో "ఆయన దీవెనకరమైన సన్నిధి'' ఒక దహించెడు అంశముగా ఉండెడిది. వీరి యౌవనదినములలో ఎంతోప్రసిద్ధికెక్కిన ఒప్పుకోలు, తన జీవితపు దీక్షావాక్యముగా ఉండెడిది: "నాకున్న బలమైన ఆశ లేక ఆకాంక్ష – యేసు మరియు యేసు మాత్రమే".

**ప్రార్ధనాపరుడు:**

జిన్‌జెన్‌డోర్ఫ్‌గారికి క్రీస్తు పట్ల ఉన్న ప్రగాఢమైన ప్రేమయొక్క పర్యవసానము ఒక నిబద్దత కలిగిన ప్రార్ధన జీవితము కలిగియుండుటయే. ప్రభువగు జిన్‌జెన్‌డోర్ఫ్ వారు ప్రభలమైన ప్రార్ధనా రహస్యము తన జీవితపు తొలిదినములలోనే నేర్చుకొని యున్నారు. తన 16వ ఏట హాల్లేనందున్న కాలేజిని వదలకపూర్వము తాను స్థాపించిన ప్రార్ధనాగుంపులు లేదా 7 ప్రార్ధనాసంస్థల పట్టికను ఫ్రాంకే అను ప్రముఖ ప్రొఫెసర్‌గారికి అందజేసెను. ఈ అత్యున్నతమైన మొరేవియన్ ఉజ్జీవమునకు పూర్వమే, నిత్య నూతనమైన పరిశుద్ధాత్మ యొక్క క్రుమ్మరింపు కొరకైన ప్రార్ధనలను ప్రోత్సహించెడివారు. ఈ విధముగా జరిగిన ప్రార్ధనల ఫలితమే 1727 ఉజ్జీవము ఉత్పన్నమైనదని జాన్ గ్రీన్‌ఫీల్డ్‌గారు అభివర్ణిస్తారు. ఈ విధముగా సంఘచరిత్ర అంతటిలో 1727వ సంవత్సరములో మొదలుపెట్టబడిన అద్భుతకరమైన ప్రార్ధనా ఉజ్జీవము ఒక 100 సంవత్సరాలు కొనసాగింపబడుట మరెచ్చటైనా చూడగలమా? దీనినే “గంటల కొలది జరుగు విజ్ఞాపన”గా గుర్తించారు. ఈ విధముగా సహోదరులు మరియు సహోదరీలు రిలే మాదిరిగా సంఘము యొక్క పని మరియు సంఘ అవసరతల కొరకై విడువక, ఎడతెగక ప్రార్ధన చేయుట అనునదియే దీని సారాంశము. బలముగా ప్రార్ధన చేయు వ్యక్తియొక్క ప్రభావము, శక్తిహీనమైన సంఘమునకు విరుగుడుగా ఉన్నది. జిన్‌జెన్‌డోర్ఫ్ ప్రభువుగారి ప్రార్ధనాజీవితము ఒక చిన్న తెగ లేక జాతితో ఆగిపోలేదు. తుదకు ప్రపంచమంతయూ ప్రభావితము చేయబడులాగున కొనసాగెను.

**గొర్రెపిల్ల కొరకైన ఆత్మలు:**

జిన్‌జెన్‌డోర్ఫ్‌గారు యేసుప్రభువు పట్ల తనకు ఎంతటి ప్రగాఢమైన ఆశకలిగి యుండెడివారో అంతటి ఆశ నశించు ఆత్మలపట్ల కలిగియుండెడివారు. ఒక మండుచున్న లేక జీవము కలిగిన ప్రేమ మరియు ప్రార్ధనాశక్తి కలిగిన పిడికెడు అనగా బహుకొద్దిమంది ప్రవక్తలద్వారా లోకమంతా సువార్తీకరణము చేయవలెనన్న ప్రగాఢ నిశ్చయత కలిగియుండేవారు. వారి నాయకునికి కలిగిన ఈ ధృడమైన భావోద్వేగమును మొరేవియన్ సహోదర సహచరులు వెనుతీయక అంగీకరించెడివారు. ఈ నూతనముగా స్థాపించబడిన, మిషనరీల కొరకైన ఆశ లేక అభిలాషను పేర్కొనుటకు ఒక ముద్రిక రూపించవలసివచ్చెను. ఈ ముద్ర కెంపు లేక రక్తవర్ణములోనున్న గొర్రెపిల్లను ఆధారము చేసికొని ఎత్తబడిన పునరుత్థానపు సిలువ, జయోత్సాహముతో కూడిన ధ్వజముగా ఎత్తబడి ఈ క్రింది దీక్షావాక్యము కలిగియుండెను: “మన గొర్రెపిల్ల జయించెను, అతని వెంబడించెదము రండి”. సువార్తను లోకమంతటికి అందించవలసిన

బాధ్యతగలవారుగా తమ్మును తాము లోకమునకు ఋణస్థులుగా ఈ మొరేవియన్‌లు భావించెడివారు. స్వయమును ఉపేక్షించుకొని, త్యాగము, విధేయత కలిగిన జీవనశైలిని స్వీకరించువారుగా ఉండవలెనని బోధించెడివారు. గొర్రెపిల్ల పిలుపునందుకొనినవారు మొట్టమొదటసారిగా వెళ్ళునప్పుడు ఎంతటి కఠినమైన, హీనమైన ప్రాంతములకైనను వెళ్ళగలిగిన వారుగా ఉండవలెనని నొక్కి చెప్పబడెదరు. కార్యమును ఆరంభించుటలోని పట్టుదల, శ్రమలలోని సహనము, కష్టములలో ధైర్యము మరియు క్రీస్తు కొరకు, నశించు ఆత్మలకొరకు ఉన్న సమర్పణ విషయంలో ఏ సిలువ సైనికుడు కూడా మొరేవియన్ సహోదరులను అధిగమించలేదు.

**<u>ప్రపంచ సౌవార్తీకరణకై పురికొల్పుట:</u>**

1791వ సం॥పు సౌవార్తీకరణ నివేదికలో మొరేవియన్‌లు మిషనుల కొరకు వారికున్న ప్రేరణను ఎంతో అందముగా వివరించిరి. వారి సహోదరులను దూరపు ప్రాంతములకు మిషనరీలుగా పంపుటయందు, యేసుక్రీస్తు అను రక్షకుని సువార్త అందరికి అందించుటలో ఒక తీక్షణమైన కోరిక కలిగియుండిరి. సాతాను బంధకములలో మరియు పాపదాస్యపు కాడి క్రిందను, చీకటిలో కూర్చుండి మూలుగుచున్న వేవేలమంది ప్రజలను గూర్చి వినినప్పుడు వారు ఎంతో దుఃఖితులైరి. దేవుని వాక్యమందలి మహిమకరమైన వాగ్దానములనుబట్టి క్రీస్తు యొక్క మరణము మరియు శ్రమలకు అన్యులు తగిన బహుమానములు అని తలంచిరి. ప్రభువైన యేసు క్రీస్తు ఆజ్ఞను అనుసరించి పూర్ణనిశ్చయతతో మరియు విధేయతతో భూలోకమంతటికి సువార్తను ప్రచురించుటలో ప్రభువునందు తమ ప్రయాస వ్యర్థము కాదని జ్ఞాపకము చేసికొనెడివారు. వారికున్న అల్పమైన విధానములు మరియు అర్హతలనుబట్టి దిగులునొందెడివారు కారు. వారు అన్యుల రక్షణ కొరకై ఎంతో ఆశకలిగి, శ్రమలు సహించుచూ అవసరమైతే ప్రాణము పోవునంతగా ప్రయాసపడుటకు నిశ్చయించుకొనిరి. అయిననూ పాపములో జీవించుచున్న సహోదరుల కొరకై రక్తము కార్చిన రక్షకుడైన యేసుపట్ల వారికుండిన ప్రేమ వారి విచారకర పరిస్థితులన్నిటిని అధిగమించునట్లుగా చేసెను. వారు దేవుని యందలి శక్తితో ముందుకు కొనసాగి పోవుచుండగా ప్రభువు వారి పక్షమున అనేక అద్భుతకార్యములు చేయుచుండెను. మానవాళి అంతయూ రక్షకుని ప్రేమించుట ద్వారానే ఇతరులను ప్రేమించగలరు, అను రహస్యము మొరేవియన్‌లు ఎరిగియున్నారు. 1732 అక్టోబర్ 8న ఒక డచ్ ఓడ కోపెన్‌హాగన్ హార్బర్ నుండి డానిష్ వెస్ట్ఇండీస్‌కు బయలుదేరి వెళ్ళెను. ఆ నౌకయందు మొట్టమొదటి మిషనరీలు: కుమ్మరిపని చేయు జాన్ లెనార్డ్ డాబర్ మరియు వడ్రంగి పనిచేయు డేవిడ్ నిట్ష్‌మన్‌గార్లు. ఈ ఇద్దరు మిషనరీలు

ఎంతో నేర్పుగలవారై వెస్టిండీస్‌నందున్న బానిసలను కలసికొనుటకు, తమ్మును తాము బానిసత్వమునకై అమ్మబడుటకును సిద్ధపడినవారైరి. తెరచాపలు ఎత్తబడి ఓడ కదలుచున్న సమయములో "చంపబడిన గొౖరెపిల్ల తన కొరకు శ్రమలు అనుభవించిన వారికి బహుమానములు ఇచ్చును" అను వారి రణరంగపు కేక అందరి మిషనరీల కేకగా ఉండునని ఎలుగెత్తి చాటిరి. దేవుని గొౖరెపిల్లయైన యేసుక్రీస్తుని కొరకైన అభిలాష మాత్రమే రక్షణలేని ఆత్మల కొరకైన ఆశను మించునదిగా ఉండెను.

**<u>వారు అన్నింటిని సమిష్ఠిగా ఉంచుకొనిరి:</u>**

జిన్‌జెన్‌డోర్ఫ్ గారికి కలిగిన మరియొక దర్శనమేదనగా ఆదిఅపోస్తలీక సంఘమును తిరిగి సమకూర్చుటయే. ఒకరినొకరు ప్రోత్సహించుకొని, సహాయము చేసికొని, ప్రేమించి ఇతరుల పట్ల పూచికత్తు కలిగిన అపోస్తలిక్‌గా తన్నుతాను ఉపేక్షించుకొనుట, త్యాగము విధేయత కలిగిన జీవనశైలిని స్వీకరించు వారుగా ఉండవలెనని బోధింపబడెడివారు. చాలామట్టుకు హెర్న్‌హట్ అను కుగ్రామమందు జిన్‌జెన్‌డోర్ఫ్ గారి దర్శనము కార్యరూపము దాల్చెను. అందరము ఒక్కటే సంఘము అను లోతైన గ్రాహ్యము కలిగినవారై చిన్నగుంపుల ద్వారా ఒకే అవసరతలు, ఒకే ఆశక్తి మరియు ఐక్యపరచు కీర్తనలు మరియు ఎడతెగని ప్రార్ధనకూటములు కలిగియుండిరి. 1738వ సం॥న జాన్‌వెస్లీగారు ఈ సంతోషభరితమైన ప్రాంతమును దర్శించినప్పుడు ఎంతో ముగ్ధులై తన దినచర్య పుస్తకమునందు ఈ విధముగా వ్రాసి కొనిరి: "నా జీవితకాలమంతయూ ఇచ్చట సంతోషముగా గడిపియుందును... సముద్రము నీటితో కప్పబడినంతగా ఈ భూమిని క్రైస్తవ్యము ఎప్పుడు నింపును?".

**<u>దేవునికి సమీపముగా నుండుట తప్ప అతనికి మరియొక ఆనందము లేదు:</u>**

ఏ విధముగా చూచిననూ జిన్‌జెన్‌డోర్ఫ్ గారి జీవితము మచ్చ లేక లోపము లేనిదిగా ఉండెను. దేవునిపట్ల, దహించునంతగా అతనికున్న ఆశ మరియు ప్రభువైన యేసుక్రీస్తు ప్రేమకు కట్టుబడియుండుట చూడగా ఎవరైననూ కదల్చబడేవారు. ఈ క్రింది ఉత్తరము ద్వారా జిన్‌జెన్‌డోర్ఫ్ గారికి యేసుపట్ల ఉన్న దహించునట్టి ప్రేమ యొక్క దర్శనము చేయగలము. "మనము రక్షణను ప్రకటించు పద్ధతి ఈవిధముగా ఉండును: ప్రతిఒక్కరి హృదయముల తట్టు మన కొరకై మరణించిన ప్రేమగల గొౖరెపిల్లను ఎత్తిచూపుట... దేవుని కుమారుడైయున్నప్పటికీ మన పాపముల నిమిత్తమై సజీవయాగముగా సమర్పించుకొనెను... యేసు రక్తమును గురించి బోధించుట, మరణము వరకు యేసుక్రీస్తు చూపిన ప్రేమ మరియు క్రీస్తు యొక్క మరణము సంభాషణలయందు గాని తర్కములయందుగాని ఒక 15ని॥ల అయిననూ ప్రేమయైన

గొఱ్రెపిల్లను గురించి తప్ప వేరు సంగతి ఎత్తకుండా ఉండుట. ఆయనను గూర్చి, ఆయన యందున్న లేక ఆయనకు సంబంధించిన ఏ సద్గుణమును తప్పించి వేరొకటి పేరెత్తకుండా ఉండుట... 'ఆయనయందు విశ్వాసముంచు' అను ఆజ్ఞతప్పించి మరియొకటి బోధించకుండా ఉండుట... ఆయన మన కొరకు చేసిన ప్రాయశ్చిత్తము కంటే వేరొక సమర్ధించగలిగిన న్యాయము లేదని చెప్పుట... పాపవిముక్తిని లేక పరిశు ద్ధునిగా చేయునది మరియొకటి లేదు కాని ఇకను పాపము చేయని ఆధిక్యత కలదని.. దేవునికి సమీపముగా ఉండుటకంటే మరి ఎక్కువ సంతోషము దేనియందును లేదని, ఆయనను తలంచుచూ, ఆయనకు ఇష్టమగు పనులు చేయవలెనని; ప్రభువైన క్రీస్తును, ఆయన అనుగ్రహించు దీవెనలను పోగొట్టుకొనుటకంటే మించిన స్వపరిత్యాగము లేదని, క్రీస్తునందు తప్ప మరి ఎచటనూ జీవమును పొందలేమని" అతడు విశ్వసించెను.

జిన్‌జెన్‌డోర్ఫ్ గారి విజయము క్రీస్తును గూర్చి అత్యధికమైన ఆశక్తివలన లభించినదై యుండెను. అదేవిధముగా నేటి నవీన సంఘము యొక్క పతనము కూడా వారి ఆత్మల ప్రేమికుడైన క్రీస్తుయెడల వారికున్న అసంపూర్ణమైన శ్రద్ధ. ఈ దినములలో కూడా యేసుప్రభువు ఈ విధముగా నిలిచి మొర్రపెట్టుచున్నారు: "అయిననూ మొదట నీకుండిన ప్రేమను నీవు వదలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము" (ప్రక. 2:4,5).

చివరిగా క్రీస్తు కొరకు ప్రయాసపడిన విశ్వాసవీరునిగా డార్ఫ్ చాలా గొప్ప పరిచర్య కొనసాగించారు. పట్టుదలతో, శ్రమతో సహనముతో, నశించు ఆత్మల భారంతో సమర్పణతో సైనికుని వలె సర్వాంగ కవచములు సదా ధరించు వీరుని వలె సేవ కొనసాగించారు. దేవునిని సమీపించి కాలము గడుపుటలో సదా సంతోషించేవాడు. మనకు జీవమై యొక్క రక్షకుడు క్రీస్తుయేనని దృఢ నమ్మకము కల్గి విజేతగా జీవించి ధన్యుడయ్యాడు ఈ సాక్ష్యము నీ హృదయాన్ని ఉజ్జీవంతో నింపి సాక్షిగా జీవించు ఆశ కల్గించిందా?



# 10. క్రిస్మస్ ఇవాన్స్

కాలము : 17,18వ శతాబ్ధము

పరిచర్య : వేల్స్‌లో ఉజ్జీవము

వాక్యభావము : లేవీ 6:13

**"బలి పీఠము మీద అగ్ని నిత్యము మండుచుండవలెను".**

1766వ సంవత్సరం క్రిస్మస్ దినమందే జన్మించిన ఇవాన్స్ గారు "జాన్ బన్యన్ ఆఫ్ వేల్స్"గా పిలువబడుచుండెడివాడు. ప్రాముఖ్యముగా ఆయన గొప్ప ప్రార్థనాపరుడు. ప్రార్ధనయే ఆయనకు అనుదిన ఆహారముగా మరియు పరిశుద్ధాత్మయే తన ఊపిరిగా ఉండెను. సువార్త యొక్క ప్రతీఆశీర్వాదమునకు వారసుడిగా తనను తాను పిలుచుకొని, ప్రతి అవసర సమయములో దేవుని యొక్క కృపాసింహాసనము యొద్దకు ఎంతోధైర్యముగా వచ్చెడివారు. తన పరిచర్య దినములన్నిటిలో ఎక్కువ సమయము ఏకాంతముగా గడిపెడివాడు. అతడు తన పరిచర్యా కాలములో చాలా సంవత్సరముల వరకు పగటి కాలమందు ధ్యానించుటకై మూడుసార్లు మరియు అదే ధ్యానముకై మధ్యరాత్రి కూడా మేల్కొనుట తనకు వాడుకగా నుండెను.

తాను ఏదైనా సమావేశములో బోధించవలెనన్న పైనుండి శక్తిని పొందేవరకూ నిబంధనా దూతతో గంటలుకొలదీ ప్రార్థనలో పోరాడేవాడు. దేవునితో మాట్లాడిన పిమ్మట ప్రత్యక్షపు గుడారమునుండి బయటకు వచ్చిన మోషేవలె అతడు అప్పుడు సమాజము మధ్యకు వచ్చేవాడు. ఆత్మాభిషేకము పొందేవరకూ ప్రార్థనలో కనిపెట్టుటయే అతని విజయ రహస్యము. అతడు చింపిరిగుడ్డలతో అసహ్యముగా కనబడుచుండినప్పటికీ అనేకులు అతని బోధలు వినుటకు గుంపులుగా వచ్చి, అనేకపర్యాయములు పట్టరాని దుఃఖముతో, కన్నీటితో విలపించెడివారు.

అతడు ఏంగ్లిసెస్ అను ప్రాంతమునకు వచ్చినప్పుడు అక్కడ ఉన్న పది చిన్న బాప్టిస్ట్ సమాజములు నులివెచ్చని మరియు మందకొడి స్థితిలోనుండుటయూ మరియు తను ఒక్కడే తప్ప 150 మైళ్ళవరకూ తనకు మరో సహకారికూడా లేని పరిస్థితిని అతడు గమనించెను. అయిననూ అతడు తన పరిచర్యను ఎంతోచిత్తశుద్ధితో ప్రారంభించెను. అతడు ప్రారంభించిన మొట్టమొదటి ఉద్యమమేదనగా, ఆ స్థలములన్నిటిలోనూ ఒక దినమును ఉపవాస ప్రార్థనాదినముగా ఏర్పరచుట. అతితక్కువ కాలవ్యవధిలో తన పరిచర్యలో కలిగిన ఉజ్జీవమును బట్టి అతడు ఎంతో తృప్తుడయ్యెను.

ఈ దీవెనకరమైన ఆత్మీయ ఉజ్జీవమును చూచినవారు ఇవాన్స్ యొక్క బోధలచేత ప్రభావితులైన ప్రజలు ఆనందముతో నాట్యమాడేవారని సాక్ష్యమిచ్చిరి. దాని కారణంగా అక్కడి విశ్వాసులు "వెల్ష్ జంపర్స్(నటులు)"అని ఎగతాళిగా పిలువబడిరి. ఇంకొందరు చెప్పినదేమనగా, ప్రజలు భూకంపముచే వణికిన పట్టణస్థులవలె వీధులలోనికి పరుగులెత్తుచూ, నేలమీద పడి ఆర్తనాధాలు చేయుచూ దేవునికి మొక్కుపెట్టేవారు.

1794లో సౌత్ వెస్ట్ బాప్టిస్ట్ అసోసియేషన్‌నందు జరిగిన సమావేశమునకు ఇవాన్స్‌గారు ఆహ్వానించబడిరి. ఆ ప్రాంతమునకు దరిదాపు 200 మైళ్ళ ప్రయాణము. ఇవాన్స్‌గాఎరు తన ప్రయాణమును కాలినడకన ప్రారంభించి, దారి పొడుగునా తనదైన శైలిలో ధైర్యముతో బోదించుచూ వెళ్ళిరి. ఆ కూటములు వరుసగా మూడు ప్రసంగములతో మొదలు పెట్టబడవలసియుండగా, వాటిలో చివరి ప్రసంగము ఇవాన్స్‌గారు బోధించవల్సియుండెను. ఆ దినపు కూడిక ఆరులబయట ఏర్పాటు చేయబడెను. ఆ దినము విపరీతముగా వేడిగా నుండెను. ఇవాన్స్‌గారు లేచి ప్రసంగించుటకు మొదలుపెట్టిరి. 15 నిమిషములు ప్రసంగించారో లేదో, అనేకమంది తమ మోకాళ్ళమీద పడి, కొందరు విలపించుచూ, కొందరు స్తుతించుచూ, మరికొందరు సంతోషముతో చప్పట్లు కొడుతూ గంతులు వేయుట ప్రారంభించిరి. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగిపోలేదు. మరుసటి దినము తెల్లవారు వరకు, సాయంకాలమంతయూ, రాత్రంతయూ అన్ని దిక్కులలోనూ ప్రార్ధనా పరవశముతోకూడిన పాటలతో దద్దరిల్లినది.


క్రిస్మస్ ఇవాన్స్‌గారికి ఎలాగు ప్రార్ధించవలెనో తెలిసియుండుటచే వారు పరిశుద్ధాత్మ శక్తిని ఎరిగియుండిరి. ప్రార్ధనయనునది ఏదో వాడుక చొప్పున చేయుట లేదక సామాన్యమైనదిగా భావించక, ఒక బాధ్యతగా ఎంచి ప్రార్ధించవలెనని వీరు తలంచిరి. పరిశుద్ధాత్మ మీద అతడు చేసిన ప్రసంగములో అతడు మరుగుచేయబడిన ఈ సత్యమును మరలా మనకు జ్ఞప్తికి తెచ్చెను. "క్రీస్తు ప్రభువు మన పక్షముగా మనము లేకుండా ఒంటరిగా విజ్ఞాపన ప్రార్ధన చేస్తున్నారు. అయితే పరిశుద్ధాత్మ దేవుడు ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో మనద్వారా విజ్ఞాపన చేస్తున్నారు. మనము లేకుండా వారు ఆ పని చేయరు కానీ ప్రార్ధించుటకు మనలను ఉత్తేజపరుస్తారు. అయినను ప్రార్ధించుట మనము చేయవల్సిన పనే! తన ఇష్టానుసారముగా, తన చిత్తమును జరిగించుటకు మనలో కార్యసిద్ధి కలుగజేస్తారు. అంతేకాని ఆయన ఉద్దేశించి, ఆయనే పనిచేయరు. మనము ఉజ్జీవమును చూడవలెనన్న తప్పక ప్రార్ధించవల్సిందే!

గొప్ప భక్తులు లోకమే నా సేవా స్తలము అని భావించేవారు. ఎంత బలహీనుడనైనా ఎన్ని శ్రమల నెదుర్కున్ననూ నా మరణము వరకు అనేకులను ప్రభువు దగ్గరకు నడిపించగల్గితే చాలునని తృప్తితో జీవించేవారు. క్రీస్తు సిలువ ప్రేమను స్థాపించే వరకు నిలిచి సేవ చేసేవారు.

ఇవాన్స్ గారు ఆత్మల భారము కల్గి చేసిన సేవా ఫలితంగా ఉజ్జీవంతో నిండి ఉత్సాహంతో నాణ్యమాడేవారిని చూచి ఎగతాళిపాలయ్యేవారు. విలువైన సేవ చేసారు.

బాధ్యతగా ప్రార్థించు రీతిని ప్రజలు నేర్చుకోగల్గారు. ఉజ్జీవంనకు తాళము చెవి ప్రార్థనయేనన్న ఆశయంతో జీవించాడు. భూమిని ఆకాశాన్ని అంటుకోగల నిచ్చెన ఒక్కటే అదే క్రీస్తు సిలువ సిలువ లేకకుండా కిరీటము లభించదు. పరలోక రాజ్యాన్ని చేరతాము. ఘర్షణ లేకుండా వజ్రము మెరుగుపడదు. శ్రమలు లేకుండా క్రైస్తవుడు తీర్చిదిద్దబడలేడు.

విలియం కేరీ మాటలు అనేక భక్తుల జీవితాల్లో నెరవేరాయి. దేవుని నుండి గొప్ప కార్యాలను ఎదురు చూడాలి. దేవుని కొరకు గొప్ప కార్యాలను తలపెట్టాలి. ఇవాన్స్ గారు విద్యావంతుడు కాడు. ఒక్క క న్ను గలవాడైననూ అనేక ఆత్మల జాలరిగా గుర్తింపు గల సేవ చేసి విశ్వాస వీరుడయ్యాడు. గొప్ప భక్తుని జీవితం నిన్ను నన్ను ప్రభావితం చేయగా క్రీస్తు సాక్షిగా సాగిపోదామా ?



# 11. డేవిడ్ లివింగ్ స్టన్

కాలము : 1813 - 1873

పరిచర్య : ఆఫ్రికాలో సేవ

వాక్యభాగము : అపొస్త 1:14

**" ఏక మనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయు చుండిరి"**


దేవుని ప్రేమించు విశ్వాసులతో క్రీస్తు యేసునకు కల్గిన ఈ మనస్సు ఉంటుంది. ఆ మనస్సు ప్రతి విశ్వాసిలో నిలిచి ఉండాలని ప్రతిభక్తి గల బోధకుని ఆదర్శమైయుంటుంది. క్రీస్తు మనస్సు తగ్గించుకొనునది. అంతేకాదు పరిచర్య చేసే మనస్సు దేవుని చిత్తము నెరవేర్చే మనస్సు, క్షమించే మనస్సు, ప్రేమ నిండిన మనస్సు విశ్వాస వీరుల జాబితాలో నున్న వారందరీ యీ మనస్సు గ్రహించగలము. వీరి అనుభవాల జ్ఞానంతో ప్రతి చదువరీ క్రీస్తు స్వారూప్యములోనికి రావాలనేది కర్తవ్యముగా భావించాలి. భార్యను కోల్పోయి ఆరోగ్యము కోల్పోయి మోకరించి ప్రభువును ధ్యానిస్తూ మరణాన్ని ఎదుర్కున్న ధన్యజీవి.

డేవిడ్ లివింగ్‌స్టన్ 1813లో స్కాట్‌లాండ్‌లోని బ్లెన్‌టైర్ అనే స్థలములో జన్మించెను. తల్లిదండ్రులు దైవికమైనవారు గనుక "యధార్థముగా ఉండుట" గూర్చి చిన్న వయస్సులోనే నేర్పిరి. దాని ఫలితంగా చిన్నవయస్సులో ప్రభువుకు తన హృదయమునిచ్చెను. తన పదవ ఏట దూది పరిశ్రమలో ఉదయం 6 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసి, తరువాత 10 గంటల వరకు రాత్రిపాఠశాలకు వెళ్ళి, అర్థరాత్రి వరకు చదువుచుండెను. చిన్నప్పుడే అనేక పుస్తకాలు చదివాడు. తొమ్మిది సంవత్సరములు దూది మిల్లులో పనిచేసి, వచ్చిన డబ్బుతో వేసవిలో గ్రీకు భాషను, శీతాకాలములో వైద్యవిద్యను గ్లాస్కో యూనివర్సిటీలో నేర్చుకున్నాడు. లండన్ మిషనరీ సొసైటీ ద్వారా మంచి డాక్టరుగా గుర్తించబడి, చైనాకు మిషనరీ డాక్టరుగా వెళ్ళెను. తన 19వ ఏట 119వ కీర్తన పూర్తిగా కంఠస్థం చేసినాడు. క్రీస్తు అంటే తెలియక రక్షణ కొరకు వేదనతో ఉన్న గ్రామస్థులను గూర్చి డాక్టర్ రాబర్ట్ మఫెటన్ చెప్పగా, అతనితో డేవిడ్ 3 నెలలు ప్రయాణము చేసి, ఆఫ్రికాకు చేరెను. అక్కడ వారి భాషను నేర్చుకొనెను. ఒక గుంపు పెద్దను కల్సుకొనుటకు 100మైళ్ళు ప్రయాణము చేసి, పెద్ద యొక్క కుమార్తెను ప్రార్థనతో బాగు చేసి, ఆ గుంపు వారందరిని ప్రభువు వద్దకు నడిపించెను. అనేకమంది చాలా దూరమునుండి మందుల కొరకు వచ్చి, క్రీస్తు సువార్తను

విని వెళ్ళుచుండగా, సింహం ఒకటి ఎదురుపడింది. దానిని దేవుని సహాయముతో తుపాకీతో చంపివేసెను. ఆ సమయంలో తన చేతిగూడు పట్టు వదిలి బాధపడెను. మోబోట్స్ కొండప్రాంతాలలో 3 సంవత్సరములు సేవచేసి, మేరీ మఫెట్ను పెండ్లి చేసుకొనెను. మంచినీరు కొరకు 480 కిలోమీటర్లు ఎండలో ప్రయాణము చేసేవారు. మానసికముగా ఎన్నో కష్టాలను అనుభవించి, 31 సార్లు అడవి జ్వరముతో బాధపడెను. మందులు లేక బాధపడేవాడు. వాతావరణము సరిగ్గా లేదని తన భార్యను ఇంటికి పంపివేసెను. 5 సంవత్సరాల తరువాత తన భార్యను చూచెను. అప్పటికే డేవిడ్కి చెట్టుకొమ్మలు పొడుచుకొని, ఒక కన్ను పోయెను. కొంతకాలమునకు భార్య చనిపోయెను. మరలా ఆఫ్రికాకు వెళ్ళి, 2 సంవత్సరములు సేవ చేసెను. కొంతకాలమునకు ఆయన యొద్దనుండి ఏమీ సమాచారము లేనప్పుడు హెన్రీ స్టాన్లీని పంపించెను. స్టాన్లీ డేవిడ్ని చాలారోజులు వెదకి కనుగొని, మందులిచ్చి, తాను మారుమనస్సు పొంది వెళ్ళెను. తరువాత డేవిడ్ 2 సంవత్సరములు సేవచేసి, 1873 మే 1వ తేదీన తెల్లవారు జామున 4 గంటలకు మోకరించి, ప్రార్థిస్తూ, ప్రభువు సన్నిధికి చేరెను. ఆఫ్రికా దేశస్థులు అతని హృదయాన్ని ఆఫ్రికా దేశములో పాతిపెట్టారు. అతని దేహాన్ని మాత్రం ఇంగ్లండు దేశములో వెస్ట్మినిస్టర్ అను స్థలములో అనగా,ఘనతవహించిన లేక రాజవంశపు వ్యక్తులను సమాధి చేసే స్థలములో పాతిపెట్టిరి.

చివరిగా లివింగ్ స్టన్ గారు బాల్యం నుండి విద్యాశక్తితో వైద్య విద్యను స్వీకరించి చైనాలో మిషనరీగా వెళ్ళారు. వాక్యాల్ని కంఠస్థం చేయుటలో నేర్పగలవాడై, 119 కీర్తనలో వాక్యములు జీవి తాధారమయ్యాయి. ఆయన ప్రయాసలో ఆఫ్రికాలో వారి భాషను నేర్చుకొని అనేక శారారక వ్యాధుల నెదుర్కొని శ్రమతో సేవ చేసారు.

ఆయన బోధ సేవద్వారా ఆఫ్రికా ప్రజలు నేర్చుకున్న జీవిత విలువలు ఆచరణ యోగ్యాలు ప్రతి వ్యక్తి క్రీస్తు ప్రేమతో నింపబడాలి, సిలువను ధ్యానిస్తూ దీన మనస్సు కల్గియుండాలి. ఆత్మానుసారంగా నడుచుకోవాలి. ఆధ్యాత్మిక విలువల పై మనస్సు నిలుపుకోవాలి. క్రీస్తు రాకడకు సిద్ధంగా ఉండాలి. ఘనత గల గుర్తింపు పొందిన విశ్వాస వీరుని జ్ఞాపకాలు మనకు ఆదర్శం కావాలి. హల్లెలూయ.



# 12. డేవిడ్ బ్రెయినార్డ్

కాలము : 1747 వరకు 1718- 1747

పరిచర్య : సువార్త సేవ

వాక్యభాగము : లూకా 18:7

**" దేవుడు తాను ఏర్పరచుకొన్న వారు తన్ను గూర్చి దివారాత్రులు మెఱ్ఱ పెట్టుకొను చుండగా న్యాయము తీర్చడా ?"**

క్రైస్తవ విశ్వాస జీవితం సాధారణంగా నాలుగు స్థంభాల పునాదిపై ఆధారపడియుండెను. వాక్యబోధన, ప్రార్థన, గృహవాసం, రొట్టెవిరచుటతో పాటు కన్నీరు పరిశుద్ధాత్మ.

డేవిడ్ బ్రెయినార్డ్ మంచి విశ్వాసవీరునిగా ఆత్మీయ పోరాటాన్ని కొనసాగిస్తూ సాతాను ఉచ్చులలో ఉన్న మనుష్యులను విడిపించుటకు ప్రాణాలు లెక్క చేయక యుద్ధవీరుడిలా రాత్రంతా పట్టు విడువక చేసిన ఉపవాస ప్రార్థనల ఫలితతంగా కీకారణ్యములో నున్న రెడ్ ఇండియన్లు ఆత్మ రక్షణ పొందారు. ఆయన అపారమైన ప్రార్థనా ఫలితమే రెడ్ ఇండియన్లు మారుట. ప్రసంశము చేయుటకు ముందు, వెనుక గంట గంటకు, దినదినమూ ప్రార్థించేవాడు.

అడవిలో ఉదయమున వేకువజామున చాలా రాత్రి వరకు గడ్డి పరుపుపైన ప్రార్థించుచూ ఉపవాసముండేవాడు. దేహము చమటతో తడిచిపోగా, నా ప్రభువు చమట రక్తమగు వరకు ప్రార్థించలేదా ? అని తలంచువాడట. వీరి ప్రార్థన సేవా ఫలితంగా విలియము కేరీ, హెన్రీమార్టిన్ మిషనరీలు ఇండియాకు వచ్చి గొప్ప సేవ చేసి చిరస్మరణీయులయ్యారు.

"నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" (ద్వితీ 6:5). దేవుని కృపవల్ల డేవిడ్ బ్రెయినార్డ్ ఈ మొదటిదీ, గొప్పదీ అయిన ఆజ్ఞను పాటించాడు. త్యాగ భరితమైన ఆవేశంతో ప్రార్థించాడు. పరిపూర్ణమైన పరిశుద్ధతను వెంటాడాడు. పాపులను పశ్చాత్తాపానికై ప్రేరేపించాడు. ఇదంతా యేసుక్రీస్తు ప్రభువు పట్ల ప్రేమతో జరిగించాడు.

యేసు పట్ల డేవిడ్ బ్రెయినార్డ్‌కి ఉన్న ఆత్మ తీవ్రతను చాలామంది క్రైస్తవులు అర్థం చేసుకోగలగడం కష్టం. "అతనికి భౌతిక, వస్తుగతమైన ప్రపంచం ఎంతమాత్రం

విలువలేనిది. అతడు ఆదిలో ఉండిన హతసాక్షుల కోవకు చెందినవాడు. దేవునితో లోతైన ఆధ్యాత్మిక సహవాసాన్ని ఏర్పరచుకొనేందుకు అతడు మిగతా విషయాలన్నిటినీ వట్టివిగా ఎంచాడు." బ్రెయినార్డ్ డైరీలో ఇలా రాసి ఉంది, "పరిపూర్ణ పరిశుద్ధతకై దాహంగొన్నాను, అభిలషిస్తున్నాను, ఎదురుచూస్తున్నాను. దేవుడు నా ఆత్మకు ఎంత ప్రియమంటే ఈ లోకం అందులోని వినోదాలన్నిటితో సహా చాలా తుచ్ఛమైనవిగా నాకు కనిపిస్తుంది. మనుషుల మెప్పు నా పాలిట గులకరాళ్ళతో సమానం!"

అతడు చాలా సమయం ప్రార్థనకు వెచ్చించేవాడు. ప్రార్థన ఉపవాసాలకు కొన్ని రోజులు కేటాయించేవాడు. అడవిలోకి వెళ్ళి దేవునితో ఒంటరిగా గడిపేవాడు. "ప్రార్థన బ్రెయినార్డ్‌కి ప్రాథమ్యం అయింది. క్రీస్తుతో ఏకాంత సమయానికి రెండు గంటలు వెచ్చించడం అతనికెంతో ఆనందంగా ఉండేది. తెల్లవారుజామునే లేచి దేవునితో ఒంటరిగా ఆయన సన్నిధానంలో ఆనందించేవాడు. దేవునికై అతడు దప్పిగొన్నాడు. సజీవ దేవుడు అతనినెన్నడూ నిరాశపరచలేదు.

క్రీస్తును ప్రకటించే పట్టుదలతో బ్రెయినార్డు త్యాగభరితమైన, తనను తాను ఉపేక్షించుకొనే జీవిత విధానాన్ని ఎంచుకున్నాడు. వారానికి 20 గంటలవరకు అతడు గుర్రంపై ప్రయాణించేవాడు. త్వరత్వరగా వండిన గంజి, ఉడకబెట్టిన మొక్కజన్న విత్తనాలు, నిప్పులపై కాల్చిన రొట్టె, అరుదుగా కొంచెం మాంసం వెన్న మాత్రమే అతని భోజనం. కొయ్య పలకలతో కట్టిన చిన్న గది అతని నివాసం. చెక్కబల్లపై పరచిన గడ్డే అతని పడక.

రెడ్ ఇండియన్లలో నశించిన ఆత్మలకై అతడు అస్తమానం విజ్ఞాపన చేసేవాడు. ఎంత తీవ్రతతో ప్రార్థించేవాడంటే, ముగించి లేచినప్పుడు చెమటలు కారుతూ, సూటిగా నడవలేని స్థితిలో ఉండేవాడు. లూకా 18లో పదే పదే అడుగుతూ వచ్చిన వితంతువువలె డేవిడ్ బ్రెయినార్డ్ ప్రార్థనలకు ఎట్టకేలకు జవాబు దొరికింది. అతడు పశ్చాత్తాపం గురించీ, కృప గురించీ ప్రకటించగా రెడ్ ఇండియన్ల ప్రాంతాలు దేవుని శక్తివల్ల ఆయనవైపు తిరిగాయి.

అనేక సంవత్సరాలుగా త్రాగుబోతులుగా జోగుతూ ఉండిన యువకులు, వృద్ధ పురుషులు, మహిళలు ఆరేడు సంవత్సరాలు మించని బాలలు తమ ఆత్మల రక్షణకై అలమటించారు. ఆ ప్రాంతాలన్నీ ప్రార్థనలతో, కృపకై వారు చేసే ఆక్రందనలతో మారుమోగాయి. చాలామంది రెండు కాళ్ళపై నిలబడలేకపోయేవారు.


ప్రార్థనలో, ఉపవాసంలో గడిపిన అసంఖ్యాకమైన గంటలు, అతని భౌతిక బలహీనతను అధిగమించి అతడు కనుపరచిన విశ్వాస్యత, ఎదుర్కొన్న భయంకరమైన కడగండ్లు వీటన్నిటికీ ఇప్పుడు ప్రతిఫలం కనిపించింది. దేవుని అగ్ని దిగివచ్చింది.

చెప్పుకోవలసిన సంగతేమిటంటే అతడిక ఆశలు అడియాసలైపోయాయి అనుకొంటున్న సమయంలోనే ఇదంతా మొదలయింది. మహిమ, దీవెన వెల్లువెత్తే గడియలకు కొంచెం ముందుగా అతడు నిరుత్సాహంతో ఇక చాలించుకొందామనుకుంటున్నాడు.

ఇండియన్ల జీవితాలలో బ్రెయినార్డ్ ఇప్పుడు విపరీతమైన మార్పును చూశాడు. డైరీలో ఇలా రాసుకున్నాడు, “మరి ఏ ఇతర క్రైస్తవ సహవాసంలోనూ ఇంతగా దేవుని సన్నిధి, సహోదర ప్రేమ నెలకొన్నట్లు నేను చూడలేదు.”

డేవిడ్ బ్రెయినార్డ్ నాలుగు సంవత్సరాల కొద్దికాలంలోనే తన జీవితకాలపు ఆవేశం, ప్రార్థన, సువార్త ప్రకటన కుమ్మరించాడు. 1743-1747 మధ్య తన పరిచర్య జరిగించాడు. తన 29 వ యేట క్షయవ్యాధితో మరణించాడు. బ్రెయినార్డ్ తన డైరీలో ఒకసారి ఇలా రాసుకున్నాడు, “దైవసేవలో ఆరక వెలిగే దివ్వెగా ఉండాలని కోరుకున్నాను. ఊపిరి ఆగేవరకూ క్రీస్తు రాజ్యాన్ని నిర్మించదలచుకున్నాను.” ఈ ప్రార్థన అతని జీవితంలో అమోఘంగా నెరవేరింది.

చివరిగా గొప్ప భక్తుని జీవిత విశేషాలలో గుర్తించదగిన గొప్ప ఆశయము. ఆత్మ తీవ్రతతో చేసే దైవపరిచర్య. పేదరికం కోరి సామాన్య జీవితం జీవిస్తూ ఆత్మల జాలరిగా విజ్ఞాపన చేయుటలో ఎడతెగని ఓర్పు ప్రదర్శించేవాడు. చిన్న వయస్సులో క్షయవ్యాదితో బాధపడి ప్రభువు చేరాడు. యవ్వనములో కొన్ని సంవత్సరాలు జీవించి ఘనమైన సేవ చేసి అనేకులు గుర్తించే సేవ చేసాడు. ఎన్ని సంవత్సరాలు జీవించగలమో ఎలా సేవ చేస్తున్నామా ఆలోచించాలి.



# 13. డి.ఎల్. మూడీ

కాలము : 1737 – 1898

పరిచర్య : ఆత్మల జాలరి

వాక్యభాగము : మత్తయి 11:28

**ప్రయాసపడి భారము మోయుచున్న వారలారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతినిచ్చెదను.**

గొప్ప భక్తుల జీవితగాథలు వారి అనుభవాలు నేటి తరానికి మూలస్థంభాలుగా నుండి, సేవాసక్తిని పెంపొందిస్తాయి. వారంతా బాల్యంలో శ్రమానుభవాల్ని ఎదుర్కున్నారు.

తండ్రి ప్రేమకు దూరమై, బాల్యంలో తల్లికి ఆర్థికముగా సహాయపడి నీచమైన వృత్తులను చేపట్టి యిష్టతతో కుటుంబాన్ని ప్రేమించిన మూడీ సండేస్కూలు జీవితంలో రక్షణ పొంది ఆత్మలకాపరిగా గణనీయ సేవలందించాడు. కాపరి ఎవరనగా మందను కాయుటకు దేవునిచే ఎన్నుకొనబడినవాడు. వాక్యంతో పోషించు బాధ్యత కల్గినవారు చెదిరిపోకుండా తప్పిపోకుండా బహు జాగ్రత్తవహించు బాధ్యతగలవాడు. శత్రువైన సాతాను బారినుండి తప్పించుటకై కన్నీటితో ప్రార్థించి హెచ్చరించాలి. బాధలో నున్న వార్ని ఆదరించాలి సుఖ దుఃఖాలతో పాలుపొందాలి. ప్రతివ్యక్తితో సస్సంబంధాలు కల్గి వారికై ప్రాణం పెట్టు ప్రేమగలవాడైతే దైవసేవలో రాణించే మంచి కాపరి కాగలడు. డి.ఎల్.మూడీ 3 సంవత్సరాలలో 1000 ఆత్మలను సంపాదించు సమర్థత గలవాడై దేవుని సేవించాడు.

డి.యల్. మూడీ అమెరికాలోని మసాచూసెట్స్ ప్రాంతానికి చెందిన నార్త్‌ఫీల్డ్‌లో ఒక సామాన్యమైన కుటుంబంలో 1837 ఫిబ్రవరి 5వ తేదీన జన్మించెను. చిన్న వయస్సులోనే ఈయన తండ్రి ఎడ్విన్ మూడీ మరణించుట వలన, భక్తి కలిగిన బెట్స్ అనే ఈయన తల్లి ఎంతో కష్టపడి పనిచేసి, బిడ్డలను పెంచనారంభించెను. కుటుంబ పరిస్థితులను బట్టి మూడీ చిన్న వయస్సులోనే చదువుకు స్వస్తి చెప్పి, పొరుగువాని ఆవులు మేపుట ద్వారా కొంత డబ్బు సంపాదించి, తల్లికి సహకరించుచుండెను.

ఇంచుమించు 17 సంవత్సరముల వయస్సులో బోస్టన్ అనే ప్రాంతానికి వెళ్ళి అచ్చట ఉన్న తన మేనమామ చెప్పుల దుకాణములో పనికి కుదిరెను. ఆ సమయములో ఎడ్వర్డ్ కింబెల్ అనే సండూస్కూల్ టీచర్ ద్వారా యేసును గురించిన సువార్తను విని, ఆత్మ రక్షణ యొక్క అవశ్యకతను గుర్తించి పాపములను ఒప్పుకొని, యేసుక్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించెను.

తన రక్షణ అనుభవమును గూర్చి మూడీ ఇలా వ్రాసుకొన్నాడు – నేను రక్షించబడిన ఉదయం ఇంటి నుండి బయటకు రాగా, నాకు అంతా క్రొత్తగా కనిపించెను. సూర్యుడు మరింత తేజస్సుతో ప్రజ్వలిస్తూ, నన్ను చూచి నవ్వుచున్నట్లు అనిపించెను. చెట్ల మీద పక్షులు స్తుతిగీతాలు పాడుచున్నట్లు, సర్వసృష్టి నా రక్షణ విషయమై ఆనందించుచున్నట్లు అనిపించెను. ఇది నేను మరువలేని అనుభవము.”

యౌవన కాలంలో రక్షించబడ్డ డి.యల్.మూడీ తాను రక్షించబడిన వెంటనే ఈ గొప్ప రక్షణను ఇతరులకు కూడా అందించ ఆశించెను. ప్రతి ఆదివారం తనతో పాటు కనీసం అయిదుగురిని అయినా ఆలయానికి తీసుకొని వెళ్ళేవాడు! అంతేగాక వీధుల్లో అల్లరిగా తిరిగే పిల్లలందరిని సమకూర్చి, యేసుప్రభువును గూర్చి చెప్పేవాడు. ఆ తరువాత మురికివాడలలో నివసించే పేదల యొద్దకు వెళ్ళి త్రాగుడుకు, వ్యభిచారమునకు, అనేక రకములైన దురలవాట్లకు లోనైన జనులకు యేసుక్రీస్తు యిచ్చే విడుదలను గురించి చెప్పి, ప్రార్థించి వారిని ప్రభువు బిడ్డలుగా మార్చేవాడు! ఈలాగు 3 సంవత్సరాల్లో ఇంచుమించు 1000 మందిని సమకూర్చగలిగెను.

1862లో మూడీ ‘ఎమ్మా రేవెల్’ అను కన్యకను వివాహము చేసుకొనెను. ప్రభువు వారికి ముగ్గురు బిడ్డలను అనుగ్రహించెను. అప్పటికి మూడీ చేయుచున్న చెప్పుల వ్యాపారం బాగా అభివృద్ధిలోనికి వచ్చెను గాని ఆత్మలను సంపసాదించాలనే అతని ఆరాటం వ్యాపారాన్ని పూర్తిగా విడిచిపెట్టి, యేసుప్రభువు సేవ చేయుటకు సమర్పించుకొనునట్లు చేసెను. ఆర్థికమైన ఇబ్బందులు కలిగినప్పటికిని మనుష్యులను ఆశ్రయింపక, దేవునియందు విశ్వాసముంచినందున దేవుడే అతని పరిచర్యను దీవించి, అభివృద్ధిపరచెను. మూడీ దేవుని సన్నిధిలో అనేక గంటలు ప్రార్థించి, అనేక సంగతులను సేకరించి, తన వర్తమానమును అందిచేవాడు!

డి.యల్. మూడీ గారి జీవితము ద్వారా మనము నేర్చుకొనవలసిన మొదటి సంగతి – అతనిలో ఉన్న ఆత్మల సంపాదన కొరకైన ఆరాటం! రెండవది – అతనిలో ఉన్న తగ్గింపు! ఒకరోజు వర్తమానము అయిన తరువాత ఒకతను వచ్చి ‘నీవు బహిరంగ కూటములలో బోధించుటకు తగవు, నీ భాషలో అనేక వ్యాకరణ దోషములున్నవి’ అని కఠినంగా అన్నాడు! అందుకు మూడీగారు కోపగించుకొనక బహు దీనతతో “అవునండీ, చిన్నతనంలో నాకున్న పేదరికాన్ని బట్టి నేను ఎక్కువ విద్యను అభ్యసించుటకు అవకాశం దొరకలేదు. అయినను నాకున్న కొద్ది విద్యా జ్ఞానమును ఉపయోగించి, దేవుని ప్రేమను వివరించుటకు ప్రయత్నించుచున్నాను. మీకు వ్యాకరణం బాగా తెలుసు కదా! మరి మీరు దేవునికి సమర్పించుకొని సువార్త ప్రకటించవచ్చు గదా!’ అని అనగా, అవతలి వ్యక్తి మారుమాట్లాడకుండా వెళ్ళిపోయెను.

ఒకరోజు మూడీ ప్రసంగం ముగించిన వెంటనే, ఒకాయన పరుగెత్తికొని వచ్చి –'ఆహా! ఎంత గొప్పగా ప్రసంగము చేసారండి' అని కరచాలనము చేయగా మూడీ – 'సోదరా! నేను వేదిక దిగక ముందే సాతాను ఈ మాటలు చెప్పినది. నేను చేసే బోధ నాది కాదు, నన్ను పంపినవానిదే! నేను కేవలము ఆయన వాక్యమును వినిపించే బూరను మాత్రమే' అనెను. మూడీ విమర్శకు కృంగెడివాడు కాదు, పొగడ్తలకు పొంగెడివాడు కాదు! 'దేవునికి సంపూర్ణముగా సమర్పించుకొన్న ఒక వ్యక్తి జీవితములో అతని ద్వారా, అతని కొరకు దేవుడు ఎన్ని గొప్ప కార్యములు చేయునో ఇంకనూ లోకము చూడలేదు. నేను సంపూర్ణముగా దేవునికి సమర్పించుకొన్న వ్యక్తిగా ఉండి, దేవుని గొప్ప కార్యాలను చూడాలనుంది' అని మాటిమాటికి చెప్పెడివాడు!

ఒకరోజు రాత్రి చికాగోలో మూడీ దేవుని ఆలయములో క్రీస్తు యిచ్చు రక్షణ గురించి మంచి వర్తమానము అందించిన తరువాత, 'ఈ క్రీస్తును మీ స్వంత రక్షకునిగా అంగీకరిస్తారా? తృణీకరిస్తారా? మీరే నిశ్చయించుకొని వచ్చే ఆదివారం తెలియజేయండి' అని చెప్పి ఆరాధన ముగించెను. కాని, ఆ రాత్రి గొప్ప అగ్ని ప్రమాదం సంభవించి ఆ ఆలయము, ఆ రోజున మీటింగులో ఉన్న అనేకుల గృహములు కాలిపోయినందున అనేకులు చనిపోయిరి. మూడీ – 'అయ్యో! ఈ రోజే క్రీస్తును అంగీకరించండి' అని నేను బోధించియుంటే అనేకులు క్రీస్తును అంగీకరించి యుందురు గదా! అప్పుడు వారు చనిపోయినప్పటికి, దేవుని రాజ్య వారసులై యుండి యుందురు గదా! అని గ్రహించి అప్పటి నుండి 'ఇదే అనుకూలమైన సమయం, ఇదే రక్షణ దినం' అని ప్రకటించుట మొదలుపెట్టెను. మూడీ ఈలాగు తనను, తన బోధను దిద్దుకొనుచు దేవునికి ఇష్టమైన, యోగ్యమైన సేవను చేయుటలో ముందుకు సాగుచుండెను.

ఈలాగు మూడీ భక్తుడు తన జీవిత కాలములో రేడియో, టీ.వి. సహాయము లేకుండానే ఇంచుమించు ఒక కోటిమందికి సువార్తను అందించెనని అంచనా వేసారు! అంతేగాక, మూడీ బైబిల్ ఇన్‌స్టిట్యూట్‌ను, పుస్తక శాలలను స్థాపించెను. రక్షణార్థమై ప్రయాసపడెను. 'నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభం' అంటూ 'ఒకరోజు మూడీ చనిపోయాడనే ప్రకటన మీరు పేపర్‌లో చదువుతారు గాని దానిని మీరు నమ్మకండి! 1837 లో పుట్టిన నా మట్టి శరీరము మట్టైపోయినా 1855లో తిరిగి పుట్టిన నా ఆత్మ నిరంతరము పరలోక రాజ్యములో జీవించును అనెడివాడు!

ఈలాగున 44 సంవత్సరములు ప్రభువు సేవలో అరిగిపోయిన మూడీ తన మరణ పడకపై ఉండి – 'ఆహా! ఇదే నా విజయమ్ము! ఇదే నా పట్టాభిషేకపు సుదినము అని తన చివరి మాటలు చెప్పి 1898 డిశంబరు 22న ప్రభువు సన్నిధికేగి ప్రభువు ఇచ్చు బహుమానము పొందెను.

"మూడీ ప్రార్థన చేసినరీతి ఏదనగా, ప్రభువా, నీ యిష్టమొచ్చిన చోట, నీ యిష్టమొచ్చినరీతిగా నన్ను వాడుకో. ఇదిగో నా దీన ఖాళీహృదయము నీ కృపతో నింపి వాడుకో"

చివరిగా, డి.ఎల్. మూడీ తన సేవలో లోకపు అడ్డంకులను విదిలించివేసి దేవుని కొరకు సమయము ప్రత్యేకించుటలో ఆనందించేవాడు. జీవితాన్ని ప్రేమిస్తే అతిప్రధానమైన సమయం వ్యర్థం చేయరాదని విశ్వాసి గ్రహించాలి.

క్రీస్తును ప్రకటించలేని సంఘము దరిద్రానుభవంగలది దర్శనం లేని పెద్ద సంఘం కన్నా దర్శనంగల చిన్న సంఘమే మేలని నమ్మాలి.

మూడీగారి నమ్మకమైన పరిచర్యలో ధనాపేక్ష అబద్ధ బోధకు తావు నివ్వక ప్రేమించుటలో ఆసక్తి కనపర్చేవారు. 2తిమోతి 2:13 ప్రభువునే నమ్మాలి. నీ విశ్వాసంతో ఆధారపడక ఆయన విశ్వాసనీయుడని నమ్మాలని బోధించేవాడు.

యెషయా 52:7 "సువార్త ప్రకటించుచు సమాధానం చాటించుచు రక్షణ సమాచారము ప్రచురించువారి పాదములు పర్వతములమీద ఎంతో సుందరములై యున్నవి.

సువార్త బోధించి నీ పాదాలు సుందరంగా చేసుకో.



# 14. డైట్రిచ్ బోన్ హోఫర్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : హతసాక్షికాగల భక్తిగల సేవ

వాక్యభాగము : మత్తయి 5:11

**నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును.**

క్రీస్తు కొరకు హతసాక్షులైన విశ్వాసుల జీవితాలలో వారొలికించిన రక్తబిందువులు సంఘవిస్తీరణకై విత్తనాలై విస్తరించి ఫలించాయి.

జార్జి విటో వీర్టొ భక్తుడు తన జీవితంలో సేవ అనంతరము దైవసన్నిధిలో మౌనంగా వుండేవాడు. కృతజ్ఞతతో కన్నీరు కార్చేవాడు ప్రపంచంలో ప్రతి అక్కర తీరాలంటే ప్రార్థన విజ్ఞాపన అవసరం. క్రైస్తవ సంఘం యొక్క గురుతర బాధ్యతను గుర్తు చేసే ప్రేరణ శక్తి విజ్ఞాపన ప్రార్థన. అదే క్రైస్తవ నిరీక్షణ.

కష్టకాలంలో ప్రార్థించాలని విశ్వాసులు నేర్పిస్తున్నారు. లేనిచో విశ్వాసాన్ని కోల్పోతాము. అభివృద్ధి కల్గినప్పుడు ప్రార్థించాలి లేదా గర్విష్టులమౌతాము. ఆపదలో ప్రార్థించాలి లేకపోతే సందేహపడి భయపడిపోతాము. భూమంతా నీతితో నింపబడేలా భక్తులు ప్రార్థించారు. నాటి విశ్వాసుల అనుభవాలు నేటితరానికి స్ఫూర్తినివ్వాలి.

ప్రతి జీవితానుభవం ద్వారా చదవరులంతా నేర్చుకోదగిన సత్యాలెన్నో వుంటాయి. క్రీస్తు ప్రేమతో నింపబడాలనియు, సిలువను ద్యానిస్తూ దీనమనస్సు దాసుని మనస్సు కల్గియుండాలనియు ఎల్లప్పుడు కృతజ్ఞత స్తుతితో ఆత్మలపట్ల భారంతో శు ద్ధహృదయంతో క్షమించే మనస్సుతో నుండాలి. దిద్దుబాటు తీసుకొనే మనస్సుతో ముఖస్తుతి కోరక ప్రతి విషయంలో దేవుని చిత్తాన్ని తెలిసికోవాలి. వాక్యం ధ్యానించుటే కాదు ఆ ప్రకారము లోబడుట జీవించుట నేర్చుకోవాలి. హోఫర్ గారి జీవితంలో గొప్పధనం కల్గినను భక్తిని తల్లిద్వారా స్వీకరించాడు యవ్వనంలో ఆత్మల భారాన్ని కల్గి ప్రసంగీకుడయ్యాడు. ఆరోజుల్లో దారుణహింసలలో దైవదాసులుగా కారు చీకటిలో జ్యోతులవలె ప్రకాశించి, చివరకు ఉరికొయ్యకు బలయ్యాడు.

1906వ సంవత్సరము ఫిబ్రవరి 4వ తారీఖున కారల్ పౌలా బోన్ హోఫర్ అనే దంపతులకు జన్మించిన సబీనా, డైట్రిచ్ అనే కవల పిల్లలలో డైట్రిచ్ ఒకడు! కారల్ గొప్ప మనోతత్త్వవేత్త, సంస్కారము గలిగిన గొప్ప ధనవంతుడు పౌలా భక్తి కలిగిన స్త్రీ కాబట్టి వారు తమ ఎనమండుగురు పిల్లలను ఎంతో మంచి క్రమశిక్షణలోను, భక్తిలోను పెంచిరి.

1914ల మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు కారల్ కుటుంబానికి ఎంతో నష్టం వాటిల్లింది! డైట్రిచ్ థియోలజీ చదవాలని ఆశపడి, తన 19వ యేట థియోలజీలో డాక్టరేట్ డిగ్రీని సంపాదించుకొన్నాడు. వేదాంతాన్ని ఎంత చదివినా సేవా దృక్పథం కలిగిన హృదయాన్ని కలిగియుండేవాడు! గనుక తన 19వ యేట చేసిన తన మొదటి ప్రసంగంలోనే క్రైస్తవత్వాన్ని గురించి మారుమనస్సు, రక్షణ తీర్మానం చేయవలసిన అవసరతలను గురించి బోధించాడు!


ఈలోగా 4 సంవత్సరముల ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ దేశమెంతో నష్టములో ఉండటం, జనులు ఆకలి చావులు చావటం, నేక రకాల రాజకీయ గుంపులు లేవటం చూచాడు! 1933లో అడాల్ఫ్ హిట్లర్ ప్రధానమంత్రి అయ్యాడు. 'యూదా జాతిని నాశనం చేయాలి క్రైస్తవత్వాన్ని అణిచివేయాలి' అనే మూర్ఖతతో ఉన్న హిట్లర్ తప్పుడు మార్గాలను బోన్ హోఫర్ ధైర్యంగా ఖండించాడు! నామకార్థ భక్తిని ఖండిస్తూ, దేవుని వాక్యానుసారమైన జీవితాన్ని గూర్చి బోధించేవాడు!

1940లో బహిరంగంగా సువార్త బోధించకూడదనే చట్టం తేబడింది! 1944లో సువార్త ప్రకటించాడనే నేరానికి డైట్రిచ్‌ను బంధించి చెరసాలలో పెట్టిరి. అయినప్పటికీ హిట్లర్‌ను ఎదిరించి, అతని పద్ధతులను ఖండించినందున ఉరిశిక్షను విధించారు!

"తండ్రీ! యేసుప్రభువు శ్రమపడి, తృణీకరించబడి, అవమానించబడిన ఆ సిలువకై వందనములు! ఈ సిలువను భరించుటకు నాకు బలము నిమ్ము!" అని ప్రార్థిస్తూ ఉరిత్రాడులో తన తల ఉంచి, ప్రభువుకు తన తనువును అప్పగించాడు. హిట్లర్ యొక్క భయంకరమైన కౄరత్వానికి గుర్తుగా నాజీల ద్వారా చంపబడిన 12 మిలియన్ల మందిలో డైట్రిచ్ బోన్ హోఫర్ ఒకడు!

చివరిగా హింసలనెదుర్కొని సత్యము కోసం పోరాడిన హోఫరు చిరస్మరణీయుడై హిట్లరు కౄరత్వానికి బలయ్యాడుగానీ ఆయన బోధలన్నీ నేటికి నిలిచి పోయాయి. సువార్తను క్రీస్తువలె ప్రేమించి ప్రకటించాలని వాక్యజ్ఞానంతో సరిపెట్టుకోక హృదయానికి చెందిన పిలుపుగా స్వీకరించి తలంపు, తీర్మాణము మాట క్రియల్లో పరిశుద్ధంగా ఉండాలని నేర్పించారు.

పాపులపట్ల ప్రేమ కనికరం కల్గి వారి రక్షణకై ఆసక్తితో ప్రయాసపడిన విశ్వాసవీరుని అనుకరిద్దామా?



# 15. ఇ.ఎం. బౌండ్స్

కాలము : 1913

పరిచర్య : సువార్తకుడు, రచయిత

వాక్యభాగము : లూకా 6-19

దేవుని కొరకు జీవించిన భక్తుల జీవితాల్లో బైబిలు వాక్యం చాలా బలమైన ప్రభావము చూపించగలదు. వారంతా దావీదు వలె సహాయము కొరకు దేవుని తట్టు కన్నులెత్తుతారు. అబ్రహాము వలె స్థిర నిశ్చయముతో నా దేవుని విశ్వశించేవారు. హనోకు వలె అనుదినము పరలోకపు తండ్రితో సహవాసం చేరస్తారు. మోషెవలే తాత్కాలిక పాపము సుఖాలకై తాపత్రయపడక శ్రమిస్తారు.

యోబు వలె అన్ని పరిస్థితులలో ఓరిమితో విశ్వాసిగా నిలుస్తారు. యేసేపు వలె దౌష్ట్యానికి దూరంగా ఉంటారు. గిద్యోను వలె మిత్రుల సంఖ్య తగ్గిపోయినా ముందుకు సాగుతారు. ఆంద్రెయ వలె తోటి వారిని క్రీస్తు నొద్దకు నడిపిస్తారు. అట్టి వారి వలె ఇ.యం బౌండ్స్ అనే భక్తుడు ఘనసేవలు చేసి అనేకుల హృదయాల్లో నిలిచి పోయాడు.

‘ ప్రార్థన, ప్రార్థించేవారు’ అనే తన పుస్తకంలో ఇ.యమ్. బౌండ్సు ఇలా వ్రాశాడు, “దేవుని మూలంగా దేవునితో కలిసి ఎక్కడో దాక్కున్న సమయంలో ఏలీయా ప్రార్థన గురించిన సరికొత్త, ఉన్నత ప్రార్థన పాఠాలు నేర్చుకున్నాడు.” ఈ మాటలు ఆ గ్రంథకర్త బౌండ్సు విషయంలో కూడా సత్యమే. ఇ.యమ్. బౌండ్సు దేవునితో ప్రార్థనలో దాగేచోటులో ఉన్న వ్యక్తి. తన జీవిత కాలంలో మనం ఊహించినంత పేరు ప్రఖ్యాతులు, అనుచరగణం ఆయన స్వంతం కాలేదు. 46 సంవత్సరాల నమ్మకమైన పరిచర్యలో అతడు అజ్ఞాన వ్యక్తిగానే మిగిలిపోయాడు. అతడు ప్రార్థన గురించి వ్రాసిన 8 ప్రశస్థ గ్రంథాలలో ఒక్కటే అతని జీవితకాలంలో ముద్రితమయింది. జీవించి ఉన్నప్పుడు అజ్ఞాతంలో గుర్తింపు లేకుండా ఉన్నప్పటికీ ప్రస్తుత కాలంలో ఎక్కువమంది ఇవాంజిలికల్ క్రైస్తవులు అతణ్ణి ప్రార్థన అనే అంశంపై అత్యంత నిపుణుడైన గ్రంథకర్తగా ఎంచుతారు.

ఇ.యమ్.బౌండ్సు 1835 ఆగస్టు 15వ తేదీన జన్మించాడు. 1913 ఆగస్టు 24న మరణించాడు. బౌండ్సు ప్రస్తుతకాల రచయిత అనే ఉద్దేశంలో ఉన్న అనేకమందికి ఈ తేదీలు ఆశ్చర్యం కలిగిస్తాయి. అతని రచనాశైలి అంత సూటిగా, నిశితంగా ఉంటుంది. 1859లో మెథడిస్టు పాస్టరుగా అభిషేకం పొందాడు. యువకుడుగా బౌండ్సు

లాయర్‌గా ఉంటూ సేవకు పిలుపు అందుకొన్నాడు. అమెరికా దేశపు సివిల్ వార్‌లో కాన్‌ఫెడరేట్ ఆర్మీ దళానికి పాస్టరుగా కూడా అతడు పనిచేశాడు. అందులో కొద్దికాలం యుద్ధఖైదీగా పట్టుబడ్డాడు. విడుదలై టెన్నెసీ నగరంలోని ఫ్రాంక్లిన్‌కు తిరిగివచ్చాడు. కాన్‌ఫెడరేట్ సైనిక దళాలు ఊచకోతకు గురైన స్థలమదే. సివిల్ వార్‌లో అంతమంది సమసిన ఫ్రాంక్లిన్ పట్టణాన్ని బౌండ్సు మరచిపోలేకపోయాడు. "బ్రదర్ బౌండ్సు ఫ్రాంక్లిన్ వచ్చినప్పుడు సంఘం ఎంతో చితికిపోయిన స్థితిలో ఉంది." వెనువెంటనే అతడు ప్రార్థన శక్తిపై నమ్మకమున్న అరడజనుమందిని వెతికాడు. ప్రతి మంగళవారం వారు మోకాళ్ళూని తనకూ, సంఘానికీ, ఊరికీ ఉజ్జీవం కలగాలని ప్రార్థించారు. "ఈ నమ్మకస్థులైన మనుషులు ఒక సంవత్సరంపాటు అలా ప్రార్థించగా దేవుడు అగ్నితో జవాబిచ్చాడు. ఎటువంటి పథకాలు ప్రకటించనవసరం లేకుండా, పాస్టరుగారు తనకు సహాయంగా ఎవరినీ తెచ్చుకోనవసరం లేకుండా ఉజ్జీవం వచ్చింది."


సంఘాన్ని నిర్మించడంలోను, ఉజ్జీవింపజేయడంలోను ఇ.యమ్.బౌండ్సు సిద్ధహస్తుడని త్వరలోనే అర్థమయింది. ఈ ప్రార్థన ప్రవక్త తరచుగా పరిశుద్ధత గురించి, ధనాపేక్షకు కీర్తికాంక్షకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయడం ద్వారా బోధకులు ఇబ్బందిపడేలా చేసేవాడు. "అస్తమానం అతడు ఉజ్జీవం గురించి ఆశించడం కొందరికి చిరాకు రప్పించేది. సంఘం బాగానే ఉందని అభిప్రాయపడేవారికి ఇది నచ్చేది కాదు." దేవుడు అతనికి గొప్ప ప్రార్థన ఆజ్ఞ ఇచ్చాడు. అనుదినం విజ్ఞాపన చేయాలన్నది అతనికి తోచిన గొప్ప అవసరం. అతడు ప్రార్థనలో బోధకుల పవిత్రతకై ప్రాకులాడేవాడు. అంతేగాక అమెరికా సంఘ ఉజ్జీవానికై, క్రైస్తవులమని చెప్పుకొనేవారిలో పవిత్రతకై ప్రార్థించేవాడు. అనుదినం తీవ్ర ప్రార్థనలో మూడు నాలుగు గంటలు అతడు గడిపేవాడు." కొన్నిసార్లు ఈ ప్రార్థన వెల్లికింతలా పడుకుని దేవునితో మాట్లాడేవాడు. అయితే ఎక్కువ సమయం మోకాళ్ళమీద, బోర్లా పడుకుని అతడు కన్నీటితో ప్రార్థించడం అందరూ వినేవారు.

బౌండ్సు రచనల్లో ఎక్కువ భాగం ఇ.కె.హోడ్జి అనే భక్తుడు ముద్రించాడు. బౌండ్సు జీవితం గురించి కొన్ని విషయాలు అతడు తెలియజేశాడు. "నేను అనేకమంది దైవసేవకులతో ఉన్నాను. వారితో అనేక సంవత్సరాలు ఒకేచోట నిద్రించాను. వారు ప్రార్థించేవారు. వారి ప్రార్థనలు నాకు అంత విశేషంగా అనిపించేవి కావు. అయితే ఒకనాడు పొట్టిగా ఉన్న ఒక వ్యక్తి తెల్లని జుట్టుతో డేగవంటి చురుకైన కళ్ళతో నాకు తారసపడ్డాడు. పది దినాలు సభలు జరిగాయి. దాదాపు 5గురు బోధకులు వచ్చారు. వారిలో ఒకరు మా ఇంట్లో బసచేశారు. మరుసటి ఉదయం అతడు తెల్లవారే స్నానం చేసి ప్రార్థన మొదలుపెట్టడం చూసి ఆశ్చర్యపోయాను. నేను అనుకున్నాను, "ఇది మాకు ఆటంకం

కాదులే, తొందరగానే ముగిస్తాడు.” అతడు గంటలతరబడి ప్రార్థించాడు. మృదువుగా కన్నీరు విడుస్తూ విజ్ఞాపన చేశాడు. నా కోసం, అంటీ అంటనట్టు ఉండే దైవ సేవకులందరి కోసం అతడు ప్రార్థించాడు. మరుసటి దినం అతడు ప్రార్థన గురించి మాట్లాడాడు. నేను అప్పుడే పరిచర్యలోకి వెళ్ళిన యువకుడిని గనుక నాకు అది ఆసక్తిగా అనిపించింది. అపొస్తలిక కాలంలో ఉండిన పరిశుద్ధుల వలె ప్రార్థించే వ్యక్తిని కలుసుకోవాలని నాకు ఉండేది. మరుసటి దినం మళ్ళీ ఉదయమే ప్రార్థన ఆరంభించాడు. పది దినాలు ఉదయకాలమంతా అతడు ప్రార్థించేవాడు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. అతనిని పంపినందుకు దేవునికి కృతజ్ఞతలు చెప్పాను. “చివరికి ఇన్నాళ్ళకు నిజంగా ప్రార్థించే వ్యక్తిని కనుగొన్నాను. అతనిని ఎన్నడూ విడువను. నన్ను అతడు ఇనుప గొలుసులతో తనకు కట్టివేసుకున్నాడు.”

చివరలో ఉజ్జీవం గురించి ఇ.యమ్.బౌండ్సు అభిప్రాయం చూద్దాము. “ఉజ్జీవాలు సంఘానికి ఉన్న ప్రాథమిక హక్కు...ఉజ్జీవమంటే విరిగిన మనస్సుగల కాపరి. ఉజ్జీవమంటే మోకాళ్ళూని తన పాపాలు ఒప్పుకొనే సంఘం. వ్యక్తిగత పాపాలు, సంఘ పాపాలూ ఒప్పుకొనే సమయం. ఆ కాలపు పాపాలు, ఆ సమాజపు పాపాలు ఒప్పుకొనే తరుణం.”

చివరిగా ఏలియా నుండి ఉన్నత పాఠాలు నేర్చుకొని అమలు చేసిన భక్తుడు. అనామకంగా గుర్తింపు కొరకు సేవ చేరసిన నమ్మకం గల భక్తుడు ప్రార్థన గూర్చి మంచి పుస్తకాలు వ్రాసిననూ ఒక్కటే ముద్రితమైనందుగా నిపుణునిగా గుర్తింపు పొందాడు. నిపుణులాంటి సత్యాలు దాని వుండవు. విశ్వాసులకు గుర్తింపు తప్పక నిలుస్తుంది. ఉజ్జీవమంటే పాపాలు ఒప్పుకొనే సంఘంగా మన సంఘాలు కావాలంటే ప్రతి వ్యక్తి మోకరించి ప్రార్థించి ఉజ్జీవాన్ని పొందాలని ఆశిద్దాం.



# 16. ఎడ్వర్డ్ డి. గ్రిఫిన్

కాలము : 1790 - 1835

పరిచర్య : గొప్ప సువార్తికుడు

వాక్యభాగము : సంఖ్యా 16:48

**"అతడు చచ్చిన వారికిని బ్రతికిన వారికిని బ్రతికి ఉన్న వారికిని మధ్యను నిలువబడగా తెగులు ఆగెను."**

ప్రభుని ప్రేమిస్తూ సేవిస్తూన్న విశ్వాసులందరికీ ఆటంకాలు తప్పవు. ప్రార్థనకు ఆటంకము లేకుండా ఉండాలంటే ప్రత్యేక సమయము స్థలము కావాలి. ప్రార్థిస్తున్నప్పుడు నిలకడ లేని ఆలోచనలు ఆత్మలు తలంపులోనికి రాకూడదు. బిగ్గరగా ప్రార్థించుట. స్వరమెత్తి ప్రభునిలో చెప్పుకోవాలి. నిద్రమత్తును జయించాలి. దానికై అటుయిటూ నడుస్తూ ప్రార్థించవచ్చు.

గతంలో ప్రార్థనలో పట్టుదల గల జార్జి విటోవీర్డ్ ప్రార్థనలో పట్టుదలగలవాడు. ప్రార్థనలో సమయము వెచ్చించి సైతాను నెదిరించి వెయ్యి ఆత్మలను ఒక్క దినములో ప్రభువు కొరకు ఆత్మలను సంపాదించిన గొప్ప భక్తులతో సమానమైన ఎడ్వర్డు అసమాన శ్రమతో క్రీస్తు సేవ చేసి అనేకుల ఆత్మల రక్షణకు కారకుడయ్యాడు. అమెరికాలో న్యూజెర్సీ ప్రాంతంలో గ్రిఫిన్ చేసిన ప్ర.సంగాల పలితంగా ఉజ్జీవము.... అనుభవాలు చరిత్ర గొప్పగా ప్రచారము చేయలేకపోయినా గణనీయ సేవలో అనేకుల హృదయాలు స్పందించి క్రీస్తు భక్తులై ప్రభుని ప్రేమించిన అనుభవాలెన్నో మిగిలాయి.

మందిరము పడియుండగా మంధుడవై యుండరాదు. సరంభీ గృహ్యాల్లో సమయాన్ని వ్యర్థ పర్చరాదనే హెచ్చరికలు చేయు భక్తులు నేడు తలచి వేదదికలు దద్ధరిల్లు ప్రసంగాలకై వేచియున్నారు. ఎన్నో వేల ఆత్మల గూర్చి లెక్క చెప్పవలసిన బాధ్యతతో గొప్ప భక్తులంతా నేలపై పడిఏడ్చి గంటల కొలది ప్రార్థించిన సాక్షాలు నేటి తరాన్ని నిద్ర మత్తు నుండి లేవనెత్తాలి. బాగుగా ప్రార్థించే వాడిగా బాగుగా వాక్యం ధ్యానించేదానిగా బాగుగా బోధ చెప్పేవాడిగా గ్రిఫిన్ పేరు పొందాడు. నేటి సమాజంలో గ్రిఫిన్ వంటి భక్తులు లేవాలని భారంతో బాధ్యతతో ప్రార్థించగలమా? మన కర్తవ్యము గుర్తించుకుందాం.



# 17. ఎడ్వర్డ్ పేసన్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : సువార్త సేవ

వాక్యభాగము : యెహోషువా 5:14

**"నా యేలినవాడు తన దాసునికి సెలవిచ్చునదేమని అడిగెను"**

దేవుని ప్రేమించేవారు ఎప్పుడూ చేసే ప్రార్థన ఒక్కటియే " దేవా మమ్మును ప్రార్థించువారిగా చేయండి. ఎదురైన వ్యక్తులతో సాహసరిగా అడిగే ప్రశ్న వారిని ప్రార్థికాపరులుగా మార్చే భక్తులున్నారు" నీవు ప్రార్థన చేయుచున్నావా ? దీన మనస్సుతో ఇతరుల సలహా పాటిస్తూ ప్రతి విషయానికి దేవుని చిత్తము ఎరిగి నిర్ణయాలు చేయడానికి ఆశపడే భక్తులు ధన్యులు పొగడ్తలు కోరని వారై విమర్శలను తగ్గింపులో సహించి సరి చేసికోగలరు. విలువైన అనుభవాలు నేర్చుకొనుటకే యిష్టపడతారు. అపజయాల్లో కూడా నేర్చుకోగలరు. తమ తప్పులను వెంటనే ఒప్పుకుంటారు. సామాన్యులతో త్వరగా కలిసి పోయి ప్రేమ చూపగలరు. క్షమ గల మనస్సుతో జీవిస్తారు. ఆధ్యాత్మిక అనుభవాల్ని యితరులతో పంచుకుంటారు. ఆ మనస్సుతోనే గొప్ప సేవ చేసిన పేసన్ సేవ గుర్తించబడింది.

ఎడ్వర్డ్ పేసన్ ఖచ్చితముగా అటువంటి శక్తివంతమైన ప్రార్ధనాపరుడు. ప్రభుపాదసన్నిధిలో దేవుని యొక్క కృపాసనము వద్ద తప్పించి, మరి ఎక్కడను క్షేమములేదు అని ఎరిగి, ఎడతెగక ప్రార్థించెడివాడు. అతడు తన మోకాళ్ళమీద వేదాంత విద్యను అభ్యసించెనని చెప్పవచ్చు. తన సమయంలో అధికభాగము అక్షరాలా సాష్టాంగపడి తన పరిశుద్ద గ్రంథమును తెరచుకొని, 'నేను ఆదరణ కర్తను పంపుదును, సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును', అను వాగ్ధానమును ఎత్తిపట్టి దేవుని బ్రతిమాలేవాడు. తన తోటిసేవకులకు కూడా పేసన్– "ప్రార్ధన అనునది సేవకునికి మొదటి, రెండవ మరియు మూడవ అతిప్రాముఖ్యమైన విషయము. కావున నా ప్రియసోదరుడా, ప్రార్ధించుము, ప్రార్థించుము" అని సలహా ఇచ్చేవాడు. "ఎడ్వర్డ్ పేసన్ పరిచర్య యొక్క విజయ రహస్యము అతడు అధికముగా చేసిన రహస్య ప్రార్ధనయే"అని సరిగానే చెప్పబడినది. అతని పడకగదిలోని నేలమీద ఉన్న గుర్తులు దీన్నిగూర్చియే సాక్ష్యమిచ్చుచున్నవి. అతని మంచము ప్రక్కనే

అతడు వేదనతో తరచూ మోకాళ్ళూని చేసిన ప్రార్థనల మూలముగా క్రిందనున్న బలమైన కలపమీద లోతైన గుంటలు ఏర్పడినవి.

"ప్రార్థించే పేసన్"గారి దినచర్య పుస్తకములో అతని హృదయాభిలాష మరియు ప్రభువైన క్రీస్తుపట్ల అతనికున్న అవ్యాజమైన ప్రేమ మనలను తప్పక కుదిపేస్తుంది. 1807 జనవరి 4వ తారీఖున –"నాకు పూర్వమున్న అనుభవము లన్నిటికంటే ఒక ప్రత్యేకమైన ప్రార్థనాత్మ ప్రోత్సాహమును అనుభవించితిని. నేను ఎంతోవేదనతో నిండుకొనినవాడనై నా కొరకు మరియు ఇతరుల కొరకు బలముగా పోరాడితిని. దేవుడు పరలోకమును వంచి క్రిందికి వచ్చి ఆయన ధననిధిని తెరచి నీకేది కావలయునో అది తీసుకో అని ఆహ్వానించినట్లు  అనిపించెను"అని వ్రాసెను.

జనవరి 29వ తారీఖున–"అయితే నన్ను క్రీస్తునుండి వేరుచేసే కోరికలు కలిగియుండలేదు కాని నా రక్షకుడైన నా దేవునితో సంపూర్ణమైన అన్యోన్య సహవాసము కలిగియుండవలెనని నా ఆత్మ తృష్ణగొనియుండెను. అయితే ఇటువంటి దేవుని సన్నిధి యొుక్క ప్రత్యక్షతను బట్టి సంతృప్తిపడలేను కాని ఇంకనూ మరింత ఆశ కలిగియున్నాను"అని వ్రాసెను. ఫిబ్రవరి 18– "నేను క్రీస్తు పాదముల యొద్ద పడియుండి విరిగినలిగిన హృదయముతో కూడిన కన్నీటితో నా క్రీస్తు పాదములను కడిగితిని. ఒక క్రైస్తవుని జీవితములో ఇంతకన్నా సంతోషకరమైన విషయము మరి యొకటి లేదని నేను ఎరిగితిని. ఫిబ్రవరి 28– "నేను ప్రార్థనలో విస్తృతపరచబడుటకు అంగీకరించ బడితిని. నేను నాలోనుండి ప్రత్యేకింపబడి దేవుని సన్నిధిలోనికి కొనిపోబడుచునట్టుగా అనిపించెను".


నిజప్రార్థనాపరులందరివలె పేసన్ కూడా వాస్తవమైన దీనత్వము యొక్క అవసరతను గ్రహించెను. గర్వము నుండి, స్వీయాపేక్ష నుండి, ప్రభువను కాక తన్ను చాటుకొనుట అనువాటి నుండి విమోచింపబడవలెనని తాను రహస్యముగా భారముతో ప్రార్థించెను. దీనత్వముతో చేయబడిన మనఃపూర్వకమైన ప్రార్థనలు ఎల్లప్పుడూ తాజా ఉజ్జీవపు అలలను చూడగలనను ఆశ అతనిలో నింపేవి. తన ప్రయాసల ఫలితముగా ఉద్భవించిన ఉజ్జీవములు అనేకములై యుండి ఒక లోతైన శక్తిని ప్రతిబింబించేవి. పేసన్ సంఘస్థులు తరచుగా క్రీస్తుని సన్నిధిని, శక్తిని అనుభవించుటచే నియంత్రించలేకుండా కన్నీటి పర్యంతమయ్యేవారు. పేసన్ 'ప్రార్థనా పుస్తకము' ఉజ్జీవమునకు అవసరమైన ప్రార్థనాశక్తిని గూర్చి సాక్ష్యమిచ్చునదిగా ఉండెను. సెప్టెంబర్ 27న– "ఈ సాయంకాలము బలమైన విశ్వాసము మరియు ప్రార్థనలో ఎంతో పట్టుదల పొందితిని. ఇంకను ప్రభువును నేను ఏమి అడిగిననూ కాదనరు. ఇక అచ్చట

ఉజ్జీవము తప్పించి మరియొకటి జరుగదు అను విధముగా నిరీక్షణ కలిగియుంటిని. సెప్టెంబర్ 28న– "ఎంతో ఉన్నతమైన స్వేచ్ఛతో ఇతరుల కొరకు విజ్ఞాపనము చేయుటకు నేను ప్రోత్సహింపబడితిని. అట్టి బీదపాపుల కొరకైన ప్రసవ వేదన కలిగి వారి ఆత్మల క్షేమము కొరకు దేవుడు మాత్రమే ఏమైనా చేయగలరు అను నిరీక్షణ కలిగియుంటిని". ప్రార్థించు పేసన్‌గారు శక్తిగల ఉజ్జీవపు కార్యముల ద్వారా వారి ప్రార్థనలకు జవాబును చూడగలిగిరి.

1808 ఏప్రిల్ 28న– "నా హృదయము పగులునంతగా పరిశుద్ధత కొరకైన వాంఛ కలిగెను". ప్రభుని గురించిన అట్టి ప్రేమ, హృదయ శుద్ధి, శక్తివంతమైన ఉజ్జీవముల కొరకైన వాంఛ సాధారణ, ఆరోగ్యకరమైన క్రైస్తవునికి అవసరమైన గుర్తులైయున్నవి (లక్షణములై యున్నవి). ఈ దినములలో ఏది సంఘముగా పిలువబడుచున్నదో అది జీవించనూ లేక మరణించనూ లేక యున్నది. నామకార్థ క్రైస్తవుడు ఈ అపవాది లోపరుచుకున్న యుగమున కానీ రానైయున్న క్రీస్తు న్యాయపీఠము ఎదుటైనా సరితూగలేడు. శక్తివంతమైన ప్రార్థనాపరులైన స్త్రీ, పురుషులు సంఘము యొక్క అత్యయిక అవసరతయైయున్నారు. ఉజ్జీవము కొరకై ప్రార్థించు, గోజాడి ప్రార్థించు, స్త్రీ పురుషుల అవసరత ఎంతైనా ఉన్నది. "దేవా, మమ్మును ప్రార్థించువారిగా చేయుడి!"

చివరిగా పేసన్ జీవితంలో ప్రార్థించే పేసన్ అనే పేరు పొందినట్లు ప్రతి క్రైస్తవుడు ప్రార్థించే వ్యక్తిగా జీవించుట కర్తవ్యము భావించాలి. ప్రార్థన ప్రతి విశ్వాసికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రాధాన్యతగా నుండాలి.

ఎవరితోనైనా ద్వేషమును కోపమునుంచుకోక సమాధానంతో జీవించి క్రీస్తు సిలువలో గొప్ప ప్రేమ దొరుకుతుంది. ఈ రోజుల్లో ప్రార్థనకే ప్రాధాన్యతనిస్తూ ప్రార్థన విషయాలన్నీ బోధిస్తూ, గతించిన పాత అలవాటుగా, ఆచారంగా భావించక యెబ్బేజు ప్రార్థనలో అంశాలు ధ్యానించాలి. క్రీస్తుతో సన్నిహితంగా జీవిస్తూ కీడు దూరంగా ఉంచాలని, సరిహద్దులు విశాలం చేయాలని నిశ్చయంగా దీవించాలని యాకోబు ప్రార్థించి పెనుగులాడినట్లు నిన్ను నేను విడువను ప్రభూ, నీవు దీవించు వరకూ తనని ప్రార్థించే ప్రార్థనా పరులుగా నీవు నేను మారునట్లు ప్రార్థిద్దాము.



# 18. ఇవాన్స్ రాబర్ట్

కాలము : 1904

పరిచర్య : కన్నీటి ద్వారా సువార్త సేవ

వాక్యభాగము : యేవేలు 2:12

**"ఇప్పుడైనను మీరు ఉపవాస ముండి కన్నీరు విడుచుచు దు:ఖించుచు మన: పూర్వకముగా తిరిగి నా యొద్దకు రండి"**

కొందరు గొప్ప సేవ చేసి చిరస్మరణీయులైన దైవజనులంతా బాల్యము నండి లేదా యవ్వనము నుండి ప్రభువు ప్రేమ జ్వాలను రగిలించే విశ్వాసులుగా ప్రజ్వలించే సేవ కొనసాగించారు. రక్షింపబడిన విశ్వాసి ఎన్నడూ సోమరిగా ఉండలేడు. ప్రార్థన లేని వారిని పాపము ఆదరించును. నీ ప్రార్థన పాపమును చంపును లేదా నీ పాపము ప్రార్థనను చంపును దైవజనుడెన్నడూ సోమరికాడు. జపాను దేశపు క్రైస్తవనాయకుడైన కగావా వేకువను నాలుగు గంటలకే లేచి కన్నీరు కార్చేవాడు. చైనా ఇన్‌లాండ్ మిషను స్థాపకుడైన హాట్సన్‌టేలర్ నడిరాత్రి జామునే లేచి వాక్యద్యానములో ప్రార్థనలో గడిపేవాడు. దక్షిణాఫ్రికా మిషన్ స్థాపకుడైన సి.టి స్టడ్ కొన్ని గంటటు మాత్రమే నిద్రించాలి తక్కిన సమయమంతయు ప్రార్థన ద్యానములో గడిపేవాడు. సాధుసుందర సింగ్ రాత్రులందు దీర్ఘకాలము దైవ సహవాసము చేసేవాడు.

మేథడిస్టు మిషన్ స్తాపకుడైన జాన్ వెస్లీ వేకువ జామున నాలుగు గంటలకే లేచి దైవసన్నిధిలో గడిపేవాడు. యిట్టి మెళకువ కల్గి ఎడతెగక ప్రార్థించే విశ్వాసవీరులే తరతరాలకు గుర్తించుకొనే సాక్షి శేషులై కీర్తి శేషులయ్యారు. నేటికీ వీరి సేవలు నేటి తరానికి స్పూర్తినిస్తున్నాయి.

ఉజ్జీవపు విత్తనములు దీనులైనవారి హృదయములలో మొలకెత్తును. 1904లో జరిగిన వెల్ష్ మహా ఉజ్జీవము ఈ ప్రకారమే జరిగినది. ఒక యౌవ్వన బొగ్గగని కార్మికుడైన ఇవాన్ రాబర్ట్సు హృదయములో దేవుడు ఆత్మీయ ఉజ్జీవమును గూర్చి దహించునట్టి దర్శనము పెట్టాడు. ఇవాన్ రాబర్ట్సుకు గొప్పజ్ఞానము లేక వాక్చాతుర్యము మొదలైన వరములు లేనప్పటికీ అతడు కేవలము యేసు కొరకై తీవ్రమైన ఆశను కలిగియుండెను. తనతోటి యౌవ్వనులు ఆడుకుంటూంటే బాలుడైన రాబర్ట్సు మాత్రము ప్రార్థనా కూటములకు నమ్మకముగా హాజరగుచుండెను.

కేవలము 26 సంవత్సరముల ప్రాయములో సైతము అతనికి యౌవ్వన సుఖసంతోష ఉల్లాసాలకు సమయములేదు. రాత్రింబవళ్ళు అతడు ఆత్మీయ మేల్కొల్పు కొరకై ఎడతెగక ప్రార్థించుచూ, ఏడ్చుచూ, మూల్గుచూనుండెను. అతడు ఇలా వ్రాసాడు: "ఉజ్జీవము కొరకై నేను దాదాపు పది, పదకొండు సంవత్సరములు ప్రార్థించాను. నేను ఉజ్జీవమును గూర్చి చదువుటకు లేక మాటలాడుటకు రాత్రంతా కూర్చుండేవాడిని". క్రమేణా అతడు తన నివాసము నుండి ఆ గృహయజమానురాలిచే వెళ్ళగొట్టబడెను; ఎందుకనగా, అతనికి దెయ్యము లేక పిచ్చి పట్టినదని ఆమె తలంచినది. ఆమె అతని గూర్చి భయపడి, విడిచిపొమ్మనే వరకు అతడు తన గదిలో గంటలకొలది ప్రార్థించుచు, బోధించుచునుండెను.

వెల్ష్ ఉజ్జీవములో అతని పాత్ర సాధారణమైనది. తరచుగా అతడు కేవలం ప్రజలను ప్రార్థనలో నడిపించి, లేఖనాలు చదివేవాడు. ఇతర పర్యాయములు అతడు మౌనముగా నుండగా, ఒకరి వెంబడి ఒకరు తమ పాపములు ఒప్పుకొనుచు, క్రీస్తుని విజయము మరియు ప్రభావమును గూర్చి సాక్ష్యమిచ్చేవారు. ఇంకనూ గంటలపాటు సాగిన మహిమకరమైన ఆరాధనలుకూడా జరిగినవి. రాబర్ట్ కేవలం ఆయా సమయాలలో దీనమైన హెచ్చరికలనిస్తూ, మిగలిన పనంతా పరిశుద్ధాత్ముని చేయనిచ్చాడు. ప్రసంగించుటకు గాక ఆత్మచేత నడిపించబడుటకు అతడు ఓ చక్కటి మాదిరిగా నిలిచాడు.

వెల్ష్ ఉజ్జీవము ఆత్మ యొక్క మహాదండయాత్ర; దేవుని రాజ్యము భూమి మీద విప్లవాత్మకంగా ప్రత్యక్షపరచబడినది. "పనివారల జీతము త్రాగుడు మరియు దురలవాట్లకు(చెడుపనులకు) దుర్వినియోగింపబడక, ఇప్పుడు అది తమ కుటుంబములకు మహదానందమును కలిగించుచున్నది. ఎంతోకాలముగా నిలిచిపోయిన అప్పులు నూతన విశ్వాసులచే ఇప్పుడు తిరిగి చెల్లింపబడినవి. 'తిరిగి ఇచ్చివేయుట' ఆ దినము యొక్క ప్రత్యేకత. జూదము మరియు బ్రాందీ వ్యాపారము దివాలా తీసినవి మరియు సినిమా హాళ్ళు ప్రేక్షకుల లేమితో మూయబడినవి. ప్రసంగ పీఠము నుండి దాన్నిగూర్చి ఏమియు చెప్పబడనప్పటికీ, ఫుట్‌బాల్ ఆటను ఆటగాళ్ళు మరియు అభిమానులు సైతం మరచిపోయారు. ప్రజలు నూతనజీవితములు మరియు నూతన వ్యాపకములకు అలవడిరి. రాజకీయ సభలు రద్దుచేయబడినవి లేక నిషేధించబడినవి. ఎవ్వరూ ఆసక్తిచూపని కారణముగా అవి అనవసరమైనవిగా ఎంచబడెను. రాజకీయ నాయకులు లండన్ పార్లమెంట్‌ను కాదని ఉజ్జీవ కూటములకు హాజరైరి. మానవ కల్పితమైన డినామినేషన్ భేదములు పూర్తిగా తొలగిపోవుటచేత విశ్వాసులు మరియు

సేవకులంతా సమైఖ్యంగా మహిమోన్నతుడైన తమ ప్రభువును ఆరాధించారు". రక్షింపబడని పాపులే గాక రక్షించబడిన వారు సైతం తమ పాపములు ఒప్పుకొనుట ఈ ఉజ్జీవము యొక్క కీలకమైన ప్రత్యేకత. అందరూ క్రీస్తు సిలువ ఎదుట విరువబడి, కరిగిపోయిరి.

ఈ ఉజ్జీవ కాలమంతటిలో ఇవాన్ రాబర్ట్స్ పాపము విషయములో యధార్ధముగా నుండుటను గూర్చి, పరిశుద్దాత్మకు సంపూర్ణముగా విధేయతచూపుటను గూర్చి మరియు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆధిపత్యమును గూర్చి నొక్కివక్కాణించాడు. ఒక దేశమంతటినీ స్వస్థపరచుటకై ఇవాన్ రాబర్ట్స్ సాధనము కాగలిగినాడు ఎందుకనగా, అతడు శ్రద్దకలిగి, కన్నీటితో ప్రార్ధించాడు. అతడు దేవునికిష్టమైన విరిగిన హృదయమును కలిగియుండి, అట్టి హృదయమును తిరిగి దేవునికి ప్రార్ధనా విజ్ఞాపనముల చేత సమర్పించాడు. అందుచేత "అతడెక్కడికి వెళ్ళిననూ అనేకుల హృదయాలు దేవుని ప్రేమచేత వెలిగించబడినవి".

చివరిగా నీతిమంతుల విజ్ఞాపనా సేవ మన:పూర్వకమైనదై బహుబలము గలదైయుండును. గనుక విశ్వాసులంతా విశ్వాసంతో పట్టువిడువక ప్రార్థిస్తే ప్రపంచమంతా ఉజ్జీవ జ్వాలలు అలుముకొని అసంఖ్యాకమైన ఆత్మలు రక్షింపబడును గనుక ఎడతెగక మెళకువగా నుండి ప్రార్థించుటకు అలవాటు చేసికుందాము. ఈతరంలో గొప్ప సేవ చేసి తరువాత తరంవారంతా అనుసరించదగిన విశ్వాసాన్ని నిలబెట్టుకోగలమా ?



# 19. అసిస్సీ ఫ్రాన్సిస్

కాలము : 1181 – 1226

పరిచర్య : పేదలను ప్రేమించుట

వాక్యభాగము : సామెతలు

**"బీదలను ప్రేమించువాడు దేవునికి అప్పిచ్చువాడు"**

క్రీస్తును ప్రేమించిన భక్తులు అనేకులు ధనాపేక్షకు దూరంగా దానిని వెతకము, ఆశించము దానికై ప్రయాసడమని శఫదాలు చేసారు. సహనము దీనత్వముతో ఆత్మలను రక్షించుటకు ప్రయాసపడ్డారు. లోకమే నా నివాసస్థలమని వారి గొప్ప నివాసస్థలాలన్నీ భోగాలను వదలి జోలెతో అనేక పట్టణాలు గ్రామాలు రాత్రనక పగలనక ప్రసంగించారు. వారి ప్రసంగాలు బాణాలవలె మనుష్యుల హృదయాల్లో దూరి పశ్చాత్తాపం కల్గించేవి అనేక బలమైన వర్తమానాల ప్రభావంతో బండహృదయాలు బద్ధలయి క్రీస్తును రక్షకునిగా అంగీకరించేవారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాన్సిస్ జీవితం ఆయన గొప్ప భావాలు ప్రార్థన ప్రభావితమైన నాడు నేడు సజీవ సందేశాన్నిస్తూ అనేక హృదయాలను స్పందింపజేయుట విశేషము ఆయన జీవిత సారాంశము గొప్ప సందేశనాత్మకము.

ప్రాన్సిస్ 1181వ సంవత్సరములో 'పీటర్ బర్నాడ్' అనే ఒక ధనవంతుడైన వ్యాపారస్థునికి ఇటలీలోని ఉంబ్రియా ప్రాంతమునకు చెందిన "అస్సిస్సీ" పట్టణములో జన్మించెను. అతని తండ్రి చాలా మూర్ఖత కల్గిన, కఠినుడైన వ్యక్తి! ఫ్రాన్సిస్ పెద్ద వాడగుచుండగా తన తండ్రిని ద్వేషించుట మొదలుపెట్టెను. గాని అతని వ్యాపారమును, ధనమును ప్రేమించెను. 14 సంవత్సరముల వయస్సులోనే తన తండ్రి ద్వారా వ్యాపార పద్ధతులను నేర్చుకొని డబ్బు సంపాదించుట మొదలుపెట్టెను.

తన కుమారుడు గొప్ప ధనికుడు కావాలని అతని తండ్రి అతని ఇష్టానికి వదిలిపెట్టగా, ఫ్రాన్సిస్ చేతినిండా డబ్బుతో విపరీతమైన విలాసాలతో, ఆడంబరములతో, అహంభావముతో, ఆటలతో తన యౌవన జీవితమును గడుపుచుండెను. ధనవంతులతో సహవాసము చేయుచు తన జీవితమును వ్యర్థపరచుకొనుచుండెను. ఒకసారి రోమా పట్టణమునకు యాత్రకు వెళ్ళెను. అక్కడ కుష్ఠురోగులను, పేదలను చూచినపుడు అతని హృదయము ద్రవించెను.

ఫ్రాన్సిస్ తన 20వ సంవత్సరములో ఒక భయంకరమైన వ్యాధికి గురై బహు బలహీనుడాయెను. ఆ వ్యాధిలో దేవుని స్వరమును వినెను. "నీవు యజమానుని సేవించటం మేలా? లేక దాసుని సేవించటం మేలా? యజమానుడనైన నన్ను విడిచి,

లోకభోగాలనే దాసుని నీవు వెంబడించుచున్నావా?" అన్న పలుకులు తన పాప జీవితము కొరకై లోతుగా పశ్చాత్తాపపడునట్లు చేసెను. ఆ రాత్రి నుండి ఫ్రాన్సిస్‌లో ఒక మార్పు కలిగెను. ఏకాంతముగా వెళ్ళి ప్రార్థన చేసుకొనుటకు, క్రీస్తువలె జీవించుటకు అధికముగా ఆశించెను.

ఒకరోజు 'సాండిమెన్' అనే ఆలయమునకు వెళ్ళి అక్కడ మోకాళ్ళూని ప్రార్థించుట మొదలు పెట్టెను. అలా ప్రార్థించుచుండగా "ఫ్రాన్సిస్, నా ఇల్లు పాడైపోయి యుండుట చూచితివా? వెళ్ళి బాగు చేయి!" అను ఒక మెల్లని స్వరమును వినెను. ఆశ్చర్యపడ్డ ఫ్రాన్సిస్ సంతోషముతో "తప్పకుండా చేయుదును ప్రభువా!" అనెను. తన తండ్రి డబ్బుతో అతడు దేవుని ఆలయ కట్టడములను బాగుచేయ మొదలు పెట్టెను. అతని తండ్రి నా డబ్బు వాడుచున్నావే? అని ఫ్రాన్సిస్‌తో తగాదా పడి అతనిని కోర్టుకు లాగెను. "నీవు దేవుని సేవ చేయవలెనన్నచో నీ తండ్రి డబ్బును తిరిగి యిచ్చి వేయవలెను" అని ఆనాడు న్యాయాధిపతిగా ఉన్న బిషప్పు చెప్పెను. అపపటికే "పిచ్చివాడు" అన్న పేరు తెచ్చుకొన్ని ఫ్రాన్సిస్ బహు చల్లటి వాతావరణములో కూడా తాను వేసుకొన్న వస్త్రములను, ఆభరణములను, తన దగ్గర ఉన్న డబ్బంతటిని అప్పటికప్పుడే తీసి తండ్రికి యిచ్చివేసెను.

ఆశ్చర్యపోవుచున్న జనసమూహముతో, "నేనిక స్వేచ్ఛగా దేవుని సేవ చేససెదను. నా అవసరతల కొరకు పరలోకమందున్న నా తండ్రికే ప్రార్థించి పొందెదను" అనెను. చేతిలో డబ్బు లేని ఫ్రాన్సిస్ రాళ్ళు, ఇటుకలు మొదలగు కట్టడ అవసరతలను అడుగుకొనుచు పాడుబడిన ఆలయమును కట్టుచుండెను. ధనవంతుని కుమారుడైయుండియు, ఆహారముకొరకు కూడా ఇతరులను అడుక్కొనుచున్నందున కుటుంబమునకు సిగ్గు తెచ్చెను.

అయితే, 1208వ సంవత్సరము ఫిబ్రవరి నెలలో ఒక దినమున ప్రభువు సువార్తను చదువుచుండగా, పరిశుద్ధాత్మ వలన ముట్టబడెను. యేసుక్రీస్తు తన శిష్యులను పంపినపుడు వారితో డబ్బునైనను, సంచినైనను తీసుకొని వెళ్ళవద్దని సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించమని చెప్పిన మాటలు అతనికి కనువిప్పు కలుగజేసెను అతడు తన దట్టీని, చెప్పులను, కర్రను తీసివేసి సామాన్యమైన ఒక అంగీని ధరించి, నడుము చుట్టూ ఒక త్రాడు కట్టుకొనెను. దేవుని సంఘమును కట్టుట అంటే కట్టడములు కాదు ఆత్మలను సంపాదించుట అని గ్రహించుకొనెను. అప్పటినుండి పడిపోయిన చర్చి గోడలు కట్టుటమాని సువార్తను ప్రకటించుట ద్వారా ఆత్మలను రక్షణలోనికి నడిపించుట మొదలు పెట్టెను.

"ప్రభువు నీకు సమాధానమిచ్చును గాక!" ఇతరులను పలుకరిస్తూ క్రీస్తు ప్రేమను ప్రకటించుచుండెను. అంతవరకు పిచ్చివాడనుకొన్న మనుష్యులు అప్పటినుండి అతనిని ఘనునిగా ఎంచి అతని మాటలు వినుచుండిరి. మరనేక మంది ధనవంతులైన యౌవనులు కూడా వారి ధనమును విడిచిపెట్టి అతనితో కలిసి దేవుని నీతిని, ఆయన రాజ్యమును వెదకుచుండిరి. ఒక సంవత్సరములో 12 మంది సహూదరులు ఫ్రాన్సిస్‌తో చేరిరి. వారందరు కలిసి అర్ధరాత్రి లేచి ప్రార్థించుచు, ఉదయము నుండి సువార్తను ప్రకటించుచుండిరి.

ఫ్రాన్సిస్ ఒంటరి ప్రార్థనల ద్వారా శరీరేచ్ఛలను జయించెడివాడు, తన శరీరమును "గాడిద" అని పిలుచుకొంటూ క్రీస్తు కొరకు లంగదీసుకొనెడివాడు. దారిద్ర్యమును ప్రేమించుచు పేదలకు, వ్యాధిగ్రస్థులకు, కుష్ఠరోగులకు సేవ చేయుటయే తన జీవిత ధ్యేయముగా భావించెను. సేవ అక్కరలకై దేవునివైపు మారుమనస్సులోనికి నడిపించునదిగాను ఉండెను. ఈయనను సమీపించుట తోడనే భయంకరమైన దొంగలు మార్చబడిరి. కుష్ఠరోగులను ప్రేమించి, వారి పుండ్లను కడుగుచుండగానే వారు పూర్తి స్వస్థత పొందుచుండెడివారు. ఇతడు దేవుడు జేసిన జంతువులను, పక్షులను బహుగా ప్రేమిస్తూ వాటికి కూడా సువార్తను ప్రకటించుచూ, ప్రభువును స్తుతించమని పక్షులతో పలికినపుడు అవి పాటలు పాడుచుండెడివి.

ఇతడు చాలాసార్లు ఇటలీ సరిహద్దులను దాటి సువార్తను ప్రకటించెను. 1214 లో మొరాకో ప్రాంతానికి వెళ్ళి అచ్చటి ప్రజలను రక్షించాలని, అవసరమైతే అచ్చట హతసాక్షిగా మరణించాలని ప్రయాణమయ్యెను. కాని అనారోగ్యము వలన తిరిగి రావలసి వచ్చెను. 1219 లో పాలస్తీనాకు వెళ్ళి అచ్చట ముస్లింలకు సువార్తను ప్రకటించెను. గాని అతని ఆరోగ్యం మరింత క్షీణించగా అతని కనుదృష్టి తగ్గిపోగా తిరిగి ఆసిస్సీకి వచ్చెను. 1224 సెప్టెంబరు నెలలో అతని కాళ్ళలో, చేతులలో గాయములు ఏర్పడినందున నడవలేని స్థితిలో గాడిదపై మాత్రము ప్రయాణము చేసెను. ఒక చిన్న గుడిసెలో తన చివరి దినములు గడిపెను.

ఈయన మరణ సమయంలో, "ప్రేమ అను ఆయుధము కలవాడే ఈ సేవ కొనసాగించుటకు తగినవాడు" అని చెప్పి, 1226 అక్టోబరు 13వ తేదీ రాత్రి, తన 45వ యేట ప్రభువు నొద్దకు వెళ్ళెను ఈ కల్వరి యోధుడు.

**భక్తుడైన ఫ్రాన్సిస్ ప్రార్థన :-**

ద్వేషమున్న చోటుల్లో ప్రేమవుంచాలి గాయపరచబడిన చోట క్షమాపణ మంచి మార్పు తెస్తుంది. సంశయమున్న చోటుల్లో నమ్మిక కావాలి. నిరుత్సాహమున్న చోటుల్లో

నిరీక్షణ కావాలి అంధకారమున్న చోటుల్లో వెలుగు చాల అత్యవసరం ద్ణుఖమున్న చోటుల్లో ఆనందం వెదుక్కోవాలి.

యీరీతిగా సమాధానంగా జీవించాలి. ఇచ్చుట ద్వారా పొందగలము. క్షమించుట ద్వారా క్షమించబడగము. మృతినొందుట ద్వారా నిత్యజీవము పొందగలమని తెలిసికోగలము. ఫ్రాన్సిస్ తగ్గింపు జీవితము నిరాడంబర జీవితం చాల ఆశ్చర్యం కల్గించి ఆయన జంతువులు పక్షులతో సంభాషించగల అమూల్యవరం సంభ్రమము కల్గించక తప్పదు. క్రీస్తు ప్రేమలో సిలుధ్యానంలో లీనమైన జీవితములోనె గొప్ప అనుభవాలు సాధ్యము. సిలువలేకుండా నిజమైన క్రైస్తవ్యమే లేదు. క్రీస్తు ఆత్మను కల్గియున్నట్లైతే అట్టివాడు క్రీస్తువాడు. మనల్ని కాపాడుకోజూస్తే ఇతరులను రక్షించలేము. త్యాగపూరిత జీవితం క్రీస్తును ప్రేమించే స్ఫూర్తి నిస్తుందని ఫ్రాన్సిస్ జీవితం నేర్పిస్తుంది.



# 20. జార్జిఫాక్స్

కాలము : 17వ శతాబ్ధము

పరిచర్య : క్వేకరు ఉద్యయము స్థాపన

వాక్యభాగము : 2వ దినము 20:12

**" ఏమి చేయుటకు తోచదు నీవే మా దిక్కు "**

క్రీస్తును విశ్వసించినందు వల్ల చాలా మంది విశ్వాసులు శ్రమలకు గుర్త్రె, హింసలు ఎదుర్కొని తరుమబడి హీనమైన అనుభవాల నెదుర్కున్నారు.

జైలు జీవితం వల్ల శ్రమపడిన కోరీటెన్‌బూమ్ ప్రార్థించాలని మనస్సు రాకపోతే ప్రార్థన చేయవద్దు గానీ ప్రార్థించుటకు దేవునితో సమయము కేటాయించి ఆ సమయంలో శ్రద్ధతో ప్రార్థించు మోకాళ్ళ పైనున్న ఏ వ్యక్తి అయినా శక్తిపూర్ణుడై యుంటాడు. సైతాను భయపడేది అట్టి వారిని .. అని తెలుసుకో.

క్వేకర్ల ఉద్యమాన్ని ఆరంభించిన ఫాక్స్ దొరగారి బోధలకు ప్రజలు ఆత్మీయ శక్తిపై భావంతో వణికేవారు. అందువల్ల క్వేకర్లని పేరు వచ్చింది. ఆత్మశక్తి వ్యక్తిని స్పందించి గణనీయమైన ఆత్మ పూర్ణులను చేయగల్గేది శక్తిగల ప్రసంగముతో పాటు భారభరిత హృదయంతో చేయు దీన ప్రార్థనలని గుర్తించాలి. నామకార్థ ప్రార్థనలు, నులివెచ్చని స్థితి క్రైస్తవునికి తగని అనుభవం ప్రతి క్రైస్తవుడు ఉత్సాహభరితమైన ఆత్మీయ శక్తి సంపన్నులు కావాలి. ఫాక్స్ గారి జీవితంలో అద్భుతాలు సంభవించేయి. బైబిలు కాలంలో ఎలిషా ప్రార్థించగా చనిపోయిన పిల్లవాడు బ్రతుకులేదా ? నెహెమ్యా ప్రార్థించగా రాజు గుండె మెత్తపడింది కదా !

పేతురు ప్రార్థించగా డోర్కా బ్రతికింది. సిలువపై దొంగ ప్రార్థించగా యేసు ప్రభువులో కూడా పరదైసం ప్రవేశం దింగ పొందాడు కదా ! దానియేలు ప్రార్థించగా సింహాల నోరుమూయబడ్డాయి. ఫాక్స్ గారి జీవితం చదివి మన జీవితాల ద్వారా ప్రభువు ఎట్టి అధ్భుతాలనైనా చేయు సమర్ధుడని నమ్మి సేవ చేయుటకు సిద్ధపడాలి.

1647వ సం॥ములో, భారీ ఆకారముతో పొడిచేటి చూపులతో కూడిన జార్జ్ ఫాక్స్ అనునతడు, ఇంగ్లండులోని పల్లెలు మరియు పట్టణాలన్నిటిలో సువార్త ప్రకటించుట ప్రారంభించాడు. అతడు తరచూ ప్రార్ధన మరియు ఉపవాసములతో, బైబిల్ తప్ప మరి ఏ యితరస్నేహితులూ లేకుండా ప్రయాణించాడు. అతడు పరిశుద్దత, ప్రభావము మరియు పశ్చాత్తాపమును గూర్చిన సువార్తను ప్రకటించాడు.

జార్జ్ ఫాక్స్ ప్రకటించుట ఆరంభించిన సమయంలో, అనేక సంఘములు మానవ కల్పిత ఆచార పద్దతులచే బంధించబడి, ఆత్మీయముగా చచ్చిన స్థితిలోనున్నవి. సంఘము ఎప్పుడైతే సాంప్రదాయకమౌతుందో, అప్పుడు లోకము ఇంకనూ భక్తిహీనతలోనికి దిగజారిపోతుంది. జార్జ్ ఫాక్స్ యొక్క ఆకారము మరియు పద్దతులు కొందరికి ఏహ్యముగా అగుపించాయి. కఠిన హృదయులై, వ్యతిరేకులగు వారిని సంపూర్ణముగా మేల్కొల్పుటకై కొన్నిసార్లు దేవుని ప్రవక్తలు నూతన విధానాలను అనుసరించాలి.

జార్జ్ ఫాక్స్ ప్రకటించుట ఆరంభించగానే అతడు పద్నాలుగు దినములపాటు ఓ విశిష్టమైన ఆత్మీయమైన అనుభూతిని పొందాడు. మరణపడకపైనున్న బ్రౌన్ అనునతడు ఫాక్స్‌ను గూర్చిన అనేక గొప్పసంగతులను ప్రవచించాడు. “అతడు భూస్థాపన చేయబడినప్పుడు, దేవుని గొప్పప్రభావము నాపై పడినది”,అని ఫాక్స్ తెలియజేసాడు. శక్తివంతమైన ఆత్మబాప్తిస్మము పొందిన తరుణములో అతడు విశిష్టమైన వివేచన వరమును పొందాడు. అద్భుత స్వస్థతలు కూడా అతని పరచర్యలో జరిగినవి. చేతులుంచుట మరియు ప్రార్ధన ద్వారా క్రీస్తు మహిమార్ధమై రోగులు స్వస్థతనొందారు మరియు దెయ్యములు వెళ్ళగొట్టబడినవి. అతడు ప్రసంగించునప్పుడు ప్రజలు భయముతో వణికేవారు. అతన్ని అవహేళన చేయుటకై వచ్చి, ప్రార్ధనలో తాకబడి వణకుటచేత, ఫాక్స్ మరియు అతని అనుచరులకు కంపించేవాడు(క్వేకర్) అని పిలువబడేవారు. అతడు ఎచ్చటికి వెళ్ళిననూ అతని ప్రసంగములలో ఇట్టి ప్రభావము అనుసంధానమైయుండేది.

యేసుక్రీస్తు కర్తయైనటువంటి(కలిగించే) విశ్వాసము పరిశుద్దపరచి, పాపముపై జయమునిస్తుందని అతడు బోధించేవాడు. కేవలము శూన్యమైన మతాచారములను గాక సంపూర్ణమైన పరిశుద్ధతను వెంబడించవలెనని ప్రజలను అతడు అత్యాసక్తితో గద్దించేవాడు. ఆ కారణము చేత అతడు తరచూ బెత్తములతో మరియు రాళ్ళతో కొట్టబడి, పట్టణము బయటకు తరుమబడేవాడు. సంస్కరణోద్యమము తరువాత జార్జ్ ఫాక్స్‌వలె తరచూ హింసింపబడి, బంధించబడినవారు మరెవ్వరునూ లేరు. అతడు నడుచుచూ, తానే నిర్మించిన తన ప్రసిద్దిచెందిన చర్మపు(వస్త్రము)సూట్‌ను ధరించి, దేశమంతా సంచరించేవాడు. అతడు తరచూ ఆరుబయటే చెట్టుక్రిందో లేక గడ్డివాములోనే పండుకొనేవాడు. సాధారణముగా పిలువబడే సంఘము కేవలము భవనము మాత్రమేనని, అయితే క్రీస్తునందున్న నమ్మకస్థులైన విశ్వాసులు మాత్రమే నిజసంఘమునకు సజీవరాళ్ళని అతడు బహుధైర్యముగా ప్రకటించేవాడు.

అన్నిటినిమించి అతడు ప్రార్ధనలో వృద్దిచెందాడు. పరిశుద్దాత్ముని కదలిక కొరకై కొంచెము సమయము వేచి, సమూహములోని వారందరినీ కంపింపజేసి, దేవుని బలమైనహస్తము క్రింద దీనులనుగా చేయునట్టి ప్రార్ధన అతనికి వాడుక. అతడు ప్రార్ధించుచుండగా, దేవుని శక్తి భవనమును కంపింపజేయునంతగా అమోఘమైన రీతిలో క్రిందికి దిగివచ్చేడిది. జార్జ్ ఫాక్స్ యొక్క పరిచర్యమూలంగా 17వ శతాబ్ధపు ఇంగ్లండు నకు అపోస్తలిక శక్తి ప్రత్యక్షపరచబడినది. పరిశుద్ధాత్ముని శక్తికి బదులుగా వేదాంత పరమైన మరియు లేఖనానుసారమైన ఖచ్చితత్వమును ఆశించే ఆ కాలములో అతడు ఆత్మసంబంధమైన మనుష్యుడుగా జీవించాడు. అతడు ఎల్లప్పుడూ ఆత్మచేత నింపబడిన జీవితమును గూర్చి నొక్కిచెప్పుచూ, శరీరకార్యములకు మృతమైన సాంప్రదాయములనెడి ముసుగును ఆపాదించడాన్ని వ్యతిరేకించేవాడు.

విశ్వాసులమైన మనము గనుక కేవలము మన మనస్సులను తృప్తిపరచి, మన సాంప్రదాయములను ప్రోత్సహించే సువార్తతో సంతృప్తిచెందినయెడల మనము క్రీస్తు మరియు అపోస్తలుల సువార్తను తృణీకరించినట్లే. యేసుక్రీస్తుని సన్నిధిలో ప్రజలను మరియొకమారు కంపింపజేయునట్టి ప్రార్ధన మరియు ప్రకటనను మనము నిజముగా వెదుకుటకై దేవుడు మనకు సహాయము చేయునుగాక!

చివరిగా గొప్ప భక్తుడైన ఫాక్స్ గారి అనుచరులంతా నేడు ప్రపంచమంతా విస్తరించి గణనీయమైన సేవ చేయుచూ అద్భుతానుభవాలు పొందుచున్నారు. ప్రార్ధనలో వృద్ధి చెందిన భక్తుడు పేరు వచ్చింది దేవుని బలిష్టమైన చేతి క్రింద దీనులుగా నుంటే వ్యక్తులను పరిశుద్ధాతమ్లోఓ కంపింప చేయు శక్తివంతులము కాగలము. అట్టి శక్తి గల పరిచర్య నీవు నేను చేయుటకు సంసిద్ధమా?



# 21. గ్రెహెం స్టెయిన్స్

కాలము : 1941- 1999

పరిచర్య : ప్రభువుకై హతసాక్షి

వాక్యభాగము : అపొ 4-31

**" వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్నచోటు కంపించెను అప్పుడు వారందరూ ధైర్యముగా బోధించిరి".**

గొప్ప సేవ క్రీస్తు కొరకు చేస్తూ హింసకు గురై హతసాక్షులైన నేటి తరం భక్తులతో గణనీయమైన పేరు పొందిన గ్రెహెంస్టెయిన్ గారిని బ్రతికున్న ఈతరం మర్చిపోజాలరు. వీరి త్యాగానికి పని పిల్లలు అన్యాయంగా బలై మంటలలో కాలిపోవుట చూస్తూ ఆర్తనాదాలు చేసిన ప్రజలసాక్షం ఎవరికైనా కంటతడి తెప్పించక మానదు.

వీరు క్రీస్తు కొరకు మరణించుటకు సాహసించి క్రూరప్రజల మద్య సేవ చేయుటకై శ్రమించారు. అంతేకాదు అంటరాని అసహ్యతతో నున్న కుష్టురోగుల పట్ల క్రీస్తు ప్రేమను చూపి వారి గాయాలు కడిగి పరిచర్య చేయగల్గారు. మేలు చేయుట మానవద్దన్న మెచ్చురికలను అక్షరాలా పాటించారు. కీడు చేయుట మాని మేలు చేయాలి. సమాధానము వెదకి వెంటాడాలి. ప్రపంచంలో ఎక్కువ సేవ చేసిన ఘనులంతా మోకాళ్ళ జీవితంలోనే శక్తిని పొందారు. మేలు చేయు వారంతా దేవుని సంబంధులే. కొన్ని సార్లు మేలు చేసి కీడు అనుభవించవలసి వస్తుంది. మేలు చేసి శ్రమపడుట మంచిదని పేతురు తెల్పాడు. మేలు చేసి బాధ సహించాలి దూషింపబడియు న్యాయము తీర్చువానికి తలవంచిన క్రీస్తు శ్రమలే విశ్వాసికి ఆదర్శాలు.

మేలు చేయని వానికి పాపము కల్గునని నష్టం భరించాలని బైబిలు బోధిస్తుంది. అట్లు చేసినపుడు తగిన కాలమందు పంటకోస్తాము. మరియు కూడా కానానువిందులో ఆయన చెప్పింది చేయమన్నది క్రీస్తు చెప్పినట్లు లోకంలో మీకు హింసకల్గును. ధైర్యం తెచ్చుకోమన్నారు.

గ్రెహాం స్టెయిన్స్ 1941లో ఆస్ట్రేలియాలో జన్మించెను. చిన్ననాటినుండియే తల్లిదండ్రుల భయభక్తులలో పెరిగినవాడు. చర్చిలోని సండేస్కూలలో పెరిగినవాడై ఉన్నతమైన చదువును ముగించెను. దేవుని సేవ కొరకు ప్రత్యేకమైన దర్శనము గలవాడై తన యౌవ్వన ప్రాయమందు ప్రభువు పిలుపు మేరకు, ప్రభువు తనను భారతదేశపు పరిచర్యకు వెళ్ళమని చెప్పినప్పుడు ఒక్కడే ఈ ప్రాంతానికి వచ్చి, క్రైస్తవ్యానికి వ్యతిరేకులు


ఉన్న ప్రాంతమైన నార్త్ ఇండియాలో ఒరిస్సాను కేంద్రముగా పెట్టుకొని, సేవ ప్రారంభించెను. సేవ ప్రారంభించిన కొంత కాలానికి గ్లాడిస్ అనే స్త్రీతో వివాహమై ఇరువురు కలసి, ఒరిస్సాలోని మయూర్ బంజ్ జిల్లాలో పరిచర్య కొనసాగించిరి. గ్రెహాంకు, గ్లాడిస్‌కు దేవుని యెడల భయభక్తులు, పేదవారి యెడల కనికరము అత్యధికం! వీరు ఈ ప్రాంతములో కుష్ఠువ్యాధిగ్రస్థుల మధ్య పరిచర్య ప్రారంభించి, సంఘాలను ఏర్పాటు చేసి, వైద్య సేవలను అందించి, ఈ ప్రాంతములో సేవను స్థాపించారు. వీరికి ముగ్గురు బిడ్డలు కలిగిరి: 1. ఎస్తేరు, 2. ఫిలిప్పు, 3.తిమోతి. గ్రెహాం స్టెయిన్స్ చనిపోయేంత వరకు అనగా, 40 సంవత్సరములు ఒరిస్సాలో పరిచర్య చేసెను. ఈ ప్రాంతమునందే సాతాను శక్తులు, ఆరెస్సెస్, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, శివసేన, సంఘ్‌పరివార్ ఎక్కువగా ఉంటాయి. ప్రభువు కొరకు ఎన్నోకష్టాలు, ఇరుకులు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానరాని దేశం, ప్రజల విధానం, పరిస్థితులు వేరు, తిండి వేరు, అయినాకూడా ప్రభువు కొరకు ఇక్కడే సేవ చేద్దామని స్థిరపడ్డారు. అయితే ఈ ఒరిస్సాలో 1986నుండి 1998వరకు చర్చిలపై 60దాడులు జరిగినవి. చివరకు భారతదేశములో గ్రెహాం స్టెయిన్స్ వారిద్దరు పిల్లలు హతసాక్షులైరి.

22 జనవరి 1999 – ఆ రోజు స్టెయిన్స్ తన కుమారులైన ఫిలిప్, తిమోతిలతో కలసి సువార్తకు వెళ్ళి, రాత్రి తిరిగివస్తుండగా, పొద్దుపోవడంతో మనోహర్‌పూర్ అనే గ్రామములో అర్ధరాత్రి 12గంటలకు ఒక ప్రార్థనామందిరము ముందు తన వాహనమును ఆపుకొని, నిద్రిస్తూ ఉండగా, విద్రోహశక్తులు ఆ రాత్రి, బాగాత్రాగి, సంతాలి అనే జాతులవారు డాన్సులు వేస్తూ, కాగడాలతో ఎదుర్కొంటూ వచ్చి, రాత్రి 12:20 నిమిషములకు నిద్రిస్తున్న స్టెయిన్స్ వాహనముపై పెట్రోలు పోసి, తగులబెట్టారు. వాహనము లోపల ఆర్తనాధాలు వినబడుతూనే ముగ్గురు మసిబొగ్గులై పోయారు. ఇది భారతదేశ చరిత్రకే అవమానకరం! ఎవరూ ఏమీ చేయలేకపోయారు. సమాధి కార్యక్రమము అయిపోయినది.

స్టెయిన్స్ భార్య గ్లాడిస్ దగ్గరకు విలేకరులు వచ్చి అడిగిన ప్రశ్నలకు ఆమె ఈ రీతిగా సమాధానము చెప్పిరి. 'నీకు నీ భర్తను చంపినవారిపై ఆగ్రహము లేదా?' అని వారడిగిన ప్రశ్నకు, ఆమె "నాకు ఆవేదనే కానీ ఆగ్రహము లేదు"అని చెప్పింది,"క్రీస్తు ప్రభువు క్షమించమని చెప్పారు. మేము భారతదేశము సేవచేయుటకు వచ్చాము; కానీ భారతీయులు నా భర్తను, కుమారులను చంపారు. కానీ నేను ఈ దేశాన్ని విడిచివెళ్ళను. భారతదేశము నా పుట్టినిల్లు. నేనిక్కడే సేవ చేసి, చివరకు ఇక్కడే చనిపోయి, నా భర్త పిల్లల దగ్గరే నేను కూడా పాతిపెట్టబడతానని" గద్గద స్వరముతో పలికిన మాటలకు

భారతావని మూగబోయింది. సిగ్గుతో తలవంచుకున్నది. రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి మతిపోయినట్టయింది. ప్రియసోదరీ, సోదరుడా! వీరివలె నీవుకూడా జీవిస్తావా? ఇప్పుడే తీర్మానించుకో!

చివరిగా అకాలమరణానికి గురైన భర్త చిన్నారి ముద్దుల కుమారులను ఒక్కసారే కోల్పోయిన స్టెయిన్స్ గారి సతీమణి భక్తి జీవితము నేటి తరానికి కనువిప్పు కల్గించాలి. ఎంతటి సహనము క్షమ ఓర్పు ఈ తరంలో చూపిన సిలువ సాక్షిని కనుగొనగలమా ? విదేశాలలో సేవ చేయుటకు స్వకీయులను స్వంత ప్రాంతాన్ని సుఖ జీవితాన్ని వదలి క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా తరలి వచ్చిన మహిళ భర్త, బిడ్డలను కోల్పోయిన తర్వాత తిరగి తన దేశాన్ని చేయుటకు బదులుగా గతంలో భారతదేశ సేవార్థము తరలివచ్చాను. నా భారతదేశమే నా పుట్టిల్లు. ఆగ్రహము తదు ఆవేదన మిగిలిందని నిర్ధయగా అదే హంతకుల ప్రాంతంలో పేదలకు సేవచేస్తూ క్రీస్తు కొరకై నేటికీ జీవిస్తూ సాక్షిగా నున్న స్టెయిన్స్ సతీమణి త్యాగజీవితాన్ని ఎవరైన వర్ణించగలరా ? పరలోకంలో మీ ఫలం అధికమగును అనే వాగ్దానాన్ని స్వతంత్రించుకున్న త్యాగములతోపాటు స్టెయిన్ కుటుంబము భూదిగంత విశ్వాసవీరులు.



# 22. గిల్బర్ట్ టెనెంట్

కాలము : 1730–1740

పరిచర్య : బ్రిటిష్ కాలనీలో ఉజ్జీవసేవ

వాక్యభాగము : ఆది 32 : 26

**" నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యననెను".**

ప్రభువును ప్రేమిస్తూ ఆయన కొరకై శ్రమ పడుట కిష్టపడిన భక్తుల జీవితాలను గమనిస్తే కొరడాలతో కొట్టబడినపుడు క్రీస్తు కొరకు నిందలు హింసలు భరించుటయే మా భాగ్యమని సంతోషిస్తారు. జనులు మిమ్ములను నిందించి హింసించి మీమీద చెడ్డ మాటలు పలుకునపుడు మీరు ధన్యులని క్రీస్తు చెప్పిన మాటల్ని ధ్యానిస్తారు. ఖడ్గము ప.ఆలై నరుకబడిన అనుభవం కల్గినపుడు హతసాక్షి కాగల భాగ్యం వచ్చిందని తలపోస్తాడు. చెట్టుకు కట్టి కొట్టబడినపుడు క్రీస్తు కొరకు శ్రమలపాలైన భాగ్యం కల్గిందని జీవి కిరీటము ప్రభువిస్తారని చాలా ఆనందిస్తాడు. క్రీస్తు కొరకు ధైర్యంగా నిర్భయంగా బాప్తీస్మమిచ్చు యోహానువలె రాబోవు ఉగ్రతను గూర్చి సువార్త బోధించిన గిల్బర్ట్ సేవ ఆ రోజుల్లో ప్రజలను అప్రమత్తులను చేసి ఉజ్జీవంతో నింపి, మంచులో కూడా ప్రసంగం వినుటకు ప్రజలు పరుగెత్తేవారు. క్రైస్తవుడెట్లుండాలి ? మెళుకువగా నుండి ప్రార్థించాలి. క్రీస్తు సన్నిధిలో కనిపెట్టాలి. రాకడకై సిద్ధపడాలి. ఎల్లప్పుడూ ఆనందించాలని ప్రజలను హెచ్చరించేవాడు.

అస్థిరమైన భవిష్యత్తు నూర్చి హెచ్చరిస్తూ నేడే రక్షణ దినమని త్వరపెట్టే ప్రభువుని ఆశ్రయించే మెళుకువలను నేర్పించేవాడు నరకము పరలోకము గూర్చి ధ్యానము అత్యవసరమైనదని ప్రజలను మేల్కొలుపులుతోపాటు ఉజ్జీవజ్వాలల్ని రగిలించాడు.

తాత్కాలిక సుఖాలతో రాజీపడక లోకాశలతో మత్తులైయుండక ఆత్మపూర్ణులై ఆత్మల జాలరులుగా శ్రమించి చురుకుగా సేవ చేయుటకు ప్రసంగాల ద్వారా త్వరపెట్టేవాడు. 18వ శతాబ్ధములో అమెరికాలో ఆధ్యాత్మిక ఉజ్జీవము మేల్కొలుపుకై ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైనదని అనేకమంది భక్తులు సాక్షమిచ్చారు.

దేవుని శాసనాలు ఆజ్ఞలను దిక్కరించుటలో ఎదుర్కొగల ప్రమాణాలను గూర్చిన హెచ్చరికలు ప్రజలను ఆధ్యాత్మిక చైతన్యవంతుల్ని చేసి దైవభక్తులుగా మార్చగల్గాయి.

'నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొందియుండుట నాకు మేలాయెను' (కీర్తన. 119:71). గిల్బర్ట్ టెనెంట్ శ్రమల పడకపైనే ప్రభుని పాఠాలు నేర్చుకొన్నాడు.

1728లో మంచితలాంతులు గలిగిన ఈ యౌవ్వన ప్రెస్బిటేరియన్ సేవకుడు, తీవ్రఅస్వస్థతకు గురయ్యాడు. తిరిగి కోలుకొనే ఆశలేని ఆ సమయములో అతడు నిత్యత్వమును గూర్చిన దర్శనము మరియు పశ్చాత్తాపములోనికి నడిపించబడ్డాడు. అతడు ఇలా వ్రాసాడు: “నేను దేవుని కొరకు చేసినది అతిఅల్పము అని బహుగా దుఃఖించితిని. గనుక నాకు మరొక అర్ధసంవత్సరమైనా ప్రసాదించమని దేవున్ని ప్రార్ధించితిని. నేను దేవుని రాజ్యమును వ్యాప్తిచేయుటకు నా శాయశక్తులా అన్నిరీతులలో కృషి చేయుటకు కృతనిశ్చయుడనైతిని”.

టెనెంట్ మనవి అంగీకరించబడెను. గనుక అతడు తన ఆత్మలోను, శరీరములోను నూతనపరచబడెను. దేవుని న్యాయతీర్పు యొక్క బూర ఊదుటకును, అలక్ష్యముగా ఉన్నవారిని ప్రభువు ఉగ్రతను గూర్చి మేల్కొల్పుటకు అతడు మునుపెన్నడూ లేనివిధంగా బహుగా ప్రయాసపడెను. అతడు అక్షరాలా దేవుని పరిశుద్ధతను గూర్చిన దర్శనము చేత దహింపబడిన వ్యక్తి గనుక అతడు మూర్ఖుడైన పాపిని, వేషధారిని అంతిమతీర్పు మరియు నిత్యనరకమును గూర్చి కఠువుగా హెచ్చరించెను. అభిషిక్తుడైన జార్జ్ విట్‌ఫీల్డ్ ఇతని గూర్చి ఇలా వ్రాసాడు: “అతని బోధకు వేషధారులు త్వరితముగానైనా మార్పుచెందాలి లేక కోపోద్రేకులు కావాలి. అతడు ఉరుము పుత్రుడు మరియు ఏ ముఖమును చూసి లక్ష్యపెట్టనివాడు(మోమాటము లేనివాడు). ఈ ప్రాంతాలలోని క్రైస్తవ సంఘము యొక్క మృతమైన మరియు నామకార్ధపు స్థితినిబట్టి అతడు పరితాపము చెంది దానికి వ్యతిరేకముగా గొప్పసాక్ష్యమిచ్చెను”. ఇంకో అవకాశము లేనివానిగా మరియు త్వరలో చనిపోయే వ్యక్తి చనిపోబోతున్న వారికి చెబుతున్నట్టుగా గిల్బర్ట్ బోధించేవాడు. ఆ దినాలలోని బోధకులకు పూర్తి భిన్నంగా అతని బోధఉండినది. ఆ రోజుల్లోని సాధారణ ప్రసంగీకుల విధానాలను ఓ చరిత్రకారుడు ఇలా వ్రాసాడు: “ప్రజలందరూ అమాయకులు మరియు పరిశుద్దులు గనుక వారికి ప్రోత్సాహకర బోధమాత్రము చాలు అన్నట్లుగా బోధించడము వారికి అలవాటు. ఆజ్ఞాతిక్రమము వలన వచ్చే పెను ప్రమాదాలు మరియు తిరిగి జన్మించుట యొక్క అత్యవసరతను గూర్చి అసలు చెప్పబడేది కాదు”.

టెనెంట్ ఈ బోధలను గూర్చి ఇలా అన్నాడు: “తరచూ వారు జీవాన్ని వాగ్ధానము చేయుటవల్ల దుర్మార్గుల చేతులను(చేతలను) బలపరిచారు. వారు ప్రజలను ఒప్పించకముందే ఆదరిస్తారు; దున్నకముందే విత్తుతారు; పునాది వేయకముందే కట్టడాన్ని నిర్మించుటలో తలమునకలౌతారు. ఈ అవివేకపు నిర్మాణకులు తమ సున్నిత, స్వార్ధపు మరియు పిరికి ప్రసంగాల ద్వారా మనుష్యుల శారీరిక ఉద్రేకాలను

తృప్తిపరుస్తారు. నిద్రాణస్థితిలో ఉన్న ఆత్మలలోనికి ఉగ్రతా మేకును దిగగొట్టగలిగిన ధైర్యముగానీ, నిజాయితీ గానీ వారిలో లేవు". 1736 నుండి 1740ల వరకూ మధ్యఅమెరికాలోని బ్రిటిష్ కాలనీలలో ఉజ్జీవము రగులుకొల్పుటలో అతని పరిచర్య బహుగా దీవించబడినది. జోనాతన్ ఎడ్వర్డ్స్ మరియు జార్జ్ విట్‌ఫీల్డ్‌వంటి దైవజనుల పరిచర్యలతో సమన్వయము కలిగి పనిచేసాడు. అతడు ఉజ్జీవపు విత్తనాలు తనతో మోసికొని వెళ్ళాడు మరియు అతడు బోధించినప్పుడు ఉజ్జీవపు అగ్ని కుమ్మరించబడినది. గమనించదగ్గ విషయమేమంటే గిల్బర్ట్ యొక్క ఆత్మావేశముతో కూడిన పరిచర్య లేనిచో, 18వ శతాబ్దపు అమెరికా సంఘము బహుశా ఎండి,పుచ్చిపోయేదేమో! బోస్టన్ యొక్క అతితీవ్ర చలికాలములలో ఒకపర్యాయము దహించే టెనెంట్ ప్రసంగాన్ని వినుటకు ప్రజలు మంచులో సైతము పరుగులెత్తి వచ్చారు. "నీవు అతన్ని విమర్శించవచ్చు; అతని పొగడనూవచ్చు; కానీ నీవు అతని ప్రసంగాన్ని అలక్ష్యపెట్టలేవు. అతడున్న ప్రాంతములో ఎవ్వరూ, ఆఖరికి సంఘముకూడా ప్రశాంతముగా కునుకు తీయలేదు."

గిల్బర్ట్ నిజముగా – 'మారుమనస్సు పొందుడి' అని అరణ్యములో కేకలు వేయుచున్న వాని స్వరము. అతడు దేవుని ఉగ్రతను గూర్చి ప్రజలను గట్టిగా హెచ్చరించాడు. ఎందుకనగా అతడు వారి ఆత్మల కొరకై భీకరముగా విలపించి, ప్రయాసపడ్డాడు. పలుమార్లు అతడు తిరిగి జన్మించుటకు(సమకూర్చబడుటకు) నిరాకరించిన వారియొక్క గర్వము మరియు మొండితనమును గూర్చి రహస్యముగా ఆత్మలో మూల్గులిడేవాడు. టెనెంట్ తన పరిచర్యాకాలమంతటిలోనూ ఎడతెగని ప్రార్థనద్వారా క్రీస్తు కొరకైన ఆసక్తి మరియు ప్రేమలను స్థిరముగా కాపాడుకొనగలిగి నాడు. అతడు ప్రార్థనను తనకు అతిప్రాముఖ్యమైన మరియు అతిప్రియమైన ఉద్యోగముగా మలచుకొన్నాడు. సామెతలు.27:1 'రేపటి దినమును గూర్చి అతిశయపడకుము. ఏ దినమున ఏది సంభవించునో అది నీకు తెలియదు' అంటుంది. మనకు మరోదినము లేక కనీసం మరో గంటను గూర్చిన నిశ్చయత(గ్యారంటీ) లేకపోయినప్పటికీ మనము ఎక్కువగా ఈ లోకవిషయాల కొరకే ప్రాకులాడుచూ జీవించుచున్నాము. మనకు అత్యవసరమైనదేమంటే నిత్యజీవము, వాస్తవమైన నరకము మరియు మనము ప్రేమించి, భయపడవల్సిన దేవుని గూర్చిన దర్శనము. ఇట్టి దర్శనము మనము నిజముగా పొందితే, మనము పాపిని మరియు వెనుకబడిన విశ్వాసిని త్వరితముగా హెచ్చరించకుండా, ఒక్కదినమును కూడా దాటనీయము. మనము పరమునుండి పంపబడిన వాస్తవమైన ఉజ్జీవము కొరకు ఆసక్తితో ప్రార్థించకుండా, ఒక్కగంటను కూడా పోనీయము.

చివరిగా గిల్బర్ట్ సందేశ సారాంశంలో ప్రభువా నన్ను దీవించి యితరులకు దీవెనకరంగా నన్ను మార్చు నన్ను వెలుగించు, రగిలించు ఖండించి బోధించు కృపనీయుడి యితరులను సరి చేయగల ధైర్యమైన ప్రసంగాలు చేయు సమర్థతనీయుడి.

మీరు దర్శించి నన్ను నిలబెట్టి నీ దర్శనాలు చూచుచూ కృపలో నిలిచే భక్తులుగా మార్చండి. నన్ను బలపరచి స్థిరపరచి నీ కొరకు బలమైన బోధకునిగా సిద్ధపర్చండి. ప్రభువు గిల్లర్ట్ ప్రార్థనలనాలకించి ఆయన పరిచర్యలు అన్ని దహించు వేడిమ నిండిన రీతిగా ప్రతి హృదయము క్రీస్తు కొరకైన దాహంతో తపనతో రగిలిపోయిమండే హృదయాలతో సాక్షమిచ్చు విశ్వాసులుగా స్థిరపడ్డారు. చిరస్మరణీయమైన సేవల ఫలితంగా అమెరికా చరిత్రలో ఆయన సేవ నిలిచి పోయి విశ్వాసవీరుడై కీర్తి శేషుడై సాక్షి శేషుడయ్యాడు.



# 23. గిరొలమొ శావోనరోలా

కాలము : 15వ శతాబ్దము

పరిచర్య : ఇటలీలో ఉజ్జీవకర్త

వాక్యభాగము : నిర్గ 14:14

**“యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును.”**

క్రీస్తు కొరకు ప్రయాసపడిన భక్తుల జీవితాలు ఎంతో ధైర్యసాహసాలతో గొప్ప బోధలు ప్రజల హృదయాల్ని బ్రద్దలు చేసేవి. ప్రజలంతా పశ్చాత్తాపంతో వారి పాపాలను దేవుని ఎదుట ఒప్పుకొని మారుమనస్సు పొంది, పరిశుద్ధాత్మ నింపుదలతో చైతన్యవంతులయ్యే వారు. శానవరోలా గారు ఇటలీలో ఉజ్జీవానికి గొప్ప కృషి చేసిన భక్తుడు. ఆయన బోధలలో ఉజ్జీవము రావాలంటే ఒంటరిగా గదిలో మోకరించి ప్రార్థించాలనియు దేవుని వాక్యం చదివి సిలువ గూర్చి ద్యానించాలని హెచ్చరించే వాడు. శరీరేచ్ఛ లోకాశలు ధనాస అబద్ధాలు వాదన దూషణకు దూరంగా ఉండాలనియు విశ్వాసంకోల్పోక నిరుత్సాహం రానీయకపాపం విషయము చచ్చిన వారమై దేవుని కొరకు జీవించేవారం కావాలని ప్రోత్సాహపూరిత ప్రసంగాలుతో వేదిక దద్దరిల్లేది. నాయకత్వానికి దూరంగా సమయం సద్వినియోగం చేయుచూ ఆత్మల రక్షణకై తీవ్రమైన కృషిచేసి ప్రభువును సంతోషపెట్టే వాడు. పడిపోయిన విశ్వాసులకు ప్రోత్సాహమిచ్చి లేవనెత్తి మాదిరికరమైన విశ్వాసులుగా జీవించాలంటే క్రీస్తు స్వారూప్యములో ఎదుగుచూ తగ్గింపు దీనతలో సేవ చేయాలని హెచ్చరించేవాడు.

యాకోబు 5:10లో “ప్రవక్తలను మాదిరిగా పెట్టుకొనుడి” అని మనము హెచ్చరించ బడినాము. “పూర్వమందుండిన భక్తులను” మనము శ్రద్దగా ధ్యానించినయెడల, స్వపరిత్యాగము మరియు ప్రార్ధనా సమర్పణ మనలో రగులుకొల్పబడును. ఈ మాదిరికరమైన ప్రవక్తలు కేవలం మనము చదువుకొనుటకై గ్రంథాలకు మాత్రమే పరిమితం కాలేదు. వారు కొంతమట్టుకు నిర్లక్ష్యము చేయబడినా, అపార్ధము చేసికొనబడినా, మరచిపోబడినా, దేవుని ప్రవక్తలైన జ్యోతులు సంఘ చరిత్రయంతటా మండుచూ, ప్రకాశించుచూనేయున్నారు. గిరొలమొ శావొనరోలా అటువంటి అగ్నిప్రవక్తలలో ఒకడు. అతని కన్నీటి ప్రార్ధనలు మరియు ఉద్వేగపూరిత ప్రసంగముల ద్వారా ఇటలీలో పునరుద్దరణ మరియు పునరుజ్జీవనము వేళ్ళూనుకొన్నవి.

ఇటలీలోని ఫెర్రారాలో 1452 సెప్టెంబర్ 14న ఏడుగురు సంతానం(ఐదుగురు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు) గల కుటుంబములో మూడవవానిగా శావొనరోలా

జన్మించెను. బాల్యమునుండియే అతడు గంటలకొలదీ సమయాన్ని ఉపవాస ప్రార్థనల్లో గడుపుటచేత అతనిలో భక్తి మరియు ఆసక్తి ప్రభలినది. అనేకపర్యాయములు అతడు మందిరములో మోకాళ్ళని అనేకగంటలపాటు అత్యాశక్తితో ప్రార్థించేవాడు. అతడు తనచుట్టుప్రక్కల ఆవరించియున్న లోకము, పాపమును గూర్చి ఆత్మలో తీవ్రమైన వ్యాకులముతో తన హృదయాన్ని దేవుని సన్నిధిలో కుమ్మరించేవాడు. ఒకవైపు ధనవంతులు అనుభవించే సుఖభోగాలు, ఆడంబరము, ధనగర్వము మరోవైపు దీనులైన కూలిపనివారు అనుభవించే కఠినమైన పేదరికము అతని లేతహృదయాన్ని బహుభారముతో నింపినాయి. రాజ్యాధికారము మరియు ఆధిపత్యము కొరకై ప్రాకులాడే క్రూరనియంతలు, దుష్టులైన పాదిరిలు, సామంతులు మరియు పోపుల చేతిలో ఇటలీ దేశము బలిపశువుగా మారింది. పరిశుద్ధత మరియు సత్యము కొరకు పరితపించే అతని యౌవ్వనహృదయాన్ని ఈ పోరాటాలు ఎంతోబాధించినాయి. అతడు అతితక్కువగా మాటలాడి, ఎల్లప్పుడూ మౌనముగా ఉండినాడు. అతడు ఏకాంత ప్రదేశాలలో ఒంటరిగా పాటలు పాడుటకు మరియు తన హృదయాన్ని పిండివేస్తున్న ఉద్వేగముతో విలపించుటకు ఇష్టపడేవాడు. ప్రార్థనే అతనికి గొప్పప్రశాంతత గనుక తన చుట్టూఉన్న దుష్టసమాజము నుండి రక్షింపబడుటకై పరలోక సహాయము కొరకు బలిపీఠము ఎదుట విలపిస్తూ, ఆ మెట్లను తన కన్నీటితో తడిపేవాడు.

ఒకదినమున అతడు తెరువబడిన పరలోకపు దర్శనములో సంఘమునకు కలుగబోవు శ్రమలు తన కళ్ళఎదుట కదిలాడుట చూచాడు. అప్పుడు ప్రజలను హెచ్చరించమని ఆజ్ఞాపించుచున్న దేవుని స్వరాన్ని విన్నాడు. అప్పటినుండి అతడు తన ప్రవచన పరిచర్యా పిలుపును గూర్చి నిశ్చయత మరియు నూతనమైన అభిషేకముతోకూడిన శక్తిని పొందినాడు. అప్పటినుండి అతని బోధ ఉరుముశబ్దమువలె నుండి, పాపమును గూర్చిన అతని గద్దింపులు ఎంతోకఠినముగానుండుటచేత వాటిని విన్న ప్రజలు వీధులలో మౌనులై కలవరము, భీతితో నింపబడిరి. అతని శ్రోతలు కన్నీటి పర్యంతమైయుండుట చేత మందిరమంతయూ విలాపశబ్దములు మరియు రోదనలు ప్రతిధ్వనించేవి. అతని ఉద్విగ్నప్రసంగానికి కూలిపనివారు, కవులు మరియు తత్వవేత్తలు సహా అందరి కళ్ళవెంట కన్నీరు పెల్లుబికేది.


ప్రార్థనకొరకైన అతని ఆసక్తి దినదినమూ వృద్ధియగుచుండెడిది. ప్రార్థనలో యుండగనే అతడు కొన్నిసార్లు లోతైన దర్శనముతో తాకబడేవాడు. తరచూ అతడు పరిశుద్ధాత్ముని శక్తిచేత వశపరచబడినవాడై ఏకాంత స్థలమునకు వెళ్ళుటకై బలవంతము చేయబడెడివాడు. అతని ఆత్మకథ రచించిన కొందరు 1486వ సం॥ము క్రిస్మస్

ఆరాధనలో అతడు ప్రసంగవేదికపై కూర్చుండియున్నప్పుడే ఆత్మవశుడై, ఐదు గంటలపాటు చలనము లేకయుండగా, అతని ముఖము ప్రకాశమానముగా నుండుట సంఘమంతా చూచిన సంగతి వ్రాసారు.

శావొనరోలా యొక్క ప్రభావము ఎప్పటికంటే ఎక్కువగా విస్తరించెను. ఫ్లోరెన్స్‌లోని జనులు వారి లోకసంబంధమైన దుష్టగ్రంథములను త్యజించారు. అందరూ ప్రార్థించి, సంఘమునకు వెళుతూ, ధనవంతులైనవారు పేదలకు సహాయపడుచూ ఉన్నారు. వ్యాపారులు అన్యాయమైన లాభాలను తిరిగి ఇచ్చివేసారు. ప్రజలందరూ అప్పటివరకూ వారు పాల్గొన్న వ్యర్థమైన పార్టీలు, కేరింతలను మానివేసి, వారి అపవిత్ర పుస్తకాలను, అశ్లీల దృశ్యాలను మొదలైనవాటన్నిటిని బహిరంగముగా తగులబెట్టారు. పిల్లలు ఊరేగింపుగా వీధుల్లో పాటలు పాడుచూ, ప్రతీయింటిని దర్శించారు. శావొనరోలా యొక్క నిర్భయప్రసంగములు అవినీతిపరుడైన పోపు మరియు రోమన్ క్యాథలిక్ సంఘపు కార్డినల్స్ మరియు ఇతర పెద్దలలో కోపాగ్నిని రగిలించినవి. అతడు బెదిరించబడి, వెలివేయబడి, చివరిగా 1498లో పోప్ అలెగ్జాండర్ –VI యొక్క ఆజ్ఞమేరకు కొట్టబడి, బంధించబడి, ఇటలీలోని ఫ్లోరెన్స్ నగరములోని ప్రధానకూడలివద్ద బహిరంగముగా కాల్చబడెను.

శావొనరోలా యొక్క జీవితములోని ప్రశస్త లక్షణములు నేటి భయభీతితో నిండిన మరియు దారితప్పిన తరానికి ఎంతో ఆవశ్యకం. మనము ప్రార్థన, సహనము, పరిశుద్ధత మరియు అన్నిటిని మించి యేసు కొరకైన త్యాగపూరిత ప్రేమ విషయములో ఎంతోకొరత కలిగి మోడుబారిన స్థితిలోయున్నాము. క్రీస్తు శరీరమైయున్న మనము ఈ పరిశుద్ధ సూత్రాలవైపు తిరగనంత వరకూ వాస్తవిక పునరుద్దరణ మరియు పునరుజ్జీవం కార్యసిద్ధి కావు. ‘ఓ ప్రభువా, మా హృదయములను విరవండి, మా కన్నులను తెరవండి!’

చివరిగా, శావొనరోలా ఒక గొప్ప అగ్ని ప్రవక్తగా పేరు పొంది కన్నీటితో ఉద్రేకపూరిత ప్రసంగాల ఫలితంగా స్థానిక గురువులకు కోపం రేకెత్తించగా హింసల పాలయ్యాడు. అతనిని హింసించి రోమన్లు 1498లో బంధించి కాల్చి వేయబడి మరణించి హతసాక్షి అయ్యాడు. క్రీస్తు కొరకు ఆయన చూపిన ప్రేమ త్యాగము చరిత్రలో నిలిచిపోయాయి. వీరి బోధల సారాంశం గ్రహించి క్రీస్తుకై విశ్వాసవీరునిగా జీవించాలని నిర్ణయించుకో.



# 24. జార్జిముల్లర్

కాలము : 18వ శతాబ్దము

పరిచర్య : అనాధలపోషణ

వాక్యభాగము : 1 థెస్స 4:17

**మనము సదాకాలము ప్రభువుతో నుందుము.**

అద్భుతంగా అనాధలను పోషించిన భక్తుడైన ముల్లరు గారు ప్రార్థనలయందు పట్టుదల గలవాడు విశ్వాసమందు దిట్ట. ఒక చోట 10,024 మంది అనాధలను పోషించెను. అనేక చోట్ల అనాధ శరణాలయాన్ని స్థాపించిననూ ఎవరినీ యాచించి అడగరాదు. ప్రార్థన ద్వారా సహాయము పొందెను. 7లక్షల డాలర్లు ప్రార్థన ద్వారా పొంది 31,01338 పత్రికలు, పుస్తకములు, 16,39,200 బైబీలు భాగాలు పంచి 42 దేశాలలో సేవ చేసెను. 25వేల ప్రార్థనలకు జవాబు పొందాడని పేరుగలదు.

**విశ్వాసమే విజయము :-** జార్జిముల్లర్ అనే భక్తుడు ఒక రోజు ఒక ఓడలో ప్రయాణము చేయుచుండెను. అకస్మాత్తుగా ఓడ నావికుడు ఓడను సముద్రము మధ్యలో లంగరువేసి, ఆపివేయుట చూచి, జార్జిముల్లర్ ఆ నావికుని దగ్గరకు వెళ్ళి 'ఓడ నిలిపివేసారు, ఏమయ్యింది?" అని అడిగెను. అందుకు ఆ ఓడ నావికుడు 'దట్టమైన పొగమంచు సముద్రముపై చుట్టుకొని యున్నందున నిలువవలసి వచ్చినది. ఇక ఈ రాత్రికి ఓడ ఏ మాత్రము ముందుకు కదలదు' అని జవాబిచ్చెను.

అందుకు జార్జిముల్లర్ – 'నా దేవుడు నమ్మదగినవాడు. కెప్టెన్‌గారూ! నాతోపాటు మోకరించండి, ప్రార్థన చేద్దాం మంచు తొలగిపోతుంది' అనెను. అందుకా నావికుడు, 'ముల్లర్‌గారూ నేను చాలా అనుభవం కలిగిన నావికుడను. అనేకసార్లు ఇటువంటి పరిస్థితులలో చిక్కుకొన్నాను. ఈ దట్టమైన మంచంతా మీరు చేసే ప్రార్థనకే కరిగిపోతుందంటారా?' అన్నాడు. అందుకు ముల్లర్ – 'ఆవగింజంత విశ్వాసముంటే కొండను కదిలించవచ్చు, కంబళి వృక్షాన్ని కూడా వ్రేళ్ళతో పెకలించవచ్చు అని ప్రభువు చెప్పాడు. ప్రార్థనలో మీరేమి అడుగుచున్నారో అవి మీకు దొరికినవని నమ్మిన యెడల మీరు వాటిని పొందెదరని ప్రభువు చెప్పెను. (మత్తయి 21:21,22 లూకా 17:6) కాబట్టి, అవిశ్వాసము లేకుండా మోకరించండి ప్రార్థించుదాము' అని ఇలా ప్రార్థింపసాగెను.

పరలోకమందున్న మా తండ్రీ! నీ సేవకుడనైన నేను ఈ నడి సముద్రములో తుఫానులో చిక్కుకొన్నానని నీ వెరుగుదువు. రేపు ఉదయం ఎనిమిది గంటలకు నీ వాక్యమును నీ ఆలయంలో నేనందించవలెనని నీ వెరుగుదువు. సాతాను కలిగించిన ఈ ఆటంకములను

నీవు తొలగింపగలవని, ప్రశాంత వాతావరణమునిచ్చి మా ప్రయాణమును సాగించగలవని విశ్వసిస్తున్నాను. నీ నామములో అడిగినవన్నీ నీవిచ్చెదవని నమ్ముచు యేసుక్రీస్తు నామములో అడుగుచున్నాను తండ్రీ. ఆమేన్!

కెప్టెన్ గారూ! ఇక ఓడను కదిలించండి, మన ప్రయాణాన్ని సాగిద్దాం అనెను. అందుకు కెప్టెన్ – ఉండండి. ముల్లర్‌గారు! మంచు తొలగిందో లేదో పోయి తొంగి చూచి వస్తానన్నాడు. అందుకు ముల్లర్ – మంచు తొలగిపోయింది. నా ప్రభువు నా ప్రార్థనను విన్నాడని నేను విశ్వసిస్తున్నాను ముందుకు నడపండి అనగానే ఓడ నావికుడు ఇక చేయునది లేక ఓడను ముందుకు నడిపెను. అంతే, దట్టమైన మంచు తొలగిపోయి, ఆ రాత్రి ప్రయాణము సాఫీగా సాగిపోయెను, ఆ ఉదయం ముల్లర్ ఆలయములో దేవుని వర్తమానమును నందించగా అనేకులు రక్షింపబడిరి.

**యెహోవా యీరే :–** ఒక రోజు జార్జిముల్లర్‌గారు స్థాపించిన అనాథ ఆశ్రమంలోని పిల్లలకు ఆహారము సిద్ధపరచుటకు ఏమియు లేకపోయెను. అనేక మందలమంది పిల్లల ఆకలి ఎలా తీర్చాలో తెలియని పనివారు దిగులుగా కూర్చున్నారు.

ఇక చేసేది లేక జార్జిముల్లర్‌గారి గదికి వెళ్ళి “అయ్యా! ఈ మధ్యాహ్నానికి పిల్లల ఆహారానికి సరకులు ఏమియులేవు” అని చెప్పారు. ఎలాంటి అవసరమైనా ప్రార్థన ద్వారానే జవాబులు పొందిన జార్జిముల్లర్‌గారు ఏమీ కంగారుపడకుండా “భోజనానికి సమయం అయినప్పుడు గంటకొట్టి పిల్లలందరిని పళ్ళెములతో వరుసగా కూర్చొని పాటలు పాడనియ్యండి” అని చెప్పారు. అయ్యా! పొయ్యి కూడా వెలిగించలేదని చెబుతున్న వంటవారితో, “విశ్వాసముంచండి, వెళ్ళి ప్రార్థించండి” అని చెప్పి తాను ఒక గదిలోనికి వెళ్ళి ఆకాశపక్షులకు ఆహారమిచ్చే ఆకాశమందున్న దేవునికి ప్రార్థించెను. ప్రార్థనలను ఆలకించే దేవుడు “ఆమేన్!” అనగానే వారి ప్రార్థనకు జవాబిచ్చెను!

శ్రేష్టమైన ఆహారంతో నిండిన ఒక లారీ ఆశ్రమం ముందు నిలబడెను. పెద్ద పెద్ద పాత్రలలో బహు రుచికరమైన ఆహారమును గబగబా దింపి, ఆవురావురమంటూ వరుసలో కూర్చొన్న పిల్లలకు చకచక వడ్డించగా, కడుపార తింటున్న పిల్లలను చూచి ఆశ్చర్యపోయారు పనివారు!

అసలు ఏమి జరిగిందంటే, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయబడిన పెద్ద రాజకీయ అధికారుల విందుకు రావలసిన ప్రాముఖ్యమైన వ్యక్తి రానందున ఆ కార్యక్రమము రద్దయిపోయింది. కాబట్టి సిద్ధపరచిన ఆహారమంతా మిగిలిపోయింది. అందువలన దగ్గరలో నున్న ముల్లర్‌గారి ఆశ్రమానికి తీసుకొని రాబడినది. ఆకలితో ఉన్న ఆ బిడ్డల ఆకలి తీర్చబడినది. “సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును, యెహోవాను ఆశ్రయించు వారికి ఏ మేలు కొదువయై యుండదు” (కీర్తనలు 34:10) అన్న వాక్యము నెరవేరినది. హల్లెలూయ!


"ఆకాశ పక్షులను చూడుడి అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు మీరు వాటి కంటె బహుశ్రేష్టులు కారా?" (మత్తయి 6:26) "కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో ఏమి ధరించుకొందుమో అని చింతింపకుడి.... ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును." (మత్తయి 6:31-33)

**బాల్య జీవితం :-**

పర్శ్యాలో ఒక గ్రామంలో జన్మించారు. బాల్యం అంత భక్తిలో లేరు. దొంగగా, అబద్దీకునిగా, జూదగాడిగా జీవించి తల్లికి బాధ కల్గించాడు. 14వ సంవత్సరంలో తల్లి చనిపోయేరోజుల్లో బయట పేక ఆట ఆడుచూ త్రాగుచుండుట తండ్రిని బాధపర్చింది. వేదాంత విద్య అందించాలని తండ్రి థియాలజీ కాలేజీలో చేర్పించాడు. క్లర్జీ మనిషిగా ఉద్యోగం వాళ్ళనాన్న యిప్పించారు. వేదాంత విద్య చదివేరోజుల్లో స్నేహితుడొకడు ప్రార్థనా సమావేశాలకు ఆహ్వానించగా, క్రీస్తు సిలువశక్తికి ఆకిర్షంచబడి తన పాపజీవితాన్ని గ్రహించి పశ్చాత్తాపపడి ప్రభువును రక్షకునిగా స్వీకరించాడు.

1828వ సంవత్సరంలో వ్యాధిగ్రస్తుడై దేవుని చిత్తానికి తనను అప్పగించుకొని సేవ ఆరంభించాడు. ఆయనను, (డెవాన్) చర్చి పాస్టరుగా నియమించారు. జీవితం తీసికొనకుండా వ్యక్తిగత బహుమతులు స్వీకరించే వాడు. మేరీ గోవ్స్‌ను పెండ్లాడాడు. ఆ తర్వాత 1832లో బ్రిస్టల్ చేరాడు. క్రైస్తవ సంస్థలను ఆరంబించి సేవచేసాడు. 1.5 మిలియన్ల డాలర్లు పంచి పెట్టి అనాధలకు సేవ చేసాడు. 2 మిలియన్ల బైబీళ్ళు పంచాడు. 1836 లో 30 మంది బాలబాలకలతో ఆరంభించి చివరకు 23 వేల పేదలను పోషించాడు. తన జీవితకాలంలో అప్పులు చేయక ప్రార్థనద్వారా విశ్వాసంతో జీవించాడు. మొదటి భార్య మరణించగా 70వ యేట సుసన్నా గ్రేస్ ను పెండ్లాడారు. అనాధలపట్ల అపారప్రేమ చూపిన అద్భుతాలు చూపిన భక్తునిగా ప్రపంచము గుర్తించిన విశ్వాసవీరుడే జార్జిముల్లరుగారు. వారి అనాథ ఆశ్రమములో ప్రతి వారిని ఎరిగివుండి వారి అవసరతలను బట్టి దేవుని వాక్యముతో వారిని పోషించి సంరక్షించి దేవుని వాక్యంతో సమృద్ధిగా నింపు దైవజనుడు.

మంచికాపరిగా ఒక తల్లివలె ఆదరించి తండ్రివలె హెచ్చరించి ఉపాధ్యాయుని వలె బోధించి స్నేహితునివలె కలిసిమెలిసి సుఖ దు:ఖాలలో పాలుపంపులు పొందువానిగా గణనీయ సేవలు చేసిన జార్జిముల్లరు జీవితం గుర్తింపదగినదిగా మన్ననలుపొందింది. నీతిమంతుడు విశ్వాసము ద్వారా జీవిస్తాడని నిరూపించాడు. అట్టి విశ్వాసిగా నుండగలవా?



# 25. హడ్సన్ టేలర్

కాలము : 1832 – 1905

పరిచర్య : చైనాలోమిషన్ స్థాపించెను

వాక్యభాగము : ఫిలిప్పీ 4:13

**నన్ను బలపరచు వానియందు నేను సమస్తమును చేయగలను.**

ప్రతి క్రైస్తవ విశ్వాసి గ్రహించగల ఆత్మీయ సత్యాలు అసంఖ్యాకములు. నిజమైన ఆశీర్వాదానికి సోపానాలుంటాయి. ప్రపధమంగా క్రీస్తును రక్షకునిగా నమ్మాలి. చింతవదలి సేద తీర్చు ప్రభువులో ఆనందిస్తారు. ఆయన అధికారానికి పూర్తిగా అప్పగించుకుంటారు. ఆయనతో సంభాషించిన తర్వాత మౌనంగా కనిపెడ్తారు. కోపము ఆగ్రహాలకు దూరంగా ఉంటారు. ఆత్మలపట్ల భారం కల్గి ప్రయాసపడతారు.

హడ్సన్‌టేలర్ బాల్యం నుండి అతిజ్ఞానంగా ప్రవర్తించేవాడు. ప్రథమఫలంగా తల్లి దండ్రులు సేవకు సమర్పించగా నాల్గవ ఏట హెబ్రీ అక్షరాలు నేర్చుకొనే నేర్పుపొందాడు. పుస్తక ఫఠనము గొప్ప విశ్వాసులను మిషనరీలుగా తీర్చిదిద్దే స్ఫూర్తి నిచ్చి గొప్ప సేవ చేయు ధన్యతనిస్తుంది. కరపత్రం చదువుట ద్వారా రక్షణ పొందాడు. తల్లి ప్రార్థన విలువైనది. దేవుని చిత్తము వెదకి కనుగొను ఆసక్తి చూపాడు ఆయన సేవాఫలితంగా 20 సంవత్సరాల సేవలో 225 మంది మిషనెరీలు సేవకు ముందంజవేయుట ఆశ్చర్యంకల్గిస్తుంది.

జేమ్స్ హడ్సన్ టేలర్ 1832 మే 21వ తేదీన ఇంగ్లాండ్‌లోని 'యారూషైగి' అనే స్థలంలో జన్మించెను. "ప్రథమ ఫలము నాది" అన్న ప్రభువు మాటలకు విధేయతగా హడ్సన్ తల్లిదండ్రులు చిన్నప్పుడే ఇతనిని దేవుని సేవకు సమర్పించిరి. అయితే హడ్సన్ చిన్నప్పట్నుంచి చాలా బలహీనుడుగా ఉండేవాడు. అందువల్ల ఇతడు పాఠశాలకు కూడా వెళ్ళక ఇంటివద్ద చదువుకొనుచుండెను. అయినను నాలుగు సంవత్సరముల వయస్సులోనే తండ్రివద్ద హెబ్రీ అక్షరములను నేర్చుకొనెను. ఈయన తల్లిదండ్రులు చిన్నప్పట్నుంచి ఈయనను భక్తిలో పెంచుచుండిరి. అందువల్ల హడ్సన్ చిన్నప్పుడే 'నేను పెద్దవాడనైన తరువాత చైనా దేశంకు మిషనెరీగా వెళ్తాను' అంటుండేవాడు.

చైనా దేశంలోని ప్రజలు మూర్ఖపు ఆచారలతో విసిగిపోయి ఉన్నారు. యేసు క్రీస్తు యొక్క ప్రేమ సువార్త వారికి ఎంతో అవసరము అను విషయాలను విశదీకరించి, పీటర్ పారే వ్రాసిన పుస్తకాన్ని చదివిన తరువాత మరింత ఆశతో చైనా దేశానికి వెళ్ళగోరెను.

తన 14 సంవత్సరముల వయస్సులో పాఠశాల వాతావరణం అతని భక్తి జీవితాన్ని దిగజార్చెను. చిన్నప్పుడే దేవునికి సమర్పించబడిన ఈ కుమారుడు బాల్యములోనే రక్షించబడాలనే భారంతో ఇతని తల్లి, చెల్లి ప్రార్థించేవారు. ఒకరోజు వారు మోకాళ్లూని, హడ్సన్ రక్షణ కొరకు దూరంలో ఉన్న హడ్సన్ "సమాప్తమైనది" అనే కరపత్రికను చదువుచుండెను. దేవుని ఆత్మ అతనిని ఆవరించగా, తన పాపాల కొరకు పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందెను.

ఆ తరువాత 17వ సంవత్సరములో – 'ప్రభువా, నా జీవితం విషయమై నీ చిత్తం ఏమని' ప్రార్థించుచుండగా "నా కొరకు చైనా దేశము వెళ్లుము" అనే స్వరాన్ని వినెను. అప్పటి నుండి మిషనెరీ సేవకు తన్ను తాను సిద్ధపరచుకొనెను. చైనా భాష నేర్చుకొనుచు, చైనా భాషలో ఉన్న లూకా సువార్తను గంటల తరబడి చదువుచుండేవాడు. కఠినమైన శరీర శ్రమలను" అలవరచుకొని, ఎటువంటి సుఖాసక్తులకు స్థలమియ్యక, తన్ను తాను క్రమపరచుకొంటూ ప్రతి పని తానే చేయుట నేర్చుకొనెను. చైనా దేశంలో మిషనెరీగా ఉండుటకు వైద్య విద్యను కూడా నేర్చుకొనుటకు కళాశాలలో చేరెను. అక్కడ తాను ఎదుర్కొన్న కష్టాలు పేదరికము ప్రభువుకు మరింత సన్నిహితమవుటకు సహాయపడెను. ఆదాయములో మూడు వంతులు దేవునికిచ్చి, ప్రతి రోజు కళాశాలకు 8 మూళ్లు నడిచి వెళ్లుచు ఉదయం, రాత్రి ఒక రొట్టె ముక్క తిని సరిపెట్టుకొనేవాడు.

చివరికి దేవుని పిలుపుకు లోబడి తన 22వ యేట అనగా 1853లో ఒక ఓడలో బయలుదేరి $5^1/_2$ నెలలు సముద్రంలో ప్రయాణించి 'షాంగై' పట్టణం చేరెను. అయితే చైనాలో అది యుద్ధ సమయం అయినందున సువార్తను ప్రకటించుటకు అవకాశం లేకపోయెను. అయినను నిరుత్సాహపడక దినమునకు 5 గంటలు చైనా భాషను నేర్చుకొంటూ "అందరికి అన్నివిధముల వాడనైయుంటిని" అన్న పౌలువలె హడ్సన్ చైనా జాతీయ, వేష, భాషలను అనుసరించెను. వైద్యము చేయుట ద్వారా కొందరికి సువార్తను ప్రకటించెను. నివసించుటకు సరియైన ఇల్లు, తినుటకు ఆహారము లేకపోయినందున ఆరోగ్యము క్షీణించుచున్నప్పటికి 'ప్రభువు నన్ను ఒక్కొక్క అడుగే నడిపిస్తున్నాడు ఆయన సన్నిధిలో కనిపెట్టి విశ్వాసంతో అడిగినప్పుడు, ఆయన సమస్తమును ఇచ్చుచున్నాడు' అని అనెడివాడు.

ఒక దినము చైనాలో ఉన్న 'మేరీ డైర్' అను క్రైస్తవ ఉపాధ్యాయురాలిని కలిసికొనెను. ఆమె కూడా చైనాలో క్రీస్తు కొరకు నిలబడెను. పెద్దల అంగీకారం ప్రకారంగా దేవుని చిత్తములో ఆమెను వివాహము చేసుకొనెను. వీరు యిరువురు కలిసి రోగుల సేవ, వాక్య పరిచర్య చేయుచుండిరి. విస్తారమైన సేవ, ప్రయాణముల వలన హడ్సన్

ఆరోగ్యము దెబ్బతినెను. 7 సంవత్సరముల సేవ తరువాత అనారోగ్యుడైన హడ్సన్ విశ్రాంతి కొరకు, చికిత్స కొరకు ఇంగ్లాండు చేరెను.

లండన్‌లో ఉండగా తాను సమయమును వృథా చేయక చైనా దేశపు పటమును తన గదిలో గోడకు తగిలించుకొని, అప్పటి ఆ దేశములోని 11 రాష్ట్రముల కొరకు, 38 కోట్ల జనుల కొరకు ప్రార్థించుచుండెడివాడు. ఆ దేశమునకు 24 మంది మిషనెరీలు కావాలని భారముతో ప్రార్థించి 'చైనా ఇన్‌లాండ్ మిషన్'ను ప్రారంభించెను. ప్రార్థనా ఫలితంగా 11 నెలల తరువాత 16 మంది మిషనెరీలతో మరల చైనాకు బయలుదేరెను. దేవుడు వారి సేవను అభివృద్ధిపరచెను. చైనా – ఇన్‌లాండ్ మిషన్‌ను స్థాపించిన 20 సంవత్సరములకు అందులో 225 మంది మెషనరీలు పనిచేయుచుండిరి.

సేవలో అభివృద్ధి సాధించిన హడ్సన్ వ్యక్తిగతంగా ఎన్నో నష్టాలను భరించెను. 12 సంవత్సరములు ఆయన సేవలో ఆయనకు తోడుగా ఉన్న తని భార్య మేరీ డైర్, వారి ముగ్గురు కుమార్తెలు ఆ దేశములోని అనారోగ్య పరిస్థితిని బట్టి మరణించారు. తన వెన్నెముక గాయమై కొన్ని నెలలు పడకలో ఉండవలసి వచ్చెను. పడకలో ఉండి కూడా చైనా కొరకు ప్రార్థించేవాడు. తాను ప్రారంభించిన సేవ కొరకు ఎవరినీ ఆర్థిక సహాయాన్ని ఎప్పుడూ అర్థించలేదు గాని, ప్రతి అవసరతను ప్రభువుకి తెలియజేసేవాడు. 'దేవుని చిత్తములో చేసిన దేవుని సేవకు దేవుని సహాయము తక్కువ కాదు' అని అనుచుండెడివాడు.


ఈ మిషనెరీ 1905వ సంవత్సరములో 11వ సారి చైనాకు బయలుదేరాడు. నూతనముగా సేవ ప్రారంభించిన రాష్ట్ర రాజధాని చంగ్‌షా అనే పట్టణంలో సువార్తను ప్రకటించి, అనేక ఆత్మలను సంపాదించెను.

ఒకసారి హడ్సన్ టేలర్‌ను ఒకరు – 'నీలాంటివాడు ఇలాంటి గొప్ప కార్యాలను సాధించడానికి ఎలా సాధ్యమయ్యింది?' అని ప్రశ్నించాడట! అందుకతడు ఎంతో నమ్రతతో – 'ఆ ప్రభువు ఎంత శక్తిమంతుడో, నేనెంత బలహీనుడనో నిరూపించేందుకు ఆయనే తన కృప ద్వారా బలహీనుడనైన నా వలన ఆయన బలమైన కార్యములను జరిగించెను' అని జవాదు ఇచ్చెను.

చివరికి 1905లో డిశంబరు 22న ఈ దైవజనుడు చైనా దేశములో మరణించి, ప్రభువు సన్నిధికేగి ప్రభువు ఇచ్చు బహుమానమును పొందెను.

చివరిగా చైనా ఇన్‌లాండ్ మిషన్ స్థాపనకై గొప్పగా కృషి చేసి చిరస్మరణీయుడయ్యాడు. బైబీలు బోధించుటలో నేర్పరిగానున్నాడు. బైబీలు ఎందుకు చదవాలి? అనే ప్రశ్నకు జవాబుగా అది మొదట పరిశుద్ధమైనది, చారిత్రాత్మకమైనది, వాస్తవమైనది, భౌగోళికమైనది, నిర్ధారితమైనది, దైవ ప్రేరేపితమైనది అది మానవునికి దేవునినుండి వ్రాయబడిన ప్రేమలేఖ.

దేవుని మనస్సు తెలియజేసేది పాపంపట్ల భయంకల్గించేది. అనేకుల జీవితాలను మార్చగల్గు శక్తిగలది. పరిశుద్ధమైన, సామాజిక మానవత విలువలను తెల్పేది వర్తమాన భూతభవిష్యత్తులను తెలియజేసేది. దేవుని వాగ్దానాలు నిండినది. సామాన్యులకు అందుబాటులో నుండేది. మర్మములను తెలియజేసేది. శత్రువును జయించే ఆయుధం. యిట్టి బైబీలు శక్తి ద్వారా హట్సన్ టేలర్ గొప్ప సేవ చేయగా నీవేమి చేయగలవో నిర్ణయించుకో.



# 26. జేమ్స్ కాహే

కాలము : 1790–1845

పరిచర్య : ఉజ్జీవ జ్వాలల మేల్కొల్పు

వాక్యభాగము : నిర్గ 17:11

**"మోషె తన చేయి పైకెత్తినపుడు ఇశ్రాయేలీయులు గెలిచిరి."**

పరిశుద్ధాత్మ తాకిడిచే ప్రభావితము చేయబడిన విశ్వాసవీరుల జీవితానుభవాలన్నీ నేటి తరానికి మూలబలమై గొప్ప పునాదిగా నిలిచి మరొక తరానికి గొప్ప శక్తిగల సేవ చేయు విశ్వాసులను తయారు చేస్తుందని తప్పక నమ్మాలి. వారికి యెహోవా నా కాపరిగా నుండి వారు గొర్రెలుగా విధేయత చూపిన వారు గనుక కాపరి స్వరాన్ని వినేవారిగా ఉంటారు. వారిని పేరు పెట్టి పలిచి ఘనపరుస్తారు. వారి ముందుగా దేవుడే నడుస్తాడు. వారికి మంచి ద్వారంగా క్రీస్తు ఉన్నాననే వాగ్దానాన్ని నమ్ముతారు. సమృద్ధి జీవమిచ్చే కాపరి క్రీస్తును ఆశ్రయించినందున ఆయన స్వరాన్ని గుర్తించి వెంబడిస్తారు. గనుక వారు ఎన్నడు నశింపక నిత్య జీవానికి వారసులు కాగలరు.

జేమ్స్ కాహే గారు యవ్వనం నుండియు బోధకునిగా డీకన్‌గా సేవ చేసాడు. మేడ గదిలో ఆత్మాభిషేకం రోజూ అనుభవించేవాడు. అధిక విశ్వాసం పట్టుదల కల్గి గంభీరమైన సేవ కొనసాగించాడు. బ్రిటన్‌లో కొన్ని సంవత్సరాలు గొప్ప ఉజ్జీవం ప్రభలుటకు కారకుడయ్యాడు. యవ్వనుల రక్షణ భారం కల్గి తన జీవితంలో 22 వేల మందిని పరలోక వారసులుగా నిల్పు ఆత్మ జాలరిగా సేవ చేసి గొప్ప గుర్తింపు పొందాడు. ఏలియా ఎలిషాల వంటి గొప్ప ఉజ్జీవం, ముఖంలో ప్రకాశత యితరులు గుర్తించేవారు.

జె.ఏ.స్టీవర్ట్ ఈ విధంగా చెప్పాడు, 'పెంతెకోస్తునాటి బలమైన ఆత్మకుమ్మరింపు లేకుండగా మనము చేసే సౌవార్తీకరణ కార్యక్రమాలన్నీ వృధాప్రయాసలుగానే మిగిలిపోతాయి. ప్రకృతి సంబంధియై తిరిగిపుట్టనటు వంటి వ్యక్తి ఆత్మయొక్క కార్యములను గ్రహించలేడు. అతని అంధకారమయమైన మనస్సు దేవుని దైవిక స్పర్శ అనగా పరిశుద్ధాత్మచేతనే వెలిగించబడగలదు. అతడు క్రీస్తునంగీకరించులాగున వాదమాడుట, మైమరిపించుట, బ్రతిమలాడుట మరియు ఆకర్షించుట వ్యర్ధమే. మనము సువార్తను స్పష్టముగా వివరించుట మాత్రమే సరిపోదు. అది దేవుని పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షతలో మరియు ఆయన యొక్క శక్తిచేత మాత్రమే అన్వయించబడాలి'. ఇట్టి

దహించు ప్రత్యక్షతే జేమ్స్ కాహే అను పేరుగల యౌవ్వనుడైన మెథడిస్ట్ బోధకుని యొక్క పరిచర్య అంతటిని సమూలంగా రూపాంతరపరచింది.

జేమ్స్ కాహే ఉత్తర ఐర్లండ్‌లో 1810 ఏప్రిల్ 9న జన్మించాడు. అతడు ఇంకనూ బాలుడైయుండగనే కాహే కుటుంబము అమెరికాకు వలసవచ్చారు. 1830నాటికి కాహే న్యూయార్క్‌లోని ట్రాయ్‌ప్రాంతములోని ఓ పెద్ద పిండిమిల్లులో పనిచేయుచుండెను. 1830–31 సంవత్సరకాలములో సంభవించిన ద్వితీయ మహామేల్కొల్పులో 'దహించబడిన జిల్లా'లో వేలమందితోకూడా ఇతడు సంపూర్ణముగా మార్పుచెందాడు. ఇతడు మార్పుచెందిన రెండు సంవత్సరములలోనే ట్రాయ్ కాన్ఫరెన్సులో మెథడిస్టు బోధకునిగా చేర్చుకొనబడెను. తరువాత 1834లో డీకన్‌గాను, మరి రెండు సంవత్సరాల తరువాత చివరిగా అతడు మెథడిస్ట్ ఎపిస్కోపల్ సంఘమునకు పెద్దగాను అభిషేకించబడెను. ప్రారంభములో అతడు కేవలం మరియొక నమ్మకమైన అయితే సాధారణమైన మెథడిస్టు బోధకునిగా మాత్రమే ఉండినాడు. అతని పరిచర్యా ప్రారంభములో ప్రత్యేకమైన ఫలితాలేవీ కలుగకుండుటచేత అతని స్నేహితులు, అతని కుటుంబము అతని భవిష్యత్ పరిచర్యను గూర్చి ఎలాంటి ఉన్నతాశయాలను పెట్టుకొనలేదు. అప్పటికే కాహే తన జీవితములో మేడగది అనుభవము యొక్క అత్యవసరతను గుర్తించాడు. అతడు తన పరిచర్యను పరిశుద్ధాత్ముని శక్తి మరియు ప్రభావమునకు సంపూర్ణముగా అప్పగించుటకు, లోపరుచుటకు నిశ్చయించుకొనెను. జేమ్స్ కాహే భారముతో మరియు మంటతో దేవునికి తన్ను తాను ఈ క్రింది విషయాలలో అప్పగించు కొనుటకు తీర్మానించుకొనెను:

(1) పరిశుద్ధాత్ముడు ప్రభావమును, వాక్‌శక్తిని మరియు ప్రకటించబడిన సువార్తకు సాఫల్యతను త్వరితగతిని అనుగ్రహించుట ఎంతో ఆవశ్యకము.

(2) నా పరిచర్యలో పరిశుద్ధాత్ముని సాయము కొరకు అత్యధికముగా, అత్యాశక్తితో, అధికపట్టుదలతో, అధికవిశ్వాసముతో ప్రార్థించుట అత్యావశ్యకము.

(3) ఇట్టి పరిశుద్ధాత్ముని సాయములేనిచో నా ప్రయాసమంతయు శక్తిహీనముగాను, అసౌకర్యముగాను మరియు విలువలేనివిగాను ఉండును; నీరులేని మబ్బువలెను, వేరులేక చచ్చినట్టి ఫలములులేని వృక్షమువలెను, అర్థరహిత అసందర్భ శబ్దమువలెను, నా పరిచర్య ఉండును. కేవలము దేవుని ఆత్మ మాత్రమే ప్రకటించబడిన వాక్యమునకు ప్రత్యేకతను, ప్రభావమును కలిగించగలదు. కావున అది లేనిచో, బైబిల్‌లోని హెచ్చరికలన్నియు (బెదిరింపు లన్నియు) చెవిటివాని చెవిలో ఉరుమువలెను, గ్రుడ్డివాని కన్నులకు మెరుపువలెను మాత్రమే యుండును. ఎటువంటి ముద్రయైనను

వేయబడవలెనంటే దాన్ని వేసే హస్తము ఎంతోఅవసరము; అటువలెనే పాపియొక్క ఆత్మపై సువార్తయను ముద్ర వేయబడవలెనంటే పరిశుద్ధాత్ముని సర్వశక్తిగలహస్తము ఎంతో అవసరము.

(4) పరిశుద్ధాత్ముని సాయములేకుండా క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించుటలో ఏ వ్యక్తి ఎన్నడూ విజయుడుకాలేడు. పరిశుద్ధాత్ముని సాయముచేత అల్పులైనను భూమి, పాతాళము ఆశ్చర్యపడునంతగా వేలాదిమందిని పరమునకు పోవు జీవమార్గములోనికి నడిపించగలరు, అయితే ఆత్మసాయము లేకుండా ఎంతటి సమర్థులైననూ, విశేషాధిక్యతలు గలవారైననూ నిరుపయోగులుగా ఉండవల్సినదే...

ఇప్పటినుండి కాహే యొక్క ప్రయాస ఫలవంతముగానుండెను, అయితే మిగతా మెథడిస్ట్ బోధకులకు మించునంతగా కాదు. 1840 వరకు అతడు ఉత్తర అమెరికా సంయుక్తరాష్ట్రాలలో కాపరిగానుండి సువార్తీకరణ జరిగించుచుండెను. అప్పుడు తన సంఘమును విడిచి, బ్రిటన్ వెళ్ళి ప్రకటించాలని అతడు ప్రేరేపించబడెను. వెంటనే అతడు నూతనఅభిషేకముతోను, శక్తితోను పరిచర్యచేయ నారంభించెను. తాను యూరప్‌ను దర్శించుటకు మెథడిస్టు కాన్ఫరెన్సునుండి అనుమతి పొంది, వెస్లీ మెథడిస్టు ఉద్యమాన్ని ప్రారంభించిన తొలిదేశములో సంస్కరణ మరియు ఉజ్జీవమును రగులుకొల్పుట ప్రారంభించాడు. 1841 జూలైలో ఇంగ్లండులోని లివర్‌పూల్ చేరిన జేమ్స్ కాహే బ్రిటన్ అంతటా 1847వరకు విస్తృతంగా సందర్శించాడు. దాదాపు ఆ ఏడు సంవత్సరాలు ఒకదాని వెంబడి మరొకటి బ్రిటన్‌లోని కర్మాగార పట్టణములన్నిటిలో ఉజ్జీవ జ్వాలలు రగిలించుటకు అభిషేకించబడిన సాధనముగా పనిచేసాడు. ఈ ఉజ్జీవపు కాలమంతటా కాహే వారానికి దాదాపు 6-10వరకు ప్రసంగాలు చేసాడు. తద్వారా 22వేల ఆత్మలు రక్షించబడుటయే గాక, ఇంకా అనేక వేలాదిఆత్మలు పరిశుద్ధాత్ముని అభిషేకముతో నూతనపరచబడి, శక్తితో నింపబడినాయి. అతని ఉజ్జీవపు పరిచర్య కాలములో మద్యపు దుకాణాలు ఖాళీ చేయబడినవి మరియు అనేక ప్రాంతాల ప్రజలు సంపూర్ణముగా రూపాంతరపరచబడిరి. అతని పరిచర్యలో 16 నుండి 30సం॥ములలోపు యవ్వనులు ఎక్కువగా రక్షించబడిరి. కాహే బోధచేత ప్రభావితులైన అట్టివారిలో పొడవైన రౌడీగ్యాంగ్ కుర్రవాడైన విలియం బూత్ ఒకడు. కాహే పరిచర్య ద్వారా యౌవ్వనుడైన బూత్ నిరీక్షణ మరియు ధైర్యమును పొంది, ఇంగ్లండులోని మరువబడిన మురికివాడలలో వీధి సువార్త పరిచర్యను ప్రారంభించాడు. ఈ పరిచర్య త్వరితగతిని వృద్ధిచెంది, ఆ తరువాత 1878లో 'రక్షణ సైన్యం'గా అధికారికంగా ఆవిర్భవించినది.

కాహే పరిచర్య తన కూడికలకు హాజరైన ప్రతీఒక్కరి మీద తీవ్రమైన ప్రభావము చూపినది. తరచూ అతని కూడికలలో వందలాది ఆకలిగొనియున్న ఆత్మలు తమకు మరెక్కువగా యేసు కావాలని రోదించి, మూల్గులిడే శబ్దములతో నిండియుండేవి. 1843 వేసవికాలములో ఇంగ్లండులోని హల్‌ప్రాంతములో జరిగిన అద్భుత సంఘటనలను కాహే ఇలా వివరించాడు: “ఈ సమయములో, పెద్దఅడవిపైకి విరుచుకుపడిన ఓ పెనుగాలిదుమారంవలె, పరలోకము నుండి ఓ ప్రభావము ప్రజలపైకి అకస్మాత్తుగా వచ్చింది. వెంటనే ఆ జనసమూహమంతటిలో కదలిక ప్రారంభమైనది: కొందరు అక్కడినుండి పారిపోవడానికి ప్రయత్నించసాగారు, ఇతరులు సైన్యములకధిపతియగు దేవుని ఎదుట సాగిలపడ్డారు. కనికరము కొరకైన రోదనలు, హృదయశుద్ధి కొరకైన భీకర విన్నపాలు ఆ ప్రాంతములోని ప్రజలందరినుండి వినబడసాగాయి. అయితే పరిశు ద్ధపరచబడిన ఆత్మలు అత్యున్నతమైన ఆరాధనతో ప్రభుని ఘనపరచుచున్నవి. ఈ సన్నివేశము వర్ణనాతీతం, గంభీరం మరియు ఆశ్చర్యకరం. ఇది దేవుని నివాసస్థలము, పరలోకపు గవిని. కడుదీన పాపులు సంభ్రమాశ్చర్యాలతో పరుగులెత్తుచుండగా, కొందరు ఆలయం వెలుపట భయభీతితో పడిపోయారు. అయితే అనేకులు ‘దేవా, పాపినైన నన్ను కరుణించు’మను సుంకరి ప్రార్ధనను వల్లెవేస్తున్నారు. నా హృదయము పరిశు ద్ధానందముతో నిండుటచే, దేవుని మహిమ ఎదుట వణకుచుంటిని. తన ప్రక్కగా ప్రభువు దాటివెళ్ళినప్పుడు తన ముఖమును దుప్పటితో కప్పుకొనిన ఏలియావలె, నేను బలిపీఠము(ప్రసంగ పీఠము) యొక్క అడుగున దాగుకొన ఆశపడితిని. నాతోకూడ ప్రసంగవేదికపైనున్న, ప్రధాన సేవకుడైన రెవ.థామస్ మార్టిన్, శక్తితో నింపబడి, కన్నీటితో ప్రభుని ఆరాధించాడు. ఇలాగు 25 నిమిషములు గడచిన తరువాత ప్రభుని హస్తము చాచబడుటచేత అకస్మాత్తుగా పరలోకపు ప్రశాంతత, సూర్యుని ప్రకాశమువంటి మహిమ ఆ స్థలమంతటా ఆవరించినది. అనేకులు ఆ రాత్రి మార్పునొంది పరిశు ద్ధపరచబడిరి. ఆలయం వెలుపట మరియు లోపల ఒకేవిధమైన ప్రభావము పని చేసినది. తన భార్యను తోడుకొని వెళ్ళుటకు వచ్చిన ఒకడు –‘నీవు ఆలయం లోపల ఏ అనుభూతి పొందావో నాకు తెలియదు గానీ, బయట నేను బలమైన శక్తిచేత తాకబడినాను’అని చెప్పాడు. సర్వశక్తుని ఇట్టి తాకిడి ఏ ప్రాంతములోనైనను, పట్టణములోనైనను సాతాను రాజ్యమును తలక్రిందులు చేసి, ఇంకనూ అక్కడి జనులందరినీ పూర్తిగా మార్పులోనికి తీసుకురాగలదు”.

కొన్నిసందర్భాలలో కాహే పరిచర్యలో జరిగిన అద్భుత సంభవములు ఆధునిక, ఆంగ్ల మెథడిస్టు పద్ధతులను మించిపోయినవి. గంటలపాటు కొనసాగిన ఆకాశాన్నంటే

ఆక్రందనలు, రోదనలు కాహే పరిచర్యలలో సర్వసాధారణం. కొన్నిపర్యాయములు మరింత భీకరమైన సంభవములు జరిగినవి. ఐర్లండ్‌లో ప్రజలు గంతులు వేయుట మరియు ఉత్సహించుటతోపాటు మరికొందరు నియంత్రించలేనంతగా కదులుచూ వణికినారు. అందుచేత మెథడిస్టు సంఘములో అతని సంస్కరణలు వ్యతిరేకించినవారు, కాహే ఉద్రేకపూరిత ఛాందసవాదమును ప్రోత్సహించుచున్నాడని విమర్శించారు. తనను విమర్శించిన వారివిషయమై అతడు ఇలా స్పందించాడు: 'ఛాందసవాదులు, ఉత్సాహవంతులు, పిచ్చివారు' మొదలైన పేరుల అంతరార్థాన్ని నేను గ్రహించగలను. ఆకలిగొనియున్న సింహములు వారిని చీల్చి చంపునట్లు, ఆదిక్రైస్తవులను అప్పటి విరోధులు చర్మపు చొక్కాలు తొడగి, వాటిముందుకు విసిరినట్లుగా, ఈ పేర్లు దేవుని కొరకై అత్యాశక్తి కలిగిన కొందరు భక్తులకు తొడగబడినాయి(పెట్టబడినాయి). ఆ హీనచర్మాలు ధరించినప్పటికీ వారు క్రైస్తవులైయున్నట్లుగా, కొందరు మాపై ఛాందసవాదమనే అపార్థము కల్పించినప్పటికీ మేమునూ క్రైస్తవులమే.

కాహే నిరంతరమూ పరిశుద్ధాత్మని శక్తి ప్రవాహాన్ని ఏరీతిగా కలిగియుండ గలిగినాడని అతని సన్నిహితులను అడుగగా వారంతా ఒకే జవాబిచ్చారు: 'మోకాళ్ళ ప్రయాస! మోకాళ్ళ ప్రయాస! మోకాళ్ళ ప్రయాస! ఇదే రహస్యం! విశ్వాసముతో ప్రార్థనలో ప్రయాసపడుటకు జేమ్స్ కాహే కట్టుబడినాడు. దినములో అనేక గంటలు మోకాళ్ళపైనుండి తన బైబిలు ఎదురుగా తెరచియుంచుకొని, పైనుండి వచ్చు జ్ఞానముకై అడుగుచూ, తాను ప్రకటించే వాక్యముపై దేవుని దీవెన యుండునట్లుగా బ్రతిమలాడేవాడు. ఉదయకాల అల్పాహారం మొదలుకొని రాత్రికాల భోజనం వరకు తను ఎడతెగక చేసే పని ఇదే!" కాహే యొక్క అభిషిక్త పరిచర్య కేవలము ఎడతెగక పరిశుద్ధాత్మలో ప్రార్థించే జీవనవిధానము యొక్క ప్రతిఫలమైయున్నది.

బ్రిటన్‌లో కాహే యొక్క విస్తారమైన ఉజ్జీవపు పరిచర్య వెస్లీ మెథడిస్టు సంఘములోని సామాన్య ప్రజలలో ఊహించని గొప్ప నూతనోత్తేజాన్ని నింపినది. తద్వారా ఇది మెథడిస్టు సంస్కరణోద్యమాన్ని బలపరిచింది. సామాన్య ప్రజలు ఆత్మలో నూతనపరచబడి, సంఘపరిచర్యలో పాలిభాగస్తులు కావాలని అప్పటి సంస్కర్తలు ప్రోత్సహించారు. సంఘములో తన న్యాయమైన స్థానాన్ని సామాన్యుడు సహితం పొందుటకు ఓ గొప్పఉజ్జీవం రావాలని వారు ఆశించారు. కావున వారు, మెథడిస్టు సంఘస్తులను ఆదిసంఘపు మూలసూత్రాల వైపునకు మళ్ళుకొనాలని పిలుపునిచ్చిన కాహేను బలపరిచారు. అయితే ఇంగ్లండులోని మెథడిస్టు నాయకులు కాహేను వ్యతిరేకించారు, అందుచేత 1847లో అతడు అయిష్టముగా తన ఉజ్జీవ కూటములను ముగించుటకు అంగీకరించి, ఇంగ్లండును విడిచి అమెరికాకు వెనుదిరిగాడు.

ఉజ్జీవము అనునది ఆత్మీయ అభివృద్ధి లోతుగా మరియు తీవ్రముగా కలిగే కాలం; అటువంటి అభివృద్ధి తప్పకుండా మార్పును చేకూరుస్తుంది. వృద్ధిచెందే వృక్షాలు తమవేర్లు విస్తరించినకొలది విశాలమైన స్థలాన్ని ఆక్రమించినట్లుగా, పెరిగే పిల్లలు క్రొత్తవైన పెద్దదుస్తులు కోరుకుంటారు. ఉజ్జీవాన్ని యధార్థముగా అపేక్షించే ఎవరైననూ సరే మార్పునొందుటకు ఇష్టపడాలి మరియు ఆత్మ అధికారమునకు తలొగ్గాలి. మన స్వయిష్టాలు మరియు నియంతృత్వపు మత సాంప్రదాయాలు పరిశుద్ధాత్ముని ప్రభావాన్ని ఆర్పివేయకుండా, అణిచివేయకుండా మనము జాగ్రత్తపడాలి. వాస్తవికమైన ఉజ్జీవము ఎప్పుడు మన శరీరసంబంధ శౌర్యమునుబట్టి లేక సంస్థాగత సామర్థ్యాలనుబట్టి కలుగదుగానీ అది కేవలం దేవుని ఆత్మ ద్వారానే సాధ్యమౌతుంది. మనలను మార్చుటకై పరిశుద్ధాత్మకు మనము అనుమతినిచ్చామా?

చివరిగా మోకాళ్ళ నలుపు ముఖానికి తెలుపు సాతానుకు పులుపు అనే అనుభవం కల్గి మోకాళ్ళ ప్రయాస అనే అనుభవం యితరులకు నేర్పించిన గొప్ప దైవజనుడు.

శక్తి చేకాదు బలములో కాదు గానీ ఆత్మ ద్వారానే సమస్తము సాధ్యమని అనుభవంతో సాక్షమిచ్చిన గొప్ప దైవసేవకుని సేవా ఫలితాలు ప్రతి చదువరికీ ఆత్మీయ మేలు పొందిస్తాయి.



# 27. జాన్ వెస్లీ

కాలము : 1703–1791

పరిచర్య : మెథడిస్టు చర్చి ఉజ్జీవం సంఘ స్థాపన

వాక్యభాగము : లూకా 22:14

**" తండ్రీ, నాయిష్టం కాదు నీ చిత్తమే సిద్ధించును గాక "**

గొప్ప సంఘ సంస్కర్తల చివరి జీవితాల్లో తల్లి లేదా తండ్రి ప్రత్యేక భక్తి గల ప్రార్థన నడిపింపు హెచ్చరికల ద్వారా గొప్ప దైవజనులు కాకల్గారు. ఇంగ్లాండును ఉజ్జీవ పర్చిన గొప్ప విశ్వాసవీరుడే ఇంగ్లాండు దేశమునకు గొప్ప అసోస్తులపై ఉజ్జీవ అగ్నిని వెలిగించినవాడుగా నిలిచాడు. పవిత్ర హృదయాలో విశ్వాసంతో ప్రార్థన చేయగల్గాడు.

తల్లి సూసన్న వెస్లీ ప్రతి బిడ్డ కొరకు 1 గంట ప్రార్థించగా వారిలో జాన్‌వెస్లీ ఉజ్జీవ ప్రసంగీకుడై చార్లెస్ వెస్లీ గొప్ప గాయకుడుగా తీర్చిదిద్దబడ్డారు.

గొప్ప విద్యావంతుడుగా బాల్యం నుండి సేవదృకృధంతో కొనసాగిన విశ్వాసి అనేక భాషలలో ప్రావీణ్యత సంపాదించాడు. నాటి నుండి నేటికి ఈ గొప్పన భక్తుని జీవితం తెలియని క్రైస్తవుడుండడు. ప్రతి తరంలో తలంచుకోగల గొప్ప ఉజ్జీవ చైతన్యం కల్గించిన భూదిగంత విశ్వాస వీరుడే .

జాన్ వెస్లీ 1703 జూన్ 17వ తారీఖున సామ్యూల్ వెస్లీ, సూసన్నా వెస్లీ అను దంపతులకు కలిగిన 19మంది బిడ్డలలో 15వ వాడిగా పుట్టెను. ఆ 19 మందిలో 10 మంది మాత్రమే బ్రతికిరి. వారిలో జాన్ వెస్లీ ఒకడు. వెస్లీ కూడా తన ఆరవ సంవత్సరములోనే భయంకరమైన అగ్ని ప్రమాదములో మరణించవలసి యుండెను. కాని, అతని కొరకు గొప్ప ఉద్దేశ్యములు కలిగిన దేవుని కృప అతనిని కాపాడెను.

వెస్లీ తండ్రి బోధకుడు. తల్లి చిన్న వయస్సు నుండి బిడ్డలను దేవుని భయ భక్తులలో పెంచిన స్త్రీ. వెస్లీ దేవుని భయభక్తులయందును, జ్ఞానమందును పెరుగుచు, తన 15వ సంవత్సరములో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో చేరి విద్యాభ్యాసము నందు ముందుకు సాగుచుండెను. తన 23వ సంవత్సరానికి యం.ఏ. ముగించడమే కాక, లాటిన్, గ్రీకు, హీబ్రూ, ఫ్రెంచి మొదలగు భాషలలో ఆరితేరిన బాడాయెను.

వెస్లీ తల్లిదండ్రులు ఇతనిని సేవకు ప్రత్యేకించిరి. వ్యక్తిగతముగా వెస్లీ అపవిత్రమైన కార్యాలకు చోటివ్వనందున, తాను పరిశుద్ధుడననే అభిప్రాయమును కలిగియుండెను.

తన తండ్రి పాస్టరు అయినందున తాను కూడా తన తండ్రి సేవలో కొనసాగవలెనని జాన్‌వెస్లీ తన్ను తాను సేవకు సమర్పించుకొనెను. ఉదయము, సాయంకాలము క్రమముగా బైబిలు చదువుకొనుటయు, చర్చికి వెళ్ళుటయు తన భక్తికి ఆధారమనుకొను చుండెను. వ్యభిచారము, దొంగతనము మొదలగు అసహ్యకరమైన పాపములు తాను చేయుటలేదు కాబట్టి, తాను మంచివాడనని అనుకొనుచుండెను. గాని, తన స్వనీతి, గర్వము అవిశ్వాసము అనునవి రక్షణకు అడ్డుగా ఉన్నవని అతడు గ్రహించలేకపోయెను.

థామస్ ఏ.కేంపస్ వ్రాసిన 'క్రీస్తు అనుకరణ' అను పుస్తకమును చదివిన తరువాత వెస్లీ తన అభిప్రాయమును మార్చుకొని బాహ్యశుద్ధి కంటె, అంతరంగశుద్ధి ముఖ్యమని, నిజమైన భక్తి బహిరంగ క్రియలను చేయుట కాదు గాని అంతరంగములో ఉండవలసినదని గ్రహించి, దేవుని ముందు తన నీతి క్రయిలు మురిగి గుడ్డలవంటివని గుర్తించెను. అయినను ఇంకనూ లోతైనా రక్షణానుభవము పొందనివాడిగానే యుండెను. గనుక ఆయన పరిచర్యలో ఆత్మలు రక్షించబడుట చూడలేకపోయెను.

కాని, 1735 అక్టోబర్ 18వ తారీఖున జాన్‌వెస్లీ, అతని సహోదరుడైన ఛార్లెస్ వెస్లీ ఓడలో అమెరికాకు మిషనెరీలుగా ప్రయాణమైరి. ఆ ఓడలో భక్తి పరులైన మొరేవియనులు కొందరుండిరి. వారిలో ఒకరైన పీటర్ బోలర్‌గారు జాన్‌వెస్లీకి ఓడలో పరిచయమాయెను. ఆయన 'నీవు రక్షించబడితివి?' అని అడిగిన ప్రశ్నకు ఆశ్చర్యపడిన వెస్లీ 'నేను చిన్న వయస్సు నుండి పరిశుద్ధముగా యున్నాను. దేవుని సేవకు అర్పించు కున్నాను.' అని చెప్పెను. "రక్షణ క్రీస్తు నందు విశ్వాస ముంచుట ద్వారా వ్యక్తిగతముగా సంపాదించుకొనవలసినందేగాని, మంచిగా బ్రతుకుట వలన వచ్చునది గాద"ని ఆయన తెలియజేసెను. "యేసుక్రీస్తు లోక రక్షకుడని ఎరుగుట కాదు గాని, యేసుక్రీస్తు నీ రక్షకుడైనాడా?" అన్న మరొక ప్రశ్న వెస్లీని కదిలించెను. "రెడ్ ఇండియన్లను రక్షించుటకు నేను అమెరికా వెళ్ళుచుంటిని. అయ్యో!! నన్నెవరు రక్షింపగలరు? విశ్వాసములేని నా దుష్ట హృదయము నుండి నన్నెవరు విడిపించ గలరు?" అని పశ్చాత్తాపపడి లోతైన రక్షణానుభవమును 1738 మే 24వ తేదీన పొందెను. ఆ తరువాత ఎక్కువగా ప్రార్థనలో గడుపుచు, ఆత్మల రక్షణార్థమై భారము పొంది, సేవ చేయుచుండెను.

ప్రార్థనలో అధిక సమయము గడుపుట వలన ఆయన సంపూర్ణముగా రక్షించబడెను సేవలో ఆశీర్వాదము ప్రారంభమాయెను. ప్రతి దినము ఉదయం నాలుగు గంటలకే లేచి ప్రార్థించుట మొదలు పెట్టెను. వీధులలోనికి వెళ్ళి ప్రసంగించుచుండగా అనేక వందల మంది పశ్చాత్తాపబడి ప్రభువవైపు తిరుగు చుండిరి. కుండపోతగా వర్షము కురియుచున్నను, లండన్ వీధులలో రెండు, మూడు గంటలసేపు ప్రసంగించుచున్నపుడు, ప్రజలు వర్షములో

తడియుచున్నను, ఆసక్తితో దేవుని వాక్యమును వినుచుండిరి. పశ్చాత్తాపము, మారు మనస్సు, పాపక్షమాపణ గురించి నొక్కి చెప్పే ఆయన బోధను ఇష్టపడని క్రైస్తవ దేవాలయములు ఆయనను ఆహ్వానించకపోయినను, జాన్ వెస్లీ గుఱ్ఱముపై ప్రయాణము చేయుచు, వీధులలో ప్రసంగించుచు బలమైన వర్తమానముల ద్వారా అనేక బండ హృదయములను పగులగొట్టుచుండెను. జనులు పశ్చాత్తాపపడి పరివర్తన చెందుచుండిరి.

వెస్లీ చాలా కట్టుదిట్టములు, క్రమశిక్షణ కలిగినవాడు. వెస్లీ పరిచర్య అంతకంతకు విస్తరించి, ఇంగ్లాండు దేశములో ఉజ్జీవ జ్వాలలు రగులుకొనెను. ఆయన సహోదరుడైన ఛార్లెస్ వెస్లీ, జాన్‌వెస్లీకి తోడుగా యుంటూ తన మధురమైన సంగీతము ద్వారా హృదయాలను స్పందింపజేసే భావయుక్తమైన పాటలతో అనేకులనున పశ్చాత్తాపములోనికి నడిపించుచుండెను.

"లోకమే నా సేవాస్థలము" అనుచు, అనేక స్థలములలో ప్రయాణము చేయుచు అనేక పట్టణములలో, గ్రామములలో రాత్రనక, పగలనక ప్రసంగించు చుండెను. ఆయన ప్రసంగములు బాణములవలె మనుష్యుల హృదయములలో దూరుచు, పశ్చాత్తాపమును కలిగించుచుండెడివి. ఆయన కూటములలో అనేకులు క్రిందపడి దొర్లుచు, వారి పాపములు ఒప్పుకొనుచు, కన్నీటితో ప్రార్థించుచు, విడుదల పొందెడివారు.

ఆయన చాలా కఠినుడుగాను, క్రమశిక్షణ కోరువాడుగాను ఉన్నప్పటికిని ఆయనలో ఉన్న సహనము, దీనత్వము అనేక ఆత్మలను సంపాదించుటకు సహాయపడెను. ఆయన ఇంగ్లాండులో మాత్రమే కాక ఐర్లండు, అమెరికా, కెనడా మొదలగు దేశములలో కూడా సేవ ప్రారంభించెను. మెథడిస్టు సంఘస్థాపకుడు ఈయనే !

ఈయన ప్రతి మైలు ప్రయాణము వెనుక, ప్రతి ప్రసంగము వెనుక ప్రార్థన ఉండేది. ప్రసంగంలోని ప్రతిమాట వెనుక కన్నీరు ఉండేది. అందువలననే కఠిన హృదయులు వీధి కూటములలో కూడా పశ్చాత్తాపపడి, కన్నీటితో సిలువను వెదకి రక్షింపబడెడివారు. జాన్ వెస్లీ ధనాపేక్షకు ఎట్టి చోటివ్వక "డబ్బు – పెంట, పేడ దానిని నేను వెదకను, ఆశించను, దాని కొరకు నేను ప్రయాసపడను" అంటూండేవాడు. అలాగే తన జీవిత దినములలో దేవుని పరిచర్యకు ఎంతో డబ్బు ఖర్చు పెట్టెను గాని, డబ్బు దాచుకొనుటకు ప్రయత్నించలేదు. అలాగే ఆయన మరణించినప్పుడు ఆయన సొరుగులో కొన్ని చిల్లర డబ్బులు తప్ప ఆయన పేరున ఏ ఆస్తి లేకపోవుట కనుగొనిరి.

జాన్‌వెస్లీ సంవత్సరమునకు 30 పౌండ్లు సంపాదించినప్పుడు 28 పౌండ్లు ఖర్చు చేసుకొని, కష్టములో ఉన్నవారికి మిగిలిన 2 పౌండ్లు యిచ్చేవాడు. తద్వారా మరుసటి

సంవత్సరము అతని ఆదాయము 60 పౌండ్లు అయినప్పుడు కూడా 28 పౌండ్లే ఖర్చు పెట్టుకొని మిగిలినది దేవుని కొరకు, పేదల కొరకు వాడెను. మరుసటి సంవత్సరము 90 పౌండ్లు సంపాదించినను, 28 పౌండ్లు మాత్రమే తన కొరకు వెచ్చించుకొని, మిగిలినది దేవుని నామములో పేదలకిచ్చెను. నాలుగవ సంవత్సరము అతని ఆదాయము 120 పౌండ్లు అయినప్పటికి తన ఖర్చుల కొరకు ఎప్పటి వలె 28 పౌండ్లే ఉంచుకొని మిగిలినది దేవునికిచ్చెను. తన ఆడంబరములకు వినియోగించుకొనుటకో, తన జీవిత స్థాయిని పెంచుకొనుటకో ప్రయాసపడక తన సంపాదనతో దేవుని మహిమపరచెను. “వీలైనంత వరకు ఆదా చేయి, ఆదా చేసినదంతా దేవుని కోసం ఖర్చు పెట్టు ”అనెడివాడు.

జాన్‌వెస్లీ తన సేవలో 36వ సంవత్సరము వరకు 2,250,000 మైళ్ళు గుఱ్ఱముపై పయనించి 40,000 ప్రసంగములను చేసెను. అనేకసార్లు ఈయన మీటింగులలో 20,000 మందవి జనముండేవారు. ఈయన తన సేవా జీవితం 40వ సంవత్సరమున సేవలో ప్రయాణించిన దూరము సరాసరి లెక్క చొప్పున రోజుకు 20 మైళ్ళు సంవత్సరానిక 8000 మైళ్ళు, ఈయన సంవత్సరమునకు 5000 సార్లు ప్రసంగించెడివాడు. సువార్త సేవకై 30,000 డాలర్లు తన సొంత ధననిధిలో నుండి వాడెను. ఈయన పది భాషలు నేర్చుకొనెను. ప్రతి రోజు ఉదయం 4 గంటలకు లేచి ప్రార్థించి, 7 గంటలకల్లా ప్రసంగించటం మొదలు పెట్టేవాడు.

“ప్రభువా ! నీ కొరకు కాలిపోనీ గాని తుప్పు పట్టనివ్వవద్దు, నిష్ప్రయోజనమైన జీవితము జీవింపనీయవద్దు” అని మాటిమాటికి ప్రార్థించెడివాడు. తన 83వ యేట దినమునకు 15 గంటల కంటె ఎక్కువ వ్రాయలేకపోతినే అని చింతించెడివాడట ! తన 86వ యేట దినమునకు రెండుసార్లకంటె ఎక్కువ ప్రసంగములు చేయలేకపోతినే అని సిగ్గు పడ్డాడట ! తన 86వ యేట ఉదయం 5:30 గంటల వరకు పడుకోవాలని ఆశ కల్గుతుందని బాధపడి, తన డైరీలో వ్రాసుకున్నాడు.

చివరకి జాన్‌వెస్లీ రష్యాలో సేవ చేస్తుండగా వచ్చిన తీవ్రమైన జ్వరము వలన 1791 మార్చి 2వ తేదీన తన 88వ సంవత్సరములో ప్రభువునందు నిద్రించెను. దేవుడు మనకు తోడుగా ఉన్నాడు అనేవి ఈ కల్వరి యోధుని చివరి మాటలు.

1791 మార్చి 9వ తేదీన జాన్ వెస్లీ మృతదేహాన్ని సమాధి చేశారు. అతడీ లోకంలో వదిలి వెళ్ళినవి మంచి పుస్తకాలు కొన్ని, వాడకం వల్ల బాగా నలిగిన పాస్టరు గౌను, గిట్టనివారి విమర్శల మూలంగా మసిబారిన పేరు ప్రఖ్యాతులు. అతడు మరొకదాన్ని కూడా వెనుక విడిచి వెళ్ళాడు. పునాదుల వరకూ కదలిపోయిన ఇంగ్లండు దేశం, జాగృతమైన ఆధ్యాత్మిక

జీవనంతో పులకరింతలు పోతున్న క్రైస్తవ సంఘం. విస్తారంగా అపొస్తలిక దృష్టి, వరాలు కలిగిన వ్యక్తి వెస్లీ. అన్నిటికన్నా ముఖ్యంగా నిత్యత్వపు దృక్పథంలో అతడు జీవించాడు. కాలం కొంచెమేనన్న ఆలోచన, చేయవలసిన పని ఎంతో ఉన్నదన్న ఆవేదన, చేయాలన్న ఆవేశం, వీటితో అతడు కదంతొక్కుతూ, బోధిస్తూ, బ్రతిమాలుతూ హెచ్చరిస్తూ, దారిచూపుతూ కదిలాడు.

విశ్వాసంలోనూ, విజ్ఞాపనలోనూ మహా వీరుడు వెస్లీ. అనేకమార్లు దయ్యాలు పట్టినవారిని అతని దగ్గరికి తెస్తే అతని ప్రార్థనకు జవాబుగా దయ్యాలు పారి పోయాయి. దయ్యాలు వెళ్ళడమే కాదు, రోగులు స్వస్థపడ్డారు. వెస్లీ ఉపన్యసిస్తుంటే శ్రోతల మీదికి దైవశక్తి దిగివచ్చేది. పరిశుద్ధాత్మ శక్తి క్రిందికి వందలమంది వచ్చేవారు. ప్రార్థనకు జవాబుగా వారి దేహాలకు, ఆత్మలకు స్వస్థత లభించేది. దేవుని శక్తికి లోనై కేకలు పెడుతున్నవారిని చూసి ఒక వైద్యునికి అభ్యంతరం కలిగింది. అతడు వెస్లీ మాట్లాడుతున్న మీటింగుకి వచ్చాడు. అతనికి తెలిసిన ఒకామె దైవశక్తికి లోనయింది. పెద్ద పెద్ద చెమట బిందువులు ఆమె ముఖం నుండి పడ్డాయి. ఆమె ఎముకలన్నీ వణికాయి. ఆమె దేహమూ, ఆత్మా స్వస్థత పొందినప్పుడు ఒక్కక్షణంలో ఆ వైద్యుడు దేవుని హస్తాన్ని గుర్తించాడు. మరొకసారి వెస్లీ సువార్త యాత్రలో ఉండగా, అనుకోకుండా అతని గుర్రం కాలు బెణికింది. ఆదుకొనేందుకు అక్కడెవరూ లేరు. అతడు గుర్రం దిగి ప్రార్థించగానే కాలు మామూలుగా అయిపోయింది.

పశ్చాత్తాపపడి దేవునితో సమాధానపడవలసిందని, లేకుంటే శాశ్వత నరకం తప్పదని వెస్లీ అందరినీ బ్రతిమాలేవాడు. పాప విముక్తి తనకు ఉందని అబద్ధపు ఆశలు పెట్టుకున్నవారికి, అతని సూటియైన వాక్యబోధ మూలంగా వారి మత ముసుగులు తొలగిపోయేవి. పాపులను, వెనుకతీసినవారిని హెచ్చరించనివారు తామే క్రీస్తు ఎదుట తీర్పులో నిలబడవలసి ఉంటుందని వెస్లీ నమ్మాడు. క్రీస్తులో దేవుని ప్రేమను బోధిస్తూ, సువార్తను తిరస్కరిస్తే కలిగే దురవస్థల గురించి హెచ్చరికలు ఇస్తూ దేవుని మనసంతటినీ శ్రోతలకు వెల్లడి చేసేవాడు. “ప్రేమ, కృపల గురించి బోధించకముందు పాపం, ధర్మశాస్త్రం, తీర్పుల గురించి నేను బోధించవలసి ఉంది” అని అతడు వ్రాశాడు.

జాన్ వెస్లీ, ఇతర మెతడిస్టు బోధకులు పరిశుద్ధీకరణ గురించి ధైర్యంగా బోధించడమే గాక, తాము అందుకు ప్రతీకలుగా ఉండేవారు. క్రీస్తులో చైతన్యపూరితమైన విశ్వాసం యొక్క ఫలితం సంపూర్ణ పవిత్ర జీవనం అని వెస్లీ అవిశ్రాంతమైన తీవ్రతతో బోధించాడు. వేరొక బోధకునికి సలహా ఇస్తూ, వెస్లీ ఇలా రాశాడు, “పాపం నుండి పరిపూర్ణమైన రక్షణలోకి సాగాలని విశ్వాసులను నీవు గట్టిగా వత్తిడి చేయకుండా ఎలాటి ఉజ్జీవమూ రాదు.”

తన 83వ యేట వెస్లీ తాను రోజులో 15 గంటలకంటే ఎక్కువ సమయం రాయలేకపోతున్నాననీ, కన్నులు సహకరించడం లేదనీ చెప్పాడు. తన మరణ దినం వరకు అతడు నమ్మకంగా సువార్త ప్రకటించాడు. తన సమయం విషయంలో అతడు అంత గొప్ప బాధ్యత కలిగి ఉండడమే వృద్ధాప్యంలో అతని ఉత్తేజానికీ ఆత్మ తీవ్రతకూ కారణం. ప్రతి తలంపు, మాట, చర్య కూడా నిత్యత్వం దృక్పథంలోనే అతడు చూసేవాడు.

అతడు చేసిన కాయకష్టం, అసంఖ్యాకమైన పనిపాటులు, రాకపోకలు, అన్నిటి మధ్యా వెస్లీకి దేవునితో రహస్యమైన సన్నిహిత జీవనం ఉంది. పని ఎక్కువై అలసిపోయినప్పుడు ప్రార్థనలో ఉండి నూతన బలాన్ని అతడు పుంజుకునేవాడు. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రార్థనలో ఉండడమనేది తన జీవితమంతా వెస్లీ ఖచ్చితంగా అమలుపరచిన దినచర్య. అతడు మొదట తన ప్రార్థనతో పరలోకాన్నీ, నరకాన్నీ కంపింపజేశాడు. గనకనే తన బోధలతో ప్రపంచాన్ని కంపింపజేయగలిగాడు. అతని బోధలలో నిత్యత్వానికి చెందిన ఒక ఆత్రుత కనిపించేది. అందుకు కారణం తన మోకాళ్ళపై అతడు అనునిత్యం ఆ నిత్యత్వాన్ని స్పర్శించడమే.

చివరిగా ఆ భక్తుడైన జాన్‌వెస్లీ గారి జీవితంలో దయ్యాలు ప్రార్థించినా పారిపోవుట ఆశ్చర్యం కల్గించేది. తన గుఱ్ఱంకాలు విరగగా ప్రార్థించి స్వస్థత పొందు విశ్వాసం గొప్పది. అద్భుత స్వస్థతలు, ఆత్మీయ స్వస్థతలు ద్వారా అనేకులు ఆత్మీయ మేళ్ళు పొందారు. రహస్యంగా ప్రార్థించి శక్తిని పొందు మెళకువలన్నీ బోధించి ఉజ్జీవాన్ని రగిలించిన భక్తుని జీవితం నేటి తరానికి గొప్ప మేల్కొలుపు కావాలి. అదే కృప ప్రభువందించుగాక.



# 28. జె.హెచ్.వెబర్

కాలము : 19వ శతాబ్దము

పరిచర్య : ఉజ్జీవం గల సువార్త సేవ

వాక్యభాగము : 2 రోజులు 4:30

**" యెహోవా జీవముతోడు నీ జీవము తోడు నేను నిన్ను విడువను. "**

క్రీస్తును వెంబడించు విశ్వాసులు కొన్ని సుగుణాలు కల్గియుండాలి. మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు సహానుభవం లేనివాడు కాడు గానీ సమస్త విషయాల్లో మన వలె శోధింపబడి శోధింపబడుచున్న మనకు సహాయకుడుగా ఉండెను. ఆనందం, అభిమానం, విశ్వాసం, దయ, భక్తి, ప్రేమ అనే అనుభవాలు విశ్వాసికి అవసరం. ద్వేషం అవమానము విరక్తి భావాలకు దూరంగా ఉండాలి. భయం చేరరాదు అసూయ అనగా యితరులలో మనలో లేనివి కల్గి యుండుట ఈ భావం నెమ్మదిగా విషపూరితం చేస్తాయి. మనలో మంచితనాన్ని ప్రేమ వ్యక్తిత్వాన్ని చంపేస్తాయి. యేసేబు అన్నలు తండ్రి ప్రేమ తమ్మునికై దాచిన రీతి ద్వేషం కల్గించాయి. దిగులనే తెగులుకు దూరం కావాలి. అవమానం కల్గినపుడు ప్రతీకారం తీర్చుట తగని భావం కోపం కొంపలు ముంచుతుంది పగల పొగల్ని దూరపర్చాలి. అందమైన బంధాలు సంబంధాలు కాపాడుకోగల విశ్వాసి మంచి జీవితం జీవిస్తాడు. ఆత్మతో నింపబడిన విశ్వాసులలో యితరులపట్ల ప్రేమ కల్గిఉండి దేవుని కొరకైన మంటతో రగిలిపోతారు.

అవమానాలు హింసలు సహించి దైవ సేవ.. ఆసక్తి చూపిన వ్యక్తి జె. హెచ్.వెబర్ గారు. మనము నిజముగా ఆత్మాభిషిక్తులైన క్రైస్తవులమేనా? 'ఆత్మాభిషిక్తులు' అను పదము దేనిని సూచిస్తుంది, మన సిద్ధాంతమునా? లేక మన (యధార్ధ)స్థితినా? శామ్యూల్ ఛాడ్విక్ ఆత్మ నింపుదలను ఈవిధముగా వివరించాడు: "ఆత్మచే నింపబడిన వ్యక్తులు దేవుని కొరకై మంటకలిగియుంటారు. మహిమోన్నతమైన ప్రేమతో వారు ప్రేమిస్తారు. దహించే విశ్వాసముతో వారు పరిచర్యచేస్తారు. కాల్చునట్టి రోషముతో వారు పాపాన్ని ద్వేషిస్తారు. ప్రకాశించునట్టి ఆనందముతో వారు ఉల్లసిస్తారు. దేవుని అగ్నిలో ప్రేమ సంపూర్ణము చేయ బడుతుంది(శుద్ధీకరించబడుతుంది)".

ఉజ్జీవకర్తయైన జె. హెచ్.వెబర్ ఈ అగ్నిబాప్తిస్మమునకు వాస్తవిక ఉదాహరణ. అతని జీవితము పరిశుద్ధాత్ముని అత్యవసరత, తృష్ణ మరియు కనికరముతో గుర్తించబడింది. వెబర్ పరిచర్యలో ప్రత్యేకత అతని విధానాలను గూర్చిన సందేశము

కాదుగాని అతడే సందేశమైపోయాడు. అతడు యేసుక్రీస్తుని ప్రేమను తృణీకరించుటవల్ల కలిగే నిత్యశిక్షను గూర్చి పాపిని మరియు పరిశుద్ధుని ఒకే రీతిగా హెచ్చరించాడు. అతని జీవితమే దేవునివైపు తిరిగి పశ్చాత్తాపపడుమనే బూరధ్వనియైయున్నది. వెబర్ యొక్క పరిచర్య ప్రజలను తీర్మానపు లోయ వద్దకు నడిపించినది. అతని సాదాసీదా బోధ మరణము కావాలో లేక జీవము(జయము)కావాలో మరియు స్వయంకేంద్రిత జీవితం కావాలో లేక క్రీస్తు కేంద్రిత జీవితం కావాలో తేల్చుకోమని ప్రేరేపించేది.

ఒకానొక సందర్భములో వెబర్ 'క్రీస్తు న్యాయపీఠమును' గూర్చి ప్రసంగించు చుండగా, ప్రజలు భయభ్రాతులై కొందరు వర్తమానం ఇంకా ముగియకముందే వేదిక వద్దకు పరుగులెత్తారు. ఇక రక్షణ ఆహ్వానం ఇవ్వబడగానే, అందరూ ముందుకు వెళ్ళుటకు ఉరుకులెత్తగా, అదొక పరుగుపందెమును తలపించింది. వేదిక ముందు భాగమంతా రక్షణకై తపించేవారితో నిండిపోయింది. దేవుని సన్నిధి ఆ స్థలమంతా ఆవరించింది.

రెవ.బెన్నెట్ మిషెల్ ఇంకో ఉజ్జీవ సందర్భాన్ని ఇలా వివరించాడు: 'సమూహమంతయూ కదిలించబడింది. సాతానుకు ఉక్రోషం కలిగింది. కొందరు పిచ్చివారయ్యారు. కొందరు వెబర్‌ను కొరడాలతో కొట్టాలని, రెక్కలు విరిచేయాలని భావించారు. మరికొందరు సంభ్రమాశ్చర్యాలతో నిర్ఘాంతపోయారు. అయితే అనేకులు ప్రభువువైపునకు మళ్ళుకొని రక్షించబడ్డారు. మొదటి వారము అతని బోధ సంఘమునకై ఉద్దేశించి, నిర్ధాక్షిణ్యముగా నామకార్థ క్రైస్తవులను ఖండించాడు. ఇది క్రైస్తవేతరులకు ఉల్లాసముగానుండినది. సంఘములోని పాపమును, వేషధారణను అతడు బహిర్గతపరచి నప్పుడు వారు చాలాసంతోషించారు. అయితే హఠాత్తుగా అతడు వారివైపు తన దృష్టి మళ్ళించాడు. కొందరు పిచ్చెక్కి, సిగ్గుతో పారిపోయారు అయితే అనేకులు విరువబడి, ఓర్పుతో సిలువనొద్దకు తేబడిరి. కొందరు పురుషులు అతనిపై దాడి చేయుటకు ప్రయత్నించగా, అతడు ప్రశాంతముగా వారి ముఖములోనికి చూచి, 'నీవు ఆ పనికి సాహసించకు, నేను దేవుని హస్తములో ఉన్నాను',అని చెప్పి, వారిచుట్టు తన చేయివేసి, వారికై ప్రార్థించాడు. కొందరు స్త్రీలు అతని ముఖముపై ఉమ్మివేయుటకు ప్రయత్నించగా, అతడు తలవొంచక, వారికొరకై ప్రార్థించాడు. ఆ పట్టణములోని ప్రతీగృహాన్ని సందర్శించి, ప్రతీకుటుంబముకై ప్రార్థించాడు.


ఉజ్జీవకర్తలందరివలే వెబర్ యొక్క పరిచర్యకూడా ప్రాంతాలను సమూలంగా మార్చివేసింది. ఉజ్జీవపు కాలములో అనేకపర్యాయములు అతడు తనతోకూడనున్న వందలాదిమంది విశ్వాసులు పాటలు పాడుచూ, స్తుతించుచునుండగా, పట్టణపు

నడిభాగములో కవాతు చేసేవాడు. పనివారు వణికారు; వ్యాపారులు భీతావహులైయ్యారు; అయితే దేవుడు అందులోనున్నాడు. వెబర్ ఆ పట్టణమును విడిచినవెంటనే సంఘము ఉజ్జీవింపబడినది; చివరి నాట్యశాల మూయబడినది.

1884లో వెబర్ తన పత్రికలో ఇలా వ్రాసాడు: 'మునుపటి సంవత్సరమువలె ఈ సంవత్సరమును కూడా దేవుని సన్నిధిలో మోకాళ్ళమీదనుండి ప్రారంభించాను'. ఆసక్తితోకూడిన మోకాళ్ళ ప్రయాస ఎంత అవసరమో వెబర్ ఎరిగియున్నాడు. అతడు తరచూ ఉపవాసములతోను, రాత్రంతా జాగరణతోను ప్రార్థించేవాడు. సాతానుడు ఆక్రోశించినప్పుడు, ప్రజలు వ్యతిరేకించినప్పుడు వెబర్ ప్రభువు పాదాలను ఆశ్రయించడం అనే ఒకే పరిష్కారాన్ని ఎప్పుడూ వెదికేవాడు. కొన్నిపర్యాయములు అతడు గుడారములో చేసే ప్రార్థనల ఫలితముగా అక్కడి సమూహములన్నిటిపైకి రక్షణ అలలు వీచేవి. దేవుడు ప్రార్థించే ఒకని కనుగొన్నందుచేత, అక్షరాలా వేలకొలది ప్రజలు విరిగిన హృదయముతో, కనికరము కొరకై కన్నీటితో క్రీస్తుచెంతకు తేబడేవారు.

మనలో ఎంతమంది ఇట్టి మహోన్నతమైన కార్యములు చూచాము? లేక చూడగోరుచున్నాము? మనము కేవలం నామకార్థ లేక వినోదదాయక క్రైస్తవ్యముతో తృప్తిపడుచున్నామా? అలా కానిపక్షములో, ప్రార్థనలో ప్రయాసపడుటకు మనలను మనము సమర్పించుకొందాము. మనము మోకాళ్ళమీదికి రానంతవరకూ ఉజ్జీవము విషయములో మనము ఆసక్తి మరియు శ్రద్ధ లేనివారమే! దేవుడు మనలను కరుణించి, పరిశుద్ధాత్ముని యధార్థ(వాస్తవమైన) ఉజ్జీవము కొరకైన ఆవశ్యకతను వీక్షించునట్లుగా మనకు సహాయము చేయునుగాక!

చివరిగా క్రీస్తు కొరకు గొప్ప సేవ కొనసాగించి మంచి కార్యాలు చూడాలంటే నామకార్థ క్రైస్తవ్యంతో రాజీపడరాదు మోకాళ్ళ జీవితంలో భారంతో చేసిన ప్రార్థనలే విజయానికి సోపానాలు. ఆసక్తితో ఉపవాసాలతో క్రీస్తుకు సన్నిహితంగా జీవించిన వెబర్ గొప్ప కార్యాలు క్రీస్తు కొరకు చేయగల్గాడు. అనేకుల ఆత్మలలో అలపడి రేపు ఉజ్జీవ జ్వాలలు రగిలించాడు. నీవెట్లు సేవ చేయదలచావు? ఆలోచించగలవా?



# 29. జోనతాన్ గొఫోర్త్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : ఉజ్జీవమైన సువార్త సేవ

వాక్యభాగము: 2 రోజులు 19:4

**"కాబట్టి నిలిచిన శేషము కొరకు నీవు హెచ్చుగా ప్రార్థన చేయుము."**

క్రీస్తును ప్రేమించే విశ్వాసి జీవితంలో దీనత్వము, విశ్వాసము ప్రార్థన మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మాత్రమే ఉజ్జీవము ఉద్భవించునని నమ్మిన భక్తుడే గోఫోర్త్, ఉజ్జీవంతో సేవ చేసిన భక్తుడు. విశ్వాస జీవితంలో మేలు చేయుట అత్యవసరము. మేలు చేయుట నీ చేతనయినపుడు దాని పొందదగిన వారికి చేయకుండా వద్దని బైబిలు చెప్తుంది.

ఎందరో మన ముందు వ్యక్తులు వారికి బోధించవచ్చు, ప్రసంగించవచ్చు కానీ మంచి వ్యక్తులుగా జీవించడం మంచిది మాత్రమే కాదు మంచి స్నేహితులను సంపాదించుకోవాలి అందుకే వారిని క్రీస్తు కొరకు సంపాదించుకొనుట అవసరంగా శ్రమించుట విశ్వాసి కర్తవ్యము.

ప్రేమను పొందడానికి కిటుకు మనసారా ప్రేమించడమే మార్గము జీవితంలో సమస్యలు తప్పవు. విశ్వాసులంతా శ్రమపడుచున్నను యిరికింపబడువారము కాము. అపాయములోనున్నను ఉపాయము లేని వారం కాము. తరుమబడిననూ దిక్కులేని వారము కాము. పడద్రోయబడినను నశించువారము కాము. యిదే పౌలు భక్తుని అనుభవం. యిదే అనుభవం జోనాతాన్ గోఫోర్త్ జీవితంలో పౌలు అనుభవాన్ని పొందాడు. క్రీస్తు కొరకు ఎన్నో శ్రమలు నిందలు భరించి ఉజ్జీవము కొరకు పాటుపడిన గొప్ప దైవజనునిగా పేరు పొందాడు.

కెనడా దేశమునకు చెందిన యువమిషనరీయైన జోనతాన్ గొఫోర్త్‌కు "నీవు నీ మోకాళ్ళమీదకు వెళ్ళవలెను"అని హడ్సన్ టేలర్ సలహా ఇచ్చెను. తన చైనా పర్యటనంతటిలో గొఫోర్త్ ఈ సలహాను నమ్మకముగా పాటించెను. 13 సం॥ల నమ్మకమైన ప్రార్థన మరియు బోధనా పరిచర్యానంతరం గొఫోర్త్ అశాంతితోను, అసంతృప్తితోను నిండెను. సరిగ్గా ఇదే సమయములో తను ఎరుగనివారెవరో ఇంగ్లండు నుండి 1904 నాటి వెల్ష్ ఉజ్జీవమును గూర్చిన పత్రికలు అతనికి పంపిరి. ఆ వివరములు చదివినప్పుడు

అతనికి లోతైన ప్రేరణ కలిగెను. పరిశుద్ధాత్మ ద్వారా అతనికి విన్నూత్న ఆలోచన, విన్నూత్న ధృక్పదం కలిగెను. అప్పుడతడు ఇంకా అధికమైన ప్రార్ధన మరియు వాక్య ధ్యానములో గడిపెను. బలమైన పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చిన నూతన దర్శనాన్ని అతడు పొందెను. వెంటనే అతడు ఉజ్జీవము కొరకై ప్రార్ధించుటకై ప్రతిదినమూ ఇతర మిషనరీలను కలిసెను. వారు చైనాలో ఉజ్జీవం వచ్చువరకూ ప్రార్ధించుదమని దేవునితోనూ, ఒకరినొకరుతోనూ ప్రమాణము చేసియుండిరి. 1908లో గొఫోర్త్ ప్రార్ధనలు మరియు దర్శనము గుర్తించబడెను. అతడు అనేక మిషన్ కేంద్రములను దర్శించి సాటిమిషనరీలను ప్రార్ధనలో పురికొల్పెను. హఠాత్తుగా ఎడతెగని ప్రార్ధన పాపపు ఒప్పుకోలునకు నడిపించెను.

క్రైస్తవులు తమ రహస్య పాపములను ఒప్పుకొని, విడిచిపెట్టి పరిశుద్ధపరచబడిన పిదప పరిశుద్ధాత్మ ఉధృతమైన ప్రవాహంవలె కుమ్మరింపబడెను. బహిరంగముగా చేయబడిన ఆ యధార్ధమైన ఒప్పుకోలే ఆ ఉజ్జీవపు ప్రాముఖ్య గుర్తు. గొఫోర్త్ అడుగుపెట్టిన ప్రతీస్థలములో దాదాపు ఒకేరీతిగా ఉజ్జీవపు జ్వాలలు అలుముకొనేవి. క్రైస్తవులు మొదట ప్రార్ధించుటకు పురికొల్పబడేవారు, అది క్రమముగా హృదయాన్ని బ్రద్దలు చేయునట్టి పాపపు ఒప్పుకోలుగా రూపాంతరమొందేది. అప్పుడు వేలకొలదిగా నశించిన ఆత్మలు ప్రభువు రాజ్యములోనికి చేర్చబడేవారు. ప్రజలు అగ్నిచే కాల్చబడిన రీతిని శుద్ధి చేయబడేవారు. హృదయం బ్రద్దలైన విశ్వాసులు ఒకటి తరువాత ఒకటి తమ రహస్య పాపములన్నిటిని ఒప్పుకొనేవారు. దేవునిచే పంపబడే ఉజ్జీవమునకు క్రైస్తవుల మధ్య ఉన్న ఒప్పుకొనని పాపములే ప్రధాన ఆటంకముగా గుర్తించాడు.

గొఫోర్త్‌గారి ఉజ్జీవ కూటమును వాల్టర్ ఫిలిప్స్ ఈ విధంగా వివరించాడు. “ఏ వ్యక్తియైనా సంఘములో అడుగుపెట్టిన వెంటనే ఏదో విశిష్టఅనుభూతిని పొందేవాడు. గుమ్మము వరకు నిండిన ఆ జనములోని ప్రతిఒక్కరి ముఖములో భయము, గౌరవముతో కూడిన ప్రత్యేక శ్రద్ధ కనిపించేవి. అందరూ ప్రార్ధనకై మోకరిల్లిన పిదప ఇక్కడ ఒకరు, అక్కడ ఒకరు బిగ్గరగా ప్రార్ధించేవారు. ఆ స్వరములు అధికమై, మరి బిగ్గరగా ప్రార్ధించుటచే అదంతా ఓ ప్రళయంలా ఉద్భవించేవి. ప్రజల కన్నీటి బిందువులతో ఆ ప్రాంగణమంతా తడిచిపోయేది”.

గొఫోర్త్ గారు ప్రసంగించినప్పుడు అక్కడున్నవారి ప్రతీహృదయములో సిలువ దహించు అగ్నివలె ప్రకాశించేది. ఈ ఉజ్జీవమంతటిలోనూ గుర్తించదగిన రాజుగా, రక్షకునిగా యేసుక్రీస్తు మాత్రమే ఘనతనొందెను. తన మునుపటి ప్రయాసలన్నీ శూన్యమనీ, కేవలము దీనత్వము, విశ్వాసము, ప్రార్ధన మరియు పరిశుద్ధాత్మని శక్తిద్వారా మాత్రమే ఉజ్జీవము ఉద్భవించునని గొఫోర్త్ ఈ ఉజ్జీవము ద్వారా తెలుసుకొనెను.

ఉజ్జీవము ఇంకనూ మనకు దూరముగా ఉన్నదంటే ఏదో ఒక విగ్రహం ఇంకా సింహాసనముపై నిలిచియున్నదన్నమాట; ఎందుకనగా మనమింకనూ మానవ పద్దతులమీద మన నమ్మికను పెట్టుకొనియున్నాము. ఎందుకనగా,"శక్తిచేతనైననూ, బలము చేతనైననూ కాదు గాని నా ఆత్మద్వారానే అగును" అను మార్పులేనట్టి సత్యమును మనము ఇంకనూ నిరాకరించుదుము.

చివరిగా గోఫోర్త్ సేవలో ఎన్నో ప్రజలు పవిత్ర పర్చబడి ఒకరిపాపాలు ఒకరు ఒప్పుకొనే రీతిగా సమాధానపడి సమస్యలన్నీ పరిష్కారము చేసికొనేవారు.

దావీదు వంటి నిర్భయమైన ధైర్యం చూపేవాడు. గతంలో దావీదు సున్నతి లేని ఈఫిలిస్తీయుడెంతటివాడు? తనకున్న సామర్థ్యము దేవునిలో గుర్తించాడు. విజేతగా మారాడు. భక్తులంతా శ్రమలపాలైన వారే. ఓడలో చిక్కుకున్న పౌలు ప్రభువు వైపుచూచాడుగానీ శ్రమ వైపు చూడలేదు. దేవుని అనుగ్రహిం చూచిన పౌలు ఆశ అతనిలో ప్రశాంతత కల్గించినా యితరును ప్రోత్సహించాడు. ఆ రీతిగా గోఫోర్త్ ధృఢ సంకల్పంతో అపజయాలను సోపానాలుగా చేసికొన్నాడు.

ఎన్నో సంవత్సరాల చరిత్ర గాథలు మనకీనాడు స్ఫూర్తి నిచ్చినట్లు గోఫోర్త్ వంటి భక్తుల సాక్షాలు నేటి తరాలకు గొప్ప అనుసరణీయమైన గొప్ప అనుభవాలను అందించి ఉజ్జీవాన్ని రగిలించగలదని నమ్మాలి అది దేవునితో సన్నిహిత బంధంతోనే సాధ్యము.



# 30. జాన్‌హైడ్

కాలము : 19వ శతాబ్దము
పరిచర్య : విజ్ఞాపనా ప్రార్థన సేవ
వాక్యభాగము : నెహెమ్యా 11:6

**"నేనును నా తండ్రి యింటి వారును పాపము చేసియున్నాము. "**

ప్రార్థనాత్మ గల విశ్వాసులు లోలోపల క్రీస్తుతో కలిసి లోతైన అనుభవా లందుకునే పరిచర్య చేయుట కాశిస్తారు. జాన్‌హైడ్ అట్టి భక్తుడే. దేవుని గుప్త నిధిని వెలికి తీసే భక్తుల జీవితాలు చాలా శ్రమతో కూడినదే.

క్రీస్తు పరిచర్యలో కొన్నిసార్లు కోపము సహనము పరిమితంగా ప్రదర్శించుట విశ్వాసులు సరిగ్గా నేర్చుకోగలరు. దేవాలయం బాగు చేయుట కోసం కోపం ప్రదర్శించాడు కానీ సిలువ వేసే సందర్భంలో సహనం చూపాడు. మన యేసయ్య బాధ కల్గిననూ యితరులకు చాలా సున్నితంగా తెలుపుట అవసరము కోపాన్ని పొదుపుగా వాడుట ఒక కళ అని అంటారు. భయము, బాధ, అసూయ బద్ధకము దిగులు విశ్వాసిదరికి రానీయక వుత్సాహము, చిరునవ్వు, రేపటి ఆశ ఎపుడూ ఆనందంగా సేవతో తరించుట విశ్వాసి కర్తవ్యము.

మోషె ఆవేశంతో హత్య చేసినను దేవుని చిత్తంలో నేర్చుకొన్న విలువైన పాఠాలతో సాత్వికుడయ్యాడు. గానుగ చాటున గిద్యోను దేవుని మాటను నమ్మి యుద్ధనాయకుడై విజేతగా మారాడు. దావీదు అసహాయతతో గువ్వ వలె రెక్కలుంటే చాలన్న వాడు నీ రెక్కల చాటున శరణు జొచ్చానన్నాడు.

ఒకప్పుడు హింసకుడను దూషకుడను అన్న సౌలు పౌలుగా మారి మరలా చెప్తుదును ఆనందించండని హెచ్చరించాడు. ఈ అనుభవాలన్నీ నేర్చుకున్న హైడో గణనీయ సేవలు చేసాడు.

షేత్ జాషువా ఈలాగు వ్రాసెను: "ప్రార్థన అంతయు మూయబడిన తలుపు వెనుక మరుగైయుండును. త్రవ్వడములో అనుభవజ్ఞులైన వారు కనిపించని లోతుల్లోనికి వెళ్ళి త్రవ్వగలరు. పైపైన పనిచేసేవారు ఎంతోమంది అయితే, చాలా తక్కువమంది లోతుల్లో దేవునితో కలసి ఒంటరిగా ప్రయాసపడతారు".

ప్రార్ధనాపరుడైన జాన్‌హైడ్ దేవునితో ఒంటరిగా ప్రయాసపడుటకు ఆనందించేవాడు. అతని జీవితములో గుర్తించదగిన కీలకమైన అంశమేమంటే అతడు మరుగుగా, గుర్తింపులేకుండా ఉండుటకు ఇష్టపడుట. తండ్రియొక్క గుప్తనిధులలో (రత్నములలో) అతడు ఒకడు. ఓ యౌవ్వన మిషనరీగా భారతదేశములో అతడు ప్రవేశించిన ప్రారంభదినములలో అతడు అత్యధిక సమయము గర్వమును, గ్రుడ్డి ఆశయాలను త్యజించుటలో గడిపాడు. ఎటువంటి సందేహమూ లేకుండా ప్రార్ధనలో అతనికున్న శక్తివంతమైన అభిషేకమును ఇదే మూలకారణం. పనికి రాని కలప, గడ్డి, చెత్త అందరికీ కనబడునట్లుగా బహిరంగముగా ఉండును, అయితే అమూల్యమైన బంగారం, వెండి, ప్రశస్తమైన రత్నములు భూగర్భములో నిగూఢమైయుండును. విత్తు కాలముకై దాచబడిన ఫలవంతమైన జీవాన్నిచ్చే విత్తనాలవలే జాన్‌హైడ్ యొక్క ప్రార్ధనా జీవితము విస్తారమైన పంటను పెంపొందించింది.

హైడ్ మరియు అతని సహవిజ్ఞాపనకర్తలు ఆత్మీయ పునరుజ్జీవనము (మేల్కొల్పు)నకు ఒకే మార్గమును కనుగొన్నారు – అదే ప్రార్ధన! వారు ఫలితాన్ని సాధించేవరకూ ఈ సాధనమును పట్టుదలతో ఖచ్చితముగా వాడాలనీ కృతనిశ్చయము చేసుకొన్నారు. సియాల్‌కోట్ ఉజ్జీవము ఏదో హఠాత్పరిణామము లేక ఊహించని పరలోకపు గాలికాదు. ఏ సమాజములోనైనా, పౌరుషముగల వీర ఆత్మలు విజయమో, వీరస్వర్గమో లేక విజయం పొందినతరువాతే వీరస్వర్గం చేరుటకు కృతనిశ్చయులైనప్పుడే పరలోకము నుండి ఉజ్జీవమును పొందగలరు.

ప్రార్ధనాపరుడనబడిన హైడ్ అతని స్నేహితులతో కలసి అనేక రాత్రింబగళ్ళు భారతదేశమంతటా ఉజ్జీవపు మేల్కొల్పు రావలెనని ప్రార్ధించెను. వారి ప్రార్ధనలకు జవాబుగా ఈశాన్య భారతదేశములో ఆత్మకుమ్మరింపు యొక్క పరంపరలు 1904లో సియాల్‌కోట్‌లో ప్రారంభమైనవి. సియాల్‌కోట్ సభల విజయం ప్రసంగపీఠం వద్దనుండి కాదుగానీ ప్రార్ధనాగదినుండే పొందినది. బయటకు కనబడకుండా మరుగుగానుండి హైడ్ మరియు ఇంకొందరు చేసిన ప్రార్ధనలమూలముగా ఈ సభలపై దేవుని మహిమ బహుప్రకాశమానముగా నిలిచినది.

ఈ ఉజ్జీవపు కాలములో జాన్‌హైడ్ ఎక్కువభాగం తన ప్రార్ధనాగదిలోనే గడిపెను. రూపాంతర పర్వతము మీద నిలిచినట్లు అతడు అక్కడ ఉండెను. అతడు యెషయ.62:6-7ను దేవుని ఆజ్ఞగా పొందెను. "యెరూషలేమా, నీ ప్రాకారముల మీద నేను కావలివారిని ఉంచి యున్నాను. రేయైనా పగలైనా వారు మౌనముగా ఉండరు. యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి. ఆయన యెరూషలేమును

స్థాపించువరకు లోకమంతట దానికి ప్రసిద్ధి కలుగజేయువరకు ఆయనను విశ్రమింపనియ్యకుడి". తన ప్రార్థనాగదిలో తరచూ అతడు ప్రపంచ పాపములను ఒప్పుకొనుచూ, దేవుని బిడ్డల కొరకై అతని హృదయము బ్రద్దలై కన్నీటి పర్యంతమయ్యే వాడు.

జె.వెంగ్‌వెర్న్ జోన్స్‌గారు జాన్‌హైడ్ యొక్క ప్రార్థనాజీవితాన్ని ఈ విధముగా వివరించాడు. "నేను రాత్రి పండుకొనేటప్పుడు అతడు మోకాళ్ళమీద ఉండేవాడు, నేను ఉదయం ఎంతో పెందలకడనే లేచినప్పుడుకూడా అతడు మోకాళ్ళమీదనే ఉండేవాడు. రాత్రికాలమున అనేక పర్యాయములు అతడు దీపమును వెలిగించి, కొన్నివాక్యభాగములను ఆస్వాదించిన పిమ్మట తన తండ్రితో కొంతసేపు ముచ్చటించే వాడు. అతడు కొన్నిపర్యాయములు రోజంతా పూర్తిగా మోకాళ్ళమీదనే గడిపేవాడు. ఆత్మదేవుడు క్రీస్తు యొక్క ప్రార్థనాజీవితమును మనము సరిగా అవగాహన చేసుకోవడము కొరకు అతనిని ఓ దృశ్యరూపకముగా మనకు ఉంచినది".

ప్రతీ శతాబ్ధములో అపోస్తలీక శక్తిని కుమ్మరించుటకు దేవునిచేత వాడబడిన వ్యక్తుల శ్రేణికి చెందినవాడు జాన్ హైడ్! ఇవాన్‌రాబర్ట్స్ వేల్స్‌లో మహిమ కుమ్మరింపుకై మొట్టపెట్టగా, జాన్‌హైడ్, జోనతాన్ గొఫోర్త్ మరియు ఫ్రాంక్లిన్ వంటివారు ప్రపంచ నలుమూలలను తాకునట్టి శక్తివంతమైన ఆత్మకుమ్మరింపునకై ప్రార్థించారు. జాన్‌హైడ్ దృష్టిలో 19వ శతాబ్ధము మంచిదిగా నుండినప్పటికీ అది అపోస్తలిక కాలమునకు సరిసమానమైనదిగా కనబడలేదు. అయితే 20వ శతాబ్ధము సంఘములో అపోస్తలిక క్రైస్తవ్యము పునరుద్దరించబడే కాలముగా ఉండునని అతడు విశ్వసించెను. జీవితములో పరిశుద్ధత, విశ్వాసములో విజయము, పరిచర్యలో సమర్పణ కలిగి, ఈ విశ్వం యొక్క అంచుల వరకూ సిలువ వేయబడి పునరుత్థానుడైన క్రీస్తును చాటవలెననే ఒకే ఒక దర్శనం కలిగిన సంఘము కొరకై అతడు ప్రార్థించెను".

చివరిగా జాన్‌హైడ్ సేవా ఫలితాలు చాలా ఫలభరితంగా విత్తనము మంచి పంటను పండించిన రీతిగా సత్ఫలితాలతో గుర్తింపు పొందింది. ప్రార్థనా గదిలో మోకాళ్ళ ద్వారా పొందిన శక్తిని గొప్పగా ఉపయోగించుకొనే సమర్థుడుగా కీర్తి శేషుడయ్యాడు. అనేకుల ఆత్మీయ జీవితాలను నీవు నేను ఎన్నడైనా కావలి వాళ్ళమేనని హైడో జ్ఞాపకం చేసి ఆయన జీవితం స్పష్టంగా హెచ్చరిస్తుంది. ఆయన ప్రబోధలు జీవితం నీలోనాలో నిజమైన ఆజ్ఞీన జ్వాలల్ని లేపాలని ప్రార్థిద్దాం.



# 31. జాన్ ఆక్స్ టోబీ

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య :

వాక్యభాగము : యెహోషువ 62:6

**" నేను కావలి వారిని ఉంచియున్నాను. రేయైనా పగలైనా వారు మౌనముగా నుండరు."**

క్రైస్తవ సంఘాలలో నేడు సరియైన ఉజ్జీవము చల్లారిపోయింది. తిరిగి రూపాంతర అనుభవం రావాలి. ప్రతి విశ్వాసి ప్రార్ధనాత్మతో గత విశ్వాసుల జీవిత విజయ రహస్యాలు చదివి తెలిసికోవాలి.

దేవుడిచ్చిన విలువైన జీవితం సరిగ్గా జీవించాలి. గుండె పోటు కన్నా ప్రమాదకరమైనది తంపుల ద్వారా అందిన పోటు అన్నాడొక కవి. అతి బలహీనమైన విశ్వాసి సహితము స్తుతి సునాదంతో సైతానును ఎదురిస్తే అది తోకముడుచుకొని పారిపోగలడు. ఎల్లవేళలా ప్రార్థిస్తూ ఆశావాదంతో ఆనందంగా ప్రభువు సన్నిధిలో నడుపగల్గితే అది ఒత్తిడిని దూరం చేసి నెమ్మదినిస్తుందని గ్రహించగలము ముందుగా దేవుడు మనలను జగత్తి పునాదికి ముందే ప్రతి వ్యక్తికి జీవాన్నిచ్చేది దేవుడే.

అందువల్ల జీవితము విలువ తెలిసికోవాలి. మనల్ని క్రీస్తు రక్తం ద్వారా వెల చెల్లించిన క్రీస్తు ప్రేమను గ్రహించాలి. దేవుడు తన కంటికొంచెము తక్కువ వానిగా నరుని చేసాడు. కానీ చాలాసార్లు అందంగా తేమనో సంపన్నులము కాదనో లావుగా లేదా సన్నగా నున్నామనే చింతించుకునే వుండుట వల్ల దేనికీ చింతవద్దు. భయపడ రాదని క్రీస్తు అభయమిచ్చారు. ప్రతి వ్యక్తిలో ఏదో సమ్‌థింగ్ ఉందని తెలిసికోవాలి. ఆకారాలెట్లున్నా కళాకారులు మేధావులు దైవజనులుగా పేరు తెచ్చుకోలేదా రంగు, రూపు కులంతో ఎన్నడూ అసంతృప్తి పనికిరాదు. ఎందుకనగా మనం మార్చుకోలేము. మన చేతిలో పని ఏదనగా చేతికి వచ్చిన పని సమర్థతతో చేయాలని సోమరిగా ఉండరాదు. బైబిలు నేర్పిస్తుంది. దేవుడిచ్చిన తలాంతులనుపయోగించాలి. భూమిపై పాతిపెట్టి  నిర్లక్ష్యంగా ఉండరాదు. కృషితో ఉన్నతస్థానాన్ని అందుకోవాలి మన అభిరుచుల్ని తలంతులను గుర్తించి వాటిని పెంచుకొని ఆశావాదంతో జీవించిన భక్తులు చిరస్మరణీయులయ్యారు. జానీ గొప్ప విశ్వాసి ఆశతో ఆశయాలతో జీవించాడు.  నేను గోతిలోనికి దిగిన యెడల నా ప్రాణం వలన ఏమి లాభము ? ఆ భక్తుడు బైబిలులోనే తెల్పాడు. సజీవిగా  వుండి సమర్తవంతంగా జీవించి వారి జీవితం తొలగించాక వారి

సేవా ఫలితాలు ఆదర్శంగా నిలిపిన గొప్పదైన జనులతో జాన్ ఆక్స్ టోబీ ఒకరు అతనికి ప్రార్థించే జానీ అని పేరుంది పర్వతాలను చాలింపచేయగల గొప్ప విశ్వాసి. అందరి భక్తులవలె సుమధుర సంభాషణలు చేత కాని వాడైనా, మోకాళ్ళ ద్వారా పొందిన గొప్ప ఆత్మీయ శక్తితో దేవుని సేవ చేసి దేవునికి అతి ప్రియుడిగా జీవించాడు. ఏకాంత ప్రార్థనలో రాత్రి పగలు గడిపే భక్తుల జీవితాలు ప్రత్యేకత పొందుతాయి.

సానమీద రాపిడిని మాణిక్యమే సహించగలదు. మట్టిగడ్డ కాదు. అనేకమంది భక్తుల జీవితాల్లో సమస్యలను లోపాలను, అవమానాలు, అపజయాలను, అవకాశాలుగా మలుచుకొని ప్రతిభగలవారయ్యారు. యివన్నీ లోపల యింధనమై రగిలి అవి గొప్ప విస్ఫోట శక్తిని ప్రసాదించి గొప్ప కార్యాలు సాధించు సమర్థతనిస్తాయి.

ఉజ్జీవము కొరకైన పిలుపు సంఘము యొక్క పతనము మరియు బలహీనతను సూచించుచున్నది. ఇంగ్లండ్‌లోని ప్రారంభకాల మెథడిసమ్ అణగారిపోవుటచేత 19వ శతాబ్ధములో ప్రాధమిక మెథడిస్టుల ఆవిర్భవించారు. జాన్‌వెస్లీ ప్రకటించి, ఆచరించిన క్రైస్తవ్యాన్ని పునరుద్దరించుటకై ప్రాధమిక మెథడిస్ట్ ఉద్యమము ఎంతో ప్రయాసపడినది. జాన్‌వెస్లీ మరణానంతరం 16సంవత్సరాలకే ఆంగ్లేయ మెథడిస్ట్ కాన్ఫరెన్స్ తన భాగస్వాములైన ఎంతోఆసక్తిగల బోధకులతో వ్యతిరేకతను ఎదుర్కొన్నది. ఆ బోధకులు కాంప్‌కూటాలు మరియు బహిరంగసభలు నిర్వహించుటచే క్రమేణా కాన్ఫరెన్స్ నుండి తొలగించబడి నారు. కాన్ఫరెన్స్‌లోని అనేకులు ఆ కూడికలను క్రమానికి విరుద్దముగానూ మరియు క్రమశిక్షణ ఉల్లంఘనగానూ ఎంచారు. వెస్లీచేత ఘనముగా ఎంచబడినది అతని వారసులచేత తృణీకరించబడినది. వెస్లీవలే ప్రాధమిక మెథడిస్టులు కూడా దేవుని ఆజ్ఞలను ఉల్లంఘింపజేసే మనుష్యపద్దతులను గాక అగ్నిస్తంభమైయున్న దేవున్ని అనుసరించారు. ఈ ఉజ్జీవపుఅగ్ని స్తంభము వంగి, నలిగిన మోకాళ్ళ మీద నిలబడినట్లయితే బాగుగా కనబడును.

ప్రాధమిక మెథడిస్టులలో ప్రధాన ప్రార్ధనాపరుడు జాన్ ఆక్స్‌టోబి; అతడు "ప్రార్ధించే జానీ"గా ప్రసిద్దిచెందాడు. ప్రార్ధించే జానీ అతని సంస్కృతి లేక అమోఘమైన తెలివితేటలను బట్టి గుర్తించబడలేదు; అసలు ఆ రెండూ అతనికి లేవు. అయితే అతడు పర్వతములను కదిలించే (పెకలించే) విశ్వాసమును కలిగియున్నాడు. అతని ఆకారము అంత ఆకర్షణీయ మైనదేమీ కాదు. అతని బోధ, మాటలు మనుష్యుల చెవులకు అంత వినసొంపుగా లేనప్పటికినీ, తండ్రి చెవులకు మాత్రం ఎల్లప్పుడూ అవి తేనెకంటే తియ్యగా ఉండినవి. దినమునకు 6గంటలపాటు అతడు మోకాళ్ళమీద తనపక్షంగా, సంఘపక్షంగా

మరియు పాపులపక్షంగా బ్రతిమలాడుచూ గడిపినాడు. ప్రాథమిక మెథడిస్టులు ప్రసంగించుటకు, ప్రార్ధించుటకు, పాడుటకు ఎంతోఇష్టపడేవారు; జాన్ ఆక్స్టోబి దీనికి అతీతుడేమీకాదు. ఉజ్జీవము కొరకై ఉద్వేగముతో ప్రసవవేదనచెందునప్పుడు మరియు ప్రభువు యొక్క మహిమాప్రత్యక్షతను పొందవలెననే తీవ్రమైన ఆశకలిగినప్పుడు, అతడు అనేకగంటలు ఏకాంతములో గడిపేవాడు; కొన్నిపర్యాయములు ఈ రీతిగా గడుపుటకై రాత్రిబవళ్ళను కేటాయించేవాడు.


ప్రార్ధించే జానీ ప్రార్ధనాశక్తిని కేవలం రహస్యగదిలో మాత్రమేగాక బహిరంగ సమాజములో సహితం సాధకంచేసేవాడు. అనేకపర్యాయ ములు అతని బహిరంగప్రార్ధనల కారణంగా ప్రజలందరూ పరిశుద్ధాత్ముని శక్తిచేత వధించబడేవారు. బలిష్టులైనవారు సహితం ఒప్పించబడి, తమ మోకాళ్ళపైబడి కనికరము కొరకై విలపించేవారు. జాన్ ఆక్స్టోబి యొక్క ప్రార్ధనాజీవిత సాక్ష్యము ద్వారా యేసుక్రీస్తు కేవలం ప్రార్ధనాలకించే దేవునిగానే గాక మాట్లాడే దేవునిగాకూడా కనుపరచబడెను. నిరాశచెందిన పరిశుద్ధులందరి పక్షమున ప్రార్ధించే జానీ యేసయ్య హృదయాన్ని తాకి, సమయోచితమైన మాటలు, సహాయము, నడిపింపును తిరిగిపొందాడు.

ఫీలే కొరకై అతడు చేసిన విజ్ఞాపనను గూర్చిన సంచలనాత్మక సంఘటన, ప్రార్ధనలో అతని పట్టుదలను గూర్చి వివరిస్తుంది. ఎందరో దైవజనుల ప్రయాసఅంతటిని వ్యతిరేకించి,ఒకరి వెంబడి ఒకరిని వారి ప్రయత్నాలన్నిటిని విరమింపజేసి వెళ్ళగొట్టిన ఘోరమైన పట్టణం ఫీలే పట్టణం. ఆక్స్టోబి తానే ఈ బాధ్యతను స్వీకరించి, ఈ పట్టణమును చూచుటతోడనే ఆత్మయందు తీవ్రతచేత తన మోకాళ్ళపై పడెను. తన కార్యము సఫలత నొందుటకై ప్రార్ధనలో పెనుగులాడుచూ, కన్నీటితో విజ్ఞాపన చేసెను. అతడు ఇలాగున ప్రార్ధించెను: “దేవా! నీవు నన్ను సిగ్గుపరుచుదువా? నీవు నీ కార్యమును నూతనపరచుదువని బ్రిడ్లింగ్టన్‌లోని వారికి నేను చెప్పియుంటిని; కావున నీవు చేయవలెను; లేనిపక్షమున ఇక ఎన్నటికిని వారిమధ్య నా ముఖమును చూపలేను; అప్పుడు ప్రార్ధన, విశ్వాసములను గూర్చి ప్రజలు ఏమనుకొందురు?” ఈ రీతిగా బ్రతిమాలాడుటలో అనేక గంటలు గడిపాడు. ఈ పెనుగులాట తీవ్రతరముగా నుండిననూ అతడు వదులుకోలేదు. చివరికి అతడు లేచి, “అది జరిగినది, ప్రభువా, అది ముగించబడినది. ఫీలే అప్పగించబడినది” అని సంభ్రమాశ్చర్యాలతో పలికాడు. అది నిజమే! దేవుని సన్నిధిలోని తాజాదనముతో అతడు ఫీలే పట్టణములో ప్రవేశించి, దాని వీధులలో ‘ప్రభువువైపుకు తిరిగి రక్షణ పొందండి’ అని పాటలు పాడుట ప్రారంభించాడు. వెంటనే కఠినులైన జాలరుల గుంపు అతనిమాటలు వినుటకై

సమకూడిరి. అతడు ప్రసంగించ నారంభించుట తోడనే దేవుని అగ్ని ప్రజలపై పడినది. ప్రజలు వణికిరి, కఠినులైన పాపులు విలపించిరి, అతడు ప్రార్థించుచుండగా, అనేకులు తమ మోకాళ్ళపైపడి కనికరముకై మొఱ్ఱపెట్టిరి.

మన సంఘములు మరియు సమాజములు ఇట్టి విప్లవాత్మకమైన రూపాంతరమును పొందనిచో, మన ఆధ్యాత్మిక స్వేచ్ఛయంతా త్వరలో దుష్టత్వము, పాపము అనే అలలచేత తుడిచిపెట్టబడుతుంది. మన దేశము స్వనాశనపు అంచులలో ఉన్నది; కావున ఉజ్జీవము ఒక్కటే దీనికి పరిష్కారము! సంఘము మూర్ఖముగా ప్రార్థించుటలో విఫలమగుటచేత దేశము పెడత్రోవపట్టినది.

చివరిగా ప్రార్థించే జానీ జీవితానుభవాల్ని తరచి చూస్తే, మెధడిస్తు భక్తులలో ప్రథమునిగా పేరు పొందిన యోగ్యుడై తెలివితేటలు లేనివాడైననూ ప్రార్థనాత్మ ద్వారా గొప్ప గుర్తింపు పొందాడు. విజ్ఞాపన కర్తగా నిలిచిడు. తిమోతి వలె సిగ్గు పడనక్కరలేని పని వానిగా నిలిచాడు. స్మశానపు అంచుల్లో నున్న నేటి తరానికి ఉజ్జీవం కావాలని గుర్తించిన నీవు నేను ప్రార్థించుటకు సిద్ధపడగలమా ?



# 32. జాన్‌స్మిత్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : మెధడిస్టుల మధ్య సేవ

వాక్యభాగము : యిర్మియా 33:3

**"నాకు మెఱ్ఱ పెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేయును."**

క్రీస్తు అనుచరులకు క్రీస్తు ఎన్నో మెళకువలను నేర్పించారు. లోకంలో మీకు శ్రమకల్గును ధైర్యం తెచ్చుకోమన్నారు. ప్రతి అనుభవము జీవితంలో ప్రణాళిక భాగంగా నమ్మి ఆశను విడిచిపెట్టక అపజయాలు ఎదురైతే కృంగిపోక నిలిచిఉండాలి. నిరాశ దరి చేరనీయరాదు. ప్రభువు నిరంతరము కాపరిగా మనలను నడిపిస్తూ వుంటే మనలో నుండే నైరాశ్యము, వైరాగ్యము దరిచేరవు. ఆయనలోనే ఆదరణ ఆధారం లభిస్తాయి. జీవితాన్ని జీవించి క్రీస్తు ప్రేమలో సాగిపోవుటకు ప్రయాస పడాలి. ప్రతి విశ్వాసి ప్రార్ధనాపరుడు గనుక ప్రార్ధనే పవర్ అడిగినప్పుడెల్లా అవిపొందామని నమ్మాలి.

సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము మన హృదయాలకు తలంపులకు కావలి వుంటుంది. కనుక అన్ని అవసరాలు తీరాలంటే మోకరించి దేవుడిని మాత్రమే అడిగి పొదుకొను మెళకువలను విశ్వాసి తెలిసికోగల జ్ఞానిగా జీవిస్తాడు. చాలాసార్లు ప్రార్ధనలో అద్భుతాలను సాధించలేకపోవడానికి కారణము ప్రయోగాత్మకంగా ప్రేయర్ వుపయోగించకపోవడమే. తండ్రి మన దగ్గరనే వున్నాడనే నమ్మకంతో ప్రార్ధించాలి. ప్రార్ధన చేసేసి సమస్తము దేవుని చేతికి అప్పగించాలి.

ఇశ్రాయేలీయులు ఆశావాదంతో సముద్రం నీరు కాళ్ళకు తగిలిన వెంటనే నీరు పాయలయ్యాయి ఎవరికైనా గోల్డ్ మెడల్ రావాలనే ఆశ ఉంటే అదృశ్యం మనస్సులో ఉంచుకొని ప్రార్ధించి గొప్ప ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ప్రార్ధించి దృష్టీకరించి వస్తవీకరణ చేసికోవాలి ప్రతి విశ్వాసి గొప్పగా క్రీస్తు కొరకు సేవ చేయాలని వేదిక నెక్కి ధైర్యంగా బోధించుట ఎంత ప్రాముఖ్యమో వ్యక్తిగత సేవ చేస్తూ ఆత్మలను సంపాదించుట కూడా అంతే గొప్పగా భావించాలి.

విశ్వాసిగా ఏరంగంలో కృషి చేస్తున్నారో దానిలోనే గొప్పగా నిలిచి సమర్ధవంతంగా పని పూర్తి చేసి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి.

ప్రార్థించుట క్రియాత్మకంగా గొప్ప సఫలితాలు పొందుట గొప్ప కార్యాలు తలపెట్టి చేయుట విశ్వాసి కర్తవ్యము అట్టి సాధన ద్వారా జాన్‌స్మిత్ నలిగిన మోకాళ్ళు గల మనిషిగా పిలువబడ్డాను. అంతేకాదు గొప్ప వుజ్జీవాన్ని సంపాదించగల్గిన గొప్ప దైవజనునిగా పేరు పొందాడు.

జాన్ స్మిత్ తరచుగా "నలిగిన మోకాళ్ళుగల మనిషి"గా పిలువబడెను. అతని పేరు చాలాసాధారణమైనప్పటికీ అతనిలో సామాన్యమైనదేదియు లేదు. ఆ పేరుగలిగిన అనేకుల కంటే ఇతడు ఎంతో ప్రత్యేకముగా "ఉజ్జీవకర్తయైన జాన్‌స్మిత్"గా ప్రసిద్ధిచెందెను. అతని తండ్రివలే ఇతడును తపన,తృష్ణగల సువార్తీకునిగా గౌరవించబడెను. 1816 నుండి అతడు ఇంగ్లండులోని వెస్లియన్ మెథడిస్టుల మధ్య ప్రయాసపడెను. దేవుని బలమైన ప్రార్ధనా యోధులనేకుల వలె ఇతని జీవితముకూడా కుదించబడినట్లు అగుపడును. కేవలం 15 సంవత్సరాల నమ్మకమైన పరిచర్యానంతరం 1831లో తన 37వ ఏట ఇతడు ప్రభువునందు నిద్రించెను.

దేవునితో నిరంతర సహవాసం స్మిత్ యొక్క పరిచర్యకు మూలరాయియై యుండినది. ఈ విషయములో అతడు ఏ కాలమునకు చెందినవారినైననూ అధిగమించెను. తరచుగా ప్రార్ధన కొరకై సంపూర్ణ రాత్రులను కేటాయించేవాడు. అతని దినసమయమంతా ప్రసవవేదనతోకూడిన ప్రార్ధన చుట్టూ పరిభ్రమించేది. అతడు వేకువజామున 4 గంటలకు లేచి, దేవుని కరుణాపీఠము ఎదుట సాగిలపడి, 3 గంటలపాటు శక్తివంతమైన ప్రార్ధనలో దేవునితో పోరాడేవాడు. వెంటనే ఉదయకాల అల్పాహారము, కుటుంబ ఆరాధన ముగించుకొని, మధ్యాహ్నము వరకు బైబిల్ ధ్యానములో నిమగ్నమైయుండేవాడు. బహిరంగ ప్రార్ధన మరియు సువార్త ప్రకటనలోని అతని శక్తికి అసలు రహస్యం ఇక్కడనే ఉన్నది. రహస్యమందు అతని చూచే ప్రభువు, బహిరంగముగా అతనికి ప్రతిఫలాన్నిస్తున్నాడు. ప్రతి వర్తమానము ప్రార్ధన ద్వారా శు ద్ధీకరించబడెను.

అతడు ప్రార్థించునప్పుడు ధ్యానగది నేల కన్నీళ్ళతో తడిచిపోయేంతగా దేవునితో పెనుగులాడేవాడు. ఇంత ప్రార్ధన అవసరమా, అని కొందరు ప్రశ్నించవచ్చు. ఈ ప్రార్ధనా యొక్క విలువ ఏమిటో అతడు ప్రసంగపీఠము ఎదుట నిలిచినప్పుడు ప్రత్యక్షపరచబడును. అతని బోధపైనున్న అభిషేకమును గూర్చి ఈ ఉదాహరణ తెలియజేయును. "దేవుని ఆత్మ కూడియున్న సమాజము మీదికి దిగెను; అతడు బోధించుచున్నంతసేపు ఉన్న తీవ్రమైన నిశ్శబ్దము వెంటనే ఏడ్పులు మరియు మూల్గులచేత తొలగిపోయెను. ప్రజలు ఒకరి వెంబడి ఒకరు హృదయమందు గ్రుచ్చబడుటచేత గొప్పశబ్దములతో కనికరము

కొరకై మొఱ్ఱపెట్ట నారంభించిరి. సాతాను దుర్గములు కూలద్రోయబడెను". అతడు ప్రసంగించు సమయములో ప్రజలు క్రీస్తుని సంపూర్ణ రక్షణ సత్యముచేత కదిలించబడుటచేత తక్షణమే ఉత్సాహపు స్తుతి ఆరాధనా శబ్దములు పెల్లుబికేవి.

ఓ సందర్భములో కూటము ముగింపులో పశ్చాతప్తులు భీకరముగా విలపించుచుండగా, విశ్వాసులు సహితం వేదనతో పరిశుద్ధాత్ముని లోతైన అభిషేకమును అపేక్షించుచుండగా, వారందరి విలాపములు మరియు కేరింతలను అధిగమించి స్మిత్ యొక్క శక్తివంతమైన స్వరము దేవుని నుండి మరింత విస్తారమైన ఆశీర్వాదము –'పెంతెకోస్తునాటి కుమ్మరింపు' కొరకై మొఱ్ఱపెట్టుచున్నది. కూడిక అయిపోయినప్పటికీ ప్రజలలో అనేకులు అక్కడే నిలిచి, రాత్రంతా ప్రార్థించారు.

స్మిత్ ఎందుకు తీవ్రమైన తపనతో ప్రార్థించి, ప్రసంగించెను? ఎందుకనగా, అతడు తనచుట్టూనున్న నశించిన, నిరీక్షణలేని ఆత్మలపట్ల తన యజమానుని (దేవుని) మృదువైన ప్రేమలో ప్రవేశించాడు. జాన్ స్మిత్ నశించిన వారిపట్ల కలిగియున్న తీవ్రమైన ప్రేమను కాల్డర్స్ ఇలా వర్ణించాడు: "ఉదయం అతడు అనేకగంటలు కన్నీటితో ప్రార్థించుటచేత ఉబ్బిన కన్నులతో క్రిందికి దిగివచ్చుట నేను చూచాను. అతడు తన తపనకు గల కారణాన్ని ఇలా వివరించేవాడు, 'నేను విరిగినహృదయుడను. అవును, నేను దుఃఖితుడను; నా కొరకు కాదుగాని ఇతరుల కొరకు నేను దుఃఖిస్తాను. దేవుడు నాకు ప్రశస్తమైన ఆత్మల యొక్క విలువను గుర్తెరిగే దృష్టిని ఇచ్చాడు; కావున నేను ఆత్మలు రక్షింపబడకుండా బ్రతుకలేను. ఓ దేవా, ఆత్మలను నాకిమ్ము; లేనియెడల నేను చచ్చెదను!' ".

పాపము మరియు భ్రష్టత్వముతో నిండిన ఈ దినాలలో జాన్‌స్మిత్ వంటి ప్రార్థనాపరులు సంఘమునకు అవసరమనెడి సత్యమును ఎవరు నిరాకరించగలరు? మన దేశములో ప్రస్తుత పరిస్థితులన్నిటికంటే భయంకరమైన సంగతి ఏమంటే, వీటన్నిటి మధ్యనున్న సంఘము తనకేమీ పట్టనట్టు నిరాసక్తితో తృప్తురాలైయున్నది. ఉజ్జీవము కొరకై ప్రార్థించి, విలపించువారేరి?



# 33. జేమ్స్ ఫ్రేసియర్

కాలము : 20వ శతాబ్ధము

పరిచర్య : సువార్త సేవ

వాక్యభాగము : మత్తయి 6:6

**" అప్పుడు రహస్య మందుచూచూ నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును."**

క్రీస్తు చెప్పిన ప్రసంగాలలో కొండ మీద ప్రసంగములో చెప్పిన అమూల్య సందేశంలో ఆత్మ విషయం దీనులైనవారు ధన్యులు అనగా ఆత్మ యొక్క అర్థం, దాని శక్తిని ఆశ్రయిస్తే నిజమైన ఉజ్జీవ జ్వాలల తాకిడి ప్రజలంతా అనుభవించగలరు.

ఒక భక్తుని ప్రసంగ సారాంశం మరొక భక్తునికి ఉజ్జీవ కల్గించి మరొక మిషనరీ సేవకుని పుట్టించగల సమర్ధత గలదిగా జానోతాన్ గోఫోర్త్ బోధనల సారాంశం జేమ్స్ ఫ్రేసియర్ స్పష్టంగా నేర్చుకొన్నాడు. కాని అదృశ్యంగా తెర వెనుకనే గుర్తింపు ఎరుగని సేవ చేసిన త్యాగమయి. భక్తుల చప్పట్లు దూరమైన దుప్పట్లు కప్పుకొని మరువబడిన రీతిగా ఒంటరిగి రహస్యంగా చేసే సేవ, సుగంధాలు విరజిమ్మే విరజాజి అందాలు గుర్తుకు తెస్తాయి. 1916 నాటికి తనదైన లిపిని తయారు చేసి అనువాదపని చేయగల్గాడు. కేవలము 2 సంవత్సర కాలంలో 60 వేల మంది బాప్తీస్మం ద్వారా క్రీస్తు సంఘాలుగా చేర్చబడి క్రైస్తవ తెగగా మారుట ప్రభువు దీవించిన సేవా ఫలితమే.

గెత్సెమనె అనుభవంతో క్రీస్తు నేర్పిన పాఠాలు విలువైనవిగా జేమ్స్ నేర్చుకొని, దేవుని చిత్తమే తన జీవితంలో నెరవేరాలని కాంక్షించాడు. సైతాను శక్తులను జయించగల్గాడు. ప్రత్యేకించుకొని ఒంటరిగి చమట రక్తమగునంతగా భారమైన ప్రార్థన చేసి తన కర్తవ్య నిర్వాహణకు సిద్ధమయ్యాడు. జేమ్స్ జీవితంలో సిద్ధపాటు గొప్పది.

అతిప్రశస్తమైన దేవుని సేవకులు కొందరు మరుగైన అనామక జీవితము గుండా వెళ్ళారు. భక్తజనాలచేత ఎరుగబడక, మరువబడినప్పటికీ వారు ఒంటరితనములో, రహస్యముగా వికసిస్తారు. వారి దీనజీవితాలు చార్లెస్ వెస్లీ పాటలో తృణీకరించబడిన ఈ చరణాన్ని తియ్యగా పాడుతున్నట్లు అనిపిస్తుంది: ‘‘దేవునిచేత ప్రేమించబడి, ఘనపరచబడునట్లుగా, మమ్మును అల్పులుగాను, అనామకులుగాను ఉంచుము”. ఆంగ్ల బోధకుడైన విలియం జే ఇలా వ్రాసెను: “ప్రభువు దృష్టిలో ఘనులైన అనేకులు కేవలం గుడిసెలలో నివసిస్తూ, బహు అరుదుగా తెలియబడ్డారు...”

చైనా ఇన్‌లాండ్ మిషన్‌కు చెందిన జేమ్స్ ఫ్రేసర్ అట్టి దేవుని ఎన్నికలోని దైవజనుడు; అతడు సంపూర్ణముగా మరుగున ప్రయాసపడుటకు ఇష్టపడ్డాడు. ఈ ప్రతిభావంతుడైన దైవజనుడు గొప్ప బోధకుడు, బహుభాషావేత్త, సంగీత విధ్వాంసుడు మరియు ఇంజనీరు. అందరిచేత మరువబడిన లీసు తెగప్రజల ఆత్మరక్షణ కొరకైన హృదయవాంఛతో అతడు 1910లో చైనాకు వచ్చాడు. లీసు జాతిని సంపాదించుటకై సమర్పించుకొన్న కారణంగా అతడు కూడా మరువబడినాడు. కొన్ని సంవత్సరాలపాటు చైనా పడమర భాగాన ఉన్న పర్వతశ్రేణికి ఆవల రహస్యంగా జీవించాడు. కొద్దిమంది మాత్రమే అతని ఎరిగినారు. సంగీతప్రదర్శన శాలకు బదులుగా అనాగరిక ప్రజల మధ్య బ్రతుకుటను కోరుకొన్న ఈ ప్రతిభావంతుని వెనుక ఎంతోగొప్ప మర్మముండినది. ఈ మిషన్ ఫీల్డులో తన తలాంతులను పూడ్చివేసి, వ్యర్థపరచుట ఘోరతప్పిదమని అనేకులు అతనిని హెచ్చరించారు. అయినప్పటికీ అతని ప్రార్థన మరియు ప్రేమపూర్వక పరిచర్య ద్వారా లీసు ప్రజలను దెయ్యపు ఆరాధనా బానిసత్వము నుండి యేసుక్రీస్తు వైపునకు ఆకర్షించుటకై దేవుడు అతనిని వాడుకొనెను. అతికష్టమైన లీసు భాషపై పట్టుసాధించడమే కాకుండా, స్వతహాగా “ఫ్రేసర్ స్క్రిప్ట్”అను లిపిని తయారుచేసి, లేఖనాలను దానిలోనికి అనువదించెను. 1916నాటికి లీసు ప్రజల మధ్య గొప్ప ఆత్మకదలిక కలుగుటచేత కేవలం రెండు సంవత్సరాలలో 60వేలమంది బాప్తిస్మములు పొందిరి. లీసు సంఘము అభివృద్ధి చెందుచూ, ప్రపంచములో అతివిస్తారమైన క్రైస్తవతెగగా రూపుదిద్దుకొంది.

ఫ్రేసర్ యొక్క విజయము అతని ప్రభావవంతమైన తలాంతులు మరియు అమితమైన జ్ఞానమునుబట్టి కలుగలేదు. అనేకులు పడిపోవు విషయములో అతడు విజయుడైనాడు, ప్రార్థన ద్వారా దేవుని తాకుట ఎట్లో అతడు నేర్చుకొన్నాడు. పర్వతముల వెలుపల ఒంటరిగా, మరుగుగానుండుటచేత తన ప్రతిఅవసరమునకై దేవునిపై ఆధారపడుట తప్పనిసరియైనది. నిజమైన ఫ్రేసర్‌ను తెలిసికొన వలెనంటే అతని ప్రార్థనను తప్పక వినాలి. ప్రార్థన అతనికి ఊపిరి సమానము; ప్రార్థనలో అతడు సమయం నుండి నిత్యత్వములోనికి అడుగు పెట్టేవాడు. మనలో అనేకులకు ప్రార్థన అనునది ప్రధాన అవసరం కాదుగాని చివరి ప్రయత్నం. ఫ్రేసర్ తన అనుభవము ద్వారా ఎడతెగక ఆసక్తితో ప్రార్థించుట అలవర్చుకున్నాడు. తరచుగా ఆ పర్వతశ్రేణి ఈ దైవజనుని హృదయవేదనను, దీనమైన విన్నపములను వీక్షించెడిది; అతడు తన ప్రార్థనను నిమిషముల చొప్పున కాక గంటల చొప్పున లెక్కించేవాడు. అతడు కేవలం ప్రార్థనను పలికేవాడుకాదు గాని ప్రార్థనలో ప్రసవవేదన చెందేవాడు. ప్రార్థనలో పెనుగులాడటం మరియు వేదననొందడం ఆత్మీయంగా ఎంత ఆవశ్యకమో అతడు ఎరిగినాడు. అతడు ఇలా వ్రాసాడు: “హన్నా

దేవునికి ప్రార్థించినప్పుడు ఆమె హృదయములోని వేదన మనలో ఎంతమంది కలిగి యున్నాము? అసలు మనము ఎన్నిసార్లు ప్రభువు ఎదుట 'బహుగా దుఃఖాక్రాంతుల మైనాము'? మనము ఎంతోఎక్కువగానే ప్రార్థించియుంటాము గానీ ఆమెకున్న లోతైన భారము మనకు లేదు. బహుశా మనము మోకాళ్ళపై చాలాసమయము గడిపియుండవచ్చు, కానీ మన హృదయాలు మనము అపేక్షించేవాటికొరకైన వేదనతో నిండియుండలేదు. నిజమైన విజ్ఞాపన హృదయవాంఛ లేకుండా కలుగదు; ఆ హృదయవాంఛ అనునది ఈ భూలోకసంబంధమైనది కాక, మన పాపహృదయాలనుండి ఉద్భవించినదికాక, కేవలం దేవుడు తానే మనలో చొప్పించినది. ఓ అట్టి వాంఛ, ఓ హన్నాకున్న భారము, నాలో మాత్రమే కాక ఈ పేదఅన్యఅభాగ్యుల కొరకై ప్రార్థించేవారందరిలోనూ కలుగునుగాక!

సిగ్గుకరమైన విషయమేమంటే, మనలో అనేకులకు మన పూర్వభక్తులకుండిన కొన్ని ప్రాథమిక ఆత్మీయ క్రమాలు మనకు క్రొత్తగాను, అసలు తెలియనివిగాను ఉన్నవి. ప్రార్థించే పరిశుద్ధుల యొక్క అతిశక్తివంతమైన ఆయుధము ఏమనగా, "అంతము వరకు ప్రార్థించుట". ఫ్రేసర్ ఈ ప్రభావపూరిత వాస్తవాన్ని ప్రోత్సహించుటే గాక పాటించాడు. దీన్ని అతడు ఇలా వ్రాసాడు: "మనము అతిభీకరమైన పోరాటమునకు సిద్ధపడియుండ వలెను; అన్నిఆయుధాలు ధరించి, నిలబడి, అంతము వరకు పోరాడి, యుద్ధభూమిలో విజయఢంకా మ్రోగించాలి. చివరివరకూ పోరాడకుండుట వలనేగదా మనము అనేక ప్రార్థనలకు జవాబును పొందలేకపోయాము. ప్రతిఫలము ఆశించినంతలోనే ప్రత్యక్షమవ్వక పోతే, క్రైస్తవుల హృదయాలు భేజారిపోతాయి; అది యింకా ఆలస్యమైనయెడల ఇక వారు దాన్నిపూర్తిగా విరమించుకుంటారు. అసంపూర్ణమైన కట్టడాలు మొదలైనవాటికి 'ఫలానావాని వెఱ్ఱితనము'అనే పేరు పెట్టడం మీకు తెలుసు. మనలో కొందరి ప్రార్థనలకు అట్టిపేరు సరిపోతుందేమో నని నేను ఆశ్చర్యపోతున్నాను. లూకా. 14:28-30 కట్టడాలకు మాత్రమేగాక ప్రార్థనలకు కూడా సరిపోతుంది. విశ్వాస సహితంగా ప్రార్థించే ముందు మనము చెల్లించవల్సిన వెలను అంచనావేయాలి. మనము దానిని చెల్లించుటకు ఇష్టపడాలి. మనము వ్యాపారము చేయాలి. మనము పరిస్థితుల గుండా చూడగల్గాలి (ఎఫె. 6:18). దెయ్యపు శక్తులతో పోరాటము అనునది అనుదిన ఆత్మీయ జీవిత సాధకం. ఆత్మీయ పోరాటము అనునది ఖాళీ సమయములో నేర్చుకొనే వ్యాపకము కాదు గాని మనము చీకటి రాజ్యమును ఎదిరించినప్పటి నుండి మనపై జరుగును. 1913-14 కాలములో జేమ్స్ ఫ్రేసర్ తీవ్రమైన ఆత్మీయ పోరాటాన్ని ఎదుర్కొనుటచేత అనేకులు నిర్లక్ష్యం చేసే విషయాలను అతడు ఎదిరించుటకు బలవంతము చేయబడినాడు. ఆత్మీయముగా అంధులైన లీసు ప్రజలను చేరగానే, అతడు వెంటనే చీకటి దాడికి ప్రధాన లక్ష్యంగా

మారాడు. అతడు నిస్సహాయపరచే నిరాశ, కృంగుదలకు లోనగుట కనుగొన్నాడు. దేవునియందు అతని విశ్వాసపు పునాదినే ప్రశ్నించుట ప్రారంభించాడు. ఆ రాత్రింబవళ్ళు జరిగిన పోరాటములో అతని పునాదులు తీవ్రముగా కదిలించబడుటచేత, దీనివెనుక తన్ను ఓడించుటకై ప్రయత్నించుచున్న 'చీకటిశక్తుల ప్రభావము'న్నదని అతడు గ్రహించాడు. తరతరాల దుష్టుడి కంచుకోటను ఆక్రమించుటకై అతడు సాహసించాడు. కావున మొదట, ఆసక్తిచూపిన లీసు ప్రజలపై ప్రతీకారం జరిగింది. తరువాత అతనిపై దాడి జరిగినది; ఆత్మీయంగా ఇది జీవన్మరణములు సంగ్రామం.

ఈ ఆత్మీయ పోరాటములో సమయోచితంగా అతనికి అందిన జెస్సీ పెన్ లెవిస్‌చే ప్రచురింపబడిన 'జయించువాడు'అను పత్రిక ఎంతగానో బలపరిచింది. "చీకటి శక్తినుండి విడుదల కేవలము సిలువ శక్తితో ఎదిరించుటవల్లనే కలుగును అని అది(ఈ పత్రిక) నాకు చూపింది. నేను స్వతహాగా ఇంజనీరును కావున, వస్తువులు పనిచేయుటను నేను నమ్ముతాను. అవి పని జరిగించాలని నేను ఆశిస్తాను. ఒకరు వినే ఆత్మీయ బోధలో అధికశాతం పనిచేయకపోవడం నేను గమనించాను. సత్యమును గూర్చిన నా వ్యతిరేకభావాలన్నీ విరిగిపోయినవి. మన జీవమైయున్న యేసుకు సమస్తమును విడిచిపెట్టుటయను ఆశీర్వాదకర సత్యము ఆ సమయములో నాకు అక్కరలేదనిపించింది. సిలువ ఆధారంగా వానిని ఎదిరించుటను గూర్చిన సత్యము నాకు వెలుగునిచ్చింది. అది పనిచేయడం నేను చూచాను. దాహము చేత సొమ్మసిల్లిన వానికి శ్రేష్టమైన చక్కని,చల్లని నీరు ప్రవహించినట్లుగా, నా స్థితి అగుపడినది. ఎవరి సహాయము కొరకై సంప్రదించినా, వారు ఇదిగో ఈ సత్యము లేక ఆ సత్యము విజయానికి రహస్యము అని చెప్పవచ్చు. కాదు, మనకు వివిధ సందర్భాలలో వివిధ సత్యములు అవసరం. కొందరు 'ప్రభువువైపు చూడుము' అని చెప్పవచ్చు. అయితే, 'అపవాదిని ఎదిరించుడి'(యాకో. 4:7), లేఖనము చెప్పుచున్నది; నేను ఈ సత్యం పనిచేయుట అనుభవించాను. అప్పటివరకున్న నిరాశ అంతరించినది. ఆత్మీయ జీవితములో అవసరమైన సందర్భాలలో విజయము పొందవచ్చునని కనుగొన్నాను. ప్రభువు తానే 'సాతానా, నా వెనుకకు పొమ్ము'అని దానిని ఎదిరించినట్లుగా మనము చూడగలము. నేను, దీనమనస్సుతో ఆయనమీద ఆధారపడుచు, ఆ పనే చేసాను. లేఖనములలోని వాగ్దానములను ఆయుధములుగా చేబూని దుష్టుని ఎదిరించాను. అవి పనిచేసినవి. వెంటనే భయంకరమైన ఆ వ్యతిరేకత పారిపోవడం ప్రారంభించినది.

అతని జీవిత చరమాంకములో జేమ్స్ ఫ్రేసర్, మరో ఆత్మీయ పోరాటములో నున్నట్లు కనుగొన్నాడు. అనేకులు విజయవంతమైన పరిచర్యగా భావించిన దాని విషయమై అతడు ఎంతోఅధికమైన అసంతృప్తికి లోనైయ్యాడు. మునుపెన్నడూ లేనివిధంగా అతడు


తన మిషను పొలములో మరియు స్వదేశములో నిజ ఉజ్జీవము యొక్క తీవ్రమైన అవసరతను గుర్తించాడు. దేవుని మహిమ యొక్క శక్తివంతమైన ప్రత్యక్షత కొరకై అతని హృదయము నిరీక్షించింది. దేవుడు మనలో నూతన నిరీక్షణను పెట్టినట్లయితే, ఆయన పనిచేయుటకు పూనుకొనుచున్నాడని మనము ధృఢముగా నమ్మవచ్చును. ఫర్లో అనుప్రాంతములోనుండగా, మిషనరీ ఉజ్జీవకర్తయైన జోనాతన్ గొఫోర్త్ యొక్క బోధ వినుటద్వారా అతని నిరీక్షణ నిశ్చయపరచబడినది. ఫ్రేసర్ జీవితములోని ఈ ప్రాముఖ్య ఘట్టము గూర్చి అతని భార్య ఇలా వివరించినది: “ఆ వృద్ధదైవజనుడు మాటలాడుటకు నిలుచుండగా, దేవుని సన్నిధి ఆ గదియంతా ఆవరించినది; అతడు మాటలాడ నారంభించగా, ఆ మాటలలోని శక్తిచేత మేము కరిగిపోయాము. ఎందుకనగా గొఫోర్త్ దేవుని నుండి నిస్సందేహముగా దైవవేశమును పొందియున్నాడు. గోఫోర్త్ తన చైనా పరిచర్యలో చూచిన గొప్పఉజ్జీవములను గూర్చి ఫ్రేసర్ అంతక్రితమే విన్ననూ, అతని బోధ విన్నప్పుడు మరువలేని మధురానుభూతి పొందాడు; అంతేగాక అతని ఆత్మలో గొప్పభారము మోపబడినది. అసలు దేవుడు వాగ్ధానము చేసిన శక్తితోనే మనము పనిచేయుచున్నామా? అనేది పెద్దప్రశ్న”.

తన భర్తపొందిన నూతన భారమును గూర్చి ఆమె ఇలా వ్రాసింది: “అతడు లక్షలాది నశించుచున్న చైనీయులు మరియు అతికొద్ది మంది మిషనరీలను చూచాడు; వారి రక్షణ కొరకై క్రొత్తమిషనరీల అవసరతను చూసి, అంతకంటే ముఖ్యముగా, అక్కడ పనిచేయున్న మిషనరీలు మహాగొప్పశక్తితో నింపబడుట ఎంతో ప్రాముఖ్యమని గ్రహించాడు. తన స్వదేశములో మరియు బయటకూడా సంఘము ప్రపంచము మీద ఎంతోఅల్పమైన ప్రభావమును చూపుటవల్ల అతడు భారభరితుడయ్యాడు. గంటలకొద్దీ ప్రార్ధనలో గడుపుచూ, మనకు మాదిరిగా అపోస్తలులు మరియు మన శక్తికొరకై పెంతెకోస్తు తట్టునకు తిరుగవలెనా అని ఆలోచించాడు”. 1930 ప్రారంభానికి, ఉజ్జీవాన్ని అపేక్షించువారిలో ఫ్రేసర్ ఒక్కడేలేడు. ఇప్పుడు ఉజ్జీవము కొరకైన అరుపులు అనేకమంది మిషనరీలు మరియు చైనా క్రైస్తవుల హృదయాల నుండి ఏకముగా పెల్లుబుకుచున్నవి. ఫ్రేసర్ ఈ ఉజ్జీవ ప్రయాసలో ఆండ్రూ గీ మరియు జాన్ సంగ్ మొదలైన సహకారులను కనుగొన్నాడు. వారు కలసి శక్తివంతమైన ప్రార్ధనలో, అనేకసార్లు తెల్లవారుజాము వరకు సైతం ఆనందించారు. చైనాలో గడిపిన సమయమంతటిలో ఈ దినాలను సంతోషకర మైనవిగా అతడు అభివర్ణించాడు. బెర్తా స్మిత్ మరియు మేరీ మోన్సన్ మొదలైనవారితో షాంటుంగ్ ఉజ్జీవము కలిగిన మహిమకరమైన దినములవి. చైనా ఇన్‌లాండ్ మిషన్‌కు చెందిన అన్నా క్రిస్టియన్‌సన్ మరియు ద లిటిల్ ఫ్లాక్ వ్యవస్థాపకుడైన వాచ్‌మన్ నీ

మొదలైనవారు కూడా ఆ సమయములో ఉజ్జీవ ప్రతిఫలాలను కోయుచున్నారు. సేవకుడెవరైనప్పటికీ సందేశముమాత్రం ఒక్కటే: 'రహస్యపాపములను ఒప్పుకొనుట, పరిపూర్ణ పశ్చాత్తాపము కొరకైన పిలుపు, లోటును తిరిగి పూడ్చుకొనుటను గూర్చిన ఆవశ్యకత, క్రీస్తు రక్తము మరియు పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా కలిగే అత్యధిక విజయము కొరకైన నిరీక్షణ'.

"పరలోకరాజ్యము బలాత్కారముగా పట్టబడుచున్నది, బలాత్కారులు దాని నాక్రమించు కొనుచున్నారు" (మత్త. 11:12). జేమ్స్ ఫ్రేసర్ యొక్క జీవితము ఈ వాక్యమునకు చక్కని దృష్టాంతము. ఫ్రేసర్‌వలె మనముకూడా దీనత్వమును ధరించి, విశ్వాస పోరాటములో యుద్ధమునకై పరుగిడాలి. మన ప్రార్థనలు ఆచారబద్ధమైన మరియు మతపరమైన వాగ్భూషణమును అధిగమించాలి. ప్రసవవేదనతో కూడిన ప్రార్థన యొక్క భీకరమైన మూల్గులు మరియు కేకలు మనకు ఎంతోఅవసరం. దుష్టుని మీదను, మన స్వఅతిశయ పాపము మీదను ప్రార్థనలో ఎట్లు దాడిచేయవలెనో మనము నేర్చుకొనవలెను. ధృఢవిశ్వాసముతో దుష్టుని శక్తులను ఎదిరించి, సమస్త పరిశుద్ధత మరియు దీనత్వముతో తనకు విధేయులగు ప్రజల కొరకై రాజైన యేసు కనిపెట్టుచున్నాడు (యాకో. 4:7). రోషముతోకూడిన విశ్వాసము లేనిచో దీనత్వము నిరాశగా మారును మరియు విరిగినలిగిన దీనమనసు లేకుండా విశ్వాసము కేవలము ఊహాగానముగానే మిగిలియుండను. ఆత్మవిషయమై దీనులైనవారు ఆత్మయొక్క అధికారము మరియు శక్తితో నడుచుకొనుట నేర్చినప్పుడే, నిజఉజ్జీవపు విజయము తప్పక కలుగును.

చివరిగా నెహెమ్యా కట్టుదలరండి అంటూ ప్రాకారము నిర్మించాలనే ఆశ పెట్టుబడిగా విజయము సాధించాడు. సేవా ఫలితాలను ఆశతో నిరీక్షించి కష్టపడి పనిచేసిన జేమ్స్ ధన్యుడు దేవునితో ఆధారపడిన వారెన్నడూ సిగ్గుపడరు. విజేతలుగా చిరస్మరణీయులై సాక్షి శేషులై కీర్తి శేషులయ్యారు. నన్ను బలపర్చువానియందే సమస్తము చేయగలనని ప్రతి విశ్వాసి నిరీక్షించి ధైర్యంగా జీవించాలని ఆశిద్దాం. మనమంతా ఫలభరిత సేవ చేయాలని ప్రార్థన చేద్దాం.



# 34. జాన్ వెస్లీ రెడ్ ఫీల్డ్

కాలము : 17వ శతాబ్దం

పరిచర్య : ఉజ్జీవం గల సువార్త సేవ

వాక్యభాగము : యెహోషువా 7:12

**"శాపగ్రస్తులైన వారిని నిర్మూలము చేసితేనే తప్ప నేను మీకు తోడై యుండను."**

క్రీస్తును వెంబడించి వీధులలో సువార్త చాటిన గత తరాలలో క్రైస్తవులలో కొందరు కరకుసువార్తను కరకు పద్ధతిలో కరకు జనాలను ప్రచారము చేసిన భక్తులలో జాన్ వెస్లీ రెడ్ ఫీల్డ్ ఒకరు. యింటి పై కప్పు నుండి స్నేహితుని దించిన నలుగురు స్నేహితులలో విశ్వాసముతో పాటు ఆశ అనగా నిరీక్షణ గొప్పగా ఉంది. రక్తస్రావ రోగి కూడా ఆశావాదంతో క్రీస్తును సమీపించి అద్భుత స్వస్థత పొందించి మెషె తల్లి కూడా గొప్ప ఆశావాదంతో తన కుమారుని మూడు నెలలు దాచి కాపాడింది. ఆశావాది గులాబీలను చూస్తే నిరాశావాది ముళ్ళు చూస్తాడు. ప్రతి ఒక్కరిలో మంచి చూస్తూ మంచి విశ్వాసులుగా జీవించే ప్రయత్నం ప్రతి వ్యక్తి చేయాలని సుబోధలన్నీ నేర్పిస్తాయి. గొప్ప బోధల ద్వారా మూల వ్యక్తులుగా మారిపోగలరు. ప్రతికూల ఆలోచనలతో ప్రతిబంధకాలు గనుక ఏ రంగంలోనైనా విజేతలుగా నిలిచినవారు ఎన్నో సమస్యలు శ్రమలు బాధలు ధైర్యంగా తట్టుకున్నవారే. సోమరిగి నిద్రపోతులుగా సైతాను వ్యక్తులను మార్చకుండా చూచుకోవాలి. ప్రజలను మేల్కొలిపి ప్రసంగాలు చేసిన జాన్ వెస్లీ రెడ్ పీల్డ్ పశ్చాత్తాపం, సిలువ శక్తిని గూర్చి భారంతో ప్రసంగించు సమర్థునిగా జీవించాడు. చాలా మంది భక్తులు చేయగల్గినది అదే అంశంములపై కేంద్రీకరించుటయే. మంచి స్నేహితులుగా విశ్వాసి జీవించాలంటే క్రీస్తు చెప్పిన మాటల్ని నమ్ముట అవసరము.

నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును. దుర్ధశతో అట్టివాడు సహోదరుడుగా నుండును. నన్ను స్నేహితుడని పిలవండని శిష్యులలో క్రీస్తు తెల్పారు. మన దోనాల నుండి తప్పించి మనలను మంచి దారిలోనికి మళ్ళించేవారు మంచి స్నేహితుడు.

క్రీస్తుతో స్నేహం అత్యవసరము. ఆ స్నేహము మధురమైనది. అందరితో మరలా స్నేహితుడిగా క్షేమాన్ని కాంక్షించి సేవ చేసిన జేమ్సు ధన్యుడు.

ఏ భక్తునికైనా గొప్ప ప్రసంగీకునిగా ప్రభు సేవకునిగా ప్రతిభ కల్గిందంటే కేవలము మోకాళ్ళపై క్రీస్తు అందించిన శక్తి సామర్థ్యత. జాన్‌వెస్లీ గారి సేవా ఫలితాలన్నీ ప్రభువు యిచ్చిన ప్రత్యేక తలాంతుల ప్రభోదమే.

ఎన్నడూ నిరుత్సాహంరానీయని ఉత్సాహపూరిత సేవ చేసిన జేమ్స్ గారి విజయ రహస్యము దేవుని చిత్తానికి సంపూర్ణంగా అర్పించుకున్న తన జీవితమే. స్వంత శక్తిపై ఆధారపడిన వ్యక్తులెన్నడూ విజేతలు కాలేరు.

వేకువనే వేదికే క్రీస్తు సన్నిది విశ్వాసి పెన్నిధి కదా !

కేతరిన్ బూత్ గారి కలమునుండి వెలువడిన క్రింది పలుకులు నులువెచ్చని, నామకార్థమైనవారిని కుదిపివేస్తాయి: “అనేకమంది ఏలాగు ఉండవలెనో అది గుర్తించలేరు”. ఎందువలెనంటే “పాపపు గాఢనిద్రలో పడవేయుట” అపవాది ఉపయోగించు గొప్పసాధనమైయున్నది. గనుక అపవాది మనము ఇంక ఏమి చేసినా అది పట్టించుకోదు. మనము ఎంతో కమ్మని పాటలు పాడవచ్చు, మంచి బోధలు చేయవచ్చు, మరణించువరకు ప్రార్థనలు వల్లించవచ్చు మనము ఇతరులను నిద్రనుండి మేల్కొల్పనంత వరకు అపవాది మనలను పట్టించుకొనదు. అయితే ఈ గాఢనిద్రలోనున్న పాపిని మనము మేల్కొల్పినట్లైన అది పండ్లు కొరుకుచూ అది మనమీదపడును. “ప్రజలను మేల్కొల్పుట” యే మన పనియైయున్నది. జాన్‌వెస్లీ రెడ్‌ఫీల్డ్‌గారు నిద్రించుచున్న సంఘమును మేల్కొనునట్లుగా చేసిరి. రెడ్‌ఫీల్డ్ ప్రార్థించి లేక బోధించిన పిదప ప్రజలు క్రీస్తుచేత ముట్టబడినవారై వచ్చినప్పటికంటే బహువిరుద్ధమైన స్థితిలో వారి వారి గృహములకు వెళ్ళెడివారు. రెడ్‌ఫీల్డ్ పరిచర్య ద్వారా ప్రభావితులై పాపమునకు దాసులైన అనేకులు పశ్చాత్తాపము మరియు రక్షణలోనికి నడిపించబడి, సంపూర్ణముగా విడుదలనొందిరి. అతడు ఎక్కడ ప్రసంగించిననూ సంఘము వెంబడి సంఘము ఒకేరీతిలో ప్రభావితము చేయబడినవి.


ఓ సందర్భములో రెడ్‌ఫీల్డ్ గారు తన హృదయములో లోతైన భారము నింపిన అంశమును బోధించుటకై ప్రసంగ పీఠము ఎదుట నిలబడిరి. అనేక సంవత్సరాలుగా నిజరక్షణ లేకుండా జీవిస్తున్నవారు, సువార్త పరిచర్యను తరచిచూచినవారు మరియు వారియెదుట ప్రభువైన క్రీస్తుయొక్క సత్యమును జీవించి చూపినవారిని చూసినప్పటికీ తమ జీవితమును మార్చుకొననివారిని గూర్చి ఎటువంటి సంకోచము లేకుండా బోధించనారంభించెను. పశ్చాత్తాపము మరియు క్రీస్తు సిలువ అను ఇరుకు మార్గమును తృణీకరించిన వారిని భారభరిత హృదయవేదనతో హెచ్చరించెను. రెడ్‌ఫీల్డ్‌గారు బోధించుచుండగా పరిశుద్ధాత్మ దేవుడు సమాజమంతటిని పాపపు ఒప్పుదల చేత కదిలించెను. కొందరు ప్రసంగ పీఠము ఎదుట బోర్లపడగా, అనేకులు అక్కడికి వెళ్ళకముందే రోదించుచూ సాగిలపడిరి. దేవునిఆత్మ చేత నరుకబడిన (కదిలించబడిన)

వారు నిస్సహాయులుగా ఒకరిపై ఒకరు పడిపోవుటచే రహదారులు కొన్నిగంటలపాటు మూయబడినవి. ఇదే సమయములో కొన్ని మైళ్ళదూరము వరకు తమ ఇండ్లలో ఒంటరిగా ఉన్న అనేకులుకూడా దేవుని శక్తి చేత తాకబడిరి.

జాన్‌వెస్లీ రెడ్‌ఫీల్డ్ తన్ను గూర్చి ఈ విధంగా చెప్పెను: "దేవుడు నన్ను కరుకు వానిగా చేసి, కరుకువారి కొరకై తన కరుకైన సువార్తను అప్పగించెను". అతడు వెళ్ళిన ప్రదేశములన్నిటిలో పరిశుద్ధతను గూర్చి నిర్మొహమాటముగా బోధించెను. ఇది కొన్నిసార్లు కొంతవ్యతిరేకతను కలిగించినప్పటికీ ఎంతోగొప్ప ప్రతిఫలమును ఇచ్చెను. మృతసంఘములు ఉజ్జీవింపబడినవి, నూతన సంఘములు నిర్మింపబడినవి మరియు వ్యాధిగ్రస్తులనేకులు స్వస్థతనొందిరి. రెడ్‌ఫీల్డ్ సిద్ధాంతము మరియు అభిషేకము పుస్తకములనుండి పొందినది కాదు గానీ ప్రార్థనలో ఉద్భవించినవి. తరచుగా అతడు మరణకోరల్లోనున్నట్లు ప్రార్థనలో పోరాడుచూ మూల్గులిడేవాడు; అప్పుడు విజయము నొందేవాడు. ప్రజలు కేకలు వేసి, ప్రార్థించి, పశ్చాత్తాపడేవారు; వారు తమ బలమును పూర్తిగా కోల్పోయి, దేవునికి విధేయత చూపుటకు వాగ్దానం చేసిన పిదపనే తిరిగి బలమొందేవారు. అతని పరిచర్యలో దైవికశక్తిచేత జరిగే ఇట్టి అద్భుతమైనకార్యాలు విరివిగా జరిగేవి. న్యూయార్క్‌లో అతడు ప్రసంగించునప్పుడు, పరిశుద్ధాత్ముని ఒప్పుదలకు తట్టుకొనలేక సమావేశపు గదియొక్క వెనుక తలుపుగుండా ప్రజలు పరుగులెత్తేవారు. అప్పుడు దేవుని శక్తి తాకుదల చేత వీధులలోనే కూలబడిపోయేవారు. వారు కొన్నిసార్లు మద్యముతో మత్తులైనారనుకొని జైలుకు తరలింపబడేవారు. మొదటి రాత్రి నుండి ఒకరి వెంబడి ఒకరు ఒకప్పుడు తిరుగుబాటుదారులైన పాపులు మార్పునొంది, పశ్చాత్తాపముతో, దేవుని స్తుతించుట చూచినప్పుడు అక్కడి అధికారులు హర్షించారు.

రెడ్‌ఫీల్డ్‌గారి విజయ రహస్యము అతడు యేసుక్రీస్తు మీద సంపూర్ణముగా మరియు ఎన్నడూ వెనుతీయక ఆధారపడడమే! అనేక అనుభవముల ద్వారా అతడు యేసుకు వేరుగానుండి ఏమియు చేయనేరడనే విషయాన్ని గ్రహించాడు. మన అహంకారము మరియు స్వయంశక్తిమీద ఆధారపడుట వల్లనే మనము సమూల మార్పును తెచ్చుటలో విఫలమగుచున్నాము కామా? మనము యేసు మీద ఆధారపడుటలో ఉన్న విశ్రాంతి మరియు వినోదాన్ని కనుగొనాలి. మనము పశ్చాత్తాపముతో మన స్వయంశక్తిమీద ఆధారపడే స్వంత పద్ధతులను మరియు కార్యక్రమములను విడనాడి యేసు పాదముల యొద్ద దీనత్వముతో ప్రార్థించుటయను "ఉత్తమమైన దానిని" కోరుకోవాలి(లూకా. 10:38-42).

చివరిగా క్రీస్తును ప్రేమించి సేవించిన వారి సుబోధలు విభిన్నాలు అయిననూ గమ్యం ఒక్కటే పరలోక వారసులగుటకు క్రీస్తు రక్తము ద్వారా రక్షణ అనుభవం పొందుట నమ్మి బాప్తీస్మము పొంది క్రీస్తు సహవాసం కోరు భక్తులతో ఆత్మీయంగా ఎదుగుట అత్యవసరము ప్రతి విశ్వాసి జీవితానుభవం నేర్పించే విలువైన పాఠము నామకార్థ క్రైస్తవులుగా నున్నవారు, భక్తిగా నుండియు శక్తిని ఆశ్రయించని వారు, అనేక సంవత్సరాలుగా నిజరక్షణ పొందని అభాగ్యులు సువార్త అసలు వినే బాగ్యము నోచుకోనివారంతా జాన్‌వెస్లీ రెడ్ ఫీల్డ్ గారి సేవల ఫలితంగా నిజక్రీస్తు వెలుగులో జీవించే ధన్యత పొందారు. అట్టి సేవ నేటి తరంలో అత్యవసరమని ప్రతి క్రైస్తవుడు గ్రహించే తరుణమిదే. చదువరీ లెమ్ము తేజరిమ్ములు వెలుగువచ్చియున్నది.



# 35. జాన్ జి. పేటన్

కాలము : 1824 –1907

పరిచర్య : అటవీకుల మధ్య సువార్త సేవ

వాక్యభాగము : యోహాను 17:20

**" తండ్రి నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారు మన యందు ఏకమై యుండవలెనని ప్రార్థించుచున్నాను. "**

ప్రభువు సేవలో హింసలపాలై మరణించి క్రీస్తు కొరకు తమ విలువైన ప్రాణాలను త్యాగము చేసిన మిషనరీ సేవకులను ఎలా ప్రశంసించాలో తెలియక మౌనంగా నున్న వారెందరోవున్నారు. గోధుమ గింజ భూమిలోపడి చావాలి. లేకపోతే ఫలించదు. 1839వ సంవత్సరంలో జాన్ విలియమ్స్ అతని స్నేహితుడు హరిస్ యిద్దరూ సువార్త సేవార్థము న్యూ హైబ్రిడీస్‌కు వెళ్ళారు. అక్కడ అడవి మనుష్యులు వారిద్దరినీ కొట్టి చంపారు. 18 సంవత్సరముల తర్వాత జి.యస్.గారిడన్ అతని భార్య కలిసి అదే స్థలములో సేవ చేసారు. 1861లో వారిని కూడా చంపేసారు. 1872 గార్డన్ సోదరుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఆ పిమ్మట టానర్ నిస్బెట్ అనే యిద్దరు దైవ సేవకులు ఉన్నా అనే ఆటవికద్వీపానికి సేవ కోసం వెళ్ళారు. కేవలము 7 నెలల్లో వారికి ప్రాణాపాయం సంభవించింది. తప్పించుకోగల్గారు. ఆ రోజుల్లో జాన్ పేటన్ సేవార్థం అక్కడికి వెళ్తానన్నాడు. అక్కడకు వెళ్ళి గొప్ప సేవ చేసి వారి భాష నేర్చుకొని చేసిన సేవ ఫలితంగా ఎందరో రక్షింపబడ్డారు. 16 వేల మంది ద్వీపవాసులు ప్రభునామం గానం చేసే వరకు నిరంతర నిర్విరామ సేవచేసాడు. ఆ స్థలంలో క్రైస్తవ సంఘాలు, బిడ్డలు సంస్థలు వెలిసాయి. తన ప్రాణం రక్షించాలనుకుంటే పోగొట్టుకుంటారు. ప్రభు నిమిత్తము పోగొట్టుకొనేవాడు రక్షించుకొనును.

జాన్ జి. పేటన్ స్కాట్‌లాండ్‌లో ఒక భక్తి కలిగిన కుటుంబంలో 1824వ సంవత్సరములో జన్మించెను. ఇతని తండ్రి ఒక చిన్న వ్యాపారస్థుడు. అయితే పవిత్రమైన జీవితాన్ని జీవిస్తూ, ప్రార్థనలో ఎక్కువ సమయం గడిపేవాడు. తన తండ్రి పవిత్ర జీవిఆన్ని చూచిన పేటన్ చిన్న వయస్సులోనే క్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించెను. పన్నెండు సంవత్సరాల వయస్సులోనే గ్రీకు, లాటిన్ భాషలు అభ్యసిస్తూ తండ్రికి వ్యాపారములో తోడ్పడేవాడు. తరువాత దేవుని సేవ చేయాలనే ఆశతో వేదాంత విద్యను కూడా అభ్యసించెను. పేదవారి మధ్య సేవచేస్తూ త్రాగుబోతులు, వ్యభిచారులు,


నాస్తికులుగా ఉన్నవారి మధ్య క్రీస్తు ప్రేమను ప్రకటించి అనేకులను యేసువైపు త్రిప్పెడివాడు.

అంతేగాక ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో అనేకులు క్రీస్తు నెరుగకనే మరణిస్తున్నారని తెలుసుకున్న పేటన్ వారి మధ్యక మిషనెరీగా వెళ్ళి సేవ చేయాలని ఆశపడి ప్రార్థించెను. " న్యూ హైబ్రిడీస్" దీవులలో మిషనెరీ అవసరతను గుర్తించెను.

జాన్ జి. పేటన్ 1824లో స్కాట్లాండ్‌లో భక్తిగల సామాన్య కుటుంబమునందు జన్మించెను. అతని తండ్రి చిన్నవ్యాపారస్థుడు. అయితే పవిత్రజీవితాన్ని జీవిస్తూ, ప్రార్థనలో ఎక్కువ సమయం గడిపేవాడు. తన తండ్రి జీవితాన్ని గమనించి చిన్న వయస్సులోనే క్రీస్తుని అంగీకరించెను. దేవుని సేవ చేయాలనే ఆశతో తన 18 ఏండ్ల ప్రాయములో, సహాయము చేస్తూ, గ్రీకు,లాటిన్ భాషలను నేర్చుకొన్నాడు. గ్లాస్కోలోని బైబిల్ సెమినరీలో చదువుతూ మురికివాడల్లో తాగుబోతులు, వ్యభిచారులు, నాస్తికులు ఉన్న వారిమధ్య సేవ చేశాడు. 1858లో మేరీ ఏన్‌ను వివాహము చేసుకొని, మిషనరీగా వెళ్ళాలనే తపనతో ప్రార్ధన చేసి, 'న్యూ హైబ్రిడీస్' దీవులకు వెళ్ళెను. ఈ దీవిలో నరమాంస భక్షకులు ఉన్నారు. మీరు వెళ్ళకండి, అని చాలామంది జాన్ పేటన్‌ను ఆటంకపరచిరి. "ఏలాగు నేను చనిపోయిన తరువాత నన్ను పాతిపెట్టినప్పుడు సమాధిలో నా శరీరాన్ని పురుగులు తినక తప్పవు. కాబట్టి క్రీస్తు కొరకు నేను జీవించున్నప్పుడు నన్ను నరమాంస భక్షకులు తింటే చింతెందుకు?" అని పేటన్ ధైర్యముగా అన్నాడు. "మేము బ్రతికినా చనిపోయినా క్రీస్తు కొరకే"అని అంటూ 1857లో టానా అనే ద్వీపముకు వెళ్ళిరి. ఈ దీవులలో అనేక తెగలవారు ఉందురు. ఒకరికి మరొకరికి అస్సలు పడదు. వారు పోరాడుకొన్నప్పుడు జయించినవారు మరణించిన వారి శరీరాలను తినేవారు. బహుక్రూరులు, మూఢత్వము కలిగినవారు ఈ టానా ప్రజలు. వారు బహుమూఢ ఆచారములు కలిగి, మంత్రములను నమ్ముచు బలులు అర్పించుచుండెడివారు. వాతావరణం కలుషితం అగుటవలన పేటన్ కొడుకు, భార్య చనిపోయిరి. జ్వరముతో పేటన్ బాధపడుచు తానే స్వయముగా తన చేతులతో సమాధులు త్రవ్వి పాతిపెట్టెను. ప్రభువే జాన్‌పేటన్‌ను ఆదరించెను. తరువాత 'అనీవా' అనే దీవిలో సేవ చేయుటకు ఓడ అవసరత ఉండగా, ఆస్ట్రేలియాకు వెళ్ళి ఈ తెగలవారి అలవాట్లు, సేవా వివరాలు చెప్పగా, సండేస్కూలు పిల్లల దగ్గర కానుకలు సేకరించగా, ఓడను కొనుటకు సరిపోయే డబ్బు ఖచ్చితంగా వచ్చినది. ఓడ ద్వారా అనీవా దీవులకు వెళ్ళి, వారి భాషను నేర్చుకొని, వారి మధ్య బహుసహనముతో సేవ చేసాడు. ఆ అనాగరికులు

నీరు ఆకాశం నుండే వస్తుంది అని నమ్మేవారు; నీటి కొరతయుండగా పేటన్ ఒక నూతిని త్రవ్వి వారికి నీరివ్వగా, వారు పేటన్‌ను దేవునిగా భావించిరి. కానీ పేటన్ వారిని ప్రభువు వైపునకు త్రిప్పెను. అనేకులు మార్పుచెందిరి. చివరికి న్యూ హైబ్రిడిస్ దీవులలోని 7 మైళ్ళు వెడల్పు ఉన్న అనీవా ద్వీపవాసులంతా క్రీస్తును అంగీకరించారు. 1899లో అనీవా భాషలో క్రొత్త నిబంధనను సిద్దపరచెను. వారి కొరకు ఒక ఆలయాన్ని నిర్మించి, వారి భాషలోనే పాటలపుస్తకం అందించి, రెండు అనాధ ఆశ్రమాలు కట్టించి, 1907లో తృప్తిగా కన్నుమూసాడు. గొప్ప సేవ చేసిన విశ్వాస వీరుడై అనేకుల హృదయాలను ఉజ్జీవంతో నింపిన ధన్యుడు.

# 36. సర్ జేమ్స్ సింప్సన్



కాలము : 1811 – 1870

పరిచర్య : వైద్యపరిచర్య

వాక్యభాగము : మత్తయి 16:26

**ఒక మనుషయడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే తనికేమి ప్రయోజనము?**

సాధారణంగా మానవులమై మనము మన కొరకేమైనా చేయమని దేవుడిని అడుగుతాము. కానీ దేవుడు మన పట్ల శ్రద్ధతో మనలో ఏమైనా క్రొత్తగా చేయగల్గు సమర్ధతనివ్వాలని ఆశిస్తాడు.

ప్రార్థనా శక్తిని అనుభవించాలంటే ప్రార్థించుట నేర్చుకోవాలి. దేవునితో సంభాషించే గొప్ప ప్రక్రియ ప్రార్థన. అది హృదయాన్ని తెరుస్తుంది. సృజనాత్మక తలంపులనిచ్చి నూతన జ్ఞానము పెంపొందిస్తుంది. యితరులకు అందుబాటులో నుండి సహాయపడే గొప్ప తలంపులను కల్గిస్తుంది.

సింప్సన్ బాల్యంలో బాధ్యత గల జీవితం జీవించిననూ క్రీస్తులేని వాడిగానే వైద్యవృత్తిలో చిన్నితనంలో ప్రతిభ సంపాదించాడు. గొప్పవైద్యుడయ్యాడు. వ్యక్తిగత విశాదంతాలలో క్రొత్త విషయాలు కనుగోగల స్ఫూర్తిని కల్గించి ప్రపంచ ప్రఖ్యాతిగల వ్యక్తిని చేసింది. లోకసంబంధమైన ప్రతిభ ప్రావీణ్యత సంపాదించుటకన్నా తన ప్రాణంపోగొట్టుకొంటే ఏంలాభమన్న దైవవాక్యం సూటిగా తనను తాకింది. తన కుమార్తె మరణం తన ఆద్యాత్మిక స్థితిలో చైతన్యము కల్గించగా పరలోక ద్యానం తనకు క్రీస్తు వైపునకాకర్షించింది. ఆలోచినలో నుండి అద్భుత పద్ధతిలో వైద్య సమాజం ఆశ్చర్యపర్చే పరిశోధనలు చేసి ధన్యుడయ్యాడు.

ఒక చిన్న పల్లెటూరులో రొట్టెల దుకాణాన్ని నడిపిస్తున్న తల్లిదండ్రులకు జన్మించాడు సర్ జేమ్స్ సింప్సన్! అయితే చిన్నప్పట్నుంచి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తిగా ఉండేవాడు! పుస్తకాలు ఎక్కువగా చదువుతుండేవాడు! విద్యాభ్యాసము నందు ఆసక్తి కలిగియుండేవాడు! తన 14వ యేటనే వైద్యశాస్త్రం చదవడానికి కాలేజీలో చేరాడు తన 18వ యేటకల్లా శస్త్ర చికిత్సలో ప్రవీణతను సంపాదించుకొన్నాడు. ఆ తరువాత అనేక బిరుదులను, డాక్టరేట్‌ను సంపాదించుకొని గొప్ప వైద్యుడయ్యాడు!

అయితే ఆ దినాల్లో ఇప్పటివలె శస్త్ర చికిత్స చేయడానికి ఆపరేషన్ థియేటర్లు గాని, గ్లౌజ్ గాని, ఏ.సి. థియేటర్స్ గాని లేవు! కేవలం రోగిని మంచానికి వేసి,

త్రాళ్ళతో కట్టి కోస్తూ ఉండేవారు! వాళ్ళు విలపిస్తూ, కేకలు వేస్తూ ఉండగా ఆ శస్త్ర చికిత్స విధానం ఎంతో హృదయ విదారకంగా ఉండేది! కాబట్టి సంప్సన్ తాను ఎంత నైపుణ్యతను ఈ ఆపరేషన్ చేయటంలో ఉపయోగించినప్పటికిని ఆ సమయంలో ఆ రోగి పడే వేదన, అతడు వేసే కేకలు, అతని యొక్క బాధ చూచినప్పుడు అతని హృదయం ద్రవించిపోయేది! మెరుగైన వైద్యాన్ని ఈ యొక్క రోగులకు నేను చేయలేకపోతున్నానే అనుకొంటూ ఉండేవాడు!

అటువంటి పరిస్థితుల్లోనే తన కుమార్తె వ్యాధిగ్రస్థురాలయ్యింది! ఎంతగా ప్రయత్నించినప్పటికిని కుదరని రోగం వల్ల ఆమె మరణించిది! అది అతని హృదయాన్ని మరింతగా గాయపరిచింది! అంతవరకు పేరుకు మాత్రం యేసును నమ్మికొన్నాను అనుకొన్న సాధారణమైన నామకార్థ భక్తిలో ఉన్న ఆ వ్యక్తి బిరుదుల కొరకు, ప్రావీణ్యతల కొరకు ప్రాకులాడుతున్న ఆ వ్యక్తి ఒకడు లోకమంతా సంపాదించినప్పటికిన, తన ప్రాణము పోగొట్టుకొనుట వలన ప్రయోజనము లేదు. (మత్తయి 16:26) అన్న బైబిలు వాక్యము ద్వారా ఆకర్షించబడ్డాడు! తన కుమార్తె ప్రాణాన్ని తాను కాపాడలేకపోయానే అని ఎంతో వ్యధ చెందాడు! అంతేగాక, 'మరణించిన తరువాత నిజమైన జీవితం ఉన్నదా? మరణించినవారి ఆత్మలుఎక్కడికి వెళ్తాయి?' అన్న సంగతులు అతనినిని ఆలోచింపజేసాయి!

ఆ సమయంలో తన హృదయాన్ని దేవునికి అప్పగించుకొన్నాడు. ఈలోక జ్ఞానం ఎంత ఉన్నప్పటికిని దైవాశీర్వాదాలు, దైవ జ్ఞానముతనకు అవసరము అని గుర్తించాడు! దేవుని సన్నిధిలో ప్రార్థించి, తన్ను తాను అప్పగించుకొన్నప్పుడు దేవుడు అద్భుతమైన జ్ఞానంతో అతనిని నింపాడు. అతని హృదయానికి ఎంతో బాధను కలుగజేసిన విషయాలకు ఒక విరుగుడును కనిపెట్టడానికి సహాయం చేసాడు! మొట్టమొదటిసారిగా 'క్లారోఫాం'ను తయారుచేసాడు! క్లోరోఫాంను మొట్టమొదటిగా ఒక ప్రసవ వేదనతో ఉన్న స్త్రీకి యిచ్చినప్పుడు సునాయాసంగా ప్రసవించింది! ఆమె ఎంతో సంతోషంతో, ఉద్రేకంతో తనకు పుట్టిన బిడ్డకు 'అనస్తీషియా' అని పేరు పెట్టింది! అప్పటి నుండి ఇప్పటి వరకు మనం ఏ బాధ ఎరుగకుండా ఆపరేషన్ థియేటర్‌లోనికి వెళ్ళి, క్షేమంగా తిరిగి బయటకు రావడానికి మనకు ఎంతో సహాయకరంగా ఉన్నదే ఈ 'క్లోరోఫాం' లేక అ'నస్తీషియా' అనస్తీషియాను కనుగన్నవాడు సర్ జేమ్స్ సింప్సన్!

ఒకసారి ఒక గొప్ప సభలో అనేకమంది వైద్య నిపుణులు, అధికారులు ఉన్నటువంటి సభలో – 'మీరు కనుగొన్న గొప్ప విషయమేంటి?' అని అతనిని ప్రశ్నించినప్పుడు – "నేను రక్షకుడైన యేసుక్రీస్తును కనుగొన్నాను ఆయన తన జ్ఞానముతో

నన్ను నింపి, అనేక విషయాలు కనుగొనటానికి నాకు సహాయం చేసాడు' అని చెప్పినప్పుడు ప్రజలందరూ ఆశ్చర్యపడ్డారు! 'యేసును కనుగొనటమే తన జీవితంలో సాధించిన గొప్ప అన్వేషణ అని రక్షణ పొందుటయే తన జీవితంలో పొందిన గొప్ప బిరుదు, ఆధిక్యత' అని సాక్ష్యమిచ్చాడు!

చివరికి తన 58వ యేట ఈ లోకాన్ని విడిచి, ప్రభువిచ్చే బహుమానాన్ని అందుకోవడానికి పరలోకానికి చేరాడు సర్ జేమ్స్ సింప్సన్!

చివరిగా వినయ విధేయతలతో ప్రభువును ఆశ్రయించి ప్రార్థించి శ్రమపడే రోగులకు బాధలనుండి తపించుటకు క్లోరోఫారం కనిపెట్టి గొప్ప సాహసము సాధించుటకు దేవుని శక్తియు బలము పొందాడు. తన మార్గము కంటే దేవుడు చూపు మార్గము ఉన్నతమైనదని నమ్మాడు. పరలోకమే శాశ్వతమైన గమ్యమని తెలిసికొనగల్గాడు. ప్రార్థన నిజమైన దేవుడనగా దేవుని వాగ్ధానాలు జ్ఞాపకం చేసికొని వాటిని పొందడం.

సింప్సన్ బాల్యంలోనె గొప్ప జ్ఞానిగా వైద్యవృత్తిలో గొప్ప ప్రతిభ అందుకొని ఎన్నో ప్రశంసలు పొందిననూ, దేవుని దృష్టిలో లోకమిచ్చే ఘనత తుచ్ఛమైనదని స్పష్టంగా గ్రహించి, దైవిక జ్ఞానము, పరలోక ధ్యానమే మేలని నమ్మి ఆద్యాత్మికతో జీవించినప్పుడే అందరికి మేలు కల్గే క్లోరోఫారం ద్వారా ఆపరేషన్ సమయంలో అనేకుల బాధకు నివారణ కనుగొని దేవుని చిత్తం నెరవేర్చాడు. సింస్సన్ జీవితాధారంగా ఆద్యాత్మిక ద్యానంలో దేవుని చిత్తం ఎరుగుటకు ప్రయాసపడగలమా?



# 37. జాన్‌న్యూటన్

| | | |
|---|---|---|
| పేరు | : | జాన్‌న్యూటన్ |
| కాలము | : | 15 వ శతాబ్దము |
| పరిచర్య | : | గీతరచయిత |
| వాక్యభాగము | : | అపో. 12:5-10). |

**సంఘము అత్యాసక్తితో ప్రార్థించినప్పుడు పేతురు చెరసాల నుండి ఆశ్చర్యముగా విడిపించబడ్డాడు.**

క్రీస్తుతో సహవాసము చేసిన శిష్యులు విద్యలేని పామరులు జాలరులనైన యేసుక్రీస్తు ప్రభువుతో సహవాసం చేసిన అనుచరులుగా యూనివర్సిటీకి వెళ్ళి పాండిత్యము సంపాదించుకోలేదు గాని యేసుతో ఉండుటవలన గొప్ప శక్తిని పాండిత్యాన్ని పొందారు.

జాన్ న్యూటన్ తన బాల్యంలో తల్లిని పోగొట్టుకొన్నాడు. చదువులేదు. తల్లి క్రీస్తు ప్రేమను వివరించేది. నీచమైన వృత్తిలో జీవనాన్ని గడిపే రోజుల్లో తల్లి ప్రార్థన ప్రేమ గుర్తు తెచ్చుకొని మారాడు. క్రీస్తు అనుచరుడై ప్రపంచం గుర్తించే పాటను తన స్వీయ సాక్ష్యంగా రచించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని చిరస్మరణీయుడయ్యాడు. తల్లి ప్రార్థనలు బలమైన విస్ఫోట శక్తి సంపదలని జాన్ న్యూటన్ సాక్ష్యము వివరిస్తుంది.

జాన్ న్యూటన్ తన ఏడవ సంవత్సర ప్రాయములోనే తనకు దేవుని యెడల భయభక్తులు నేర్పిన తల్లిని పోగొట్టుకొనెను. ఒంటరియైన న్యూటన్ బండబూతులు తిట్టుచు, దైవదూషణ చేయుచు, తన ఇష్టానుసారముగా బ్రతుకుచు, తన తల్లి బోధలు విడిచి జీవించటం ప్రారంభించెను. ఒకసారి ప్రభువు అద్భుతముగా సముద్ర మరణము నుండి న్యూటన్‌ను తప్పించెను. అయినను న్యూటన్ ప్రభువును మరచి, పాపముతో ఆడుకొనుట మొదలుపెట్టి పాపాన్ని స్వేచ్ఛగా చేయుటకు ఆఫ్రికాకు వెళ్ళి, బానిసలను అమ్మే వృత్తి ప్రారంభించెను.

చివరికి అపవిత్రతకు, జారత్వమునకు చోటిచ్చి ఒక నీగ్రో బానిస స్త్రీ చేతిలో బానిస అయ్యెను. ఆ బానిస స్త్రీ న్యూటన్‌పై ఎంత అధికారం చెలాయించిందంటే న్యూటన్‌ను బల్లక్రింద పడ్డ రొట్టె ముక్కలను, తినివేసిన ఎముకలను చేతులతో ఊడ్చుకొని తినునట్లు చేసినది. "అయ్యో! బానిసకు బానిసను అయితినే" అని న్యూటన్ పరితపించెను.

పందుల పొట్టు తిను సమయమున తండ్రి ఇంటిని గుర్తు చేసుకొన్న తనయునివలె పశ్చాత్తాపపడి - తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని, ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు

యోగ్యుడను కానని ప్రార్థించెను. న్యూటన్ తన ఆత్మ రక్షణార్థం ఓడ ఎక్కి సముద్రముపై పారిపోవుచుండా, ఆ ఓడ భయంకరమైన తుఫానులో చిక్కుకొనెను. ఓడలో ఉన్నవారందరు ప్రాణములపై ఆశ వదులుకొనిరి.

ఆ సమయములో న్యూటన్ ఓడ నావికుని చూచి 'దేవుడే కనికరించాలి. నేనే యోనాలాగ శాపముగా ఈ ఓడలో ఉన్నాను! నన్ను బట్టియే యీ గొప్ప తుఫాను మీ మీదకు వచ్చినది' అంటూ 'దేవా, నన్ను కనికరించు' అని దేవుని కరుణా హస్తములకు తన్నుతాను అప్పగించుకొనెను. ఆశ్చర్యంగా వెంటనే తుఫాను నిలిచిపోయినది.

"నీవు ఐగుప్తులో దాసుడవై యుంటివి. నేను నిన్ను విమోచించితిని" అని దేవుడు మాట్లాడెను. నాటి నుండి న్యూటన్ నూతన సృష్టిగా మార్చబడెను. తరువాత గొప్ప దైవ సేవకుడుగా మారెను. ప్రపంచములో అనేక భక్తులు నేటివరకు పాడుచున్న 'ఆశ్చర్యకరమైన కృప అనే పాటను అనుభవపూర్వకముగా రచించినది ఈయనే!

చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో ఉజ్జీవ జ్యోతిని వెలిగించిన ప్రథమ సువార్తికుడాయెను. ఇతర మిషనెరీలతో కలిసి గొప్ప సేవ చేసెను. 'నేను ఘోర పాపిని గాని, క్రీస్తు గొప్ప రక్షకుడు' అను ఈ రెండు మాటలు నేనెన్నడూ మరువలేనని పలికి, ప్రభువునందు నిద్రించెను ఈ జాన్ న్యూటన్!


చివరిగా తల్లి ప్రార్థనలద్వారా ప్రభావితమైన వారు గొప్ప భక్తులయ్యారని చరిత్ర వివరిస్తుంది. ఒక తల్లి మోనికా తన కుమారుడు స్త్రీలోలుడుగా దుర్మార్గంగా జీవించగా కన్నీటితో మొఱ్ఱపెట్టి రక్షణలోనికి నడిపించుకొనెను. అతని సాక్ష్యములో ఆగస్టీన్ భక్తుని మాటలు ఎందరికో ఉజ్జీవాన్ని కల్గించాయి.

"నా తల్లి కన్నీటి ప్రార్థనా ప్రవాహంలో నేను దేవుని రాజ్యానికి కొట్టుకొని వచ్చాను" తల్లి ప్రార్థన విలువైనది. జాన్ హాస్ తల్లి దేవుని యందు భయభక్తులు కుమారునికి నేర్పిస్తూ అనేకసార్లు రోడ్డుమీదే మోకరించి ప్రార్థించేదట జాన్‌హాస్ గొప్ప దైవజనునిగాను, మతసంస్కర్తగాను జీవించి చివరకు క్రీస్తు కొరకు హతసాక్షిగా చిరస్మరణీయుడయ్యాడు.

మేరీస్లెస్సర్ తల్లి ఆఫ్రికా దేశానికి మిషనరీగా వెళ్ళి గణనీయసేవ చేసి చిన్నవయస్సు నుండి తన బిడ్డకు ఆఫ్రికా దేశంలో సువార్త అవసరతను గూర్చి వివరించి సాక్షిగా జీవించాలని ప్రార్థించగా అనేక ఆత్మల జాలరిగా సేవచేసారు. హడ్సన్ టేలరు తల్లి ఒక సారి తన బిడ్డ ఆత్మరక్షణకై మోకరించి ప్రార్థిస్తున్న వేళలో 80 మైళ్ళ దూరంలో నున్న కుమారుడు ఇది సమాప్తమాయెను అన్న కరపత్రం చదివి రక్షించబడి చైనాలో మిషనరీగా సేవ చేసి క్రీస్తును ఆనందపర్చాడు. జాన్ వెస్లీ తల్లి సూసన్నా వెస్లీ తన

బిడ్డలతో ప్రతి రోజూ ప్రార్థనలో ఒక్కొక్కరికై ఒక్కొక్క గంట ప్రార్థించిన ఫలితంగా జాన్‌వెస్లీ, చార్లెస్ వెస్లీలు గొప్ప నాయకులై ఉజ్జీవాన్ని రగిలించగల విశ్వాస వీరులుగా నిలిచారు.

ఆర్. ఎ. టారీ తల్లి దైవ సేవకు తన కుమారుడు అంకితంకావాలని ఆశించగా అతను న్యాయవాది కోర్సులో చేరి నిరాశతో ఆత్మహత్య చేసికొనే సమయంలో తల్లి ప్రార్థన ఆదుకొనగా గొప్ప ఉజ్జీవ ప్రసంగీకుడై క్రీస్తు సేవచేసారు. “నా దేవా నా కుటుంబమంతా లేకుండా నీ సన్నిధిలో నిలువలేను అని విలియం బూత్ భార్య కేథరిన్ ప్రార్థించింది. ఆమె బిడ్డలంతా భక్తులయ్యారు. చదువరీ, నీ కుటుంబం కొరకు ప్రార్థించే తల్లిగా తండ్రిగా నీవున్నావో లేదో ప్రశ్నించుకో భారంతో ప్రార్థించి భక్తితో బిడ్డలను నడిపించండి.



# 38. సెయింట్ లారెన్స్

పేరు : లారెన్స్

కాలము : 258

పరిచర్య : దీనులను ఆదరించుట

వాక్యభాగము : మత్తయి 25

**క్రీస్తును ప్రేమించి ఆయనను వెంబడించే విశ్వాసుల పరిచర్యలు విభిన్నాలు.**

గొప్ప దైవజనుని పరిచయం ద్వారా క్రీస్తులో రక్షణానుభవాన్ని పొంది మిత్రుడైన సిక్సటస్ ద్వారా లారెన్స్ గారి జీవితం క్రీస్తు కొరకు తన ప్రాణంపెట్టి హతసాక్షిగా గల ధైర్యాన్నందించింది. లారెన్స్ అనే గొప్ప భక్తుడు వంటచేయునపుడు కూడా ప్రార్థించుచు విసుగులేకుండా అన్నిపనులు చేయుచూ, దేవుని సమాధానమును శాంతిగుణమును ఇతరులకు చూపించుటద్వారా అనేకులను దేవుని వైపునకు త్రిప్పెను. పవిత్రహృదయముతో చేయు విశ్వాస ప్రార్థన వలన సమస్తము సాధ్యమే ప్రతి విశ్వాసి సదా బోధించాలి, ప్రార్థించాలి. వాక్యాన్ని ధ్యానించాలి.

లారెన్స్ స్పెయిన్ దేశస్థుడు. తండ్రి పేరు ఓరెంటియస్, తల్లి పేరు పేషన్స్ (ఓర్పు). వీరు మిక్కిలి భక్తిపరులు.వీరి కుమారుడైన లారెన్స్, సర్గోసా అను నగరం నందు విద్య నభ్యసించెను. ఇతడు రోమా పట్టణమునకు పోవుచుండగా మార్గమధ్యంలో భక్తుడైన సిక్స్టస్‌ను కలిసెను. అతడు లారెన్స్‌కు సువార్తను బోధించగా, లారెన్స్ హృదయం క్రీస్తు వెలుగుతో నింపబడెను. ఆ తరువాత వారిద్దరు క్రీస్తునందు గొప్ప మిత్రులైరి.

కొంత కాలమునకు సిక్స్టస్ రోమా పట్టణమునకు అధ్యక్షుడాయెను. అతడు తన స్నేహితుడైన లారెన్స్‌ను సంఘ ఆస్తిపై, ఆర్థిక విషయాలపై పెద్దగాను, కాపరిగాను ఏర్పరచెను. ఆ దినములలో సమిష్టిగా ఉన్న ఆస్తిని రోగులకు, బలహీనులకు పంచి పెట్టు బాధ్యతను నమ్మకముగా లారెన్స్ చూచుకొనెను. 1500 మంది బీదల పోషణను ప్రార్థనా పూర్వకముగా లారెన్స్ చేయుచుండెను.

అట్లు క్రైస్తవులు శాంతి సమాధానాలతో వర్ధిల్లుచుండగా అకస్మాత్తుగా శ్రమలు వచ్చెను. దానికి కారణము ఆనాటి సామ్రాజ్యములో "ప్లేగు" వ్యాధివలన అనేకులు పీడింపబడుచుండగా, క్రైస్తవులు మాత్రం ఆరోగ్యముగా అభివృద్ధి చెందుచుండిరి. క్రైస్తవులు రోమా దేవతలను నిరాకరించుట వలన ఆ దేవతలు ఆగ్రహించి "ప్లేగు" రోగాన్ని

పంపినవని తలంచి 'వలిరియన్" చక్రవర్తి "క్రైస్తవులు కూడా రోమా దేవతలకు బలి అర్పించవలెనని, లేనియెడల చంపబడవలెనని" ఆజ్ఞ జారీ చేసెను. ఈ శాసనము వలన బలి అర్పించుటకు నిరాకరించిన సిక్స్‌ట్స్‌ను బంధించి, చెరసాలలో వేసి, చివరికి మరణ శిక్ష విధించెను.

ఈ విషయం లారెన్స్‌ను ఎంతో కలవరపరచెను. క్రైస్తవులు అనేకులు రహస్యముగా చేరుకొని ప్రార్థించుట మొదలుపెట్టిరి. లారెన్స్‌ను ఎంతో కలవరపరచెను. లారెన్స్ అట్టి వారిని బలపరుస్తూ రహస్య గదులలో, గుహలలో చేరిన వారితో ప్రార్థించుచుండెను. చివరికి లారెన్స్‌ను కూడా బంధించి, అతని దగ్గర ఉన్న సంఘ ద్రవ్యము యొక్క వివరములను రాబట్టుటకు, "హిప్పొలీటస్" అను సైనికునికి అప్పగించిరి. అతడు లారెన్స్‌ను చెరసాలలో ఉంచగా, ఆ చెరసాలలో లారెన్స్ యేసు నామములో ప్రార్థించుట ద్వారా ఆ చెరసాలలో ఉన్నవారందరు స్వస్థతలు పొందిరి. అతనిని బంధించిన "హిప్పొలీటస్" కూడా యేసు ప్రభువును నమ్ముకొనెను.

అయితే చక్రవర్తి – దాచబడిన ధనము విషయమును మూడు దినములలో లారెన్స్ చెప్పవలెనని ఆజ్ఞాపించెను. లారెన్స్ ఊరిలోని అంగ విహీనులను, గ్రుడ్డివారిని, దిక్కులేని నిస్సహాయులను సమకూర్చి వారందరిని రాజ సముఖమున నిలబెట్టి – చక్రవర్తి, ఇదిగో నా ఆస్తి, ఇదే దాచబడిన ధనము క్రీస్తునందు విశ్వాసముంచిన వీరే గొప్ప ధనాగారము అని చెప్పెను. అయితే ఆ మాటలకు కోపోగ్రుడైన చక్రవర్తి లారెన్స్‌ను చిత్రవధ చేయుటకు ఆజ్ఞాపించెను.

లారెన్స్‌ను కొరడాలతో కొట్టి, మండుచున్న పట్టుకారులతో శీరమును గుచ్చి, కాలుచున్న ఇనుప పెనముపై దొర్లించి తల బ్రద్దలు చేసి చంపిరి. అయితే లారెన్స్ ఆ శ్రమలలో కూడా ప్రభువును స్తుతించుచు, "స్తుతిపాత్రుడవైన యేసుప్రభూ, నీ సేవకుడనైన నాపై కృప చూపించుమని ప్రార్థించెను." అతని ప్రాణం పోవుచున్నప్పుడు అతని ముఖములో ఆనందము, గొప్ప వెలుగు ఉండెను. పరలోక ద్వారము అతనికై తెరువబడి యుండెను. ఈ సంభవము 258 వ సంవత్సరము ఆగష్టు 10వ తేదీన జరిగెను. వారంతా సంతోషం కంటె పరిశుద్ధతకొరకు ఆశకల్గి ఉండేవారు. వారి జీవితాల ద్వారా దేవుడు మహిమపరచబడుట కోసం అపకీర్తిని నష్టాన్ని లెక్క చేయలేదు. తప్పుగా జీవించుటకంటే యదార్థత కొరకు ధైర్యంగా మరణించుటకు సాహసించేవారు కలతలు బాధలు కల్గిన సమయంలో లంగిపోక, ప్రభువునందు అంతరంగిక శాంతి పొందేవారు. తోటివారి అవసరతలలో సహాయపడుటలో లీనమయ్యారు పైనున్న వాటిని మనస్కరిస్తూ భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టలేనివారిగా జీవించారు. ఆస్తికంటే ఆత్మల సంపాదన ముఖ్యమన్నారు.

**పరిశుద్ధుడైన లారెన్స్**

చివరిగా ఆయన మరణము భయంకరంగా ముగిసిననూ పరలోకానందం గూర్చిన అనుభవ సాక్ష్యాన్ని లోకానికందించిన ధన్యజీవి విశ్వాసవీరుడు కొంతమందికి క్రీస్తు కావాలిగాని సిలువ వద్దంటారు. కొందరికి సిలువ కావాలిగానీ క్రీస్తును కోరరు. సిలువ వేయబడిన క్రీస్తును కల్గినపుడే దేవుని దీవెనలను పొందగలము. శ్రమలనుభవించుటకు ధైర్యము కల్గి మరణాన్ని ధైర్యంగా ఎదుర్కొనగలమని లారెన్స్ నిరూపించి చిరస్మరణీయుడయ్యాడు. నీకెట్టి విశ్వాసమున్నదో ఆలోచించగలవా?



# 39. సెయింట్ నికోలాస్

కాలము : 300
పరిచర్య : పేదలకు సేవ చేయుట
వాక్యభాగము : కీర్తన 62:10

**ధనము హెచ్చినను దానిని లక్ష్యపెట్టకుడి**

క్రిస్మస్ వేడుకలలో చిరస్థాయిగా చోటు చేసికొనిన ఒకే ఒక వ్యక్తి క్రిస్మస్‌తాత ప్రతిఫలము కోరకుండా అదృశ్యంగా బహుమతు లందించుటలో ఆనందించే ముఖ్యపాత్ర వహించారు. అసలుపేరు సెయింటోని కోలాస్. లూసియా ప్రాంతంలో నేడు మోడరన్ టర్కీలో పత్రాసు అను పట్టణంలో జన్మించారు. పురాతన ప్రాంతాలైన గ్లాంతోస్ ఎసెన్ నదీ తీరప్రాంతంలో అప్పొలై అనే దేవాలయముండేది. బైజైంటైన్ ప్రజలు పాలించిన రోజుల్లో నికోలస్ పుట్టిన స్థలంలో గొప్పదేవాలయాన్ని నిర్మించారు. ఆ పట్టణంలో అతి ధనిక కుటుంబంలో జన్మించాడు. గొప్ప విశ్వాసంతో జీవించారు. బాల్యం నుండి నికోలస్ భక్తితో జీవించి, తోటివారంతా ఆటలాడుకొనే వేళల్లో గ్రంధాలయంలో భక్తుల జీవితాలను అధ్యయనం చేస్తూ గడిపేవాడు. తన యిష్టతతో వేదంలో విద్యాభ్యాసం ముగించిప్రాంతంలో స్థిరపడ్డాడు. తల్లిదండ్రులను చాల ప్రేమించేవాడు. వారిద్దరి మరణం చాల బాధించి అనాధగా మిగిలినందున తన విరామసమయాల్ని పేదలనాదుకొనుటలో వినియోగించేవాడు. మానవ సేవయే దైవసేవ అనే నినాదాన్ని స్వతంత్రించుకొన్నాడు. ఆయన తిరిగిసేవ చేసిన ప్రాంతాలు డేమే అనే స్థలము యాత్రికుల సంచార ప్రాంతంగా నేడు నిలిచింది. ఆయన పేర పెద్ద దేవాలయాన్ని నిర్మించారు. ఆరోజుల్లో మైరా బిషప్‌గా నుండి చాలాసేవ చేసారు. కొన్ని అద్భుతాలు యేసునామంలో జరిగాయని చెప్పుకుంటారు. క్రిస్మస్ బహుమతులు పేదలకు మేజోడులో నుంచి అందించేవారని తెల్పుట నేడు తరతరాలుగా అమలు జరుగుచూనే ఉంది.

మత్తయి 6:3 "నీవైతే ధర్మము చేయునపుడు నీ ధర్మము రహస్యముగా నుండునిమిత్తము నీ కుడిచెయ్యి చేయునది నీ యెడమ చేతికి తెలియక యుండవలెను."

యీ సత్యాన్ని అక్షరాలా పాటించి గొప్ప కీర్తిని గడించాడు. ఆ రోజుల్లో ఆ ప్రాంతంలో జీవించే పేదవానికి ముగ్గురు కుమార్తెలుండేవారు. వివాహం చేయుటకు సొమ్ము లేనందున వారిని బానిసలుగా అమ్మివేయదలచాడు. యీ పరిస్థితి నికోలాస్ తెలిసికొన్నారు. రాత్రి వేళలో ఎవరికీ తెలియకుండా మరో చెవికి వినబడకుండా డబ్బు, బంగారంతో నింపబడిన సంచిని ఒక బీదవాని ఇంటి కిటికీ గుండా పారవేసేవాడు. తెలియని రీతిగా సహాయపడే గొప్ప ధర్మదాత ఎవరో అని తెలిసికోదలచి రాత్రివేళ

కిటికివద్ద కనిపెట్టి కాపలాకాసేవాడు. నికోలాస్ దానకర్తగా గుర్తించగా ఎవరికీ తన దానం గూర్చి తెలియనీయవద్దన్నారు. అనతికాలంలో బిషప్ పదవి తీసికొని గణనీయసేవలు చేసాడు. క్రిస్మస్ జరుపుట ఏ కాలంలో జరుగుతుందనే ప్రశ్న ఆ రోజుల్లో తీవ్రమయినపుడు నికోలాస్ చలికాలంలో ఆరంభముకాగలదని డిసెంబరు 6వ తేదీ సంబరాలను ఆరంభించారు. ఆ తర్వాత డిసెంబరు 25వ తేదీ స్థిరపడింది. ఎందరో పేదలకు చేసిన సేవలు గుర్తించి ఆయన జీవితాన్ని గౌరవిస్తూ పోస్టల్‌స్టాంపు వెలసింది. టర్కీ గవర్నమెంటువారు గౌరువించి 1993లో శాంతి పార్కు నిర్మించారు. ఆయన సమాధిని దోచుకొన్నందున ఇటలీలో వారి అస్థికలు తీసికొనిపోగా వీరిని క్రిస్మస్ ఫాదర్, శాంతాక్లాస్ ఫాధర్ నికోలాస్ సెయింట్ నికోలాస్ అనేవారు.

కొన్ని అనాలైరా మ్యూజియంలో నేటికీ భద్రపర్చారు వీరు క్రీస్తును ప్రేమించి చేసిన సేవ దేవుడు దీవించాడు.



# 40. విలియం టిండేల్

కాలము : 1483 - 1546

పరిచర్య : హతసాక్షి, బైబీలు అనువాదికుడు

వాక్యభాగము : గలతి 32:20

**నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేనుకాను. క్రీస్తే నాయందు జీవించు చున్నాడు."**

అనేక శ్రమలమధ్య క్రీస్తుకొరకు నమ్మకముగా జీవించి అనేక బాధలనెదుర్కొన్న గొప్ప విశ్వాసులలో హతసాక్షిగా నిలిచిన వారు ఎందరో వున్నారు.

మరణమైన హింస అయిననూ మరేదైననూ క్రీస్తు ప్రేమనుండి ఎడబాపనేదని నమ్మిన విశ్వాసుల్లో ప్రముఖుడు విలియం టిండేల్.

క్రైస్తవ విశ్వాసులు నమ్మిన సత్యాలలో ఒంటరి ప్రార్థనలలో ఉదయకాల ప్రార్థన శోధనలు జయించు శక్తినిచ్చి మధ్యాహ్న ప్రార్థనలు బలాన్ని నూతనపర్చి సాయంకాల ప్రార్థనలు లోపల అశుభ్రమైనది శుద్ధిచేయబడుటకు రాత్రివేళ భయాల్ని పారద్రోలును కుటుంబంతో చేయు ప్రార్థనలలో ఐక్యత ప్రేమ విధేయత కల్గించి అట్టి ప్రార్థనలు లోటైనచో దీపం లేని గదివలె ఆ ఇల్లు కంచెలేని పొలముగ మిగులును. గుంపు ప్రార్థనలు ఉపవాస ప్రార్థనలు యితరుల బలహీనతలు జయములు గుర్తించు నేర్పునిస్తాయి. స్వయం పరీక్ష చేసికొని సరిచేసే ధన్యత నిస్తాయి. ఏకీభవించి ప్రార్థించుట నేర్చుకొనవచ్చును. శరీరేచ్ఛలపై విజయము, దయ్యపు శక్తులపై అధికారము శరీరాశ నేత్రాశ జీవపు దంభంపై జయమిస్తుంది. ఏ ప్రార్థన లైనను నిర్లక్షం చేయని విశ్వాసి టిండేల్ వంటి గొప్ప విశ్వాసిగా గొప్ప కార్యాలు తలపెట్టి నెరవేర్చగలరు.

విలియం టిండేల్ జన్మ స్థానమును గరించియు, జన్మకాలమును గురించియు తేటతెల్లముగా తెలియకపోయినను, ఇతడు "గ్లాష్టర్ షైర్" లోని "స్లింబ్రిడ్జి"లో 1495వ సంవత్సరములో జన్మించి యుండవచ్చును. ఇతనికి చిన్న వయస్సు నుంచి దేవుని గ్రంథాలు చదవాలంటే ఎంతో ఆశ. "ఆక్స్ ఫర్డ్" విశ్వవిద్యాలయంలో మంచి విద్యనభ్యసించెను. టిండేల్ నూతన నిబంధనను గ్రీకు బాషలో చదివెను. ఈ గ్రంథమును చదివినప్పుడు అతనికది మానసిక శక్తిని గాక హృదయ మార్పును కలుగజేసెను.

అంతేగాక తన హృదయాన్ని ఆకర్షించిన ఆ గ్రంథం దేవుని వాక్యమని, అది ప్రతివారు చదివి మేలు పొందునట్లు తన మాతృభాష అయిన ఆంగ్లంలోనికి అనువదించాలని పూనుకున్నాడు. ఆ గ్రంథంలో తాను చదివిన సత్యాలను బోధించుటకు కూడా ప్రారంభించెను.

అయితే ఆ దినములలో బైబిల్ గ్రంథమును సామాన్యులు చదువకూడదను చట్టం కలదు. ప్రభువు నేర్పిన ప్రార్థనను, పది ఆజ్ఞలను తమ పిల్లలకు ఇంగ్లీషులో నేర్పించారని నేరము మోపబడిన ఏడుగురు వ్యక్తులను కర్రకు కట్టి కాల్చి చంపిరి. అటువంటి భయంకరమైన దినములలో 'టిండేల్" ఆంగ్లములోనికి క్రొత్త నిబంధనను తర్జుమా చేయదలచెను. అయితే ఆ దేశంలో అది సాధ్యం కానందున అతడు జర్మనీకి తప్పించుకొనిపోయి పని ప్రారంభించెను. కొలగ్నే అను పట్టణములో  అధికారులు నూతన నిబంధన కాగితాలను అపహరించుట చూచినపుడు టిండేలు దానిని అచ్చు వేయుటకు మరొక పట్టణమునకు పోవలసి వచ్చెను.

ఆలాగు అనేక శ్రమల మధ్య క్రొత్త నిబంధన మొదటి రెండు ముద్రణలను 1525లో ముగించెను. ఆ పై వేలకొలది నూతన నిబంధనలు పెద్ద పెద్ద సంచులలో మూలటలలో కట్టి ఓడలపై ఇంగ్లాండు దేశమునకు పంపుటలో టిండేల్ విజయము సాధించెను. మతాధికారులు వాటిని కాల్చివేయు ఉద్దేశ్యముతో ఎంతో వెల చెల్లించి దొంగచాటుగా కొనిరి. కాని ఆ డబ్బు మరిన్ని బైబిల్స్ ప్రింట్ చేయుటకు సహాయపడెను. అతడు ఒక నూతన నిబంధన గ్రంథమును అప్పటి రాణియగు “అనీ బోలన్”కు బహూకరించెను. ఆ గ్రంథము నేటికీ బ్రిటిష్ ప్రదర్శన శాలలో ఉన్నది.  మత గురువులు అతనిపై పగబట్టి అతనిని చంపుటకు పన్నాగము పన్ని అతనిని బంధించి చెరసాలలో వేసిరి. టిండేల్ 15 నెలలు జైలులో గడిపెను. ఆ సమయములలో కూడా అతడు తర్జుమా పనిని కొనసాగించెను.

చివరికి 1536 అక్టోబర్‌లో ఒక శుక్రవారమున ఆ చీకటి బిలము నుండి అతనిని వెలుపలికి తీసి గొంతు పిసికి, అతని శరీరము బూడిద అగు వరకు దహించిరి. అతడి చివరి మాటలు – “ప్రభువా! ఇంగ్లాండ్ రాజు నేత్రములు తెరువుము!” టిండేల్ తాను చనిపోవుటకు 10 సంవత్సరాల ముందే, 'నేను తర్జుమా చేసిన క్రొత్త నిబంధన గ్రంథమును కాల్చిన మీరు ఒకరోజు నన్ను కూడా కాల్చెదరు. అయిననేమి నేను ఈ నూతన నిబంధన గ్రంథమును తర్జుమా చేయుటలో నా పనిని మానను” అనెను.


టిండేల్ చనిపోయిన తర్వాత కొన్ని సంవత్సరములకే ఇంగ్లాండ్‌లోని సాధారణ ప్రజలు కూడా వారి సొంత భాషలో బైబిలును కలిగియుండే మార్గము ఏర్పడినది.

టిండేల్ బైబిల్‌లోని 90% పదములు వంద సంవత్సరాల తర్వాత వెలువడిన "కింగ్ జేమ్స్" తర్జుమాలో కూడా కనబడినవి. క్రైస్తవ హతసాక్షి అనగా, క్రీస్తును త్యజించుట కంటే ఆయన కొరకు మరణించుటకే ఎన్నిక చేసుకొనుట దేవుని రాజ్యము విస్తరింప చేయుటకై ప్రాణమును కూడా అర్పించుటకు తెగించుట! క్రైస్తవ సాక్ష్యము ఘోర శ్రమను భరించుట మరణము వరకు నమ్మకముగా ఉండుట! ఆమేన్!

చివరిగా దైవ వాక్యము జీవము గలది. రెండంచుల ఖడ్గము, అద్దం వంటిది. త్రోవకు వెలుగై యుండి మార్గం చూపేది కాలు జారిన సమయాల్లో లేవనెత్తేది. శాసనాలు స్థిరమైనవి శాశ్వతమైనవి. కన్నులకు వెలుగునిచ్చి మంచి జీవితం జీవించి పరలోకం చేర్చేది వాక్యమే. ఆదియందు వాక్యమున్నది. ఆ వాక్య విలువను గ్రహించిన టిండేల్ బాల్యం నుండి భక్తితో ఎన్నో శ్రమలు సహించి వాక్యం ద్వారా రక్షణాను భవం పొందారు.

వాక్యం బహిరంగంగా ప్రచురించుటకు ప్రచారము చేయుటకు భయము కల్గించిన రోజుల్లో ఆంగ్ల భాషలో వాక్యం తర్జుమా చేయు భారం గలవాడై జర్మనీ పారిపోయి తాను చేయవలసిన పనిని ధైర్యంగా ముగించారు. క్రొత్తనిబంధన రెండుసార్లు ముద్రించి వేలకొలది ప్రతులను పంచిపెట్టగల్గారు. 15 నెలలు జైలుపాలయిన సమయములో తర్జుమా పనికొనసాగించు ధైర్యం చేసాడు.

పట్టుదల గల శ్రమను కనపర్చినందున హీనమైన మరణాన్ని ఎదుర్కున్నాడు. బిలములో గొంతు పిసికి చంపి కాల్చివేయబడుట పౌలు చెప్పిన వాక్యాధారముగా కాల్చబడుటకు నా శరీరమప్పగించినను ప్రేమలేనివాడనైతే వట్టివాడను. గతంలో క్రొత్తనిబంధన కాల్చివేసిన శత్రువులలో, నన్ను కాల్చినను నా పని ముగిస్తాను అన్నారు. నిజమే ఘోరశ్రమను భరించుట మరణంను యిష్టతతో ఆహ్వానించుట ప్రతి విశ్వాసి కర్తవ్యమని టిండేల్ జీవితం నేర్పిస్తుంది. ప్రభువు కొరకు నీవు నేను ఏం చెయ్యగలమో ఆలోచించి నిర్వహించుట కారంభిద్దామా?



# 41. ఫిలిప్ జేకబ్ స్పెనర్

కాలము : 17వ శతాబ్ధము

పరిచర్య : ప్రవక్తగా సువార్తసేవ

వాక్యభాగము : లూకా 18:1

**ఎడతెగక ప్రార్థించండి.**

నాడు నేడు ప్రతి క్రైస్తవుడు క్రీస్తును నమ్మి రక్షణపొందిన స్థిరత ఉంటేనే పరలోక భాగ్యం లభిస్తుందనే నిరీక్షణ కల్గి యుంటారు. ఎంత మంచి వ్యక్తిగా రాణించిననూ, కృప ద్వారా మాత్రమే రక్షణ లభిస్తుంది. అది దేవుని వరమే. ఆయన యిచ్చిన రక్షణకై ప్రభుని పాదాలచెంత చేరి ఆరాధించి ప్రార్థించాలి. క్రీస్తు సంభాషించి ఆరాధన అర్థం నేర్పిన సమరయ స్త్రీ తనకు లోతైన లోటులన్నీ ఒప్పుకొని చల్లని స్పర్శను అనుభవించింది. అట్టి అనుభవము గల విశ్వాసి. మంచి సాక్షిగా ఉండగలడు. ఆయన దయ ప్రేమ మనల్ని వెంటాడుతూనే వుంటుంది.

క్రైస్తవ జీవిత రహస్యము ఒక్కటే క్రీస్తే నిజమైన మార్గం సత్యం జీవంగనుక ఆయన వాక్కులన్నీ సత్యాలు. అది బోధించే భక్తుల వరాలు విభిన్నాలు. ఫిలిప్ జేకబ్ స్పెనర్ అది క్రైస్తవుల ఉజ్జీవముగల వ్యక్తి పురాతన ప్రవక్తగా క్రియా రూపంగా ఉజ్జీవంతో ఉత్తేజంతో క్రీస్తును సేవించిన గొప్ప భక్తుడు. చిన్న గుంపుల నేర్పరచి సువార్త బోధించే నూత్న విధానాలను అమలు పర్చిన ప్రజ్ఞాశీలి. సెల్ గ్రూప్స్ నేడు సఫలితాలనందించుట ఆనాటి భక్తుల ప్రయోజమేనని గ్రహించగలము.

అపోస్తలిక క్రమము ప్రకారము నడుచుకునే నిజక్రైస్తవ్యమును పునరుద్దరించాలని ప్రయాసపడే శేషమును దేవుడు ప్రతీతరములోనూ కలిగియున్నాడు. పైటిస్ట్ అని పిలువబడే అట్టి ప్రజలకు 17వ శతాబ్దములోని జర్మనీ నివాసస్థలముగా ఉండినది. ఈ పైటిస్ట్ ప్రజలు సంఘము పరిశుద్దత మరియు ప్రభావము అను తన పూర్వవైభవమును తిరిగి సంతరించుకోవాలని ఆశించి, ప్రార్థించారు. ఈ తృష్ణగల క్రైస్తవులు ఫిలిప్ జేకబ్ స్పెనర్ యొక్క పరిచర్యలో తమ దర్శనము మరియు నిరీక్షణల యొక్క ప్రవచన స్వరాన్ని కనుగొన్నారు. పైటిసమ్‌నకు తండ్రిగా భావించబడిన స్పెనర్, దర్శనము మరియు కార్యసాధక గురి కలిగినవ్యక్తి. మూడు శతాబ్దాల క్రితమే స్పెనర్ సంఘము యొక్క కొదువలు మరియు వాటిని భర్తీచేయు విధానమును గూర్చి స్పష్టమైన అవగాహన

కలిగియుండెను. నేడు అనేక క్రైస్తవసంఘాలలో విన్నూత్నముగా, క్రియాశీలకముగా భావించబడుచున్న శాస్త్రీయపద్ధతులు ఈ పురాతన ప్రవక్తచే ఎన్నోఏండ్ల క్రితమే అమలుపరచబడెను.

ఫిలిప్ జేకబ్ స్పెనర్, 17వ శతాబ్దములోని అనేకమంది భక్తిపరులవలె, లూథరన్ సంఘమునకు చెందినవాడు. లూథర్ బోధలచేత కలిగిన సంఘ సంస్కరణ అసంపూర్ణముగా మిగిలియున్నదని స్పెనర్ తీవ్రముగా బాధపడేవాడు. విశ్వాసము ద్వారా రక్షణను గూర్చి మాత్రమే బోధించబడి, విశ్వాసమువలన కలిగే పరిశుద్ధఫలము లోపించిన నామకార్థ క్రైస్తవులచేత జర్మనీ నింపబడింది. అనేకులలో ప్రభువైన యేసుపట్ల ప్రేమపూర్వకమైన భయము,భక్తి ఇసుమంతైనా లేకుండుట స్పెనర్ చూచాడు. అలసత్వపు ఆత్మ సంఘములో ప్రవేశించుట ద్వారా అనేకులు దేవునికృపను నిరర్ధకము చేయుచున్నారు.

1670లో స్పెనర్, తనవలె నిర్జీవ మతముతో విరక్తిచెందిన చిన్నచిన్న విశ్వాసుల గుంపులను సమీకరించుట ప్రారంభించాడు. వారు వాక్యధ్యానము, ప్రార్థన మరియు ఒకరినొకరు పురికొల్పుట(కాచుకొనుట) కొరకై సమావేశమయ్యేవారు. అనతికాలములోనే ఈ కూడికలు పట్టణమంతటా వ్యాపించాయి. ఆత్మీయపోషణ విషయమై ఇదేవిధమైన ఆసక్తి కలిగిన అనేకమంది ప్రజలు క్రైస్తవభక్తి మరియు ఆత్మీయఎదుగుదల కొరకై చిన్నిచిన్నిగుంపులుగా సమకూడారు. ఈ చిన్నిగుంపులు క్రొత్తసంఘాలుగా కాక సంస్కరించబడిన సంఘములో మరోనూతన రూపాంత రానుభవముగా స్పెనర్ చూచాడు. వారు “సెల్ గ్రూప్స్”అనబడు సంఘములోని చిన్ని సంఘములుగా ఏర్పడుటను ప్రోత్సహించారు. నెదర్లాండ్స్‌లోని పైటిస్ట్‌లు మొట్టమొదటి సారిగా ఈ రూపాంతర సమావేశాలను ‘గృహసంఘములు’గా పిలిచారు. ఈ సమావేశములలోనే స్పెనర్ తన హృదయభారాన్ని వెలిబుచ్చాడు. అమితాసక్తితో అతడు ‘పశ్చాత్తాపము’ను గూర్చి బోధించి, క్రీస్తు యొక్క సంఘవధువు తన మొదటి ప్రేమను కోల్పోయిందని ప్రకటించాడు. పరిశుద్ధ వ్యక్తిత్వము మరియు పరిశుద్ధ జీవితమును గూర్చి లేఖనము ఖండితముగా ఆజ్ఞాపించుటను గూర్చి అతడు తనబోధలలో నొక్కివక్కాణించాడు.

స్పెనర్ విశ్వాసి యొక్క యాజకత్వమును గూర్చిన లూథరన్ సిద్ధాంతమును ధృఢముగా ప్రకటించేవాడు. సంఘములో సాధారణ ప్రజలకు సంపూర్ణ అవకాశములు కల్పించబడలేదని పైటిస్ట్‌లు భావించారు. అయితే గృహసంఘాలలో విశ్వాసులందరూ తమ హృదయాలు విప్పి పంచుకొనుటకును, ప్రశ్నలు సంధించుటకును

అవకాశమీయబడెను. ఆధ్యాత్మిక విషయాలలో విశ్వాసులు మందకొడిగా ఉండక, ఒకరినొకరు విశ్వాసములో కట్టుకొనే విషయములో బాధ్యత కలిగియుండవలెనని అతడు బోధించాడు. ఉజ్జీవము కొరకై అతడు ప్రయాసపడిన ఫలితంగా అతడు తీవ్రముగా నిందించబడి, హింసించబడెను. అతడు అక్షరాలా జర్మనీయంతటా తరుమబడెను. అతడు పట్టణము నుండి పట్టణమునకు పారిపోవు క్రమములో గృహసంఘములు విస్తరించి, ఎండిపోయిన సాంప్రదాయక లూథరన్ సంఘమును ఉజ్జీవపరచినాయి.

నిస్సందేహముగా ఫిలిప్ జేకబ్ స్పెనర్, మరువబడినప్పటికీ, సంఘము యొక్క గొప్పఉజ్జీవకర్త! అతడు మరుగుగానున్నప్పటికీ, అతనిచేత ప్రభావితులైన వారందరిద్వారా మనలను సైతం అతడు స్పృశించినాడు. సాధారణ విశ్వాసము మరియు ప్రార్థనతో అనాథలను పోషించేందుకై జార్జ్ ముల్లర్‌ను ప్రేరేపించినది స్పెనర్ శిష్యుడైన ఫ్రాంకే. అతడు యౌవ్వనుడైన జింజెన్‌డార్ఫ్ ప్రభువును కూడా తన శక్తివంతమైన బోధ మరియు పునరుద్ధరించబడిన అపోస్తలిక సంఘమును గూర్చిన దర్శనముతో ప్రభావితము చేసాడు. జింజెన్‌డార్ఫ్ ప్రభువు తిరిగి ప్రపంచాన్ని సౌవార్తీకరించేందుకై గొప్పమొరావియన్ మిషన్ ఉద్యమాన్ని నడిపించాడు. అట్టి మొరావియన్ మిషనరీలచేత క్రీస్తునొద్దకు నడిపించబడినవారిలో జాన్ వెస్లీ మరియు చార్లెస్ వెస్లీ కూడా ఉన్నారు. నిజముగా స్పెనర్ పరిచర్య నేడు మనము నివసిస్తున్న ఈ ప్రపంచాన్ని ప్రభావితము చేసినది.

ఆ దినాలలోని సంఘము ఆదిఅపోస్తలిక క్రైస్తవ సమాజాన్ని ప్రతిబింబించాలనేదే స్పెనర్ పరిచర్య ప్రయాస లక్ష్యం. స్పెనర్ మాదిరిని అనుసరించి నేటి సంఘమును పునరుద్ధరించుటకు మనలో ఎవరము ఆశకలిగియున్నాము? మనుష్యులను మెప్పించే పద్ధతులు మరియు అసంపూర్ణమైన సంస్కరణా విధానాలను మనము త్యజించుటకు ఇష్టపడుచున్నామా? ఇట్టి సమర్పణ మనము ఊహించినంతకంటే ఎక్కువ వెలనే మననుండి కోరుతుంది, అయితే చివరికి అల్పమైన దుఃఖాన్ని(అత్యధికమైన ఆనందాన్ని) మనకు తప్పక మిగుల్చుతుంది!

చివరిగా ఫిలిప్ సేవలో ప్రతి క్రైస్తవుడు యితరులకు ఆదర్శంగా మాదిరికరంగా వుండే సేవ నేర్పించాడు. గౌరవించదగిన విధేయత గల జీవితము దయ నిండిన పరిశుద్ధత ఆత్మపూర్ణులుగా జీవించడము నేర్చుకొన్న ప్రతిభతో మాదిరికరంగా క్రొత్త అనుభవాలు నేర్పాడు. ప్రతి విశ్వాసికి నూతన ఉత్సాహం సహవాసంలోనే నున్న సెల్ గుంపులలో లభిస్తుందని చేసి చూపించి ప్రతిభకల్గిన గొప్ప దైవజనుడు.

ఆయన జీవించిన భక్తిగల జీవితంలో అందరూ నాలో యేసును చూడాలనే నినాదము కన్పించగలదు. క్రీస్తు అనుచరులు వీరేనా? లోకాన్ని తల్లక్రిందులు చేయగల సమర్థులు వీరేనా? అవధులు లేని క్షమ, ప్రేమ, శత్రువులు క్షమించగల సహించగల్గి తమ కంటె అధిక గౌరవము పొందిన తోటి భక్తుల ప్రగతిని చూచి అసూయ చెందని పెద్దమనస్సు భక్తులకే సాధ్యము అట్టి జీవితం జీవించుట కాశించి క్రీస్తుకు సాక్షులుగా జీవించు కృప ప్రభువిచ్చుగాక ఆమెన్.



# 42. మొర్దెకై హేము

కాలము : 19 వ శతాబ్దము

పరిచర్య : సువార్త సేవ

వాక్యభాగము : ఎజ్రా 10:1

**ఎజ్రా ఏడ్చుచు పాపమును ఒప్పుకొని ప్రార్థన చేసెను.**

దేవుని సేవను సమర్థవంతంగా చేస్తున్న గొప్ప దైవ జనుడైన ప్రపంచము గుర్తించిన బిల్లీగ్రెహం గారు రక్షణ పొందుటకు కారకులైన హేమ్‌గారి జీవితం గూర్చి అందరికీ తెలియదు. ఆ గొప్ప భక్తుని ఆశయాలు చాలా గొప్పవి.

ఎందరో భక్తులు క్రీస్తు పునరుత్థానుడై మేడగదిలో ముచ్చటించిన గొప్ప ఆత్మీయ ఉజ్జీవంతో కూడిన సలహాలు పాటించిన వారే అగ్ని జ్వాలలతో మండే జ్వాలలుగా నలిచారు. మీరు కనిపెట్టండి.

అపో. 1:8 శక్తిపొందుతారు. మీరు భూదిగంతాలవరకు సాక్షులుగా ఉంటారు. సమరియ, యూదయ ప్రాంతాలు చేరాలన్నారు. అదే రీతిగా యెరూషలేము ప్రవేశించిన సమయములో గాడిదను ఎన్నుకొనే సందర్భంలో ఎదుట వున్న గ్రామాలకు వెళ్ళండి అన్నారు. గతంలో క్రీస్తు చుట్టు పట్ల గ్రామాలు తిరుగుతూ బోధించాడు. దీనినిబట్టి ప్రతి విశ్వాసి కట్టబడిన గాడిదవలె అనేక బంధాలతో నిలిచిన స్థానంలోనె పరిమితమైన జీవితానికి రాజీపడరాదనియు సృజనాత్మక శక్తులతో సేవించాలనియు అనేకులు అనేక బాధలతో కట్టబడిన గాడిదను విడిపించండని చెప్పినట్లు సువార్త ద్వారా ప్రభావితులను చేసి విడిపించాలని క్రీస్తు కోరుచున్నారు.

గాడిద అందరూ కోరుకోగల జంతువుకాదు. దాని నడక సరియైనదికాదు. అంగీకారమైనదికాదు. మానవునివలె గాడిదవంటి మనకై క్రీస్తు ఈలోకానికి వచ్చారు. కట్టబడిన స్థితిలో ఎవరూ ఆత్మీయంగా ఎదుగలేదు.

కీర్తనలు 116:16 నేను నీ సేవకుడను నాకట్లు విప్పావు. నీకు కృతజ్ఞత చెల్లిస్తాను అని దావీదు తెల్పినట్లు ప్రతి వ్యక్తి ఎవరి పాపములచే వారిని పట్టికొనియుండగా కట్లు వదిలించుకోవలసిన అవసరత ఉంది. ప్రతి సువార్తికుడూ చేయదగిన సేవ అట్టిదియే.

క్రీస్తు సేవతో పాటు క్రీస్తు అనుచరులు కూడా మరణకరమైన పాపము ఒక్కడే, క్రీస్తును అంగీకరించలేకపోవుట, పరిశుద్ధాత్మకు విరోధముగా మాట్లాడరాదు దానికి బిరులుగా ఆత్మపూర్ణులై నిండుకొని ఉందాం, కృపావరాలు కల్గియుండాలి, పాపములో పొత్తు వద్దు. కట్లు తెంపబడాలి వ్యభచారం చేయగపట్టుకొన్ని స్త్రీకట్లు, సమరయస్త్రీ కట్లు మగ్దలేని మరియకట్లు 18 సంవత్సరాలనుండి కట్లతో దయ్యంపట్టి నడుము వంగిన స్త్రీ కట్లు తెంపిన క్రీస్తు పరిచర్య అందరము చేయగల్గాలి రోగులకు విడుదల ఉంది. పాపక్షమాపణ స్వస్థత సాతాను కట్లు కట్టబడియుండగా విడిపించిన క్రీస్తు పరిచర్య చేయాలి. 38 సం. కోనేరు వద్దపడిన విడిపించబడ్డాడు. మరణించిన లాజరు కట్లు కూడా విప్పండని క్రీస్తు తెల్పారు. పితృపారంపర్య ఆచారలకట్లు త్రెంపబడాలి. గాడిద క్రీసుతకు అవసరమైనట్లు మన జీవితాలు క్రీస్తుకు కావాలి ప్రతి విశ్వాసి హోసన్న అనగా రక్షకుడు మహిమపర్చబడాలని కోరాలి. జయనాదాలు చేయాలి.

కీర్తనలు 149:9 "వాని చేతిలో రెండంచులు గల ఖడ్గమున్నది. ఆయన భక్తులందరికి ఘనతయిదే. యెహోవాను స్తుతించుడి"

క్రీస్తు అనుచరులు వాడే వాక్యమనే ఖడ్గంవల్లే ఘనత కల్గును. మొర్దెకై హోమ్‌గారి ఘనత సువార్త పనియే. దీనిద్వారా గొప్ప భక్తులు ఉద్భవించారు.

"పరిశుద్దాత్ముని అభిషేకము యొక్క రహస్యమేమి? దేవుడు ఏదైనా ముందుఆలోచన లేకుండా హఠాత్తుగా చేస్తాడా? ఆయనకు పక్షపాతమున్నదా? లేనే లేదు! అయితే సమస్య ఏమిటంటే దేవుడు వెల చెల్లించే వారికోసం చూచుచున్నాడు. మొర్ధెకై హోమ్స్ ఆ వెల చెల్లించుటకు ఇష్టపడెను గనుక అతడు పరిశుద్దాత్ముని శక్తివంతమైన అభిషేకము పొందెను. అతని పరిచర్యారంభములో పరిశుద్దాత్మతో కొన్ని ప్రత్యేక అనుభవములను పొందుట ద్వారా అతడు తదుపరి దినాలలో ఉజ్జీవపు ప్రవక్తగా పని చేయుట కొరకై సిద్దపరచబడ్డాడు. "నేను దేవుని సన్నిధిని పొంగిపొరలి పారునంతగా అనుభవించునట్లు పరిశుద్దాత్ముని సామీప్యత నన్ను శక్తివంతముగా సంధించుటచే నేను –"ప్రభువా, దయచేసి వెనుకకు తగ్గుము. లేనియెడల నేను మరణించెదనేమో!" అంటిని. అది ఎంతో మహిమాన్వితముగా నుండుట చేత నేను అందులో ఎంతోతక్కువ భాగమును మాత్రమే తట్టుకొనగలిగితిని". అతడు ఆత్మీయ జీవితములో ఎదిగిన కొలదీ, ఉజ్జీవకర్తగా విజయవంతముగా పనిచేసాడు. జాక్సన్ టెన్ వార్తాపత్రికలో –"వేల్స్ మహాఉజ్జీవపు ఆత్మీయ జ్వాలలు మహా సంద్రమున దాటివచ్చి ఈ జాక్సన్ ప్రజల హృదయాలను మండించుచున్నవా? రెవ.మొర్ధెకై హోమ్స్ గారు నిర్వహించుచున్న

ఉజ్జీవపు కూటముల గుడారము వద్ద ఇలానే అనిపిస్తుంది" అని ఏప్రిల్ 1905లో ప్రచురించబడిన కథనము మొర్డెకై పరిచర్య ఎంతఫలవంతమైనదో తెలియజేస్తుంది.

హామ్మ్‌గారి విజయము ప్రాచీన సౌవార్తీక పద్ధతుల ఫలితముగా గాక అపోస్తలిక శక్తిద్వారా కలిగినది. తరచుగా అతడు సమూహములోని అతిఘోర పాపులను గుర్తించి, వారిని ప్రార్ధనలో నడిపిస్తూ, వారు క్రీస్తుకు సమర్పించుకొనేంతవరకు వారిని బ్రతిమాలేవాడు. ఈ విధంగా అనేక నశించిన ఆత్మలు రక్షింపబడి, చేర్చబడినవి. మరికొన్నిసార్లు అతడు కఠినులైన సువార్త వ్యతిరేకులను ఎదుర్కొన్నప్పుడు, దేవుడు వారిని మార్చి రక్షించవలెనని లేనిపక్షమున వారిని చంపవలెనని ప్రార్ధింతునని ప్రకటించెను. హామ్మ్ జీవితములో పరిశుద్ధాత్ముని వ్యతిరేకించి ఆటంకపరచి వెంటనే తీర్పుకు గురైనవారి అనుభవములు ఎన్నో కలవు. అతని మహాసభలలో కొందరు మరణానికి కూడా గురయ్యారు. కనుక కూటములలో నుండి వారి శవములను అంబులెన్సులలో తరలించవల్సివచ్చింది. హామ్మ్‌గారి సభలకు వ్యతిరేకముగా పోరాడి, పని చేసినవారు త్వరితగతిని ప్రమాదకర మరణాలకు గురయ్యారు. కావున పరిశుద్ధాత్ముడు కుమ్మరింపబడుచుండగా, కొందరు తీర్పును పొందగా, ఇతరులు ఆత్మీయ రక్షణనే గాక భౌతిక స్వస్థతను కూడా పొందిరి.

"ఏ సంఘమైనను ఆత్మలేకుండా ఉన్నట్లయితే, అది ఆ ప్రాంతమునకు శాపమేగానీ దీవెన కానేరదు. ఓ క్రైస్తవ పనివాడా, నీవు దేవుని ఆత్మను కలిగియుండనట్లయితే, నీవు ఇంకొకరి మార్గములో నిలబడినావని గుర్తుంచుకో; ఫలవంతమైన వృక్షము ఎదుగగలిగిన స్థానములో నీవు నిష్ఫలమైన వృక్షముగా ఉన్నావు", అని చార్లెస్ స్పర్జన్ సరిగానే చెప్పెను. ఈ సూత్రమును స్పష్టముగా గ్రహించిన హామ్మ్ నశించిన ఆత్మలను చేరి రక్షించబడానికి ఓ ప్రభావవంతమైన పథకమును రూపొందించాడు. ఈ విషయాన్ని ప్రస్థావిస్తూ –"అనేకమంది క్రైస్తవులు అడ్డుబండలుగా ఉంటున్నారు. వారు గుమ్మములో నిలబడి, ఒక చేతితో సంఘమును పట్టుకొని, మరోచేతితో లోకములోని వస్తువులతో ఆటలాడుచున్నారు. వారు మార్గములో అడ్డుగా నిలుచుటవలన మనము పాపులను లోనికి తీసుకొనిరాలేము. దేవుని ప్రజలైన కొందరిని క్రమపరచితేనేగాని మనము పాపుల పునరుజ్జీవాన్ని ఆశించలేము. నేను నాతోకూడా ఎల్లప్పుడూ ఓ పెద్దసుత్తిని మోసుకెళుతున్నానని ఆక్షేపిస్తున్నారు. అవునండీ, నేను వచ్చిన ప్రతీసారీ వారిని సుత్తితో కొడతాను, గుమ్మమార్గములోనుండి వారిని బయటికి వెళ్ళగొడతాను; అడ్డుబండగానున్న ఒకనిని బయటికి తరిమిన ప్రతీసారీ, ఓ పాపిని లోపలికి నడిపిస్తాను'',అని వ్రాసాడు. ఇటువంటి బ్రద్దలుకొట్టే బైబిల్ బోధనే

16ఏండ్లవాడైన బిల్లీగ్రెహాంను క్రీస్తు చెంతకు నడిపినది. హామ్మ్‌గారు ఎల్లప్పుడూ అత్యాశక్తితో ప్రార్థించేవాడు. కొన్నిసార్లు గంటలతరబడి అతడు తన గదిలో దేవునితో పెనుగులాడేవాడు. కొన్నిరోజుల తరబడి సంపూర్ణరాత్రి ప్రార్ధనలు ఎడతెగక చేయుటద్వారా ఆత్మకదలికకు తగిన అనువైన వాతావరణమును సిద్ధపరచేవాడు. అతడు ప్రారంభములోనే ఆత్మకార్యములను మానవ జ్ఞానము చేయజాలదని తెలుసుకున్నాడు.

ముగింపులో నిజమైన ఉజ్జీవమునకు ఆటంకములను గూర్చి హామ్మ్‌గారి ఆలోచనలు గమనించుదాం: "మనకున్న సమస్య ఏమిటంటే, మనలను మనము తగ్గించుకొనుటకు మనమంగీకరించము. కార్యనిర్వహణ విషయమైన మన స్వంత అభిప్రాయములను విడిచిపెట్టుటకు ఇష్టపడము. మనము నిర్ధేశించిన పద్దతిలో ఉజ్జీవము రావాలని ఆశిస్తాము. ఏ రెండు ఉజ్జీవములు ఒకేవిధముగా కలుగుట మనమెప్పుడూ చూడలేదు. అవి దేవుని పద్దతిలోనే వచ్చుటకు మనమంగీకరించాలి. ప్రజలు ఉజ్జీవపు అవసరతను ఒప్పుకొనుటకు సిగ్గుపడుచున్నారు. నీవు గనుక అవమానమును భరించుటకు ఇష్టపడనియెడల, అది యేసుక్రీస్తు మీదనే ఉండనిస్తావు. విరోధమైన పాపపుస్థితియొక్క నిందను నీవైనా భరించాలి, లేకుంటే మన యజమాని ప్రభువు దాన్ని భరించవల్సివస్తుంది".

చివరిగా పరిశుద్ధాత్మ అభిషేకం పొందాలని ఆశించే భక్తులు శ్రమ, బాధలు హింసలు ఎదుర్కోగల సాహసం చేసే వెల చెల్లించాలి. అట్టి సేవ చేసేవారి కోసము దేవుడు వెదకుచున్నాడు. మొర్డెకై అట్టి గొప్పవిశ్వాసి. ఆయన గొప్ప ఉజ్జీవాన్ని తేగల ప్రవక్తగా జీవించాడు. ఆయన సేవా ఫలితాలన్నీ పత్రికలలో ప్రచురించారు.

పరిశుద్ధాత్మను వ్యతిరేఖించగా కొందరు ఆయన సేవలో శిక్షను పొందగా ప్రజలు భయపడ్డారు. గంటల తరబడి ప్రార్థనలో పెనుగులాడి ఉజ్జీవాన్ని పొందారు. ప్రతి విశ్వాసికి సేవ చేయుటకు తగ్గింపు కావాలి. ఎదురైన అవమానాలు నిందలు భరించాలి. క్రీస్తు నిందలను భరించి మనల్ని రక్షించి పరలోకవారసులను చేయడానికి త్యాగం చేసారు. ఆ త్యాగాన్ని గుర్తించి క్రీస్తును ప్రేమించి సేవించిన జీవితాలను తెలిసికొని గొప్ప విశ్వాసిగా నిలువగలవా? భూధిగంత విశ్వాస వీరునిగా నిలువగలవా?



# 43. రిచర్డ్ బాక్‌స్టర్

కాలము : 17వ శతాబ్ధము

పరిచర్య : సువార్త

వాక్యభాగము : 2 దిన. 14:11

**యెహోవా నీవే మా దేవుడవు నరమాత్రులు నీపైన జయమిందనియ్యకుము.**

క్రైస్తవ ప్రపంచానికి ఉపయోగపడే మూడు ముఖ్యమైన పదాలు విశ్వాసము, నిరీక్షణ ప్రేమ, యీ మూడింటిలో శ్రేష్టమైనది క్రీస్తుని కల్వరి ప్రేమయే. ధరలోని ప్రేమలన్నియు స్థిరము కాదు కరిగిపోవును. క్రీస్తుయేసు కల్వర్పిఏమ, కడవరకు ఆదరించును. చివరి వరకు నిలిచియుండును. మనకు దగ్గర స్నేహితులు స్వకీయుల కొరకు ప్రార్థించుట అవసరమే. క్రీస్తుకొరకు సేవార్థము మన సమయము తలాంతులు సొమ్మును వ్యయము చేయుట కూడా క్రీస్తును ప్రేమించుటకై చేయు ప్రాముఖ్యమైన పనియే. క్రీస్తు చేసిన మేలులను బట్టి ఆయన ప్రేమను కనపర్చుటకు కృతజ్ఞతగల మనస్సు కల్గి తగిన రీతిగా ఎందరో దాన ధర్మాలు చేస్తూ, అనాథలను పోషిస్తూ, సంఘాలు నిర్మిస్తూ తగిన నెమ్మది సంతృప్తిని పొందుట గమనిస్తాము. క్రైస్తవ విశ్వాస జీవితంలో శాంతి నిచ్చేది సంతృప్తి గల జీవితం. సంతుష్టి సహితమైన భక్తి లాభదాయకమైయున్నది. అసంతృప్తి పేద వారిని చేస్తుందిగానీ సంతృప్తి మనస్సు నెమ్మది నిచ్చి ధనవంతుల్ని చేస్తుంది. ఎందరో భక్తులు క్రీస్తు కొరకు శ్రమలు భరించిన వారిలో వాచ్‌మెన్‌నీ అనే భక్తుడు చెరసాలలోనె 1972 మరణించాడు. ఆయన భార్య ఆ భక్తుని తలక్రింద నున్న సాక్ష్యాన్ని చదువగా ఆయన ప్రభుని ప్రేమించిన అనుభవాన్ని ప్రపంచానికి తెల్పింది.

నా ప్రియక్రీస్తు పాప విమోచనార్థం చనిపోయి 3 రోజుల తర్వాత పునరుత్థానుడయిన గొప్ప సత్యము ప్రపంచం, గుర్తించగలదేగానీ నేను మరణిస్తున్న అనుభవం కేవలము క్రీస్తును ప్రేమించుట మరియు ప్రగాఢ విశ్వాసము వలననే పౌలు కూడా హతసాక్షి కాగల సమయానికి ముందుగా తిమోతికి వ్రాసిన ఉత్తరాల్లో ఆయన క్రీస్తు పట్ల ప్రేమను వ్యక్తం చేసాడు.

పౌలు భక్తుడు తిమోతితో క్రీస్తు శ్రమపడి చనిపోయిననూ వాక్య శక్తి ఎన్నటికీ నిలిచేదని బోధించాడు. అట్టి గొప్ప బోధలచే ప్రభావితం చేసిన భక్తుడు రిచర్డ్ బాక్‌స్టర్ వట్టి మాటలతోకాక శక్తిగల సంఘములు స్థాపించుటకు అపారకృషి చేయగల్గాడు.

ఆధ్యాత్మిక ఆకలితో నిండిన ప్రజలను క్రీస్తు చూచి హృదయము కదిలించబడినట్లు ఆయన హృదయం ఆత్మల దాహంతో మూల్గుచుండేది. మండే తపనతో సేవ చేసిన దైవజనుడు

నేటి సంఘములోని అనేకులు వట్టిమాటలు మరియు వ్యర్థవాగ్దానములు అనే నదిలో మునిగిపోతున్న అనుభూతిని పొందుచుంటారు. బాహ్యఆర్భాటాలతో నిండియున్న మతముచేత నైతికతను కోల్పోయి, ఆకలిగొన్న హృదయాలతో వారు ఎలుగెత్తి,"సత్యము మరియు శక్తితో నిండిన నిజసంఘము ఏది?" అడుగుచున్నారు. మనమధ్య ఉజ్జీవమును గూర్చి కదిలించే నిర్వచనాలు ఇచ్చేవారున్నప్పటికీ, ఉజ్జీవాన్ని తలపింపజేసే విధముగా సంఘమును కదిలించగలిగిన వారెవరున్నారు? లియోనార్డ్ రేవన్‌హిల్ ఓసారి ఇలా అన్నాడు: 'మనమందరమూ మెనూ(కావల్సిన భోజనపు చిట్టా) తయారుచేయగలం గానీ మీల్(భోజనము) తయారుచేయలేం'. సామె. 27:7 ప్రకారం,'ఆకలిగొన్నవానికి చేదుకూడా తీపిగానేయుంటుంది'. దుఃఖకరమైన సత్యమేమంటే, నిరాశ మరియు ఆకలితో నిండిన ప్రజలనేకులు శక్తిలేని భక్తి లేక భక్తిలేని శక్తి అనే చేదురొట్టెనే వెదకుచున్నారు. అయ్యో! వాస్తవమైన ఉజ్జీవము నేడు ఎంత ఆవశ్యకము! సంఘమును పరిశుద్ధత మరియు ప్రభావము అను తన మునుపటి అపోస్తలిక సౌందర్యముతో పునరుద్ధరించే ఉజ్జీవం ఎంతో ఆవశ్యకం! ఇట్టి ఉజ్జీవము తప్ప వేరేదియు మనలను నాశనమగుచున్న ఈ లోకాన్ని లేక రానున్న రారాజును ఎదుర్కొనునట్లుగా సంసిద్ధులుగా చేయలేదు.

పూరిటన్ సేవకులలో ప్రముఖుడైన రిచర్డ్ బాక్స్టర్ ఇటువంటి ఉజ్జీవానికి సాధనమయ్యాడు. బాక్స్టర్ తనలో ప్రవక్తయొక్క రగిలే పౌరుషం మరియు కాపరియొక్క మృధువైన శ్రద్ధ రెంటినీ కలిగియున్నాడు. 1647 సం॥ములో బాక్స్టర్ కిడ్డర్‌మిన్‌స్టర్‌లోని పురాతన సంఘములో స్థిరపడ్డాడు. ఇక్కడే అతడు వెలిగించబడి, గొప్పఉజ్జీవాన్ని రగిలించాడు. అతడు వచ్చేటప్పటికి ఆ ప్రాంతములో భయము, భక్తి లేని దాదాపు 3వేలమంది నేతపనివారు ఎటువంటి మార్పుకైనను వ్యతిరేకముగానుండిరి. అయితే బాక్స్టర్ ఆ ప్రాంతాన్ని విడిచే సమయానికి ఆ ప్రాంతమంతయూ అద్భుతముగా పరిశుద్ధాత్ముని శక్తిచేత రూపాంతరపరచబడింది. డా॥బేట్స్ నివేదించినదేమనగా: 'అతడు రాకముందు ఈ ప్రాంతము ఎండిన,భంజరుభూమిలా ఉన్నది; అతని పరిచర్యా ప్రయాసపై పరలోకపు దీవెనయుండుటచే, స్వర్గముఖరూపము అక్కడ ప్రతిబింబించినది. చెడ్డవారు మంచిగాను, మంచివారు మరింత మెరుగుగా మార్పునొందిరి. ఉజ్జీవ కాలములో అక్కడి మందిరము ఆకలిగొన్న ఆత్మలకు ఆశ్రయము కల్పించుటకై

విశాలపరచబడినది’. బాక్స్టర్ స్వయముగా ఇలా వ్రాసాడు: ‘ఆదివారపు ఉదయాన వీధులలో నడిచివెళ్ళి నట్లయితే, వందలాది గృహాలలో జరిగే కుటుంబ ప్రార్ధనలలో వారు పాడే కీర్తనలు వినగలము. ఒక్కమాటలో చెప్పాలంటే, నేను ఇక్కడికి వచ్చినప్పుడు కేవలం ఒకే కుటుంబము దేవున్ని ఆరాధించేది; అయితే నేను విడిచే సమయానికి ఆరాధించని కుటుంబము ఒక్కటి కూడా మిగలలేదు. రిచర్డ్ బాక్స్టర్ దినాలలో కిడ్డర్మిన్స్టర్ ‘పరలోకపు కాలనీ’గా రూపుదిద్దుకొంది.

అలుపుసొలుపులేని ఆసక్తితో బాక్స్టర్ ఉజ్జీవపు జ్వాలలను తన ఉద్వేగపూరిత బోధలతో ఉసిగొల్పాడు. ఆంగ్ల సమూహాలకు బోధించిన అత్యంత శక్తివంతమైన బోధకులలో బాక్స్టర్ ఒకడని అనేకుల భావన. అతడు భారముతో నిండిన ప్రభావవంతమైన బోధకుడు. కఠిన హృదయాలు పగులగొట్టగలిగింది గుండెపోటు కాదుగాని గట్టిబోధ అని అతడు నమ్మినాడు. ఇంకో అవకాశము లేదన్నట్లుగా ప్రసంగించేవాడు, చనిపోయేవాడు చనిపోవుటకు సిద్ధంగాఉన్నవారికి చెబుతున్నట్టు బోధించేవాడు. ప్రేమతోనిండిన మృధువైన హృదయమునుండి వచ్చే పదునైన మాటలుగా అతని బోధలు ఉండేవి. యేసును ముఖాముఖిగా చూసినవానివలె అతడు మాట్లాడేవాడు. ప్రార్ధనలో పరలోకాన్ని తాకినాడు కావున తన ప్రసంగాల ద్వారా ప్రజలను పరలోకమునకు మళ్ళించేవాడు. ‘సంస్కరించబడిన సేవకుడు’అను తన పుస్తకములో బాక్స్టర్, ప్రసంగవేదిక ప్రసంగీకుని అంతరంగము యొక్క ప్రతిబింబమని గుర్తుచేసాడు. సేవకుని మనస్సు పరిశుద్ధ, పరలోక వాతావరణములో ఇమిడియుంటేనే ప్రజలు కూడా దానిలో పాలిభాగస్థులు అవుతారు. నీవు ఎప్పుడు దేవునితో ఎక్కువగా గడిపినావో వారు గుర్తించగలుగుతారు; నీ హృదయములో ఎక్కువగా ఏదియున్నదో, అది ఎక్కువగా వారి చెవులలో ఉంటుంది.

బాక్స్టర్ తన ప్రసంగములో తన హృదయమంతటినీ కుమ్మరించినప్పటికీ, అతడు ఇంకా సగంపని మాత్రమే పూర్తయినట్టు భావించేవాడు. ప్రసంగించబడిన వాక్యముతో పాటుగా సేవకుని యొక్క వ్యక్తిగత స్పర్శ కూడా అవసరమని అతడు ఎరిగియున్నాడు. తన పారిష్లోని కుటుంబములన్నీ ఒకరి తరువాత ఒకరుగా,తన యింటిని దర్శించునట్లు అతడు ఏర్పాటుచేసుకున్నాడు. అప్పుడు అతడు ఒకొక్కరిని వ్యక్తిగతముగా పలుకరించి, ఎంతోమృధువుగా క్రీస్తువిషయమై ఒక నిర్ణయమును త్వరగా తీసుకొనునట్లు వారిని బ్రతిమలాడేవాడు. వారి యింటి గుమ్మము దాటివెళ్ళునప్పుడు, కన్నీరు లేకుండా వెళ్ళిన కుటుంబము బహుఅరుదు.

జీవించినవారిలోకెల్లా రిచర్డ్ బాక్స్టర్ అతివిజయవంతమైన సేవకుడని జె.సి.రైల్ అభినందించాడు. "కొందరు సేవకులు సిద్ధాంతములు మరియు పరిచర్యా విధానాలను గూర్చిన వాదవివాదములలో తనమునకలైయుండగా, బాక్స్టర్ మాత్రం ఇంటింటినీ దర్శిస్తూ, దేవునితో సమాధానపడుడని క్రీస్తు కొరకై ప్రజలను బ్రతిమాలుచూ ఉండెను. యితరులు రాజకీయాలతో, తమ స్వకార్యములతో కాలము వెళ్ళబుచ్చుచుండగా, బాక్స్టర్ సిలువ వేయబడిన జీవితమును జీవించుచూ, ప్రతిదినము సువార్త ప్రకటించుచునుండెను. తన ప్రజల మధ్య అతడు చేసిన విజయవంతమైన పరిచర్యా ఫలితంగా అతడు కాపరులకే కాపరిగా తయరయ్యాడు. తన తోటికాపరులతో,"తండ్రి తన పిల్లలయెడల జాలిపడునట్లు మనముకూడా మన ప్రజలయెడల జాలిపడాలి. అతిగా ప్రేమించే తల్లి ప్రేమను సహితం మన ప్రేమ మించినదైయుండాలి. క్రీస్తు స్వరూపము వారియందేర్పడువరకు మనము ప్రసవవేదన అనుభవించాలి. వారి రక్షణ విషయమై తప్ప మరిదేనిని గూర్చియు(స్వేచ్ఛ, ఘనత, జీవితం) మనకు శ్రద్ధ లేదనే విషయాన్ని వారు గ్రహించాలి. ప్రజలు నీవు వారిని నిజముగా ప్రేమించుటను చూచినప్పుడు, వారు నీవు చెప్పే దేనినైనా స్వీకరిస్తారు. కావున, నీ హృదయములో నీ ప్రజల కొరకైన మృధువైన ప్రేమను కలిగియుండుము, అది నీ మాటలు మరియు ప్రవర్తనలో వారికి కనబడనిమ్ము. వారి నిమిత్తమై నీవు ఖర్చైపోవుట మరియు నీకున్నవి ఖర్చుచేయుట వారిని చూడనిమ్ము".

బాక్స్టర్కున్న ఆత్మల కొరకైన ఆసక్తి ఇంగ్లండ్ తీరమును దాటిపోయినది. 'ఖచ్చితమైన, స్పష్టమైన సువార్తను చేతబూని, మూర్ఖులతోనిండిన అనేక దేశాలను రూపాంతరపరచుటకై' సువార్తీకులను(సేవకులను) సిద్ధపరచుటకై ఒక వేదపాఠశాల మరియు శిక్షణాకేంద్రం నెలకొల్పాలని ఎంతగానో నిరీక్షించాడు. కావున న్యూఇంగ్లండ్లోని ఇండియన్ల మధ్య పనిచేసిన ప్రముఖ మిషనరీ జాన్ ఎలియట్ను అతడు ఎంతగానో అభినందించాడు. అటువంటి అపోస్తలిక దర్శనము మరియు ప్రేషిత పరిచర్యా ప్రేరణ అప్పటి 17వ శతాబ్ధపు సంఘములో, ప్రత్యేకించి ప్యూరిటన్ సువర్ణయుగపు సేవకులలోనూ కనుగొనుట బహుఅరుదు.


ఉజ్జీవానికి సారధ్యం వహించేది దీనత్వము మరియు పట్టుదలతో ప్రార్ధించే పరిశుద్ధుల ప్రార్ధనలే. కిడ్డర్మిన్స్టర్లోని ఉజ్జీవము దీనికి అతీతమైనదికాదు. బాక్స్టర్ మరియు అతనితో మరికొందరు చేసిన ప్రార్ధనల మూలముగా కలిగిన కృపద్వారా ఉజ్జీవమునకు మార్గము సుగమమైంది. బాక్స్టర్ ప్రార్ధనాగుంపు యొక్క ప్రార్ధనలకు సమాధానముగా, దెయ్యములు పారిపోయాయి, గడ్డలు కరిగిపోయాయి మరియు

ప్రతివిధమైన పాపము తొలగించబడినది. ఈ ఉజ్జీవకాలములో వారు గంటగంటకూ తమ హృదయాలను కుమ్మరిస్తూ, ఉపవాసముతో ప్రార్థించేవారు. ప్రార్థనాయుధముతో బాక్స్టర్ దెయ్యపు దుర్గములను ధ్వంసముచేసి, మహానాయకులను సైతం కన్నీటిపర్యంత మగునట్లుగా మార్చివేసాడు. ప్రతీ ఆంటకమును బాక్స్టర్ విరిగిన హృదయము మరియు వంగిన మోకాళ్ళతో జయించాడు. అనారోగ్యము, అపనిందలు, తృణీకారము, వేర్పాటులు మొదలైనవాటన్నిటిని ఆసక్తితోకూడిన ప్రార్థనతో ఓడించాడు. విజయవంతమైన సేవకునిగా మరియు ఉజ్జీవకర్తగా ఉండుటకు అవసరమైన మొదటి మరియు చివరి విషయం ప్రార్థనే అని బాక్స్టర్ గుర్తించాడు. "అన్నిటికంటే రహస్య ప్రార్థన మరియు ధ్యానమునకు ప్రాధాన్యమివ్వాలి. దీనిద్వారానే మన దహనబలిని దహించే అగ్నిని పరలోకమునుండి దించగలము; నీ బలహీనత మరియు నిర్లక్ష్యము కేవలము నీకు మాత్రమే కాక, అది అనేకులకు నష్టమును కలిగించును"అని చెప్పేవాడు.

లేఖనములలోని ఉజ్జీవమును గూర్చిన వాగ్దానముల వెలుగులో, ఇట్టి ప్రార్థనలేకుండా మనము ఉజ్జీవమునకై నిజనిరీక్షణతో ఎదురుచూడగలమా? మనకు ఉజ్జీవమును గూర్చి మాట్లాడుటయే గాక, ఉజ్జీవము కొరకై నిజముగా ప్రయాసపడే సేవకులు కావాలి. నేడు సంఘమునకు స్త్రీల కూటము మొదలుకొని స్వస్థతా కూటముల వరకు అన్నీ ఉన్నాయి, అయినప్పటికీ ఉజ్జీవము మాత్రములేదు. నిజమైన కాపరి ప్రార్థనలకుండే శక్తి, అధికారమునకు కేవలం ఈ కూటములు, కాన్ఫరెన్సులు ప్రత్యామ్నాయం కానేరవు. ''యెహోవాకు పరిచర్య చేయు యాజకులు మంటపమునకును బలిపీఠమునకును మధ్య నిలువబడి కన్నీరు విడుచుచు –యెహోవా, నీ జనులయెదుట జాలిచేసుకొని, అన్యజనులు వారిమీద ప్రభుత్వము చేయునట్లు వారిని అవమానమున కప్పగింపకుము; లేనియెడల అన్యజనులు –వారి దేవుడు ఏమాయెనందురు గదా యని వేడుకొనవలెను" (యోవేలు. 2:17). అనేకమంది సేవకులు దేవుని నుండి గొప్పకార్యాలు ఆశిస్తున్నారు; అయితే దేవుని సాధనాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. తండ్రి మనలను దర్శించాలని ఆశిస్తున్నాడు. "వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును; భూమిని తడుపునట్టి తొలకరి వర్షము కడవరి వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును" (హోషే. 6:3). అయిననూ ఏలియావలె, నిజమైన ఉజ్జీవము యొక్క మొదటి వర్షపుమబ్బును చూచువరకు మనము ప్రార్థనచేయుచూ, ఇంకనూ చేయుచూనుండవలెను. ప్రియమైన సేవకులారా, "కడవరి వానకాలమున వర్షము దయచేయుమని యెహోవాను వేడుకొనుడి" (జెకర్యా. 10:1).

చివరిగా గొప్పదైవజనుడైన రిచర్డ్ ప్రార్థనాశక్తి ఆ ప్రాంతాలలో ప్రజల జీవితాలను వెలిగించి గొప్ప విశ్వాసులుగా తీర్చిదిద్దిరి. వ్యక్తిగత సేవా భారంతో ప్రతి గృహాన్ని దర్శించి వారి అవసరతల కొరకు కన్నీటితో విజ్ఞాపన చేయు ప్రేమ జ్వాలలలో రగిలిపోయేవారు. గొప్ప ప్రేమగల పరిచర్య ద్వారా ఆ ప్రాంతములో కుటుంబప్రార్థనలు కన్నీటి విజ్ఞాపనలలో వీధులన్నీ ఉజ్జీవవంతుల్ని చేసేసింది.

ఎండిన ఎడారి జీవితాలు సస్యశ్యామలం చేయబడ్డాయి. రహస్య ఏలియా కాలములో వర్షముకై ప్రార్థించి పొందిన అనుభవాలను పొందిన ప్రార్థనలకు జవాబు పొందువరకు యాకోబు పెనుగులాడి ప్రార్థించిన అద్భుతానుభవాలు చవి చూచేవారు సైతాను దుర్గమును పడద్రోయబడ్డాయి. వ్యాధులనుండి విడుదలపొందేవారు. స్పష్టమైన సువార్త అనేకులకు రూపాంతర అనుభవాలనిచ్చింది. నేడు అట్టి వుజ్జీవం చూడాలంటే నీవు నేను ప్రార్థనా వీరులముగా ప్రార్థించు భారము కల్గివుందామా?



# 44. అంకుల్‌జాన్ వస్సార్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : ప్రార్థనా సేవ

వాక్యభాగము : 1సమూయేలు 7:9

**ఇశ్రాయేలు పక్షమున యెహోవాను రపార్థన చేయగ యెహోవా అతని ప్రార్థన అంగీకరించెను.**

క్రీస్తును సేవించే భక్తులు జీవితాల్లో ఆయనను అనుసరించాలన్న ఆశ ఎక్కువగా వుంటుంది. క్రీస్తు చూచిన దృష్టితో గమనిస్తే అవసరాల్లో నున్న వారీ ప్రపంచంలో ఎందరో కన్పిస్తారు. వారి అవసరాలు తీర్చగల్గితే క్రీస్తుప్రేమను చూపినట్లే వారికోసం ప్రార్థించగలము. అనేకులీ ప్రంచంలో బాహ్యంగా ఎముకలు విరిగిన వారున్నారు. అంతరంగంగా విరిగిపోయిన మనస్సుతో నలిగిపోయివున్నారు. దావీదు దీనంగా ప్రార్థించాడు. విరిగిన ఎముకలను బాగుచేయువాడు దేవుడే. అన్నిరకాల బాధలను తప్పించాలని ప్రార్థించుట మన కర్తవ్యము. ముఖ్యంగా విశ్వాసి మాట్లాడేతీరు సవ్యంగా వుండి యితరులను ఆకర్షించినప్పుడే ఆత్మల జాలరిగా జీవించగలము. మాట్లాడే తీరురలో నోటిని అదుపులో వుంచుకోగల్గాలి. నిర్లక్ష్యంగా మాట్లాడితే మాటవల్ల పోరాటాలు జరుగుతాయి. క్రూరమైన మాటలు జీవితాన్ని భంగపరుస్తాయి. సమయోచితంగా మాట్లాడిన మాట ఒత్తిడిని దూరపరుస్తుంది. ప్రేమగా సున్నితంగా మాట్లాడిన మాట మానసిక స్వస్థతనిచ్చి ఆశీర్వాదానికి కారణమవుతుంది. అట్టి సమర్ధులైన ప్రసంగీకులను సిద్ధపర్చేది ప్రభువే. గొప్ప ప్రసంగీకులవల్ల గొప్ప ఆత్మలు సంపాదించుకోగలము. నిజక్రైస్తవ్యానికి పునాది పరిశుద్ధత యేసను ప్రేమించుటే ఆశయము గల విశ్వాసి అంకుల్ జాన్‌వస్సార్ మాట్లాడుట చేతకాకపోయినా ప్రభువుతో మాట్లాడుటకు సర్వసమర్ధుడు.

నలిగిన మోకాళ్ళు ధైర్యంగా నిర్భయంగా నిలిచే హృదయాన్ని కల్గిస్తాయన్న గొప్ప సత్యము వస్సార్ జీవితమేసాక్ష్యము నిత్యమూ ప్రార్థించి ప్రేమించే క్రీస్తు ప్రేమికులముగా మనము మారాలి అదే ఆయన జీవిత ఆశయం. దానికై జీవించాడు. నిజక్రైస్తవ్యానికి పునాది సత్యమేదనగా యేసుక్రీస్తుతోడి పరిశుద్ధ, సన్నిహిత సహవాసం. అంకుల్ జాన్ వస్సార్ నిజక్రైస్తవ్యానికి సరితూగని మరిదేనినీ సహించేవాడుకాడు. ప్రప్రధమంగా అతడు యేసుక్రీస్తు యొక్క యధార్ధప్రేమికుడు. జాన్ వస్సార్ రక్షకుని యోగ్యత(గొప్పతనము)ను గూర్చి ఎడతెగక ఆసక్తితో ఇచ్చిన సాక్ష్యమును బట్టి అతడు వ్యక్తిగత సౌవార్తీకరణ అపోస్తలునిగా ప్రసిద్ధిచెందాడు. యేసును ప్రేమించుటే అతని జీవనసూత్రం, ఆశయం మరియు పాపాన్ని నిరోధించే ఔషదం.

ఒకరోజు అతడు ఓ ప్రసిద్ధబోధకుడు ప్రసంగించిన ఒక మందిరమునుండి బయటకు వచ్చి, దుఃఖము నైరాశ్యముతో కూడిన చూపుతో మరియు వణకుచున్న స్వరముతో "అయ్యో, అతడు యేసు నామమును కనీసం ఒక్కసారైనా ఉచ్ఛరించలేదే!"అని అన్నాడు. తనను ముందుగా ప్రేమించి, తన్నుతాను తనకై సమర్పించుకొనిన విమోచకుని పట్ల అతనికుండిన ఆప్యాయత – ఇంటిపట్ల ఉన్న ప్రేమకంటెను, బిడ్డల పట్లఉన్న ప్రేమకంటెను, దేశముపట్ల ఉన్న ప్రేమకంటెను, జీవితం పట్లఉన్న ప్రేమకంటెను ఎన్నోరెట్లు మించినది. అనేకమంది క్రైస్తవులు చేసినట్లుగా అతడు పరలోకమును గూర్చి ఎక్కువగా మాట్లాడలేదు గానీ అతడు ప్రభువుతో ఉండుట మరియు ప్రభువువలె జీవించుటను గూర్చి ఎక్కువగా మాట్లాడేవాడు.

క్రీస్తుపట్ల జాన్ వస్సార్‌కుండిన ఆ ప్రేమనుండే ఎడతెగని ప్రార్ధనా పరిచర్య అను అతని విశిష్టలక్షణం ఉద్భవించినది. అతని అంతరంగిక స్నేహితుడు ప్రార్ధనపట్ల అతని ఆసక్తిని ఇలా వివరించాడు: 'అతడు పగలూరాత్రి ఖచ్చితంగా ప్రార్థించాడు. నేను అనేక రాత్రులు అతనితో కలిసిఉన్నప్పుడు అతని ప్రార్ధన వింటూ నేను నిద్రకు ఉపక్రమించేవాడిని. అతడు ఎప్పుడు మా యింటికి వచ్చినా ప్రార్థించుటకై అతడు నన్నాహ్వానించేవాడు...' అంకుల్ జాన్ వస్సార్ కుండిన ప్రార్ధనా వరము రోడ్డుప్రక్కలలో, షాపులలో మరియు గృహాలలో దర్శనమిచ్చేది. ఎక్కడ ఏ అవసరత ఉన్ననూ జాన్ వస్సార్ అక్కడ ప్రార్థిస్తూ కనబడేవాడు. 19వ శతాబ్దపు ఆత్మనింపుదలగల ప్రముఖ దైవజనుడైన ఏ.జె.గోర్డన్, వస్సార్ యొక్క జీవితాన్ని ఇలా గుర్తుచేసుకున్నాడు: 'ఆయా సందర్భాలలో మా సంఘములో పరిచర్య చేయుటకు వచ్చునప్పుడెల్లా అతడు వెంటనే సంఘమంతటికై, విశ్వాసులందరి కొరకై తన హృదయము నిండా భారముతో,తన జీవితమంతా దీనిపైనే ఆధారపడినట్లుగా, ప్రార్ధనలో పెనుగులాడేవాడు. ఈ విజ్ఞాపన రాత్రిపగలూ కన్నీటితో కొనసాగేది. అతడెప్పుడూ నేను రాత్రంతా ప్రార్థించాను అని చెప్పలేదుగాని, అతడు (రాత్రి)చీకటిలో గట్టిగా విలపిస్తూ చేసే విజ్ఞాపన నేను రాత్రికాలమున తరచూ వినేవాడిని. ఆ భారమెటువంటిదో నేనెరుగుదును. ఈ రోజువరకు ఈ ప్రజలు అతనికి అపరిచితులే; ఈ మందలో ఎవ్వరినీ అతడిప్పటివరకూ చూచియుండలేదు. ఈ అద్భుతమైన ఎడతెగని ప్రార్ధన అతని జీవిత నిజరహస్యంగా నొక్కిచెప్పడానికి నేనిష్టపడతాను'.


నలిగిన మోకాళ్ళు నిర్భయ హృదయాలను కలిగిస్తాయి. అంకుల్ జాన్ వస్సార్ ప్రార్ధనా అలవాట్లు అతని గొప్పవిశ్వాస వీరునిగా తీర్చిదిద్దాయి. అతడు కేవలం పూర్వకాలపు దేవున్ని నమ్మలేదు; అతడు నేటి దేవున్ని నమ్మాడు. అద్భుతాలను చేసే

ఆత్మ పెంతెకోస్తు దినమందే తన పని ముగించాడని అతడు భావించలేదు. అసాధారణమైన కార్యముల కొరకై ఎదురుచూడకూడదనే వాదనను అతడు అంగీకరించలేకపోయాడు. అతడు ఓ సంఘమును లేక పాఠశాలను తెరచి ప్రజలను బయటకు పిలిచి, ఉజ్జీవము ప్రారంభమైనదని చెప్పదలిచేవాడు. దేవుడు తప్పకుండా మహిమకరంగా విజయుడౌతాడు. రక్షింపబడేవారి సంఖ్య అపరిమితమౌతుంది. అపోస్తలుల కార్యములు పునరావృత్తమవుతాయి ఎందుకనగా అపోస్తలిక విశ్వాసపు పునాదిపై ప్రారంభించబడింది'.

జాన్ వస్సార్ యొక్క తృష్ణ మరియు భారము ఎంతోఅత్యధికముగానుండి అది అనేకమార్లు క్రైస్తవులనబడేవారికి సైతం ఆశ్చర్యాన్ని మాత్రమే గాక వ్యతిరేకతను కలుగజేసేవి. తృణీకారము, అవహేళన మరియు శ్రమ మొదలైనవాటన్నిటిని అతడు సాత్వీకముతో మరియు సంతోషముతో ఎదుర్కొంటూ, తన ఏకదృష్టిని యేసుమీద నిలిపి, పాతబడిన చిన్న క్రొత్తనిబంధన చేతబూని, సామాన్యమైన విశ్వాసపు మార్గములో ముందుకు సాగిపోయేవాడు. అవమానము మరియు అపనిందలు ఇతరుల కొరకు ప్రార్థించే ఓ అవకాశాన్ని కల్పించడం తప్ప అతనిని మరేమీ చేయలేకపోయాయి. ఎటువంటి ద్వేషమైనను అతని ఆప్యాయత అను సువాసనను అపహరించలేకపోయాయి.

అంకుల్ జాన్ వస్సార్ జీవితము కనికరముతో కూడిన తృష్ణను మరియు సహనముతో కూడిన ఆసక్తిని సమపాళ్ళలో ప్రదర్శించింది. ఆధునిక సంఘములో అనేకులు తమకిష్టమైన సద్గుణములు అపేక్షించి, కొన్నింటిని నిర్లక్ష్యము చేసి త్రోవతప్పిపోయారు. మన సంఘములు ప్రస్తుతమున్న కొరతలను పూరింపదలచిన యెడల ముందుగా మనము నిత్యమూ ప్రార్థించే యేసుని ప్రేమికులముగా మారాలి. అంతేకాక, మన యజమానుడు మనకొరకై నిర్ణయించిన ఖచ్చితమైన పరిశుద్ధత, సంతోషము, సహనముతోకూడిన ప్రేమ అనువాటన్నిటిని సంతోషముగా స్వీకరించాలి. సంఘము క్రీస్తులో మిళితమై ఆయన యొక్క మంచితనము మరియు క్రమశిక్షణ రెంటిని సమపాళ్ళలో కలిగియుండాలి.

చివరిగా క్రీస్తు విశ్వాసులు నిందలు భరించాలని క్రీస్తు తెల్పాడు. వస్సార్ దేవునిపట్ల తృష్ణ ఆత్మల భారాన్ని బట్టి ఎదుర్కొన్న శ్రమలన్నీ ఓర్పుతో భరిస్తూ తృణీకారము, అవహేళన శ్రమ వీటిని సాత్మీకంతో సంతోషంతో ఏకాగ్రతతో క్రీస్తుపై దృష్టిని నిల్పి జీవించుటలో సమర్థునిగా నిలిచాడు. ప్రత్యేక తలాంతులుగల ఈ భక్తుని జీవితం అనేకులకు ఆదర్శంగా నిలిచి వుపకారం చేయుగాక ఆమెన్.



# 45. విలియమ్ బూత్

కాలము : 19 వ శతాబ్ధము

పరిచర్య : రక్షణసైన్యం సంఘసంస్థాపకుడు

వాక్యభాగము : నిర్గమ 32:32

**"అయ్యో, నీవు వారి పాపమును ఒక వేళ పరిహరించతివా లేని యెడల నీవు వ్రాసిన జీవ గ్రంధములోనుండి నా పేరు తుడిచివేయుమని బతిమాలు కొనుచున్నాననెను.**

క్రీస్తును నమ్మిన క్రైస్తవుల జీవితాల్లో బలహీనతలన్నీ క్రీస్తు రక్తం ద్వారా విమోచింపబడిన వారై క్రీస్తు ప్రేమతో నింపబడతారు. వారిలో గర్వము కోపము లోకప్రేమ స్వార్థము అపవిత్రత శరీరకార్యాలన్నీ దూరమవుతాయి. పరిశుద్ధాత్మాభిషేకంతో నింపబడి అత్యానందభరితులై జీవిస్తారు. యితరులను రక్షించాలనే ఆత్మల భారముతోనింపబడతారు. క్రీస్తును ప్రేమించుటలో ఆరాధించుటలో లీనమైపోతారు. దేవుని బలమును ఆశ్రయిస్తారు. ఆయన సన్నిధిని నిత్యము వెదకి ఆయన చేసిన ఆశ్చర్యకార్యాలు జ్ఞాపకము చేసికుంటారు. ఆయననోటి తీర్పులను జ్ఞాపకము చేసికొని అతి జాగ్రత్తగ ఆత్మీయ జీవితాన్ని చక్కపెట్టుకుంటారు. విలియమ్ బూత్ చీకటి శక్తులను జయించే విశ్వాస వీరునిగా ప్రార్థించి ఘనమైన సేవచేసాడు. అతినీచులకొరకు ఆత్మల కొరకు వెళ్ళండని సంఘాన్ని ప్రోత్సహిచేవాడు. అపవిత్రత అంటనీయరాదనియు రోజూ దేవునితో సంభాషించాలని హెచ్చరించేవాడు. ప్రతి ప్రసంగానికి ముందు భారమైన ప్రార్ధన చేయుట మాత్రమేకాదు యితరులు చేయాలని హెచ్చరించేవాడు. మన హృదయాలు ఎప్పుడూ వాక్యంతో క్రీస్తు ప్రేమతో నిండిపోయినపుడు ప్రసంగాల్లో మంచిమాటలు వస్తాయి. ఎప్పుడూ మనుష్యులకు భయపడవద్దని తెల్పి దేవునికి భయపడి నిర్మొహమాటంగా వాక్యం బోధించేవాడు.

విశ్వాసి బోధ ప్రతిమనిషి మనస్సాక్షిని తాకాలి, ప్రజల్ని గద్దిస్తే ప్రసంగీకుని విలువ పెరుగుతుంది. వారు ఆత్మీయంగా వెనుదిరిగితే నశించిపోతారు. ప్రతి ఆత్మలకు మనమేకావలి వారం గనుక వారి ఆత్మీయత గురించి లెక్క చెప్పాలి గనుక అతి శ్రద్ధతో ప్రభువుని ప్రేమించి సేవించాలని విలియం బూత్ బోధలలో ప్రజలు గ్రహించేవారు.

1865 ఏప్రిల్ 9న అప్పోమాటొక్స్ కోర్ట్ గృహములో గ్రాంట్‌ను లీ కలసి తన సైన్యమును అప్పగించివేసి, సుదీర్ఘమైన నాలుగు సంవత్సరాల మరణమృదంగం మరియు నాశన నాటకమైన 'సివిల్ వార్'నకు చరమగీతం పాడాడు. అయితే అదే సంవత్సరము 36 సంవత్సరాల ఆంగ్లకుర్రవాడైన విలియం బూత్ 'సాల్వేషన్ ఆర్మీ'ని స్థాపించి, చీకటి శక్తులపై యుద్దమును ప్రకటించాడు.

జనరల్ బూత్ యొక్క అంబులపొదిలో అత్యంతప్రధానమైన ఆయుధం ఎడతెగని ప్రార్ధనే. దేవుని వాక్య ప్రకటనకు వెళ్ళునప్పుడు ముందుగా సంపూర్ణరాత్రి ప్రార్ధనలో తరచూ గడిపేవాడు. అతడు వెళ్ళిన ప్రతీస్థలములోనూ ప్రజలు ప్రసంగ వేదిక వద్దకు తండోపతండాలుగా తరలివచ్చేవారు. సభలలో దేవుని ప్రభావము అద్భుతముగా ప్రత్యక్షపరచబడేది...ప్రజలు తరచు దేవుని సన్నిధి మరియు శక్తి యొక్క ప్రసన్నతతో ఖండించబడేవారు.

పాపమునకు బంధీలైన వారిని విడిపించుటలో రక్షణసైన్యం సాధించిన విజయం అసాధారణం. జనరల్ బూత్ యొక్క యుద్దనాదం ఏమనగా, “ఆత్మల కొరకు వెళ్ళండి, అతినీచుల కొరకు వెళ్ళండి”. అతిఘోరమైన పాపులు రక్షించబడిరి, పాపపు కేంద్రాలు మూయబడినవి, పట్టణములు సంపూర్ణముగా కదిలించబడినవి. బూత్ యొక్క విజయము అతనికి కేవలము సహాయకులనే గాక శతృవులను కూడా సమకూర్చింది. రక్షణ సైన్యములో పరిచర్య చేసేవారిపై భగభగమండే బొగ్గు, తార్, కాలుచున్న భాస్వరము, రాళ్ళు వేయబడడమే కాక వారు వీధులలో చావగొట్టబడేవారు. అయితే రక్షణ సైన్యము ఇట్టి విరోధులను ప్రార్ధనతో మరియు చిరునవ్వుతోకూడిన ‘దేవుడు నిన్ను దీవించుగాక!’ అనే ఆశీర్వచనంతో మాత్రమే ఎదుర్కొనేవారు. జనరల్ బూత్ సహితం వీటిని అధికంగా అనుభవించాడు. మాధ్యమిక ప్రాంతములో సంచరించుచున్న సందర్భములో అతనిమీద ఉమ్మివేయబడినప్పుడు, అతడు తన సహచరులతో –‘దాన్ని తుడవకండి,అదొక పతకం(మెడల్)’.

ఇంగ్లండు మురికివాడలలో సువార్త ప్రకటించినందులకుగాను దాడిచేయబడి, ప్రతిరాత్రీ రక్తము కారుచున్న గాయములతో బూత్ ఇంటికి వచ్చేవాడు. అట్టి కఠోర పరీక్ష ఎదుర్కొన్ననూ అతడు తన భార్యహస్తమును తీసుకొని,‘కేట్, నీతో కలసి నన్ను ప్రార్ధించనివ్వు’ అనేవాడు. కేథరిన్‌తో కలసి ప్రార్ధించిన అనంతరం తన మోకాళ్ళ మీదనుండి నూతనోత్తేజముతోను, నిరీక్షణతోను లేచేవాడు. కేథరిన్ యొక్క ప్రేరణతో అతడు ధైర్యమును పొందేవాడు. ఆమె అతనితో –‘మనము అలసిపోయినచో మనము పోవుటయే(లేకుండటయే) మంచిది; మృతమైన సంఘము కంటే మరేదైననూ మేలే!’అని చెప్పి ప్రోత్సహించేది. పరిచర్యలో ఇబ్బందుల మధ్యనూ బూత్‌లిరువురు శక్యతతోకూడిన సంతోషకర కుటుంబాన్ని కట్టుకోగలిగినారు.

ఒకసారి ప్రయాణములోనుండగా జనరల్ బూత్ యొక్క వాహనం మొఱాయించింది. ఈ సందర్భాన్ని ఒక అవకాశంగా తీసుకొని, అక్కడ పనిలేక ఖాళీగా ఉన్న కార్మికులకు బోధించాడు. అతడు,‘మీలో కొందరు ఎప్పుడూ ప్రార్ధించరు.


ప్రార్ధించుట ఎప్పుడో మానివేసారు. కానీ నేను చెప్పేదేమంటే, మీ పిల్లలు మార్పునొందునట్లు, మీరు వారి కొరకు ఎందుకు ప్రార్ధించకూడదు?'అని వారితో అన్నాడు. వెంటనే 700మంది పురుషులు మౌన ప్రార్ధనలో మోకాళ్ళూనారు.

ఇంకోసారి ఇద్దరు రక్షణసైన్యపు సేవకులు క్రొత్త పరిచర్య కొరకై వెళ్ళి, చివరికి ఓటమి, వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అలసినవారు విసుగుతో,ఈ పరిచర్యను మూసివేయాలని జనరల్‌ను కోరారు. అయితే జనరల్ బూత్ వారికి 'కన్నీటితో ప్రయత్నించండి'(ట్రై టియర్స్) అని రెండక్షరాల టెలిగ్రామ్ పంపించాడు. వారు అతని సూచనను పాటించి, అద్భుతమైన ఉజ్జీవమును అనుభవించారు.

విలియం బూత్ యొక్క పరిచర్యా కాలములో అతడు 50లక్షల మైళ్ళు ప్రయాణించి, 60వేల ప్రసంగాలను చేసాడు. ప్రస్తుత దుర్భర నిస్సహాయ పరిస్థితులలో దేవుడు –"నీ మీదే అంతా ఆధారపడినట్లుగా పనిచేయి(ప్రయాసపడు), దేవునిమీదే అంతా ఆధారపడినట్లుగా ప్రార్ధనచేయి" అను జనరల్ బూత్ యొక్క సూచనను పాటించుటకు మనకు సహాయము చేయునుగాక.

చివరిగా విలియమ్ బూత్ గొప్ప సంఘస్థాపకుడు కాగల్గాడంటే ఆయనలో అచంచల భక్తి విశ్వాసాలు గొప్ప దీక్షతో సేవ చేయడం సంపూర్ణరాత్రి ప్రార్ధనలు నిర్వహించడంతో తీవ్రమైన ఆసక్తి కనపర్చేవాడు. ఆయన ప్రసంగంలో వాక్కులు వినడానికి ప్రజలు దూరప్రాంతాల నుండి తరలివచ్చి ఆత్మీయంగా మేలు పొందేవారు.

ఆయనను వ్యతిరేఖించిన వారిపట్ల చిరునవ్వుతో ప్రేమతో వ్యవహరించుట అనేకులను ఆశ్చర్యపర్చేది. క్రీస్తును సిలువలో ఉమ్మివేసి హేళన చేసినపుడు మౌనంవహించిన అనుభవం ఆయనకు కల్గినపుడు తన తోటివారితో తుడవకండి అని చెప్పిన సహనం ఆశ్చర్యం కల్గించేది. రక్తాలు గాయాలు అనుభవించి సేవ కొనసాగించిన దైవజనుడు భార్య ప్రేమ ఆదరణ ఆయనను సేవలో గుర్తింపు కల్గించింది. గొప్ప ఘనమైన సేవచేసిన భక్తుని స్మరించుట ఆశీర్వాదకరము భూదిగంత విశ్వాసవీరుడైన విలియం బూత్‌గారు ధన్యజీవి.



# 46. విలియమ్ కేరీ

కాలము : 1761 – 1834

పరిచర్య : గొప్పమిషనెరీ అనువాదకుడు

వాక్యభాగము : అపొ. 12:5

**సంఘమయితే అతని కొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థన చేయుచుండెను.**

క్రీస్తుకొరకు గొప్ప పనులు చేయాలని ఆశించాలి, కనిపెట్టాలి చేసి సాధించాలని చెప్పి చేసిన గొప్ప దైవ జనుడు విలియం కేరీగారు. గణనీయసేవలనందించి ఇండియా మిషనెరీ సేవలలో అధిక గుర్తింపు పొందిన మహనీయుడు. సమయము విలువ తెలిసిన జ్ఞాన సామాన్య పేదవానిగా జీవించి గొప్ప ఆశయాలతో గొప్ప పనులు సాధించే గొప్ప సామార్థముగల గొప్ప మనస్సున్న దైవ సేవకుడు.

సమయాన్ని దుర్వినియోగం చేస్తే అది గొప్ప అపరాధంగా దైవసేవకులు భావించి అడ్డంకులన్నీ విదిలించి దేవుని కొరకు సమయమును ప్రత్యేకించుటకు ఆనందపడేవారు. కాలము సముద్రపు అలలు ఏ ఒక్కరికోసం ఆగవు. అవి ఎల్లప్పుడూ సాగిపోతూనె ఉంటాయి.

జీవితాన్ని ఎవరైనా ప్రేమిస్తే అదిప్రధానమైన సమయాన్ని వ్యర్థం చేయరాదు. క్రీస్తును ప్రకటింప లేని జీవితం విశ్వాసి వ్యర్థంగా భావిస్తారు. దర్శనం లేని పెద్ద సంఘం కన్నా దర్శనంగల చిన్న సంఘమే మేలు గొప్ప దర్శనముతో కేరీ ఎందరో జీవిత చరిత్రలు చదివి బైబిలు వాక్యాన్ని గుండెల్లో దాచుకొని ఎన్నో వ్యక్తిగత బాధలను సహించి ఇండియాలో మిషనెరీగా సేవలు చేయగా నేటికీ ఆయనపేరు తరతరాలుగా మారుమోగిపోతూనె అనేకులకు స్ఫూర్తినిస్తూ విశ్వాసుల జీవితాల్లో జీవాన్ని పోస్తుంది. క్రీస్తు కొరకు శ్రమించిన గొప్ప దైవజనులలో ముఖ్యంగా ఇండియా మిషనెరీలలో కేరీ గారి పేరు వారి పరిచర్య తెలియని క్రైస్తవుడు వుండరు. వుండబోరు. ప్రతి జీవితంలో ఒకే ఒక ప్రత్యేక జీవితం జీవించడానికి నిర్దేశించిన దేవుడ తన ప్రత్యేక పనిముట్టుగా అసంఖ్యాక ప్రజలు గుర్తించే సేవ చేసేవారిని క్రీస్తుపట్ల వారికున్న ప్రేమ, సేవపట్ల శ్రద్ధను బట్టి అత్యధికంగా వాడుకొని అనేకులు ప్రశంసించె అనుకరించి దానిని జీవితాన్ని జీవించిన విశ్వాస వీరులలో కేరీగారు ప్రత్యేక సేవలందించిన ఘనత పొందారు.

1761 ఆగష్టు 17న ఇంగ్లండులోని "నార్త్‌హాంప్టన్‌షైర్" అను మారుమూల గ్రామములో ఒక పేదకుటుంబములో జన్మించెను. తన 12వ ఏట చదువు ఆపివేసి,

మొదట వ్యవసాయం, తరువాత పాతచెప్పులు కుట్టే పనిచేసాడు. చెప్పులు కుట్టుచూ, లాటిన్, గ్రీకు, హెబ్రీ భాషలను నేర్చుకొనెను. 1779లో తన 18వ ఏట తనస్నేహితుడైన జాన్‌వార్ ఆంగ్లికన్ చర్చిలో మారుమనస్సు పొందెను. దేవుని రాజ్యవ్యాప్తియే తన లక్ష్యంగా పెట్టుకొని, పగలు పాఠశాల నడుపుచూ, రాత్రులు చెప్పులు కుట్టెను. ఆలయములో ప్రసంగించుట, ప్రపంచ పటమును దగ్గర పెట్టుకొని, ప్రార్థన చేయనారంభించెను. 1785లో మలాటని బాప్టిస్ట్ చర్చిలో పాస్టరుగా నియమించబడెను. 2 సంవత్సరముల తరువాత అభిషేకించబడి, హార్వ్‌లాన్ చర్చికి పంపబడెను. నార్త్‌హాంప్టన్ అసోసియేషన్ మిషన్ సభ్యుడుగా ఉండి, అన్యులకు సువార్త అందించే ప్రక్రియ గూర్చి నాయకులతో చర్చించెను. “దేవుడు ఒకవేళ అన్యులను మార్చాలంటే, అది నీ సహాయము లేకపోయినా దేవుడు చేయగలడని”వారు అతని నిరుత్సాహపరచిరి. 1791లో నాటింగ్‌హామ్‌లో చారిత్రాత్మక ప్రసంగమును యెషయ.54:2పై చేసి, “దేవుని నుండి గొప్పకార్యాలను ఆశించు, దేవుని కొరకు గొప్పపనులు చేయి” అని చెప్పెను. జాన్ థామస్ అంతకముందే బెంగాల్‌లో బాప్టిస్ట్ తరుపున సేవకు వెళ్ళి, తిరిగి వచ్చేస్తున్నందుకు తన సేవాదర్శనం భారతదేశంపై పడింది. ఇంగ్లండు సంఘములో ఎవరు భారతదేశమునకు సేవచేయుటకు వెళతారని పిలుపు నివ్వగా, యౌవనస్తుడైన విలియం కేరీ లేచి, నేను వెళతానని చెప్పినప్పుడు అందరూ నమ్మలేదు. ఇది అసాధ్యం అనుకున్నారు.

కేరీ ఇండియా వచ్చినప్పుడు, గంగా నదిలో పిల్లలను బలియివ్వడం, సతీసహగమనం, కుష్ఠువ్యాధిగ్రస్తులను అంటరానివారిగా చూడడం, ఇవన్నీ తీవ్రస్థాయిలో ఉన్నవి. వాటిని రూపుమాపాడు. బాప్టిస్ట్ సొసైటీతో కలసి పనిచేయుటకు ఇష్టపడి, 1973 జూన్‌లో ఒక డచ్‌దేశపు ఓడలో ప్రయాణమై నవంబరు 11న కలకత్తాకు చేరెను. కొంతకాలానికి తన ముద్దుల కుమారుడు పీటర్ చనిపోయెను. క్రైస్తవ స్నేహితులు ఎవ్వరూలేక, ఒక్కడే అనేకశ్రమలను ఎదుర్కొనవల్సి వచ్చెను. క్రొత్తగా ఇంగ్లండు నుండి విలియం వార్డ్, జాషువా మార్ష్‌మన్ మిషనరీలు వచ్చిరి. కేరీతో కలసి కలకత్తాకు సమీపములో ఉన్న సిరంపూర్‌లో బసచేసెను. ఈ ముగ్గురికి “సిరంపూర్ ట్రయో” అనే పేరు కలదు. ఈ ముగ్గురూ కలసి సువార్తలను అనువాదము చేసి, వారిద్దరితోపాటు తెచ్చిన ప్రింటింగ్ మిషన్‌పై ప్రింటింగ్ చేసిరి. 7సంవత్సరముల కృషి తరువాత కృష్ణపాల్ అనే వ్యక్తిని ప్రభువు నొద్దకు నడిపించి, గంగానదిలో బాప్తిస్మమిచ్చెను. 1803లో 25మంది, 1825లో 700మంది భారతీయులు బాప్తిస్మం తీసుకున్నారు. వీరికి వారి భాషలో బైబిల్ ఉంటే బాగుంటుందని బైబిలును అనువాదం చేసి, 1801లో బెంగాలీ భాషలో

మొదటిసారిగా నూతన నిబంధనను ప్రచురించెను. కొన్నివాక్యభాగాలను 34 భాషలలో ప్రచురించి, పూర్తిగా 6భాషలలో బైబిలును మరియు 24 ఇతరపుస్తకాలను అనువదించెను. అనువాద ఫలితంగా, ఫోర్ట్ విలియం కళాశాలలో ప్రొఫెసర్‌గా నియమించబడి, సంస్కృతం, బెంగాలీ, మరాటీ భాషలను 30సంవత్సరాలు బోధించెను. అక్కడ వచ్చే రాబడితో డిక్షనరీలను, గ్రామర్ పుస్తకాలను తయారుచేసెను. 1812లో గొప్పఅగ్ని ప్రమాదములో అనువాదము చేసిన బైబిల్ కాగితములు, పుస్తకములు, ప్రింటింగ్ పేపర్, సమస్తమునూ కాలిపోయినవి. అయిననూ విశ్వాసము సన్నగిల్లకుండా, పట్టుదలతో మరలా తన పనిని సాగించెను. ఇంగ్లండు రాణికి విలియంకేరీని ఒకరు ఇలా పరిచయం చేసారట. ఈయనే చెప్పులు తయారుచేసే విలింయకేరీ అని చెప్పారట. రాణీ కూడా వ్యంగ్యంగా చెప్పులమ్ముకునే విలియం కేరీ ఈయనేనా? అని అనగా, అప్పుడు విలియం కేరీగారు ఇలా అన్నారట,"నేను చెప్పులు తయారుచేసేవాడిని కాదమ్మా! పాత చెప్పులు రిపేరు చేసేవాడను మాత్రమే", అని చెప్పారట. ఆయన భారతదేశం వచ్చి, చెప్పులు కుట్టుకుంటూ, సేవచేసాడు. ఆయన చెప్పుల షాపుముందు "Don't talk about William Carey, but Talk about the God of William Carey" అని వ్రాసిఉంచాడు. 1819లో సిరంపూర్ కాలేజీని స్థాపించెను. భారతీయులకు ఇదే మొట్టమొదటి క్రైస్తవ కళాశాల. భారతీయులతో భారతదేశమును క్రీస్తు కొరకు జయించవలెనని కోరుకొనెను. 1829లో సమాజములో ఉన్న బాల్యవివాహములు, సతీసహగమనము, శిశు బలులు, మొదలగు మూఢాచారములను అరికట్టుటకు రాజారామ్‌మోహన్‌రాయ్‌తోపాటు కృషిచేసి, ఆ దురాచారములను రూపుమాపి, వారికి సువార్త నందించెను. కేరీగారి జీవితములో 24భాషలలో పూర్తిబైబిలును, 40భాషలలో క్రొత్తనిబంధన గ్రంథములను తర్జుమాచేసి, ప్రింట్‌చేయించెను. 1834లో మరణించగా, 1996లో భారతరాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ ఈయన పేరుపై పోస్టల్ స్టాంపును విడుదల చేసెను.

చివరిగా చాలా తక్కువ చదువు చదువుకొని పేదవాడిగా జీవించి వ్యవసాయపు మెళకువలను తెలిసికొని పాత చెప్పులు కుట్టే వినయం విధేయత గలవాడిగా ఆదర్శ జీవితం జీవించాడు. జ్ఞానం సంపాదించే తపన బైబిలు సరిగ్గా తెలిసికోవాలనే కోరికతో గ్రీకు లాటిన్ హెబ్రీ భాషలను శ్రమతో నేర్చుకొని గొప్ప మారుమనస్సు పొందిన సమర్థత గల దైవజనుడయ్యాడు. మిషనెరీగా నన్ను పంపు ప్రభూ అని యిర్మియా యెషయా వలె గొప్ప దర్శనంతో దేవుడు ఆహ్వానించగా జౌనని తెల్పి అనేక బాధలను సహించాడు. భయంకర దురాచారాలన్నీ ఎదుర్కొనుటలో బాధలు భరించాడు. భారతీయులకు క్రీస్తే నిజదేవుడని ఒప్పుకొనే ధన్యత కల్గించుట సాధారణమైన కృషి చాలదు. తర్జుమా పని

చేయుటలో పగలు రాత్రి శ్రమించుట, బోధించుట బాషలలో బైబీలు రచన అసాధార ప్రజ్ఞకావలి కాలిపోయిన కృషిఫలితాన్ని ఓర్పుతో తిరిగి వ్రాసాడు. క్రీస్తునకే మహిమ ఘనత చెందాలని సదా కోరాడు.

సిరంపూరు కాలేజీలో తర్ఫీదుపొందిన పాస్టర్లు అనేక తరాలలో అసంఖ్యాక సంఖ్యలో నుండి గొప్ప సాక్షులుగా జీవించారు, నేటికి ఆ సేవ కొనసాగుచూ దేవుని ఘనపర్చు శాశ్వతమైన గుర్తింపునిచ్చిన సేవకేరీగారిదని అనేక సందేస్కూలు విద్యారుధలు ఆదర్శంగా జీవిత చరిత్రను తెలిసికొని ఉజ్జీవంతో సాక్షులుగా జీవించుట విశేషము.



# 47. విలియమ్ బ్రామ్‌వెల్

కాలము : 1738 – 1790

వాక్యభాగము : యెష 57:15

పరిచర్య :

**వినయము గలవారి .... నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకు దీనమనస్సు గలవారియొద్ద నివసించుచున్నాను.**

క్రీస్తును హత్తుకొని ప్రేమిస్తూ ఆయన ప్రసన్నత నిత్యము వెదికేవారు ఆయన తట్టు తిరిగి తపనతో కనిపెట్టు అంశాలున్నాయి.

అవేమనగా సమృద్ధి జీవము పొందాలని సదా ఆశిస్తారు. విశ్వాసముతో ముందుంచబడిన ఆత్మీయ పరుగు పందెములో పరిగెత్తుటకు ఎల్లప్పుడూ ఆశిస్తారు. అన్ని అవసరతల కొరకు కనిపెట్టి ప్రార్థించుట కిష్టపడతారు. వారి ఒంటరితనంలో బాధ శ్రమలలో ఆయనతోనె నడిచి ఆయనకొరకై శ్రమపడుటకాశిస్తారు. ప్రభువు అధిక శక్తిమంతుడని సాక్ష్యమిచ్చుటకై ఆశిస్తారు. పరిశుద్ధాత్మ శక్తిని పొందుటకు ఆయన స్వారూప్యంలోనికి మార్చబడి ఆయనతో శిష్యుల సన్నిహిత సంబంధము కల్గి నేర్చుకొనుటకాశిస్తారు. బ్రిటన్‌లో ఉజ్జీవముకై పాటుపడిన భక్తులలో విలియం బ్రామ్‌వెల్ ప్రముఖుడు తీవ్రమైన వాంచతో క్రీస్తును హత్తుకొని ప్రేమించిన విశ్వాసి ఆయన జీవితంలో ప్రతి క్షణం క్రీస్తును సేవించుటకు మహిమపర్చుటకాశించేవాడు.

ప్రార్థన, ప్రకటించే పరిచర్యద్వారా ఘనమైన ఫలితాలను సాధించాడు. విలువైన గుప్తధనాన్ని వెదికినట్లు అన్వేషిస్తే గొప్ప భక్తులు కాగలరని నమ్మాడు. దేవుని సదా ఆశ్రయించి అతి సన్నిహితంగా ప్రేమించాలని సదా తపన కల్గి ఉండేవాడు

"యెహోవా సెలవిచ్చునదేమనగా – నన్నాశ్రయించినయెడల మీరు బ్రదుకుదురు" (ఆమోసు. 5:4). విలియం బ్రామ్‌వెల్ జీవితము దేవున్ని బహుగా వెదకి(అనుసరించి), తత్ఫలితముగా నిజంగా జీవించినవానికి సాదృశ్యముగా నున్నది. అమితమైన ప్రేమ మరియు వెంటాడే నిత్యత్వపు దర్శనముచేత ప్రేరేపించబడి, అతడు యేసు ముఖారవిందాన్ని తన హృదయమంతటితో అపేక్షించాడు. దేవునియెడల అతని ప్రేమ నిత్యమూ పెంపొందుచుండెడిది. పరిశుద్ధత యొక్క సౌందర్యము, దేవునివలె

ఉండాలని మరియు అన్నిటియందు ఆయనను మహిమపరచాలనే తీక్షణమైన కోరికతో, అతని ఆత్మను రగిలించినది.

1807లో అతడు వ్రాసిన ఓ ఉత్తరము ద్వారా మనము అతని జీవితము మరియు పరిచర్యలను ప్రభావితము చేసిన ప్రేరకాలను మనము సూక్ష్మముగా దృష్టించగలం. అతడు ఇలా వ్రాసాడు: "నా సహోదరుడా, ప్రార్థించు, ఇంకనూ ప్రార్థించు! ఎన్నడూ ఎప్పుడూ దేవుని సంపూర్ణత కొరకైన నీ పట్టును వదలకుము. ఎందుకనగా సమయము ఆసన్నమైనది, ఈ సంపూర్ణతను గనుక ఇప్పుడు నీవు కోల్పోతే, అది నీవు ఎప్పటికీ పొందలేవు. మనము ఎక్కువగా ప్రార్థించకపోవుటను గూర్చి, అవును, మనము ప్రతీ క్షణము నిత్యరాజ్యపు అంచులో, ఆ మహిమరాజ్యపు శుభప్రదమైన నిరీక్షణతో జీవించకపోవుటను గూర్చి, నేను ఆశ్చర్యపడుతుంటాను. నా ప్రేమ అంతబలమైనది కాకపోవుట మరియు నేను ఆయనవలె మారకపోవుట నన్ను ఎంతగానో బాధిస్తాయి. ఆయన మహిమకు ఆశ్చర్యచికితుడనై, ఆయన ఎదుట సిగ్గుతో వాలిపోవుదును. ఆత్మ ఎంతో విలువైనప్పటికీ, దేవుడు ఎంతో మహోన్నతుడైనప్పటికీ మరియు నిత్యత్వము ఎంతో సామీప్యమైనప్పటికీ (సమీపించినప్పటికీ) మనము ఇంకనూ ఏలాగు చలనములేకుండా ఉండగలుగుచున్నాము?" – విలియం.

బ్రామ్‌వెల్ ప్రతీ క్షణమును దేవుని రాజ్యమునకై వెచ్చించేవాడు. కావున అతడు వాస్తవంగా రాత్రిపగలూ ప్రార్థన మరియు విజ్ఞాపనకు తన్నుతాను అప్పగించుకొనేవాడు. అతడు రెండు, మూడు, నాలుగు, ఐదు, కొన్నిసార్లు ఆరుగంటలుపాటు ప్రార్థన మరియు ధ్యానములో గడిపేవాడు. అనేకమార్లు అతడు ఉదయం 9 గంటలు మొదలుకొని మధ్యాహ్నం 3 గంటల వరకూ తన గదిని విడిచేవాడుకాడు.

అట్టి తీవ్రమైన నిరంతరప్రార్థనలను ఆనందించే అనేకులవలె బ్రామ్‌వెల్ కూడా తన చింతలకు బదులుగా యేసుక్రీస్తుని చింతలు మరియు దుఃఖాలను స్వీకరించాడు. నశించిన లోకము మరియు పోరాటములతో నిండిన సంఘము యొక్క భారము తరచూ అతడ్ని మోకాళ్ళమీదికి తీసుకువచ్చి, ప్రసవవేదనతోకూడిన ప్రార్థనలోనికి నెట్టేది. పరిశుద్ధాత్మ అతని హృదయములో నశించుచున్న ఆత్మలపట్ల లోతైన సానుభూతిని నింపాడు. అతడు మందలుమందలుగా ప్రజలు విశాలమార్గములో నాశనమునకు తరలిపోవుట చూచి, అగ్నిలోనుండి లాగినట్లుగా వారిని రక్షించవలెనని అపేక్షించాడు.

తమ నాశనపుఅంతమును గుర్తించనిపాపుల విషయమై అతడు విలపించి, ప్రయాసపడేవాడు. సువార్తను నిర్లక్ష్యము చేయువారి హృదయాలపై దేవుని న్యాయశాసనం

యొక్క ఘోరమైన పర్యవసానాలను ప్రకటించి, రాబోయే ఆ మహాఉగ్రత నుండి పారిపోవాలని(తప్పించు కొనమని) వారిని బ్రతిమాలేవాడు.

సంవత్సరం వెంబడి సంవత్సరం బ్రామ్‌వెల్ యొక్క ప్రార్థన మరియు ప్రకటనా పరిచర్య స్థిరమైన (నిలిచియుండే) ఫలితాలను సాధించింది. సంఘములు ఉజ్జీవింపబడినవి, రోగులు స్వస్థతనొందారు, ఘోరపాపులు సైతం రక్షించబడ్డారు. బ్రామ్‌వెల్ యొక్క విజయం నిస్సందేహంగా యేసు కొరకై అతడు కలిగియున్న అపరిమితమైన నిరంతర ఆసక్తి మూలముగా కలిగినది. విశ్వాసము ద్వారా అతడు ఆసక్తితో అనుదినం వెదకినవాటికి ప్రతిఫలమును పొందాడు.

విశ్వాసులముగా(సేవకులముగా) మనము యేసుకొరకై మరెక్కువైన ఆకలి కలిగియున్నామా? లేక ఆశ్రయించే(వెదికే) హృదయము యొక్క నిబంధనా షరతులు గైకొనకుండా, కేవలం దేవుని ఉజ్జీవపు ఆశీర్వాదములను మాత్రమే అపేక్షించు చున్నామా? క్రీస్తు యొక్క ఐశ్వర్యముల కొరకై మనము మొఱ్ఱపెట్టాలని, గళమెత్తాలని సామెతలు. 2:3-5 మనకు గుర్తుచేస్తుంది. వెండి మరియు దాచబడిన ధనమును వెదకినట్లుగా మనము దేవుని మార్గములను వెదికినయెడల మనము తప్పక దేవుని భయము మరియు జ్ఞానములతో నింపబడతాము. మనము వాస్తవికమైన మరియు నిత్యమైన పరిశుద్ధాత్ముని కదలిక కొరకై కనిపెట్టుటలో శ్రద్ధ కలిగియున్నయెడల, మనము బ్రామ్‌వెల్ మాదిరిని అనుసరించి, మన సమయము మరియు సామర్థ్యములలో శ్రేష్ఠభాగాన్ని యేసుని ముఖారవిందాన్ని వెదకుటకై ప్రార్థనలో గడపాలి.

చివరిగా, క్రీస్తు జీవితాన్న ఆయన ప్రేమను ప్రకటించుటకు ప్రార్థనాత్మ ద్వారా గొప్ప రీతిగా సాక్షిగా జీవించాడు. క్రీస్తు కార్చిన విలువైన రక్తము గూర్చిన శక్తిని గూర్చి ప్రకటించేవాడు. ప్రతి విశ్వాసి క్రీస్తు రక్తపు శక్తిని ఆశ్రయించినపుడే సైతానును ఎదుర్కోగలము. అది ప్రతి వ్యక్తిని నీతిమంతులుగా తీర్చగలడు. క్షమాపణ అనుభవాన్నిచ్చి క్రీస్తు సహనాన్ని నేర్పించగలదు. ప్రతి పాపము నుండి జయము విడుదలనిచ్చి హృదయశుద్ధిని కల్గించగలదు. క్రీస్తుయేసుకు కల్గిన ఈ మనస్సు అనగా వినయము సహనమును నేర్పిస్తుంది.

జయజీవితాన్నిస్తుంది. క్రీస్తు రక్తంతో సంధి చేయు సమర్థత నిస్తుంది. నిబంధన స్థిరపర్చి దేవునికి సమీపస్తులను చేస్తుంది. ఈ అనుభవాలన్ని అతిస&్పష్టంగా ప్రసంగించుటలో విలియము బ్రామ్‌వెల్ సమర్థునిగా నిలిచాడు. శుభప్రధమైన నిరీక్షణ కల్గించిన భక్తుడు తీవ్రమైన తపనతో ప్రార్థించిన బ్రామ్‌వెల్ జీవితంలో అనుభవాన్ని నేర్చుకొని భక్తితో జీవించుటకాశించగలమా? అట్టి నీతిమంతుని సేవలు జ్ఞాపకం చేసికొనుట ఆశీర్వాదకరం.



# 48. స్టోన్‌వాల్ జాక్సన్

కాలము : 19వ శతాబ్ధము

పరిచర్య : విజ్ఞాపనా పరిచర్య

వాక్యభాగము : నిర్గ 15:25

**అతడు యెహోవాకు మొఱ్ఱపెట్టెను.**

క్రీస్తు యీ లోకంలో జీవించి అనేక అద్భుతాలు చేసి అనేకులను ఆశ్చర్యపర్చారు. ఈ మనుష్యుడు అనేక సూచక క్రియలు చేయుచున్నాడని విమర్శించారు. ఎందరో ఆయన బోధలకు ప్రభావితమై ఆయనను వెంబడించగా విశ్వాసములో సహవాసంలో నిలబడ్డారు. ఆయన సేవను వ్యక్తిగతంగ సాక్షులుగా నున్న శిష్యులు హతసాక్షులయ్యారు. అనేక తరాలలో ఆయా భక్తులు గణనీయసేవలు చేస్తే నాడు నేడు అనేక ఆత్మలను రక్షించే జాలరిగా నిలిచారు. వీరంతా బోధించిన సువార్త సారాంశంలో రక్షణానుభవం కావాలంటే ప్రజలు పాపులమని మొదట గుర్తించేవారు. ఆయనను సమీపించే అవసరత గ్రహించుట మొదటి మెట్టుగా సాక్ష్యార్థమైన బాప్తీస్మ అనుభవాన్ని పొందాలని లోకం లోక ఆశలకు అతీతంగా జీవించాలనే మార్పుగల జీవితాన్ని కోరేవారు. పరిశుద్ధ జీవితం జీవించుటకు నిర్ణయించుకొని భక్తుల బోధలను క్రమంగా ఆశ్రయించి మేలుపొందుచూ రక్షణానందం సహవాసంలో ఉత్సాహ భరితులై నిరీక్షణతో పరలోక ధ్యానంతో జీవించేవారు. యీ రీతిగా సేవ చేసిన భక్తులతో స్టోన్ వాల్ జాక్సన్ ప్రముఖుడు. బండసందులలో నిలిచి ప్రార్థించేవారు తగినవారు కనబడలేదని యెహెజ్కేలులో ప్రవచనాన్ని నమ్మి అవలంబిస్తూ నేనున్నానని ముందుకు వచ్చి అద్భుత ఆత్మ శక్తితో సేవించిన దైవజనుడు.

చివరిగా, బండసందులో ప్రార్థించే విజ్ఞాపనగల భారంతో విశ్వాస వీరునిగా నిలిచి నన్ను ఏమి చేయాలని ఆశిస్తున్నారు ప్రభూ అని దైవచిత్తము స్పష్టంగా కనుగొనగల్గిన భక్తుడు. అత్యాసక్తితో ప్రార్థించిన ప్రార్థనా పిచ్చిగల వ్యక్తిగా గుర్తించే వారు. ఎడతెగక ప్రార్థించుట ఎట్లో అనుభవపూర్వకంగా నేర్పిన గొప్ప భక్తుని ఎన్నడూ కనుగొనలేమని చెప్పవచ్చును. యుద్ధ సైనికులలో ప్రార్థనాత్మను పొందు పరిచర్య చేసిన ప్రార్థనా యోధునిగా గుర్తింపు పొందిన జాక్సన్ సేవలు లక్షాయేబై మందిసైనికులు ప్రభుని వెంబడించుట చరిత్రాత్మకమే. చరిత్రను కదిలించే ప్రార్థనా వీరుని ప్రార్థనా రహస్యము ప్రార్థనయే.

అవిరామంగా అకుంఠితదీక్షతో విలపించే ప్రవక్తగా పరిశుద్ధాత్మ నింపుదలతో చేయు ప్రార్థన చేయు విశ్వాసిగా జాక్సన్ జీవితానుభవం నీకు నాకు విలువైన పాఠాల్ని నేర్పించుట లేదా? ప్రార్థనాత్మతో విశ్వాసులను హెచ్చరించుటలో పనికల్గి ఉందాము.



# 49. పీటర్‌సింగ్

కాలము : 1938–2013

వాక్యభాగము : కీర్తనలు 119:93

**నీ ఉపదేశము వలన నీవు నన్ను బ్రతికించితివి నేనెన్నడూ వాటిని మరువలేను**

మా పెద్దన్నయ్య పీటర్ సింగ్ ఉయ్యూరు దగ్గర గండిగుంటలో జన్మించారు. బాల్యమంతా సామర్లకోట, ఉయ్యూరు, అవనిగడ్డలో గడిచింది. (కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్) నాన్నగారు గంటా జాను గారు, గంటా సంతోషమ్మ గార్లకు ప్రథమ సంతానం. అన్నయ్యకు తాతగారైన పేతురు గారి పేరు, భక్తుడు కావాలని సాధుసుందర్ సింగులో ఉన్న సింగ్ చేర్చి పీటర్ సింగ్ అని పేరు పెట్టారు.

పేతురు నామము ప్రభువు పెట్టిన పేరు. పిలచిన పేరు, వాడిన పేరు. సీమోను పేతురు అరామిక భాషలో కేఫా, గ్రీకు భాషలో పెట్రాస్ అనగా రాయి అంటారు. రాయి హద్దుగలది, స్థిరత్వముగలది, గట్టిది, కట్టడాలుకు గృహాలుకు కట్టడానికి వాడతారు, పాత్రలు చేస్తారు, రాళ్ళు కేకలు వేస్తాయి. మొర్రపెడతాయి. రాళ్ళు ఆత్మీయ జీవితానికి గుర్తు, పేతురు మీరే సజీవరాళ్ళుగా ఉన్నారు. అని అన్నాడు.

పేతురు వంటి ఆత్మ జాలరిగా ప్రసాదంపాడులో పౌలు, పేతురు వస్త్రాలు ముట్టి స్వస్థతపొందుట వెండి బంగారాలు లేవు యేసునామము పేరట లేచి నడువు అనే నినాదమే మా అన్నయ్య పాట, మాట, బాట. అద్భుతాలు చేసే దేవుడు, అద్భుతాలు చేయిస్తాడనే సత్యం అనుటకు ఋజువు అన్నయ్య జీవితమే సాక్ష్యం.

బాల్యంలో మా అన్నయ్య చాలా తక్కువ మాట్లాదేవాడు. అమాయకంగా ఉండేవాడు. తరచుగా అమ్మానాన్నలు వెంటబడి క్రమశిక్షణ నేర్పేవారు. బాధ్యత తెలీనివాడుగా ఉండేవాడు.

మొదటి సంతానమంతా అలాగే ఉంటారా? అనిపిస్తుంది. రెండవ అన్నయ్య అతిశ్రద్ధ తెలివి, యుక్తి బట్టి, చిన్నవాడు చూడు సుధా, చెప్పకుండా ఏదైనా చేసేస్తాడు అంటుంటే తప్పించుకొని తిరుగుట ద్వారా యింటిపట్టున తక్కువ కాలం ఉంటూ ఆటలు జట్టాపట్టాలుగా చిన్నవారైన మధు, మోహన్ ఇలా ఎవరెవరి తోనో తిరిగేస్తూ సరదాగా బి.ఎ. వరకు చదివాడు కష్టపడి చదివితే మంచి మార్కులు వచ్చేవి. తెలివికి పదును పెట్టుకోలేదు. లయోలా కాలేజీలో విధ్యాభ్యాసం చేసే కాలంలో ఫ్యాన్సీ డ్రస్ పోటీలో తిరుగులేని ప్రైజ్‌లన్నీ అన్నయ్యకే. పాములవాడు, లంబాడీ అమ్మాయిగా వేశాడు.

మ్యూజిక్‌లో ఫస్టుగా ఉండేవాడు. స్వయంగా నేర్చుకొని హారిమోనియం వాయించేవాడు, తబల, ఫ్లూట్, ఎకార్డియన్ వేసేవాడు. పాటలు పాడేవాడు. చిన్న చిన్న కవితలు మా అందరిమీద చెప్పి ఏడ్పించేవాడు. ఉదా॥ గుంటలోని ఎట్టిల నింపు మా విజ్జిదాని బుర్రసొంపు. చెట్టుక్రింద మేక మా దేవానందం పీక. అందరం అన్ని పనులు చేసుకునేవారము. అన్నయ్యకున్న తలాంతులను బట్టి మేమంతా పాటలు పాడుతూ చేరి ఆరాధనగా ఆనందించేవారం.

చాలాకాలం సరియైన ఉద్యోగం రాలేదు. సీజన్ వారిగా పంచదార ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసే రోజుల్లో బాధ్యత తెలియాలని 22 సం॥ వయస్సులో ఘనంగా బి.ఎ. బి.ఇడి. ఎలిజిబెత్ దేవదర్శిని అను గొప్ప మనస్సుగల సాంప్రదాయంతో గొప్పవిలువలున్న కుటుంబీకురాలు శ్రీ ఈతకోటి ప్రకాశం ఎ.ఇ.యల్.సి. ప్రెసిడెంట్‌గారి అన్న కుమార్తె ఎల్సి గారు. మా పెద్ద వదిన గజగమన గంభీర వదనంతో గలగలలాడే ఆడపడుచుల గుండెల్లో గంపెడంత ప్రేమను నింపింది. చిన్న మరుదులిద్దరూ వదినమ్మ అని గౌరవంగా పలకరిస్తూ ప్రేమగా ఉండేవారు. అన్నయ్య వదినలకు ముగ్గురమ్మాయిలే. మూడు ముచ్చటైన ముత్యాలు ప్రేమకు పెన్నిధి. సుజాత, శశి, సునీతలు వివాహాలై గొప్పగా దైవసేవలో కుటుంబాలతో కొనసాగిపోతూ ఉన్న మా అందరికీ అండ. పుట్టిల్లుగా మా ప్రేమను అందుకున్నారు. వదిన బంధువులను భక్తులను ప్రేమగా చూసేది. ఎల్సి వది, అన్నయ్య భార్య స్కూలు టీచరుగా చేస్తున్న రోజుల్లోనే నాలుక కేన్సర్ వల్ల అకాలమరణంపాలై అందరినీ దు:ఖసాగరంలో ముంచేసింది.

అన్నయ్య బిడ్డలు దివ్యమైన సేవలు ప్రేమానురాగాలు పంచారు. ఎందరో విశ్వాసులు ప్రార్థించేవారు. నిబ్బరంగా అచంచల విశ్వాసంతో ప్రశాంతంగా మౌనంగా బాధపడ్తూ ప్రభును చేరింది.

**చివరిలో ఆమె పాడిన పాట :** "దినదినంబూ యేసుకు దగ్గరగా చేరుతా ... అనుదినంబు యేసునే నా మదిలో కోరుతా"

మా వదిన ఎల్సిగార్ని మా అన్నయ్య బాధపెట్టి ఎరుగడు. ఆమె అన్నయ్యను కఠినంగా మాట్లాడి ఎరుగదు. ఎన్ని బాధలు పడినా అపనమ్మకంగా జీవించిన జీవితాన్ని వదిన ముందు ఒప్పుకొని క్షమాపణ అడగగానే వదిన కరిగిపోయేది. ఆమె కన్నీటి ప్రార్థన, విసుగక ఎడతెగక అన్నయ్య రక్షణకై కార్చిన కన్నీటి ఫలితంతో పాటు ప్రథమ పుత్రుడిని, పేతురుగా సేవకు అంకితమిచ్చిన అమ్మ ప్రార్థన ఫలితంగా అన్నయ్య అకాస్మత్తుగా ఒక రోజు పశ్చాత్తాపంతో కృంగి ప్రార్థించి, పాప క్షమాపణ పొందాడు. స్వల్ప రక్షణ పొందాడు.

మా దేవానంద్ తమ్ముడు అప్పటికే గొప్ప విశ్వాసిగా రక్షణానందంలో ఉంటూ మాకు ఎన్నో పుస్తకాలు, హెచ్చరికలు, చేస్తూ ఉండేవాడు. పరలోకానందంగా మా విశ్వాసయాత్ర సాగింది.

వదిన ప్రతి యింటిలో వారి అవసరాలు, బాధలు కనిపెట్టి చూస్తూ క్రీస్తుకు గొప్ప సాక్షిగా, మనుష్యులను పట్టు వ్యక్తిగత జాలరిగా, భక్తసింగ్ స్నేహితురాలి ప్రభావంతో వారి ఆధ్వర్యాన్ని యిల్లే మందిరంగా కొంతకాలం, భక్తి కూటాలు, వాక్య పరిచర్య అనుభవాలలో సంఖ్య పెరిగి అక్కడే ఒక స్థలం కొనగా నేడు పెద్ద మందిరమయింది.

అన్నయ్య వదిన యిద్దరూ ఉద్యోగాలుమాని సేవలో ఉంటేనే సరి అన్నారని దానిని ఉపేక్షించి స్వయంగా షాలోమ్ మినిస్ట్రీస్ సంస్థగా ఒక్కొక్కరితో కట్టిన కట్టడమే 500 మందితో గొప్ప సంఘం, 60 మంది అనాథల ఆశ్రయము, 400 పైగా పాటల రచయితగా, 50 మంది పాస్టర్లు సహకారంతో గొప్ప స్వస్థతావరమున్న భక్తునిగా, చీకటి శక్తులు చేతబడి చిల్లంగి అను వివిధ రకాల వ్యాధులపై స్వస్థత, ఆత్మల రక్షణ బాధ్యతలతో సేవచేసాడు. అన్నయ్యకు సేవలో గొప్పగా సహకరిస్తూ రెండవ భార్య ఎల్వి సహకార మందించింది. ఫిన్‌లేండు వాస్తవ్యురాలు ఎల్విసింగ్ ఆత్మీయవరాలుగల గొప్ప విశ్వాసి.

స్వయం పోషణలో స్వేచ్ఛగా సేవ చేస్తున్న అన్నయ్య అభినందనీయుడు, పరిశుద్ధాత్మను పొంది ఆత్మీయ వరాలు పొందుకొని అలల వలె శక్తి ప్రవహించిన అపోస్తులుల కార్యంలో 29వ అధ్యాయముగా, 5వ సువార్తగా జీవిస్తున్న దంపతులు పీటరుసింగ్, ఎల్వి సింగ్ గార్లు. క్రైస్తవ జీవితం అద్భుతాలతో నిండి సేవచేసారు. ఒక్కరోజు కూడా దేవుని హస్తం లేకుండా ఎవరి జీవితం గడవకూడదు. కొన్ని ఆత్మలను ప్రభువు రక్షణలోనికి నడిపించుట గొప్ప ధన్యత అన్నయ్య ఎల్విగారి జీవితాశయం అదే సువార్త సత్యాన్ని బోధించుటకు దేవుని చేతిలో సాధనంగా ఉండటము ఎంతో అద్భుతం పరలోకంలో స్థలాన్ని పొందాలంటే శిలువ మార్గంలోనే వెళ్ళాలి. యేసు రక్తము ద్వారానే. ఆయన కోరుకొనే వ్యక్తి దేవుడు యిష్టపడే వ్యక్తిగా జీవించాలి. అదే క్రైస్తవ విశ్వాసి గురి, గమ్యం. ఆత్మీయంగా దేవుని మార్గంలో నడిపించాలంటే ఆత్మీయ తల్లిదండ్రులు అవసరం. పెద్దన్నయ్య పీటరు సింగ్ గారు భార్య ఎల్విగారు అట్టివారే యిద్దరికీ గొప్ప వరాలనిచ్చిన దేవుడు గొప్పవాడు.

**వరాలు కల్గి ఉండడం వేరు ఉపయోగించడం వేరు.**

వమత్తయి 14:28-29 "రమ్ము" అని క్రీస్తు మాటకు ఆనాటి పేతురు నీళ్ళపై నడిచాడు. యేసును తప్ప ఎవరినీ చూడలేదు. యోహాను 14:12 నేను చేయుపనులు మీరును చేయగలరు. వీటికంటే గొప్ప వాటని కూడా మీరు చేయగలరు. పడవలో

నుండి బయటకు రావడం విశ్వాసంతో వాక్య ప్రకారం నీటిపైన నడవడం. అల్పవిశ్వాసులారా అను మాట మత్తయి 4 సార్లు లూకాలో ఒకసారి వ్రాసారు. వరాలు, బుద్ధివాక్యం, జ్ఞానవాక్యం కొరకు అన్నయ్య ప్రార్థించాడు.

"నాకిచ్చిన వరాలను వాడుకో ప్రభూ, నేను బయటకు రాకపోతే పడవ నుండి బయటకు నెట్టండి" ఎన్నికలేని, అయోగ్యునిగా, అసమర్ధుడుగా బాధ్యత లేనివాడుగా ఉన్న గతంలో అన్నయ్య ఆత్మీయ వరాల పంటగా, ఎన్నో వేలమందికి ఊరూరా వాక్య పరిచర్యలో ప్రార్థనలలో మన్నలందుకొని గొప్ప స్థితిలో గొప్ప సంస్థతో గొప్ప సేవకై నిలబెట్టిన క్రీస్తు ప్రేమను చూస్తూ మా అన్నయ్యను తోబుట్టువులంతా ఎంతో ప్రేమిస్తాము. అన్నయ్య పట్ల ప్రభువు చేసిన గొప్ప కార్యాలకు మేము సాక్షులము. యిటీవల గుండె ఆపరేషన్ జరిగింది. సేవ కుంటుపడకుండా సాగిపోయేది. దేవుడే ముదిమి వచ్చు వరకు ఎత్తుకొని అరచేతిలో చెరచేతిలో చెక్కుకొని పేరుపెట్టి పిల్చారు. ఘనమైన సేవచేస్తున్న మా అన్నయ్య జీవితం ప్రశంశనీయమని నొక్కి వక్కాణిస్తూ ఈ సాక్ష్యాన్ని అందిస్తూ కొన్ని సాక్ష్యాలు పొందుపరుస్తున్నాను.

**అనుభవ సాక్షాలు :** షాలేము మినిస్ట్రీస్ అధినేతలు అన్నయ్య, ఎల్విగారు అన్నయ్య సేవా ఫలితాలలో కొన్ని.

1. ఎల్విగారి సోదరికి నాలుగు ఆపరేషన్లు జరిగి అస్వస్థత కల్గింది. అద్భుతంగా బాగుపడింది. ఎల్విగార్కి కలలో కన్పించి కర్రల సహాయంతో నడిచినట్లుగా చూచారు. దేవునికి స్తోత్రం.

2. దేవుని మహిమార్ధం జరిగిన స్వస్థతలలో మరొకటి, కృష్ణమ్మ ఒక చాకలమ్మాయి ఆమె కొడుకు పేరు చంద్ర, మనుమడు బలహీన స్థితిలో టానిక్కు అని భ్రమపడి డెటాల్‌ను స్పూనులో పట్టించారు. ఒక సంవత్సరము వయస్సుగల బాబు అస్వస్థతకు గురయ్యాడు. ఒకే రంగులో ఉన్న మందుగా భ్రమపడి విషాన్నిచ్చానని తల్లడిల్లింది. ఎట్టకేలకు పాస్టరు పీటరు సింగ్ భార్య ఎల్విగారు ప్రార్థించి యిచ్చిన ప్రార్థననూనెను కొన్ని చుక్కలు నోటిలో వేసి ప్రార్థించగా ఒక్కగంటలలో విరోచనమయింది. బాబుకు పూర్తి స్వస్థత చేకూరింది. హల్లెలూయా.

3. రాజేశ్వరిని కూరగాయలు అమ్మేవ్యాపారి దయ్యములచే పీడించబడగా అన్నయ్య ఎల్విగార్లు ప్రార్థించగా విడుదల పొందింది. తన కుమార్తెను క్రైస్తవునికాని వ్యక్తితో వివాహం నిర్ణయించింది. నిశ్చితార్థం చేయాలని మాట యివ్వడానికి భయం వేసింది. అకస్మాత్తుగా దారిలో జారిపడింది. కాలు మెలికపడి ఎముక విరిగింది. కాలమడిమ నొప్పితో డాక్టరు దగ్గరకు వెళ్ళగా రూ. 15,000/- వ్యయంతో ఆపరేషన్ చేస్తామన్నారు. సంపూర్తి నమ్మకం తెలుపలేదు. ఆమె విధవరాలు, డబ్బులేదు. అన్నయ్య పీటరు సింగ్‌గారు భార్య పిన్‌ల్యాండ్‌లో ఉన్నారు. షాలేము సంఘంలో కొందరు

ప్రార్థనాపరులు వెళ్ళి ప్రార్థించారు. ఆ రాత్రి రాజేశ్వరికి కల వచ్చింది. కలలో పెద్దన్నయ్య పీటరు వంటి వ్యక్తి కాలికట్లు విప్పి లోపల కల్మషాన్ని ఇంజక్షన్ ద్వారా గాయంలో తోడి లాగి పారవేసినట్లు చూచింది.

అద్భుతం ఆశ్చర్యము జరిగింది మూడు నెలలుగా లేవలేక మంచం పట్టిన ఆ స్త్రీ, ఎవరి సహాయం లేకుండా మంచము మీద నుండి లేచింది. కాళ్ళపై నిలబడింది. చిట్లిన చిరు శబ్ధంతో కాలు కుదుటపడింది. నొప్పి మటుమాయమైంది. రాజేశ్వరయితే, “నాకు నిరీక్షణ లేదు నా బిడ్డకు హిందూ బిడ్డతో వివాహ నిర్ణయము తప్పు” అని తలంచి ఆ పెండ్లి మానుకున్నారు.

కీర్తనలు 119:75 యెహోవా నీ తీర్పులు న్యాయమైనవనియు విశ్వాస్యత గలవాడవని నీవు నన్ను శ్రమపర్చుట నేనెరుగుదును. కీర్తనలు 119:75 నీ కట్టడలు నేర్చుకొనుటకు శ్రమ నొందుట మేలాయెను.

4. అన్నయ్య ప్రసంగించు షాలేము చర్చిలో సత్యవాణి ఒక మంచి విశ్వాసి మగపిల్లవాడే కావాలని గర్భంలో ఉన్నప్పుడు ప్రార్థించింది. బాబు పుట్టాడు. ఆరు నెలలు గడిచాయి. అతిసార విరోచనాలు కల్గేవి. డాక్టర్లు మందు పనిచేయలేదు. మరణాపాయం కల్గింది. దేవునికే మహిమ. ఆయనకే వందనాలు. చాలా మంది వ్యక్తులకు ఎల్విగారు పీటరుగారు కలలో వచ్చినట్లుగా చూచేవారు.

5. నాకు కల్గిన అద్భుతకల అన్నకు వెంటనే ఫోనులో చెప్పాను. నాకు గత సంవత్సరం పెరోటిడ్గ్లాండు వాచి చెవి వద్ద చాలా భయాన్ని కల్గించి దు:ఖంతో నిద్రపోయినప్పుడు పెద్దన్నయ్య పీటర్సింగ్గారు వచ్చి ఒక తాళాం చెవితో వచ్చారు. “అమ్మా బాగున్నావా” అని అక్కున చేర్చుకుని ఓదార్చి, నా దగ్గర తాళముంది తలుపు తీయగలనురా అన్నాడు. తలుపు తీసి ఉంది. రా అన్నా అన్నాను. ధైర్యం చెప్పారు. ఆ తర్వాత స్వస్థత పొందాను.

6. సెప్టెంబరు 7వ తేది రమణకు కూడా అనుభవం. కడుపులో కేన్సర్ కణిత ఉందనే అనుమానం ఒక వారం తర్వాత విపరీతమైన నొప్పి డాక్టరుగా పెద్దన్న ఇంజక్షన్ యిచ్చునట్లు కలరావడం, ఆ తర్వాత రోజు పరీక్షకు పంపిచూడగా కేన్సరు జాడ లేదు. వారు హిందువులు. విశ్వసించి ప్రార్థన ద్వారా స్వస్థత యేసుక్రీస్తు ద్వారా పొందారు. దేవునికి వందనాలు.

7. వర్షంకై ప్రార్థన ఫలితంగా వింజరముపాడు అనే పల్లెటూరిలో పీటరు సింగ్గారు నిర్మించిన మందిరం దర్శించడానికి వెళ్ళారు. ఫిన్ల్యాండ్ నుండి వచ్చిన వెంటనే జరిగిన ఘనట. వర్షాలు లేక పోలాలన్నీ ఎండి పోయాయి. గాడిదతో పెండ్లి చేస్తే వర్షాలు రావచ్చుననే మూఢనమ్మకము దురాచారం ఆంధ్రప్రదేశ్లో మారుమూల గ్రామాల్లో ఇంకా ఉంది. ఆ గ్రామపెద్ద అన్యుడే కాని కబురుచేసి ప్రార్థించమన్నారు.

రోడ్లు మధ్యలో నిలిచి మీటింగు జరిపి ప్రార్థించారు. ఆ తర్వాత వర్షంకై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్దవర్షం రెండు రోజులుగా సాగింది.

8. సంతోష్ అనే 25 సం॥రాల స్త్రీ గుండె ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుంది. వారి అత్తగారు సుశీల 15 సం॥ క్రితం ఆ సహవాసానికి వచ్చేవారు. వారమ్మాయి రాణి, మేరీరాణి దయ్యాల నుండి ప్రార్థన ద్వారా విడుదల పొందారు. సంతోష్ గూర్చి ప్రార్థించమన్నారు. సొంత పనుల వల్ల వెళ్ళడానికి వెనుకాడిన సమయంలో పీటరుసింగ్ గార్కి ప్రభువు మాట్లాడినట్లు అనుభవం "నేనీకారణం కొరకే నిన్ను సజీవంగా ఉంచాను" ఈ మాటను బట్టి వెంటనే కాఫీ త్రాగడం ఆపి ఆస్పత్రికి వెళ్ళి ప్రార్థించాను. నాకు దేవుని సన్నిధికి వెళ్ళాలని ఆశ అని ప్రార్థనను అభ్యంతర పరచి ఆమె స్వయంగా ప్రార్థించింది. ఆమె కోరిన విధంగా నిత్య విశ్రాంతిలో ప్రశాంతతలో విశ్వాసిగా కన్నుమూసింది. ఎఫెస్సి 4:27, అపవాదికి చోటియ్యరాదు. 30 ఏళ్ళు వయస్సుగల కొండా అనే వ్యక్తికి మూర్ఛరోగం, ఆత్మహత్యా ప్రయత్నంలో మెడత్రాడు తీసి వాళ్లమ్మ రక్షించింది. అతని భార్య అవిశ్వాసి, యిద్దరూ ఆడపిల్లలు, భార్య భర్తతో గొడవ వల్ల పుట్టింటికి పారిపోయింది. కొండా ఆత్మహత్య ద్వారా మరణించాడు. మామ్మ ఏడుస్తూ అతని మీదపడగా, ఆమె కూడా నిరాశతో చావ సిద్ధమయింది. సరిగ్గా కొండలాగే కొండా మామ్మ దయ్యాల శక్తులనుండి ప్రార్థన ద్వారా విడుదల పొంది హిందువులైన బంధువుల మధ్య గొప్ప సాక్షిగా మారింది.

9. ఫిన్‌లాండ్ నుండి ప్రార్థన అవసరతలు, ఫోన్ ద్వారా జవాబులు పొందుట దేవుని మహాకృప. దేవునికి అసాధ్యమైనది ఏదీలేదు. ఫోన్ ద్వారా దయ్యాల నుండి విడిపించబడుచున్నారు.

10. సెప్టెంబర్ 2004లో పీటరుసింగ్ అన్నయ్యకు కలవచ్చింది. ఆ కలలో కొండ శిఖరాలు కన్పించాయి. చీకటిలో అటు యిటూ పరిగెత్తే జనాలు అంతా గాఢాంధకారము ఆకాశం ప్రకాశవంతమైనది. మేఘాలపై క్రీస్తు రాక స్పష్టంగా చూచారు. యిదే రెండవ రాకడ అని ఎవరో చెప్పగా విని ఆమె ఆశ్చర్యంతో ఉండగానే గాలిలో తేలిపోయి క్రీస్తు చెంతకు చేరి "నిజంగా క్రీస్తేనా?" అని సంభ్రమముగా చూడసాగాడు. ఆయన చేతులను ఆత్రంగా తాకగా గాయాలు స్పర్శ అనుభవించడం ఈ గొప్ప అనుభూతిని సాక్ష్యంగా సంఘాలలో పంచుకొనగా ఎందరో విశ్వాసుల చల్లారిన విశ్వాసం పునరుద్ధీకరించబడింది. యువతకు బాల బాలికలతో ప్రత్యేక పద్ధతితో క్రీస్తు సందేశ బోధనాలు జరుగుట 50 పాస్టర్లు విభిన్న ప్రాంతలలో 60 మంది అనాథ విద్యార్థుల పోషణ, యువకుల రిట్రీట్ ఏర్పరచడం వీరందరిని ఆత్మీయాహారంతో పోషించడం క్రమమైన సంఘారాధనలు, వివిధ పల్లెప్రాంతలో బోధకులు ఈ విధంగా గొప్ప సేవాభారంతో పీటరు సింగ్ అన్నయ్య సతీమణి ఎల్వీసింగ్ దైవ పరిచర్య కార్యక్రమాల్లో

అవిరామంగా, అనామకంగా, పబ్లిసిటీ కోరక, మారుమూలలకు జరిగిస్తున్న స్వచ్ఛంద సేవలు 1 కోరింథీ 15:58లో చెప్పినట్లు మీ ప్రయాస ప్రభువు నందు వ్యర్థం కాదనేది సత్యము. వృద్ధాప్య బలహీనతలో ఉన్న వీరికొరకు, సేవ కొరకు చదువరులంతా ప్రార్థించాలని కోరుకుంటున్నాను.

మా అమ్మ సంతోషమ్మగారి ఆశయం, ప్రతి ఒక్కరూ క్రీస్తుకు సాక్షులుగా కావాలనే ఆశయాలు మేరకు చిన్నన్నయ్య బైబిళ్ళు పంచుతూ, గిడియన్ సేవ, వసంతక్కకు సేవా సదనం సేవ, నేను పుస్తకాల సేవ, విజ్ఞాపన ప్రార్థన, తమ్ముడు దేవానంద్ అంతర్జాతీయంగా బైబిలు సొసైటీలో సంపూర్ణ సమర్పణ కుటుంబంగా అనేక దేశాలలో దైవసేవ, మా చిన్న చెల్లి సుస్సీ బొంబాయిలో స్త్రీల మధ్యసేవ. పరిచర్యలో మేమంతా ఈ రీతిగా దైవ ప్రేమలో ప్రేరేపితులమై నాటిన చోటనే ఫలించే రీతిగా ఆధ్యాత్మిక పుష్పాల కదంబమాలగా, క్రీస్తుకు పత్రికలుగా సువాసనయై ఉండునట్లు మోకాళ్ళు మీద నిలిచి ప్రార్థిస్తున్నాము. అపొస్తుల కార్యాలలో 29 అధ్యాయముగా, 5వ సువార్తగా వెలుగుగా ఉప్పుగా ఉంటూ సూచక క్రియలద్వారా సువార్తను స్థిరపరచుతూ ప్రార్థించమనవి. దేవుడు గిన్నెడు చన్నీళ్ళకే ప్రతిఫలమిస్తే మీ పార్థనకు మీకు ప్రతిఫలముంది. యిట్టి సేవయుక్తమైనది చదువరులైన నమ్మును.

యెషయా 35:9 “యెహోవా విమోచించినవారు పాటలు పాడుచు తిరిగి సీయోనుకు వచ్చెదరు వారితలల మీద నిత్యానందముండును. వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు వారితలల మీద నిత్యానందముండును. వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు దు:ఖమును నిట్టూర్పును ఎరిగిపోవును”, ప్రత్యేక కీర్తన పుస్తకము 382 పాటలలో షాలేము స్తుతి గీత సుమమాలిక అనే పేరున ముద్రించారు. కొంతకాలము షాలోము ద్విమాస పత్రిక ప్రచురించగా వింతైన వార్తలు అరుదైన ప్రవచనాలు, సైతాను పీడుతుల విడుదల సాక్ష్యాలు ఆధ్యాత్మిక జీవితాన్ని ఉజ్జీవింపజేసాయి.

ప్రభువు దీవించును గాక! ఆయన అకాల మరణము షాలేము సంఘస్తులను, స్వకీయులను, దు:ఖసాగరంలో నింపాయి. ఆయనను తిరిగి చూస్తామనే నిరీక్షణ ధైర్యమిస్తుంది. అందరకు ప్రభువు దీవెన లభించును గాక! ఆమెన్

***– చెల్లి శ్రీమతి గ్రేస్ విజయ***



# 50. జేకబ్ జాన్

కాలము : 20 వ శతాబ్ధము

పరిచర్య :

వాక్యభాగము : ఫిలిప్పీ 3:14

**క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను.**

*(జాకబ్ జాన్ గారి సాక్ష్యం ఆయన మాటల్లోనే)* ఇంత వరకు యెహోవా మనకు సహాయము చేసెను. గడచిన సంవత్సరములో ఎబినెజర్ గాను, ఈ రోజున ఇమ్మానుయేలు గాను, రాబోయే రోజులలో యెహోవా యీరేగాను నమ్ముటకును చెప్పుటకును సాధ్యమైన ఒక్కొక్కరికి యెహోవా దయ నిరంతరము ఉండును. దావీదు చెప్పినట్లుగా "నా ప్రభువా యెహోవా యింతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటి వాడను. నా కుటుంబము ఏపాటిది" అని మేము కూడా చెప్పగలము.

1976వ సంవత్సరములో సెప్టెంబర్ నెలలో గుంటూరు జిల్లా చిలువూరు గ్రామానికి ప్రభువైన క్రీస్తు మమ్ములను తన పరిచర్యకు నడిపించినాడు. జీవిత సౌకర్యాలు తక్కువగా ఉన్నను భాషా సమస్య ఉన్నది అని తెలుసుకొని సొంత రాష్ట్రమైన కేరళాను విడిచిపెట్టి ఆంధ్రా రాష్ట్రంనకు వచ్చుటకు ప్రేరేపించిన క్రీస్తు కల్వరి ప్రేమయై ఉన్నది. పౌలు చెప్పినట్లు క్రీస్తు ప్రేమ నన్ను బలవంతము చేయుచున్నది ఈ క్రీస్తు వలన నేను నా భార్య ఇద్దరు పిల్లలతో కలసి చిలువూరు రావటానికి కారణమైయున్నది.

చిలువూరు గ్రామములో రెండు సంవత్సరములు దేవుని పరిచర్య చేయుటకు దేవుడు సహాయము చేసినాడు. విస్తారమైన పరిచర్య నిమిత్తమై చిలువూరులోనే ఉంటూ రెండు సంవత్సరములో తెనాలి మరియు విజయవాడ పట్టణం నిమిత్తమై ప్రార్థించు చుంటిమి. ఈ సమయంలో దేవుడు ప్రేరేపణ జార్జి గారి ద్వారా విజయవాడ పట్టణములోనికి వెళ్లమని సలహా ఇచ్చినారు. ఈలాగున దేవుడు దర్శనము యిచ్చి విజయవాడ పట్టణంలోనికి మమ్ములను కటుంబముతో పరిచర్య కొరకు విడిపించినారు. 1979 జనవరి 8వ తారీఖున నేను నా భార్య లీలమ్మ సజీ, శ్యామ్, కుటుంబముతో విజయవాడలోని విధ్యాధరపురంలో దేవుని పరిచర్య కొరకు వచ్చితిమి. ఆ దినము నుండి ఈ దినము వరకు పరిచర్య చేయుచున్నాము.

1979 జనవరి 14న ఆదివారం రోజున గరిమెళ్ల యేసుదాసు గారు, రాహేలమ్మ గారి యొక్క ఇల్లు గాలి వానలో పడిపోయిన మొండి గోడలో మేము ఆరాధన ప్రారంభించుటకు దేవుడు సహాయము చేసెను. మాకు ఆరాధన చేయుటకు యోగ్యమైన ఒక స్థలం మాకు వుండి వుండలేదు. గాలి తుఫాను వలన పై కప్పు లేని మొండి గోడ నీడలో మొదటి ఆరాధన జరిగినది. పై కప్పులేని మొండి గోడల నీడలో ఆరాధన ప్రారంభించితిమి. ఈలాగు ప్రారంభించిన సంఘమును “నేను నా సంఘమును కట్టుదును” అని ప్రభువు చెప్పిన వాగ్దానము రీతిగా (మత్తయి 16:18) దేవుడు ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘమును అభివృద్ధి పరచుచున్నారు. దేవుని ఆత్మ ప్రేరేపణ వలన 21 రోజులు అనగా ఫిబ్రవరి నెలలో ఉపవాస ప్రార్థనలు జరిపినాము. ఆ ఉపవాస ప్రార్థన ముగింపులో దేవుని కృప చేత ఐదుగురు బాప్తీస్మము పొందిరి. మార్చి నెలలో మరలా ఐదుగురు బాప్తీస్మము పొందిరి. ఈ లాగున సంఘమును అభివృద్ధి లోనికి నడిపించిన దేవునికి స్తోత్రములు. సంఘము యొక్క ప్రారంభ దినములలో బాష తెలియకుండా ఉండుట వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటిమి. అలా వుండగా టీచరు దాసమ్మ గారు ఆరాధనలోను తర్జుమా చేయుటలోను తోడ్పడినారు. వర్షాకాలం వచ్చినప్పుడు పైకప్పులేని మొండి గోడలో ఆరాధన చేయటం ఇబ్బంది ఏర్పడినది. ఈ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎటు తోచని పరిస్థితిలో దేవుడే ఒకరి ద్వారా మర్రి చెట్టు ప్రాంతములో ఆరాధన చేయుటకు అవకాశము ఇచ్చినారు. దేవుని కృప వలన సంఘము అభివృద్ధి పొందుట వలన అక్కడ నుండి బైపాస్ రోడ్డు దగ్గర అద్దెకు స్థలము తీసుకొని పూరిపాక వేసితిమి. ఇలాగున సంఘ బలముగానూ, సంతోషముగాను మరియు దీవెనకరముగాను అభివృద్ధి చెందుచున్నది. 1980 వ సంవత్సములో చోడవరం గ్రామములో కలతోటి వెంకటేశ్వరరావు (లేటు) గారి ఇంటి దగ్గర సంఘం ప్రారంభించి నాము. దేవుడు అక్కడ పరిచర్యను అభివృద్ధి పరచుచున్నాడు.

1984 జనవరి 12వ తారీఖున దేవుడు మమ్మును దీవించి మాకు కుమారుని (బ్లెసిస్) అనుగ్రహించినారు. ఈ లాగున దీవెనకరముగా మా పరిచర్య సాగుచుండగా వేదనకరమైన సంఘటనలు జరిగినవి. 1984 జూన్ 14న మా రెండవ కుమారుడైన శ్యామ్ మెదడు వాపు వ్యాధి ద్వారా క్రీస్తునందు నిద్రించినాడు. ఆ దు:ఖకరమైన పరిస్థితులలో దేవుడు మమ్ములను కూడా యోబు భక్తుడు చెప్పినట్లు “యెహోవా యిచ్చెను యెహోవా తీసుకొనెను” అను మాటను బట్టి మమ్మును ఆదరించిన తన పరిచర్యలో

ముందుకు కొనసాగించెను. అలా ఉండగా 1985 మే 5న ఆరాధన మందిరము కాలిపోయినది. అక్కడ నుండి మన ఎ.జి. సంస్థ మరియు విశ్వాసుల సహాయంతో దేవుని కృప వలన ఫిలదెల్ఫియా మందిరము కొండ మీద కట్టబడినది. ఆ మందిరము 1986 ఫిబ్రవరి 4న దేవుని సన్నిధిలో ప్రతిష్టింపబడినది.

1985 అక్టోబరు 17న తారీఖున దేవుడు మమ్మును దీవించి మాకు కుమార్తెను (షెర్లీ)ని అనుగ్రహించినారు. ఇలాగున మా పరిచర్యను అభివృద్ధి పరచుచుండగా 1994 సెప్టెంబరు 18న విజయవాడ, గాంధీనగర్‌లో కృపానిధి సంఘం ప్రారంభించబడినది. ఈ కృపానిధి సంఘం మొదటి ఆరాధనలో బేబిగారు, విజయ గారు, ఉషా గారు, భారతి గారు, రమా గారు, గ్రేస్ విజయ గారు మరియు చిన్ని గారు ఉండిరి.

ఈ విధంగా పరిచర్య అభివృద్ధి చెందుచుండగా మా పెద్ద కుమారుడు సజీ (చార్లెస్ పి.జాకబ్) దేవుని పిలుపు అందుకొని ఎస్.ఎ.బి.సి. బెంగుళూరులో 3 సంవత్సరములు ఎమ్.డివ్ చదువు పూర్తి చేసి మాతో పాటు పరిచర్యలో కొనసాగుచున్నారు. 2002 అక్టోబరు 23వ తారీఖున మా కుమారుడు సజీకి వీనాతో పరిశుద్ధ వివాహము జరిగినది. ఆమె కూడా మా కుమారునితో పాటు మా పరిచర్యలో కొనసాగుచున్నది.

1979వ సంవత్సరము నుండి 2004వ సంవత్సరము జనవరి 8వ తారీకు వరకు ఉన్న దీర్ఘమైన 25 సంవత్సరములు తండ్రి, కుమార పరిశుద్ధాత్మ దేవుని కృప వలన ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘము అభివృద్ధి చెందుచున్నది. మరియు మాతోపాటు సహకరించుచున్న ఆత్మీయ సంరక్షకులు, ప్రార్థనా గ్రూపులు, విశ్వాసులు, యవనస్తులు వారి యొక్క ప్రార్థన సహకారములు వలన ఫిలదెల్ఫియా ఎ.జి. సంఘమును అభివృద్ధి పరచుచున్నారు.

యెహోషువా చెప్పిన విధముగా "నేను నా కుటుంబమును యెహోవాను సేవించెదము" అను నిర్ణయము చొప్పున మా ఈ చిన్న కుటుంబానికి దేవుడు యిచ్చిన భాగ్యమునకు దేవునికి కృతజ్ఞతలు తెలియపరచుచున్నాము. మా కుటుంబము కొరకు మరియు ఫిలదెల్ఫియా ఎ.జి.సంఘం నిమిత్తము ప్రార్థన చేయుమని మనవి చేయు చున్నాము.



# నా మాట

ప్రభువు దివ్యనామములో మీకు శుభములు. భూదిగంత విశ్వాస వీరులు - ఈ పుస్తకంలో భూదిగంతాలలోని నమ్మకమైన సాక్షుల వీరగాధల్ని పొందుపర్చాను. ఇట్టి గొప్ప ధన్యత అయోగ్యురాలినైన నాకందించిన నా ప్రభువు పాద చరణాలకు ప్రణమిల్లి స్తుతిస్తున్నాను. ఈ పుస్తకము నా సుమమాలలో 27వ కుసుమంగా వికసించింది. ఆనాటి క్రైస్తవులు ప్రపంచానికి గొప్ప మిషనరీలను, ప్రసంగీకులను, ఉజ్జీవ సాక్ష్యానందించారు. త్యాగపూరితమైన వారి జీవితాల ద్వారా అనేకుల రక్షణకు, దీన ప్రజల అభ్యున్నతికి కృషి చేసారు. వారు అంకురిత దీక్ష, అవిరామంగా విశ్రాంతికి దూరంగా ప్రభుసేవలో లీనమై వక్రజనాల మధ్య జ్యోతులుగా, అనేకులకు కాంతినిచ్చే నక్షత్రాలుగా నిలిచారు.

కొందరు అలనాటి భక్తులైన సాధు సుందర్ సింగ్ రక్తపాదాల అపొస్తులుడు అని పిలచారు. డి.ఎల్. మూడీ, విలియం టిండేల్, జార్జిముల్లర్, బిల్లీ గ్రాహాం, హిట్లర్ పాలనలో హతసాక్షిగా మరణించిన డిట్రిచ్ బోన్ హోఫర్ వంటి ధీర మిషనెరీల త్యాగమయి గాధలున్నాయి.

వీరి జీవితాలు పత్రికలుగా ప్రజలు చదివారు. వీరి సత్క్రియల పరిమళాల గుభాయింపు నేటికి తరగలేదు. అవి జనబాహుళ్యములో తన పని చేసుకుంటూనే నేడు మనందరికి చేరాయి. ఈ వీరులు ప్రత్యక్షంగా, పరోక్షంగా, కొందరు రహస్యంగా విలువైన సేవలందించి కనుమరు గయ్యారు. వీరి జీవితాల ద్వారా స్ఫూర్తినిపొంది, ఉజ్జీవించబడాలనేదే నా కోరిక.

వీరిచ్చిన సందేశాలలో మనము శ్రమలో వేడుకోవాలి, పాడుకోవాలి. మోకాళ్ళ నలుపు ముఖానికి తెలుపు వికాసాన్ని అందిస్తుంది. నీతిమంతులను జ్ఞాపకం చేసికొనుట ఆశీర్వాదకరం. అట్టి దీవెన మనందరికీ అందాలని ఆ దేవుని ప్రార్థిస్తూ....

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ టి.ఎస్**